సమావేశము - III
వాల్యూము - II
నెం. 2

వెల : రూ. 16-00
18 మార్చి, 2015
బుధవారము,
(శక సం. 1936,
ఫాల్గుణం - 27)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు ... 1
2. ప్రభుత్వ తీర్మానములు : ... 11
   1. ప్రభుత్వ లెక్కల సమితి సభ్యుల ఎన్నిక గురించి
   2. అంచనాల సమితి సభ్యుల ఎన్నిక గురించి
   3. ప్రభుత్వ రంగ సంస్థల సమితి సభ్యుల ఎన్నిక గురించి
3. ప్రకటన : ... 11
   ప్రభుత్వ లెక్కల సమితి, అంచనాల సమితి మరియు ప్రభుత్వ రంగ సంస్థల సమితి సభ్యుల ఎన్నిక షెడ్యూల్ గురించి
4. 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు ... 11
5. కోత తీర్మానముల ప్రతిపాదన ... 12
6. సభా కార్యక్రమము : ... 18
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి
7. జీరో అవర్ ... 18
8. ప్రభుత్వ తీర్మానము : ... 20
   నూతనంగా ఏర్పడిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హైదరాబాదులోని ఉమ్మడి ఉన్నత న్యాయస్థానాన్ని విభజించడం గురించి
9. ప్రభుత్వ తీర్మానము : ... 21
   నూతనంగా ఏర్పడిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హైదరాబాదులోని ఉమ్మడి ఉన్నత న్యాయస్థానాన్ని విభజించడం గురించి - చర్చ (ఏకగ్రీవంగా ఆమోదించబడింది)
10. సభా కార్యక్రమము ... 22
11. 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ ... 23
12. 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ఆమోదించబడినవి) ... 62


J.No.156

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (మూడవ సమావేశము - ఎనిమిదవ రోజు)

## బుధవారం, మార్చి 18, 2015

(సభ ఉ. గం. 9.30 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్

### గోదావరి పుష్కరాలు

*609-Q.- సర్వశ్రీ కొప్పుల ఈశ్వర్ (ధర్మపురి), దివాకర్ రావు నడిపల్లి (మంచిర్యాల), వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ), పుట్టా మధుకర్ (మంథని), అజయ్ కుమార్ పువ్వాడ (ఖమ్మం), శ్రీమతి అరుణ డి.కె. (గద్వాల్), సర్వశ్రీ పొట్లోల్ల కిష్టారెడ్డి (ణాయరయణ్ ఖేడ్), బిగాల గణేష్ (నిజామాబాద్), ఎన్.వి. ఎస్. ఎస్. ప్రభాకర్ (ఉప్పల్):– గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఈ సంవత్సరం జూలై నెలలో గోదావరి పుష్కరాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, పుష్కర ఘాట్లు, ఇతర అభివృద్ధి పనులపై ఖర్చు చేసిన మొత్తం వివరాలేమిటి;

(ఇ) కేంద్ర ప్రభుత్వం నుండి అందబోయే నిధుల పరిమాణం ఎంత?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి, ఎ.):– (అ) అవునండీ. 14-7-2015 నుండి 25-7-2015 వరకు నిర్వహించడమువుతోంది.

(ఆ) గోదావరి పుష్కరాల మంత్రివర్గ ఉపసంఘం సంబంధిత అనుబంధ శాలన్నింటితో సవివరమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించి తమ శాఖలకు సంబంధించిన పనుల అమలు కోసం ప్రభుత్వం కేటాయించిన స్వంత బడ్జెట్ నుండి నిధులను భరించవలసిందిగా సూచించింది.

(ఇ) ప్రత్యేక గ్రాంటుగా రూ. 750 కోట్ల మొత్తాన్ని విడుదల చేయవలసిందిగా కోరుతూ రూ. 907.20 కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రతిపాదనను సమర్పించడమయింది.

శ్రీ కె. ఈశ్వర్: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా వస్తున్న గోదావరి పుష్కరాలను కుంభమేళ తరహాలో గొప్పగా నిర్వహించుకోవాలని నిర్ణయించుకొని ఆ దిశగా ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి గారికి, దేవాదాయ శాఖ మంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ పుష్కరాలు 12 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వస్తాయి. కర్కాటక రాశి నుండి సింహరాశిలోకి గురుగ్రహం ప్రయాణం చేయడం వల్ల జులై14 నుంచి ఈ గోదావరి పుష్కరోత్సవాలు ప్రారంభం అవుతాయి. ఈ పుష్కరాల్లో స్నానం చేస్తే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సామర్థ్యాలు పెరుగుతాయని భక్తులు విశ్వశిస్తారు. భారతదేశంలో ఎక్కడాలేని విధంగా దక్షిణాదిగా ప్రవహించే గోదావరి ధర్మపురిలో ఉన్నందున ఇక్కడికి వచ్చిన వారికి యమపురి ఉండదనేది భక్తుల ప్రగాడ విశ్వాసం. లక్షలాది భక్తులు గోదావరి పుష్కరాలకు వచ్చే అవకాశం ఉన్నది. గోదావరి నది మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో త్రయంబకేశ్వరం దగ్గర మొదలై మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మీదుగా ప్రవహించి బంగాళఖాతంలో కలుస్తుంది. మన రాష్ట్రంలో గోదావరి నది ఒడ్డున అనేక పుణ్యక్షేత్రాలున్నాయి. ఆదిలాబాద్‌లోని బాసరలో చదువుల తల్లి 'శ్రీ సరస్వతి మాత దేవాలయం', కరీంనగర్‌లోని వేములవాడలో 'శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం', కోటిలింగాల్లో 'శ్రీ కోటేశ్వర స్వామి దేవాలయం', కాళేశ్వరంలో 'శ్రీ ముక్తేశ్వర స్వామి దేవాలయం' మరియు ఖమ్మం జిల్లాలోని భద్రాచలంలోని 'శ్రీసీతారామచంద్ర' దేవాలయాలు గొప్పక్షేత్రాలుగా విలసిల్లుతున్న పుణ్యక్షేత్రాలు.

(అంతరాయం)

గత1956 నుంచి సమైక్యాంధ్రప్రదేశ్‌లో జరిగినటువంటి 5పుష్కరాల్లో 4పుష్కరమహోత్సవాలు కూడా తీవ్ర వివక్షకు గురయ్యాయి. గోదావరి పుష్కరాలంటే కేవలం ఉభయ గోదావరిలో జిల్లాల పండుగలనే ముద్రవేసి, అవి కేవలం రాజమండ్రిలోనే జరుగుతాయనే అపోహ కలిగించిన పరిస్థితి. గత 2003లో జరిగిన 'గోదావరి పుష్కరాల' ప్రాధాన్యతను తెలంగాణ ప్రజలకు తెలియజేసే భావనతో, ఉద్యమ నాయకుడిగా ఉద్యమాన్ని నడిపిస్తున్న సందర్భంలో ఒక మహా యజ్ఞాన్ని నిర్వహించి 'గోదావరి పుష్కరాలంటే గోదావరి నది పరివాహక ప్రాంతం ఉన్నటువంటి అన్ని ప్రాంతాల్లో జరుగుతాయనేటువంటి భావాన్ని కలిగించిన తరువాత.. గోదావరి అంత ఇక్కడ ప్రవహిస్తుంటే రాజమండ్రికివెళ్లిన విషయాన్ని గుర్తించి ప్రజలు ఆశ్చర్యపోయిన' విషయాన్ని మనం మరచిపోలేము. ఈ సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి దేవాలయాలన్ని కూడా తీవ్రమైన నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఈ టెంపుల్ టౌన్‌లో ఉన్నటువంటి ఈ నాలుగు జిల్లాలు కూడా తెలంగాణ రాష్ట్రం కచ్చితముగా రావాలనే విషయాన్ని ఈ యజ్ఞం ద్వారా గుర్తించారు. 2003లో నిర్వహించిన పుష్కర యజ్ఞం అనేది తెలంగాణ ఉద్యమ చరిత్రలో నిలిచేటువంటి తీపి గుర్తు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత జరుగుతున్న ఈ పుష్కరాలను అత్యంత గొప్పగా నిర్వహించుకున్నామనే విధంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పటికే ప్రభుత్వం రూ.421కోట్ల తో ప్రతిపాదనలు తయారుచేసి టెండర్లను ఖరారు చేసి పనులు జరుపుతున్నారనే సమాచారమున్నది. గతంలో తెలంగాణలో పుష్కరాలు నిర్వహించినప్పుడు భక్తుల సౌకర్యమై నిర్వహించే స్నానఘాట్‌లు, వసతి, రోడ్ల నిర్వహణ చాలా నిర్లక్ష్యం చేయడం జరిగింది. 2003లో జరిగిన పుష్కరాల్లో ఒక్క ధర్మపురిలోనే 65 లక్షల మంది హాజరు కావడం జరిగింది. ఈ సారి జరిగేటువంటి పుష్కరాల్లో కోటి ఇరవైలక్షలమంది భక్తులు వస్తారనే అంచనా వేస్తున్నాము. బాసర, భద్రాచలం మొదలైన అన్ని ప్రదేశాల్లో కూడా లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఏర్పాట్లపై ముఖ్యమంత్రి గారు, మంత్రులు, ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహించాలని కోరుతున్నాను. అత్యవసరంగా నిర్వహించాల్సిన పనులను కూడా ఈసారి నిర్వహిస్తారని ఆశిస్తున్నాను. అదేవిధంగా రాయపట్నం వద్ద రెండు ఆర్చీలను, ధర్మపురిలో గతంలో ఉన్నా 30గదుల చౌల్ట్రీ పైన ఒకటి, రెండు అంతస్థులతో 60 గదుల నిర్మాణం, టిటిడి ధర్మశాలలో 100 గదుల నిర్మాణం అదేవిధంగా రోళ్లవాగు లేదా గోదావరి నుంచి మంచినీటి వసతిని ఏర్పాటుచేయాలని, నిత్యం వేలాది మంది ధర్మపురిని సందర్శిస్తున్నందున ఇక్కడ ఒక బస్‌డిపోను తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని, శ్యానిటేషన్, పార్కింగ్, యార్డ్స్, మంచినీటి సౌకర్యం, మెడికల్ సౌకర్యం, భద్రతా ఏర్పాట్లన్నింటిని కూడా పూర్తి చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వం నిధులను కేటాయించి జరుపుతున్న ఈ పనులను పర్యవేక్షించడానికి, పనులన్నింటిని హడావుడిగా కాకుండా మే నెలా ఖరునాటికి పూర్తిచేసే విధంగా పర్యవేక్షించడానికి జిల్లాస్థాయి అధికారిని నియమించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. దివాకర్ రావు: అధ్యక్షా, ఈ పుష్కరాలుఎంతో పవిత్రతో కూడినటువంటివి. భారతదేశంలోని 12 జీవనదులో ఒకటైన గోదావరి మన తెలంగాణలో పారుతున్నందున మనమందరం కూడా ధన్యులమని భావించాలి. నేను గోదావరి నది తీరాన **మంచాలలో** పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ ఉత్సవాలను గొప్పగా నిర్వహించాలని నిధులు కేటాయించినందుకు ప్రజల తరుపున ముఖ్యమంత్రి గారికి ధన్యావాదములు తెలియజేస్తున్నాను. నా నియోజకవర్గంలోని అత్యంత ప్రసిద్ధి గాంచిన మంచాల, గూడెం రమాసత్యనారాయణస్వామి గుట్టకు పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్న సందర్భంలో రహదారి నిమిత్త రూ.3.10కోట్లు కేటాయించడం జరిగింది. మంచాల నియోజకవర్గానికి రూ.20కోట్ల నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి గారికి, మంత్రులందరికి కూడా ధన్యవాదములు. 2003లో పుష్కరాల సమయంలో శ్రీ చిన్నజియర్ స్వామి వారు అక్కడ ఉండటం జరిగింది. అదే విధంగా ఈ సారి కూడా 16–21 తేదీల వరకు నక్షత్ర, శాంతి యుక్త బ్రహ్మయజ్ఞం నిర్వహించడం జరుగుతుందనే విషయాన్ని సభా ముఖంగా తెలియజేస్తున్నాను. మరియు ఈ యాగంలో ముఖ్యమంత్రి గారు, మంత్రులందరు, సభ్యులందరు పాల్గొనాలని శాసనసభా సముఖంగా అందరికి తెలియజేస్తున్నాను. మంచిర్యాలలో రైల్వే స్టేషన్ సౌకర్యం ఉండటం వల్ల మహరాష్ట్ర, మధ్యప్రదేశ్, నాగ్‌పూర్ నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తున్న సందర్భంలో ప్రత్యేకంగా రైళ్లను మరియు బస్సులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. పుష్కర చివరి రోజుల్లో ఛీఫ్ విప్ గారు చెప్పినట్లుగా మంచిర్యాలలో 20కిలోమీటర్ల మేర, ధర్మపురి నుంచి జక్కల్‌వరకు, కరీంనగర్‌వైపుకు కూడా ట్రాఫిక్ స్తంభించిపోవడం జరిగింది. కావున, ఈ విషయాల్లో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ట్రాఫిక్ జామ్ సమస్యలు లేకుండా చూడాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ సందర్భంలో కొంత మంది స్వాములను కూడా తీసుకువచ్చి పుష్కరాల మహిమను తెలియజేసే యజ్ఞయాగాదులను చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: చాలా మంది సిగ్నేటరీస్ ఉన్నారు ఇంకా చాలా బిజినెస్‌ను జరుపుకోవాల్సిన అవసరమున్నది. ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఎన్. దివాకర్ రావు: పుష్కర ఘాట్లల్లో స్నానాలు చేసే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా

భద్రతను సూచించే బోర్డ్సను, గజఈతగాళ్లను, వైద్యసౌకర్యాలను మొదలైన అన్ని సౌకర్యాలను ఏర్పాటుచేసే విషయమై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పుష్కరాలకు వచ్చే భక్తులకు గతంలో సరైన ఆహార సౌకర్యాలు లభించనందున అనేక ఇబ్బందులకు గురికావడం జరిగింది. కావున, ఈ సారి ప్రభుత్వం తరుపున వివిధ ప్రాంతాల్లో స్టాల్సను ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

9.45 ఉ. **శ్రీ పుట్టా మధుకర్ :** అధ్యక్షా, ఈ రోజు పుష్కరాల గురించి మాట్లాడే అవకాశం వచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సమైఖ్యాంధ్ర పాలనలో గోదావరి పుష్కరాలంటే రాజమండ్రి, కృష్ణ పుష్కరాలంటే విజయవాడ. పుష్కరాల గురించి బస్సులు పట్టుకుని ఆంధ్ర కు పోయే పరిస్థితి ప్రజలకు ఉండేది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలందరు ఎదురు చూస్తున్నట్టుగా కుంభమేళను తలపించే విధంగా ప్రభుత్వం చేస్తానంటోంది, ఈ రోజు తెలంగాణ వచ్చింది మా పుష్కరాలను మేమే నిర్వహించుకుంటామనే సంతోషంతో ప్రజలందరు ఎదురు చూస్తున్నారు. ఈ ప్రభుత్వం కూడా అదే విధంగా స్పందించాలని విన్నవిస్తున్నాను. నా యొక్క నియోజక వర్గంలో పంచాయతీ రాజ్ శాఖ నుండి తొమ్మిది వందల కోట్ల రూపాయలు, దేవాదాయ శాఖ నుండి రెండు కోట్ల రూపాయలు, ఐటి శాఖ నుండి మూడున్నర కోట్ల రూపాయలు, ఆర్ అండ్ బి శాఖ నుండి ముప్పై ఆరు కోట్ల రూపాయలు ఇచ్చి, ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం పూనుకోవడం నిజంగా అభినందించదగ్గ విషయం. ముఖ్యంగా కాళేశ్వరం పుణ్యక్షేత్రం గురించి చెప్పాలంటే దానిని త్రివేణి సంగమం గాను, దక్షిణ కాశీగా కూడా మనం చెప్పుకుంటాం. కాళేశ్వరం ముక్తేశ్వరాలయంలో త్రివేణి సంగమం వుంది. కనుక అక్కడి నుండి ప్రారంభించాలని గౌరవ ముఖ్య మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాము. కాళేశ్వరం మహారాష్ట్రకు, తెలంగాణాకు మధ్యలో వున్నటువంటి పుణ్యక్షేత్రం, కనుక దానికి ఇంకా ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చి గౌరవించాలని కోరుతున్నాను. గౌరవ మంత్రి గారికి మా విజ్ఞప్తి ఏమనగా పుష్కరాల సమయంలో, పుష్కరాలకు సంబంధించిన గ్రామాలు, ఘాట్‌లు ఏవైతే వుంటాయో, ఆ యా గ్రామాల్లో వివిధ ఆలయాలు ఏవైతే వుంటాయో, వాటిని కూడా అభివృ ద్ధి చేసుకునే దిశలో ఆలోచన చేస్తూ, పుష్కరాలకు వచ్చిన వారు పుష్కర స్నానం ముగించుకున్న తరువాత ఆ గ్రామాలలో వున్న దేవాలయాలను దర్శించుకునే విధంగా అవకాశం కల్పిస్తే ప్రజలందరు కుంభమేళా తరహాలో పుష్కరాలు జరుగుతాయని అనుకుంటారు. కాబట్టి ఇంకా కొన్ని ఘాట్‌లు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు. నా నియోజక వర్గంలో కూడా కొన్ని ఘాట్‌లు కావాలని కోరుకుంటున్నాను. అంతే కాకుండా కొన్ని రోడ్లు వేయడానికి ఆర్ అండ్ బి శాఖ నుండి అనుమతి ఇచ్చింది, కాని ఒక రోడ్డు మధ్యలోనే ఆగిపోయింది. దానిని కూడా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ధన్యవాదాలు.

**శ్రీ పి అజయ్ కుమార్ :** ఖమ్మం జిల్లాలో గోదావరి లేదా? ఖమ్మం జిల్లాలో గోదావరి వుందో లేదో అక్కడికి వస్తే చూపిస్తాము. ఇది కరెక్ట్ కాదు, సభ జరిగే తీరు కూడా ఇది కాదు

(అంతరాయం )

అధ్యక్షా, వారి సభ్యులు మాట్లాడేప్పుడు మేమేమి మాట్లాడలేదు మరి మేము మాట్లాడేప్పుడు ఈ రన్నింగ్ కామెంటరీలు ఏమిటి?

**మిస్టర్ స్పీకర్ :** వాళ్లను నేను అదుపులో పెడతాను, మీరు కంటిన్యూ చేయండి.

**శ్రీ పి. అజయ్ కుమార్ :** అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు, ప్రధానంగా గోదావరి పుష్కరాలకు సంబంధించి గతంలో నేను పేపర్‌లో కొన్ని ప్రకటనలు చూశాను.

**మిస్టర్ స్పీకర్ :** మీరు అడిగే ప్రశ్నను సూటిగా అడగండి.

**శ్రీ పి. అజయ్ కుమార్ :** అధ్యక్షా, మా దగ్గరకు వచ్చే సరికి ప్రశ్న సూటిగా అంటున్నారు. వాళ్లే, ఉపన్యాసాలు చేస్తారు. మా మీద ఎందుకు ఈ వివక్ష?

**మిస్టర్ స్పీకర్ :** అందర్ని ఒకే విధంగా చూస్తున్నాను మీరు మాట్లాడండి.

**శ్రీ పి. అజయ్ కుమార్ :** అధ్యక్షా, ధన్యవాదాలు మా దగ్గర మంత్రివర్యులు గోదావరి పుష్కరాలను కుంభమేళాను తలపిస్తామని చెప్పారు చాలా సంతోషం, ప్రధానంగా గోదావరి పుష్కరాలు జరుగుతున్న ప్రాంతాల్లో మా ఖమ్మం జిల్లాకు సంబంధించి భద్రాచలం ప్రధానమైన పుణ్యక్షేత్రంగాను, దక్షిణ అయోధ్యగా కూడ గుర్తించిన విషయం అందరికి తెలిసినదే. గత పుష్కరాల సందర్భంగా దాదాపు 50 లక్షల మంది భక్తులు ఈ భద్రాచలంకి వచ్చినట్లు అధికారులు తెలియజేయడం జరిగింది. ఈ సారి దాదాపు కోటిన్నర మంది భక్తులు వస్తారని అంచనా. మా జిల్లా మంత్రివర్యులు కూడా ఈ కమిటీలో వున్నారు అయినప్పటికి ఎన్ని ఘాట్‌లు డిసైడ్ చేశారనేది కూడా ఫైనల్ కాలేదు. పన్నెండు ఘాట్‌లు ప్రపోజ్ చేశారు కనీసం ఏడు ఘాట్‌లు అయినా కేటాయించవలసిందిగా అధికారులు కోరుతున్నట్లుగా సమాచారం వుంది. దీనికి సంబంధించిన నిధులలో

గోదావరి పుష్కరాల అభివృద్ధి కొరకు చేసిన మొత్తం ఖర్చు ఎంత అని అడగడం జరిగింది. దానికి ఎంత అనేది చెప్పకుండా వివిధ డిపార్ట్‌మెంట్ల నుండి ఎంత ఉపయోగిస్తాము అనేది మాత్రమే చెప్పడం జరిగింది. ఇంకొకటి quantum of funds likely to be received from the Central Government అన్న దగ్గర కూడా తొమ్మిది వందల ఏడు కోట్ల ఇరవై లక్షల రూపాయలకు ప్రపోజల్స్ పంపించాము, అందులో ఏడు వందల యాభై కోట్ల రూపాయలు స్పెషల్ గ్రాంట్ క్రింద కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము, అది వస్తుంది అని చెప్పారు, ఇప్పటికి ఇంకా నాలుగు నెలలు మాత్రమే వుంది. మరి దానికి సంబంధించి కేంద్రం నుండి నిధులు రాబట్టగలుగుతారా? లేక మన బడ్జెట్ లో ఏమైనా అలొకేషన్స్ ఇచ్చారా? రెండవది మీరు ఖర్చు చేసిన మొత్తంలో ఘాట్‌ల నిమిత్తం ఎంత ఖర్చు చేశారు? ఏ ఏ విభాగాలకు ఎంత ఖర్చు చేశారు? త్రాగు నీటికి, శ్యానిటేషన్‌కి మరి సదుపాయం కోసం ఎంత ఖర్చు చేశారు? ఒకవేళ చేస్తే వివిధ జిల్లాల వారీగా దానికి సంబంధించిన గణాంకాలు మాకు ఇస్తే చాల సంతోషిస్తాము. మరొక విషయం. ఈ నెల 28 వ తేదీన శ్రీరామ నవమి సందర్భంగా మన గౌరవ ముఖ్యమంత్రి గారు భద్రాచలానికి వస్తారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అదే సమయంలో మా 'భద్రాచలాన్ని ' టెంపుల్ సిటీ గా డెవలప్ చేయమని కూడా అడుగుతున్నాను. యాదగిరి గుట్ట గురించి ఏ విధంగానైతే గౌరవ ముఖ్యమంత్రి గారు చైర్మన్ గా వ్యవహరిస్తామన్నారో, అదే విధంగా. 'బాసర' గురించి చెప్పాలంటే అది మంత్రివర్యుల సొంత జిల్లా కాబట్టి దానిని ఖచ్చితంగా అభివృద్ధి చేసుకుంటారు అందులో సందేహం లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు శ్రీరామ నవమి నాడు రాములవారి గుడికి వస్తారని మా భద్రాచల ప్రజలందరు ఎదురు చూస్తున్నారు, అదే సమయంలో భద్రాచలం మీద వరాలు కురిపిస్తారని, రాముల వారి గుడికి దండిగా డబ్బులిస్తారని, బడ్జెట్ ప్రకటిస్తారని, ఈ పుష్కరాల్లో అభివృద్ధి జరుగుతుందని కోరుతూ ఈ ప్రశ్నలకు గౌరవ మంత్రివర్యులు సమాధానం చెబుతారని కోరుతున్నాను.

**శ్రీమతి డి.కె.అరుణ** : అధ్యక్షా, గోదావరి పుష్కరాల సందర్భంగా మన రాష్ట్ర విభజన జరిగిన తరువాత తెలంగాణ లో తొలిసారిగా జరుగుతున్నటువంటి గోదావరి పుష్కరాలను వైభవంగా కుంభమేళాను తలపించే విధంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ రెండు మూడు ప్రశ్నలు అడగదలచుకున్నాను. మొత్తం 5 జిల్లాల్లో 27 ఘాట్‌లని 80 ఘాట్‌లకు పెంచి దాదాపు మూడు కోట్లకు పైగా భక్తులు ఈ పుష్కరాల్లో పాల్గొంటారని ప్రభుత్వం అంచనా వేయడం జరిగింది. మరి దీనికి సంబంధించి ఇప్పటికి ఎన్ని స్నాన ఘట్టాలు పూర్తి అయ్యాయి? ఎన్ని ప్రారంభం అయ్యాయి, ఇంకా ప్రారంభం కానివి ఎన్ని వున్నాయో కూడా తెలపాలని కోరుతున్నాను. పుష్కరాలకు సంబంధించి స్నాన ఘట్టాలకు వెళ్లడానికి పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ వాళ్లు కొన్ని రోడ్డులను వేయడానికి కొన్ని నిధులను కేటాయించినట్లుగా పత్రికల్లో వార్తలు చూడడం జరిగింది మరి ఇప్పటికి ఎన్ని రోడ్లు పూర్తి అయ్యాయి? పుష్కరాలు జూలై 14 వ తేదీన ప్రారంభమై జూలై 20 వరకు కొనసాగే దృష్ట్యా మే నెల ఆఖరుకైన పనులు పూర్తి కానున్నాయా అని నేను అడుగుతున్నాను. పుష్కరాలకు సంబంధించని రోడ్లకు, ఖమ్మం టౌన్ లో బైపాస్‌రోడ్లకు, రోడ్లు వెడల్పు చేయడానికి ఈ పుష్కర నిధులను మళ్లించారని నాకు ఉన్న సమాచారం. దాని మీద కూడా మంత్రి గారు సమాధానం ఇవ్వాలని అడుగుతున్నాను. పెద్ద ఎత్తున భక్తులు అక్కడకు రాబోతున్న సందర్భంలో అక్కడ స్నాన ఘట్టాలు, గదులు, త్రాగునీరు, వైద్యం, వైద్యానికి సంబంధించిన పనులు ప్రారభమయ్యాయా? పుష్కరాలు ప్రారంభమయ్యే లోపుగా ఈ పనులన్ని పూర్తి అవుతాయా? కుంభమేళాను తలపించే విధంగా పుష్కరాలను మనం జరపాలని అనుకుంటున్నాము మరి దానిని రీచ్ కాగలుగుతామా అని నేను అడుగుతున్నాను.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్** : అధ్యక్షా, మన తెలంగాణ రాష్ట్రంలో పుష్కలంగా నీళ్లు వున్నటువంటి నది గోదావరి నది. మన రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటి పుష్కరం రావడం అనేది మనందరి అదృష్టంగా భావించాలి. దానితోబాటు గోదావరి నదిని గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని ప్రభుత్వం ఆలోచిస్తున్న విషయం మనందరికి తెలుసు. గోదావరి పుష్కరాల సందర్భంలో ఆ పుష్కరుణ్ణి ప్రార్థించడం, పూజించడం, భక్తులందరు పుణ్యస్నానాలు చేయడం ద్వారా క్షామంగా వున్న కొన్ని తెలంగాణ ప్రాంతాలను, గ్రామాలను, మండలాలను సస్యశ్యామలం చేయడం కొరకు ఈ ప్రభుత్వం పుష్కరాల సందర్భంగా కంకణం కటుకోవాలని కోరుతున్నాను.

**10.00 ఉ.** ఈ పుష్కరాలకు సంబంధించి రోడ్లు మరియు భవనాల శాఖకి రూ. 266 కోట్లు, పంచాయత్ రాజ్ శాఖ రూ.100 కోట్లు, గ్రామీణ నీటిసరఫరా శాఖకు రూ. 86 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. పుష్కరాల పనులకు, ఇరవై రోజుల కింద ఈ శాఖలకు, ఈ డబ్బు కేటాయించావని పేర్కొన్నారు. వాస్తవంగా కేటాయించారా? పుష్కరాల పనులు ఏ దశలో ఉన్నాయని నేను తెలుసుకుంటే, ఇంకా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు ఆయా పనులున్నాయి. కొత్తగా 69 ఘాట్‌లను నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని, పాత 27 ఘాట్‌లకు సంబంధించి రిపేర్స్

చేయించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా రెవ్యూ జరిగింది. మనకు పుష్కరాలు కొత్త ఏమీ కాదు. ఒకవైపు పుష్కర స్నాన ఘడియలు దగ్గరకు వస్తున్నాయి. రేపటి నుండి మొదలవుతున్నాయంటే, రాత్రి వరకూ కూడా స్నానపు ఘాట్‌ల నిర్మాణాలు కొనసాగుతూనే ఉంటాయి. ఆ ప్రాంగణాలలో మహిళలకు కావలసిన సౌకర్యాల విషయంలో కూడా లోటుపాట్లు జరిగిన సంఘటనలున్నాయి. ఇంకా నాలుగు నెలల సమయం ఉంది. మనం వేగంగా అడుగులు వేయడం లేదు. వివిధ రకాల శాఖలకు సంబంధించి సమన్వయ లోపం వల్ల అంటువ్యాధులు సోకే అవకాశం ఉంది. ట్రాఫిక్ జామ్‌లు అయ్యే అవకాశం ఉంది. అన్నదానం చెయ్యడానికి ధార్మిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయి కాబట్టి అన్ని విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఆర్‌టీసీ కూడా ప్రతిసారి భక్తులపై సర్వీస్ ట్యాక్స్ వేస్తుంది. ఈసారి సర్వీస్ ట్యాక్స్ వేయకుండా లేకుండా చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదిలాబాద్‌లో సోన్ అనే ప్రాంతం ఉంది. అక్కడికి చాలా మంది స్నానాలకు వెళ్తుంటారు. పుష్కర ఘాట్ లేదు అక్కడ. పుష్కరాలకు సంబంధించి సంబంధిత శాసనసభ్యులతో సమావేశం నిర్వహించండి లేదంటే అఖిలపక్ష సమావేశం అయినా నిర్వహించండి లేదంటే ధార్మిక వ్యవస్థలతో సమావేశాలు పెట్టండి. ధార్మిక శాఖ ద్వారా విస్తృతంగా ధర్మప్రచారం కూడా చేయాలి. స్వామీజీలను, మఠాధిపతులను పిలిపించండి. యజ్ఞయాగాదులు చెయ్యాలి.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ ఏ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా గోదావరి పుష్కరాలు వస్తున్నాయి. సమైక్య రాష్ట్రంలో గోదావరి పుష్కరాలకు సంబంధించి తీవ్రంగా అన్యాయం జరిగిన విషయాన్ని అందరూ గ్రహించారు. 2003లో జరిగిన పుష్కరాలకు సంబంధించి ఎవరికీ సమాచారం లేదు. కనీసం స్నానఘట్టాలు కూడా లేనటువంటి పరిస్థితిని అందరూ గమనించారు. గౌరవ సభ్యులు కొప్పుల ఈశ్వర్ గారు, ఎన్. దివాకర్ రావు గారు, మధు గారు, అజయ్‌కుమార్ గారు, డి.కె. అరుణ గారు, ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ గారు పుష్కరాల విషయంలో ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకుంటుందని అడగడం జరిగింది.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, కుంభమేళాను తలపించే విధంగా నిర్వహించాలని అనుకుంటున్నారు. ఈ సంవత్సరం జూలై 14-25 వరకూ అత్యంత వైభవంగా గోదావరి పుష్కరాలు నిర్వహించబడతాయి. గోదావరి నది తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్‌లో, అదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం వంటి అయిదు జిల్లాలలో ప్రవహిస్తుంది. పుష్కరాలకు దేశ విదేశాల నుండి భక్తులు పుష్కర స్నానాలు చేయడానికి వస్తుంటారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవహించే ఈ గోదావరి నదీ తీరంలో అనేక దేవాలయాలున్నాయి. కాళేశ్వరం, బాసర, ధర్మపురి, భద్రాచలం మొదలైన క్షేత్రాలు ఈ గోదావరి నదీ తీరాన ఉన్నాయన్న విషయం అందరూ గ్రహించాలి. గత గోదావరి పుష్కరాలకు దాదాపు మూడు కోట్ల మంది భక్తులు పాల్గొన్నట్లు మనకు తెలుసు. ఈసారి ఆరు నుండి ఎనిమిది కోట్ల మంది భక్తజనులు పాల్గొనే అవకాశం ఉందని అంచనాలు వేయడం జరిగింది. ఈ పుష్కరాలలో పాల్గొనుటకు మహారాష్ట్ర, కర్నాటక, ఛత్తీస్‌ఘడ్, తమిళనాడు, ఆంధ్రా ప్రాంతాల నుండి భక్తులు పాల్గొనే అవకాశం ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గతంలో కేవలం 27 ఘాట్లు మాత్రమే ఉండేవి. ముఖ్యమంత్రి గారు, నలుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీ వేశారు. 88 ఘాట్ల కోసం ప్రతిపాదనలు తయారు చేయడం జరిగింది. ప్రశాంత్‌రెడ్డి గారు చెప్పినటు మూడు ఘాట్లకు సంబంధించి జీఓ ఇవ్వబోతున్నాము. స్నానపు ఘాట్లను 27 నుండి 87కు పెంచడం జరిగింది. బాసర, మంచిర్యాల, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్, ధర్మపురి, కాళేశ్వరం, భద్రాచలం ప్రాంతాలకు అధిక భక్తులు వచ్చే అవకాశం ఉంది. జీఓ నెం. 1418, dated 22-12-2014 ద్వారా ఆయా శాఖల మంత్రులతో కూడిన కమిటీని రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. 2-2-2015న కమిటీ సమావేశం జరిగింది. ఆ కమిటీ సంబంధిత అధికారులతో పుష్కరాలకు సంబంధించి చర్చలు జరిపారు. పుష్కరాలకు గౌరవ ముఖ్యమంత్రి గారు 2014-15 బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించడం జరిగింది. ఈసారి బడ్జెట్‌లో కూడా రూ.100 కోట్లు కేటాయించడం జరిగింది. మొత్తం రూ.200 కోట్లు బడ్జెట్‌లో కేటాయించుకున్నాము. ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌కు బిటి రోడ్లకు సంబంధించి రూ.180 కోట్లు ఇవ్వడం జరిగింది. సంబంధిత శాఖ వారు టెండర్లు కూడా పిలిచారు. ప్రతి పది రోజులకొకసారి రోడ్లకు సంబంధించిన ప్రోగ్రెస్‌పై నివేదికను తెప్పించుకుంటున్నాము. ఆ నివేదిక ప్రకారం, బ్రహ్మాండంగా పనులు జరుగుతున్నాయి. ఆ విధంగా రూ.180 కోట్లు, పుష్కరాలకు సంబంధించి బీటి రోడ్లకు ఖర్చుపెట్టడం జరుగుతోంది. పంచాయత్ రాజ్ డిపార్ట్‌మెంట్‌కి రూ. 57 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఆ శాఖకు సంబంధించిన రోడ్ల విషయంలో టెండర్లు ఫైనలైజ్ అవుతున్నాయి. ఆ రోడ్లు కూడా స్టార్ట్ చేయబోతున్నాము. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కి పుష్కరఘాట్స్‌కి సంబంధించి రూ. 82 కోట్లు ఇవ్వడం జరిగింది, ఆ పనులకు సంబంధించి టెండర్స్ ఫైనలైజ్ చేయడం జరిగింది. ఆయా శాఖలకు సంబంధించిన పనులు ప్రారంభం అవుతాయి. ఏప్రిల్, మే నెల నాటికి స్నానపు ఘాట్స్ కంప్లీట్ అయితే, మిగతా పనులు

తొందరగా అయిపోతాయి. దేవాలయాలకు పెయింట్స్ వేయడానికి, చిన్న రిపేర్స్‌కి, ఎలక్ట్రిసిటీ పనులకు చెయ్యడానికి దేవాదాయ శాఖకు దాదాపు రూ.111/2 కోట్లు ఇవ్వడం జరిగింది. ఇంకా కొంత డిమాండ్ ఉంది. అది కూడా ఫుల్‌ఫిల్ చేస్తాము. ఆ పనులకు టెండర్లు పిలవడం జరిగింది. 30వ తేదీకి టెండర్ ఫైనలైజ్ అవుతుంది. కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఈ పుష్కరాలకు సంబంధించి 46 దేవాలయాలకు, 99 పనుల కోసం పదకొండున్నర కోట్ల రూపాయలు మంజూరు చెయ్యడం జరిగింది. జూన్ 15 లోపు ఈ పనులు పూర్తి చెయ్యాలని అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది. ప్రభుత్వం తరపున ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐ.ఏ.ఎస్ ఆఫీసర్‌ను నియమించడం జరుగుతుంది. ప్రతి పనిని వారు పర్యవేక్షించే విధంగా చీఫ్ సెక్రటరీ గారు నిర్ణయం తీసుకున్నారు. చీఫ్ సెక్రటరీ గారు ఇప్పటికే రెండు సార్లు రివ్యూ చేయడం జరిగింది. ఆ విధంగా ప్రతి పది రోజులకొకసారి చీఫ్‌సెక్రటరీ గారు ఉన్నతాధికారులతో రివ్యూ చేసి ఈ ప్రోగ్రెస్ గురించి తెలియజేయడం జరుగుతుందని చెబుతున్నాను. లా అండ్ ఆర్డర్ విషయానికి వచ్చేసరికి, డీజీపి గారు, సంబంధిత సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసులు, పెద్ద ఘాట్ల దగ్గరకు వెళ్లి, పరిస్థితులను పర్యవేక్షించి ఏ విధంగా పోలీసు వ్యవస్థను బాగు చెయ్యాలా అని చూస్తున్నారు. దివాకర్ రావు గారు ఒక విషయం చెప్పారు. పుణ్యస్నానాలు చేయడానికి ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. దర్శనాల కోసం ఆన్‌లైన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా రహదార్లను బాగు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. మంచినీటి కోసం ఆర్‌ఓ ప్లాంట్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. స్నాన ఘట్టాల దగ్గర గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం జరిగింది, మహిళలకు బట్టలు మార్చుకోడానికి గదులు ఏర్పాటు చేయడం, టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోంది. రాబోయేది వర్షాకాలం కాబట్టి రెయిన్ ప్రూఫ్ షెడ్స్‌ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పుష్కరాలకు సంబంధించి రూ.750 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గారు కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా ఈ నెలాఖరికి కేంద్రప్రభుత్వానికి పంపడం జరుగుతుంది. కేంద్ర నుండి సహాయం వచ్చిన తరువాత మనం కూడా వనరులు పెంచుకోడానికి అవకాశం ఉంది. దీని వల్ల ఎక్కడా అసౌకర్యం జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాము. నాణ్యతతో పనులు జరుగుతాయని మనవి చేస్తున్నాను. కొప్పుల ఈశ్వర్ గారు ధర్మపురి క్షేత్రానికి సంబంధించిన ఆర్చ్ గురించి అడిగారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. బస్సుల సౌకర్యం గురించి ఆర్‌టిసి యాజమాన్యంతో మాట్లాడడం జరిగింది. దాదాపు 900-1500 బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఎక్కడి నుండి భక్తులు ఎక్కువగా వస్తారో అక్కడ నుండి బస్సులు ఎక్కువగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ట్రెయిన్‌లకు సంబంధించి కూడా జి.యం గారితో మాట్లాడడం జరిగింది. బాసర, మంచిర్యాల, ఖమ్మం ప్రాంతాలకు ట్రెయిన్ ఫెసిలిటీని పెంచాలని కోరడం జరిగింది. బాసర దగ్గర ట్రెయిన్స్ ఎక్కువగా ఆగే పరిస్థితి లేదు. ప్లాట్‌ఫార్మ్స్‌ని పెంచుకోవాలి. ప్రధాన మంత్రి గారిని, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాని ఈ పుష్కరాలకు ఆహ్వానిస్తాము. ఇద్దరిలో ఎవరో ఒకరు వస్తారు. అన్ని రకాలుగా ముఖ్యమంత్రి గారి పర్యవేక్షణలో ఈ పుష్కరాల కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యాలు జరగకుండా చూస్తామని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

**10.15 ఉ.** MR.SPEAKER: Question No.693, Minister for Irrigation.

( శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ నుంచి అంతరాయం )

MR.SPEAKER: We have already taken 45 minutes. I am not going to allow anybody. Minister for Irrigation.

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌లో ఇప్పటికే 45 నిమిషాలు అయిపోయింది. ప్రభాకర్ గారూ, ఒకవేళ మీకు ఇంకా సమాచారం కావాలంటే మీరు ఇంకొక రూపంలో రండి. మీరు ఎన్ని ప్రశ్నలు అడిగినా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. క్వశ్చన్ అవర్‌ను గంటలో పూర్తి చేసుకోవాలని మనం బిఏసీలో డిసైడ్ చేసుకున్నాము. మీ పార్టీ పక్షాన కాలింగ్ అటెన్షన్ కింద గానీ, స్వల్ప వ్యవధి ప్రశ్నగా గానీ ఇవ్వండి. మేం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని ఎక్కువ సమయం ఇచ్చాను. 45 నిమిషాల సమయం ఒకే క్వశ్చన్‌కి తీసుకుంటే మిగతా క్వశ్చన్స్‌పై ఎప్పుడు చర్చించుకుంటాము?

శ్రీ టి. హరీశ్‌రావు: మీ పార్టీ పక్షాన కాలింగ్ అటెన్షన్ కింద గానీ, స్వల్ప వ్యవధి ప్రశ్నగా గానీ ఇవ్వండి. మేం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ రావు (మైకు లేకుండా): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. లక్షలాది మంది భక్తులకు సంబంధించిన ప్రశ్న. ఆర్.టి.సి అధికంగా చార్జీలు వసూలు చేస్తే ఎలాగండీ?

## వ్యవసాయ ఉత్పత్తులకు గోదాములు

*693-Q.- సర్వశ్రీ హన్మంత్ షిండే (జుక్కల్), సోమారపు సత్యనారాయణ (రామగుండం), మర్రి జనార్ధన రెడ్డి (నాగర కర్నూలు), పుట్ట మధుకర్ (మంథని), ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి (జనగాం), వేముల వీరేశం (నకిరేకల్):– సాగునీరు, మార్కెటింగ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని రైతులకు తమ వ్యవసాయ ఉత్పత్తిని నిల్వచేసే సదుపాయాన్ని కల్పించడానికి కొత్త గిడ్డంగులను నిర్మించాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయితే, నిర్మించే గిడ్డంగుల సంఖ్య ఎంత, సదరు గిడ్డంగుల మొత్తం సామర్థ్యం ఎంత;

(ఇ) ఇందుకోసం మంజూరు చేసిన నిధుల పరిమాణం ఎంత?

శ్రీ టి. హరీష్‌రావు (సాగునీరు, మార్కెటింగ్ శాఖ మంత్రి):– (అ) అవునండీ.

(ఆ)

| వరుస సంఖ్య | శాఖపేరు | గిడ్డంగుల సంఖ్య | నిల్వ సామర్థ్యం |
|---|---|---|---|
| 1. | వ్యవసాయ మార్కెటింగ్ శాఖ | 168 | 6,725 లక్షల మెట్రిక్ టన్నులు |
| 2. | సహకార శాఖ | 1348 | 9,1025 లక్షల మెట్రిక్ టన్నులు |
| | మొత్తం | 1516 | 15,8275 లక్షల మెట్రిక్ టన్నులు |

(ఇ)

| వరుస సంఖ్య | శాఖపేరు | ఖర్చు రూ.లలో |
|---|---|---|
| 1. | వ్యవసాయ మార్కెటింగ్ శాఖ | 403.50 కోట్లు |
| 2. | సహకార శాఖ | 620.48 కోట్లు |
| | మొత్తం | 1023.98 కోట్లు |

మిస్టర్ స్పీకర్: ప్రశ్నలు అడిగేవారు సూటిగా అడగాలి. ఎక్కువసేపు మాట్లాడి ఇబ్బంది పెట్టకండి. హన్మంత్ షిండే గారూ, మీరు ప్రశ్నలను సూటిగా అడగండి.

శ్రీ హన్మంత్ షిండే: అధ్యక్షా, సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత రైతులు తీవ్రమైన అన్యాయాలకు గురయ్యారు. గిట్టుబాటు ధరల విషయంలో తెలంగాణ ప్రాంత రైతులు ఆర్థికంగా ఎదగకూడదనే కుటిల నీతితో సీమాంధ్ర పాలకులు తెలంగాణ ప్రాంతంలో రైతులు పండించిన పంటలు నిల్వచేసుకొనేందుకు గోదాములు నిర్మించడంలో తీవ్రమైన వివక్ష చూపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాం. తెలంగాణ రాష్ట్రం సాధించుకొన్న తరవాత రోడ్ల అభివృద్ధి విషయంలో, తాగునీటి విషయంలో చర్యలు తీసుకొంటూ విద్యుత్ కూడా సక్రమంగా అందిస్తూ రైతులకు భరోసా కల్పించడం జరిగింది. రైతులు పండించిన పంటలు చేతికి వచ్చేనాటికి మార్కెట్‌లో గిట్టుబాటుధరలు ఉండకపోవడంతో వాటిని నిల్వ చేసుకోవడానికి గోదాములు లేవు. ఆ పాలకుల హయాంలో తెలంగాణ పూర్తి వివక్షకు గురైనది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గోదాములు ఎన్ని, ఎక్కడెక్కడ నిర్మించుకోబోతున్నాం? వాటి నిల్వ సామర్థ్యం ఎంత? ఆ వివరాలు చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సోమారపు సత్యనారాయణ: మన రాష్ట్రంలో 60శాతానికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వలసపాలకుల హయాంలో వ్యవసాయం పూర్తిగా నిర్లక్ష్యానికి గురై ఎటువంటి అధ్వాన్న పరిస్థితులలో ఉన్నదంటే ప్రతిసారీ రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం, ఆ తరువాత ప్రభుత్వం కొంత ఎక్స్‌గ్రేషియా ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప రైతులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ఎలా నివారించాలి, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు, వారిని కష్టాల నుంచి గట్టెక్కించడానికి చేపట్టవలసిన చర్యల గురించి ఎవరూ కూడా శ్రద్ధ పెట్టలేదు. కేసీఆర్‌గారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయిన తరవాత వ్యవసాయరంగాన్ని పూర్తిగా బాగుచేయాలనే ఉద్దేశంతో తపిస్తున్నారు. తెలంగాణలోని చెరువులు, కుంటలను పూర్తిగా బాగుచేసేందుకు ఇపుడు కార్యక్రమం చేపట్టారు. పంట చేతికి వచ్చేవరకు రైతులు నకనకలాడతారు. దళారులు రైతుల పంటకు సరైన ధర రాకుండా చేయడంతో చాలా తక్కువ ధరకే రైతులు అమ్ముకోవలసిన పరిస్థితి వచ్చింది. తెలంగాణలో 21లక్షల మెట్రిక్ టన్నుల (మె.ట.) సామర్థ్యం కలిగిన గోదాముల అవసరముంది. 15 లక్షల మె.ట. సామర్థ్యం కలిగిన గోదాములు నిర్మిస్తామని చెప్పారు. ఈ గోదాముల నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుంది? మిగిలిన గోదాముల నిర్మాణం ఎప్పుడు ప్రారంభిస్తారు? రైతులు తమ పంటలను గోదాములలో నిల్వచేసుకున్నా డబ్బులు రావు కాబట్టి రైతుబంధు పథకం పెట్టారు. వారు పండించిన పంట విలువలో 75 శాతం కానీ, రెండు లక్షల రూపాయలు గానీ వడ్డీలేని రుణం పొందేందుకు అవకాశమిచ్చారు. ఆ విధమైన రుణం బ్యాంకులద్వారా అందిస్తారా, ఐకెపి ద్వారా అందిస్తారా? రైతులకు ఇబ్బంది లేకుండా వారికి రుణం అందేలా చర్యలు తీసుకోవాలి. రైతులు ఆత్మహత్యలు చేసుకున్న తరవాత ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం కాకుండా ఆ

పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకోవాలి. శీతల గిడ్డంగుల నిర్మాణానికి 90శాతం సబ్సిడీ వస్తుందని తెలిసింది. మన రాష్ట్రంలో ఎన్ని శీతల గిడ్డంగులు నిర్మించబోతున్నారు? వాటిలో కూడా వివిధ కంపార్ట్‌మెంట్లలో వివిధ స్థాయిలలో టెంపరేచర్ ఉండేలా చేస్తున్నారని తెలిసింది. వ్యవసాయాధారిత పరిశ్రమలు స్థాపించి రైతులకు పంట సమయంలోనే కాకుండా ఇతర సమయాల్లో కూడా పని కల్పించేందుకు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో తెలియజేయాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఏనుగు రవీందర్‌రెడ్డి (ఎల్లారెడ్డి): అధ్యక్షా, 15లక్షల మె.ట. సామర్థ్యం గల 596 గోదాములు నిర్మిస్తున్నందుకు ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గోదాముల్లో రైతులు నిల్వ చేసుకున్న పంటలకు ఎంతవరకు బ్యాంకులు రుణం అందిస్తాయి, ఎంత వడ్డీ విధిస్తున్నాయో చెప్పాలి. మా ప్రాంతంలో పసుపు పండించే రైతులు ఎక్కువగా ఉన్నారు. వారికి కూడా గిట్టుబాటు ధర రావడంలేదు కాబట్టి వారి ఉత్పత్తులు నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజ్‌లు కట్టించే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ టి.హరీశ్‌రావు: అధ్యక్షా, ప్రతి సంవత్సరం రైతులు ఎరువులు దొరకక, మార్కెట్ యార్డుల్లో అమ్ముకోవడానికి తెచ్చిన పంటకు సరైన స్థలం లేక హాలిడే ప్రకటించడంతో ఇబ్బందులు పడడంతోబాటు కొన్ని చోట్ల ధాన్యం కొన్న తరవాత ఎక్కడ నిల్వచేయాలో తెలియక ఇబ్బందులు పడ్డ పరిస్థితులు మనం చూశాం. ఇందాక సోమారపు సత్యనారాయణగారు రైతుబంధు పథకం గురించి అడిగారు మార్కెట్‌లో ఒక్కసారే ధాన్యం ధర తగ్గినపుడు ప్రభుత్వమే ఆ ధాన్యాన్ని గోదాముల్లో నిల్వచేసి రైతులకు అవసరమైన డబ్బును అందించేట్లు చేయాలన్నా సరైన గోదాములు లేక తెలంగాణ ప్రాంతంలో ఇబ్బందులుపడుతున్న పరిస్థితులున్నాయి. ఎరువులు అవసరమైనపుడు అందక రైతులు రోడ్డు ఎక్కడం, లాఠీఛార్జి చేయడంలాంటి పరిస్థితుల గురించి లోతుగా అధ్యయనం చేయమని ముఖ్యమంత్రిగారు మమ్మల్ని ఆదేశించారు. ముందుగానే బఫర్ స్టాక్ తెచ్చి నిల్వచేద్దామంటే సైంటిఫిక్ గోదాములు లేవు. సాధారణ గోదాముల్లో నిల్వ చేస్తే రెండు, మూడు నెలలకే గడ్డకట్టిపోయి పనికిరాకుండా పోతుంది. ఆ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని పూర్తిస్థాయిలో అధ్యయనం చేశాం. రైతుబంధు పథకంకోసం ఎంత విస్తీర్ణంలో గోదాములు కావాలి, ఎరువులు నిల్వ చేయడానికి ఎంత విస్తీర్ణంలో గోదాములు కావాలి, కనీస మద్దతు ధరకు ఎంత ఎంత విస్తీర్ణంలో గోదాములు కావాలో అధ్యయనం చేసిన తరవాత 21 లక్షల మెట్రిక్ టన్నుల (మె.ట.) నిల్వకు కొరత ఉందని తెలిసినది. ఇందులో జిల్లాలవారీగా కూడా ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో ఎంత విస్తీర్ణంలో గోదాములున్నాయి, ఎంత కొరత ఉందో అధ్యయనం చేశాం. మహబూబ్‌నగర్ జిల్లాలో 9లక్షల మె.ట. గోదాముల అవసరముంది. హైదరాబాద్‌లో లక్ష మె.ట. ఎక్కువే ఉంది. నల్గొండలో 3.49లక్షల మె.ట., ఖమ్మంలో 4లక్షల మె.ట., నిజామాబాద్‌లో 6లక్షల మె.ట., మొత్తంగా 21 లక్షల మె.ట. నిల్వకు కొరత ఉంది. రైతుబంధు పథకం అమలుచేయాలన్నా, కనీస మద్దతు ధర కల్పించడానికి మార్క్‌ఫెడ్ ద్వారా కొన్న మొక్కజొన్న, పౌరసరఫరాల శాఖద్వారా కొనే వరి ధాన్యం నిల్వచేయడానికి పూర్తి నాణ్యతా ప్రమాణాల్లో గోదాములు నిర్మించాలని ప్రభుత్వం గుర్తించింది. అందుకోసం రూ.1,024కోట్లతో ఈ సంవత్సరం 15.69 మె.ట. నిల్వ చేయడంకోసం గోదాములు నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అందులో కూడా రాజకీయాలకు అతీతంగా ప్రతిపక్ష శాసనసభ్యుల నియోజకవర్గాలకు ఇవ్వకపోవడం, అధికార సభ్యుల నియోజకవర్గాలకు ఇవ్వాలనే సంకుచిత ధోరణి కాకుండా టెక్నికల్ స్టడీ చేయించి ఎక్కడ అవసరమో అక్కడ నిర్మించడానికి మంజూరు చేయడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రానికి ప్రతి సంవత్సరం 27లక్షల టన్నుల యూరియా, డిఏపి, కాంప్లెక్స్ ఎరువుల అవసరముంది. గతంలో ఎపుడు కూడా లక్షమె.ట. బఫర్ స్టాక్ మాత్రమే పెట్టేవారు. తక్కువ ఉండడంతో అవసరమైనపుడు ఇబ్బంది అవుతుంది. కనుక ఇప్పటినుంచి మూడు లక్షల మె.ట. బఫర్ స్టాక్ పెట్టినచో రైతులకు ఇబ్బంది ఉండకూడదనేది ప్రభుత్వ లక్ష్యం. గోదాములు వెంటనే నిర్వహించి అన్ని జిల్లాలు, నియోజకవర్గాలలో బఫర్ స్టాక్ ఉండేలా చూసి భవిష్యత్తులో రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలని ప్రభుత్వ ఆలోచన. ఇటీవలే ఆమోదం పొందినందున ఆన్‌లైన్ విధానంలో ఈ–ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు పిలిచి పనులను ప్రారంభించడం జరుగుతుంది. ఏయే నియోజకవర్గాలలో ఇచ్చారు, ఎక్కడెక్కడ ఇచ్చారని చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. మీమీ నియోజకవర్గాలలో ఎక్కడెక క్కడ మంజూరు చేశామో లేఖద్వారా తెలియజేస్తాం.

(లేఖలు వచ్చాయని శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు)

లేఖలు వచ్చాయని చెప్పడమే కాదు, కృతజ్ఞతలు చెబితే బాగుంటుంది. వనపర్తి నియోజకవర్గంలో 30వేల మె.ట. సామర్థ్యంతో నిర్మిస్తున్నాం. డి.కె.అరుణగారి నియోజకవర్గమైన గద్వాలలో గోదాములు అసలు లేవు. వనపర్తి నియోజకవర్గంలో 15వేల మె.ట. సామర్థ్యంతో నిర్మిస్తున్నాం. అధికార, ప్రతిపక్షమనే తేడా చూపకుండా ఎంత పారదర్శకంగా ఉన్నామో ఏ విధంగా చేస్తున్నామో చూడమని మిత్రులు అజయ్‌గారికి తెలియజేస్తున్నాను.

రైతుబంధు పథకం గురించి సోమారపు సత్యనారాయణగారు అడిగారు. మార్కెట్‌లో ఒకేసారి ధాన్యం వచ్చినపుడు ధర పడిపోయి

రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులున్నాయి. ఒకరోజు రైతులందరినీ పిలిచి హైదరాబాద్‌లో సమావేశమై వారితో మాట్లాడి, వారి ఇబ్బందులు తెలుసుకొని సాయంత్రానికి జీవో జారీచేశాం. రైతు తాను పండించిన ధాన్యాన్ని మార్కెట్ యార్డుకు తరలిస్తే బ్యాంకులతో సంబంధం లేకుండా ఎక్కడా తిరగాల్సిన అవసరం లేకుండా తన పట్టా పాసుపుస్తకాలను తనఖా పెట్టాల్సిన అవసరం లేకుండా ధాన్యం విలువలో 75శాతం మార్కెట్ కమిటీయే రైతులకు ఇస్తుంది. రైతులు ఆరు మాసాలలోపల ఒక్క పైసా వడ్డీ కట్టకుండా ధాన్యానికి ఎప్పుడు మార్కెట్లో ధర వస్తే అప్పుడు అమ్మి తిరిగి వారు తీసుకున్న అసలు మాత్రమే మార్కెట్ యార్డుకు కట్టే విధంగా చట్టాన్ని తీసుకొచ్చాం.

**10.30 ఉ.** హుజూర్‌నగర్, సూర్యాపేట, కోదాడ మొదలైనటువంటి మార్కెట్ ప్రాంతాల్లో ఈ 'రైతు బందు' పథకాన్ని అధికంగా ఉపయోగించుకుంటున్నారు. ఈ విధంగా మిగతా అన్ని ప్రాంతాల్లో కూడా చేయలంటే ధాన్యాన్ని అన్ని నాణ్యత ప్రమాణాలతో గోడౌన్స్‌ల్లో నిల్వ చేయాలి. చాలా చోట్ల ఇలాంటి గోడౌన్స్ లేనందున రైతులు ఈ పథకాన్ని ఉపయోగించుకోలేక పోతున్నారు. ఏ, ఏ మార్కెట్లల్లో ఎక్కడెక్కడ స్థలం ఉన్నది, ఎక్కడెక్కడ ధాన్యం ఎక్కువగా వస్తుంది, ఎక్కెడెక్కడ గోదాముల అవసరమున్నదనే అంశాన్ని టెక్నికల్‌గా స్టడీ చేసి ఈ 'రైతు బందు' పథకాన్ని అన్ని నియోజకవర్గాల్లో అమలుచేస్తూ– మార్కెట్‌లో సరైన ధర లేని సమయంలో రైతు తన ధాన్యాన్ని అమ్ముకొని ఇబ్బంది పడకుండా సరైన మద్దతు ధరను పొందేందుకే వీలుగా ఈ 'రైతు బందు' పథకాన్ని ఎఫెక్టివ్‌గా ఉపయోగిస్తున్నాము. ఫర్టిలైజర్స్ స్టోరేజీనీ, M.S.P ఆపరేషన్స్‌ను దృష్టిలో పెట్టుకొని వీటిని సాంక్షన్ చేయడం జరిగిందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. శీతల గిడ్డంగుల ఏర్పాటు గురించి అడిగిన విషయాన్ని కూడా ఆలోచిస్తున్నాము. కొన్ని ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో నిర్మించుకున్న కొన్ని గిడ్డంగులు నిరుపయోగంగా ఉన్నప్పటికి కూడా వాటికి కరెంటు బిల్లులు చెల్లించవలసి వస్తుంది. ఏ, ఏ జిల్లాల్లో ఏ పంటలు పండుతున్నాయి, ఎక్కడెక్కడ ఇవి అవసరం, ఎక్కడెక్కడ ఫీజిబిలిటి ఉన్నదనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక మార్కెట్ స్టడీకి ఆదేశించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా 25శాతం సబ్సిడీ తీసుకునే అవకాశం ఉంది. గతంలో వీటిని ప్రైవేట్‌వాళ్లు నిర్మించడం జరిగింది. ఇప్పుడు వాటిని మార్కెట్స్‌లోని నిర్మించుకొని కేంద్రం ఇచ్చే నిధులను కూడా టైఅప్ చేసుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. Now that is under examination of the Government. రిపోర్ట్స్ వచ్చిన వెనువెంటనే దానిపై కూడా చర్యలు తీకుంటాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

*681-Q.- Sarvasri Challa Vamshichand Reddy, Nallamothu Bhaskar Rao and Ajay Kumar Puvvada:- Will the Minister for Home be pleased to state:

(a) whether it has been brought to the notice that several Clubs and Pubs are carrying out illegal activities in surrounding areas of Hyderabad;

(b) if so, the details thereof and action taken in the matter?

Minister for Home (Sri Naini Narsimha Reddy):- (a) No Sir.

(b) Does not arise.

*597-Q.- Sarvasri Manchireddy Kishan Reddy, Dayakar Rao Errabelli, Manganti Gopinath, Anumula Revanth Reddy, G. Sayanna, Smt. Aruna D.K., Sarvasri Ajay Kumar Puvvada, Jeevan Reddy Thatiparthi and Tammannagari Ram Mohan Reddy:- Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

(a) whether it is a fact that Government is contemplating to mobilize financial resources by selling Government Lands and Building;

(b) if so, the details of such lands and buildings proposed to be sold; and

(c) the alternative administrative arrangements to be made to the departments likely to be effected?

Deputy Chief Minister (Sri Md. Mahmood Ali):- (a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise.

*790-Q.- Sarvasri Guvvala Balaraju, Ashannagari Jeevan Reddy, Rasamai Balakishan, Vemula Veeresham, Smt. Ajmeera Rekha, Sarvasri Malipeddi Sudheer Reddy and Chinta Prabhakar:- Will the Minister for S.T. Welfare and Tourism and Culture be pleased to state:

(a) whether it is a fact that a State Level Body called Samskruthika Sarathi has been created to disseminate information of different Government policies and schemes;

(b) whether it is also a fact that the services of Telangana Kalakarulu will be utilized for the said purpose;

(c) if so, the details thereof?

Minister for S.T. Welfare & Trourism and Culture (Sri Azmeera Chandulal):- (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Government have accorded permission to appoint artists not exceeding 550, for this purpose.

*704-Q.- Sri N.V.S.S. Prabhakar:- Will the Minister for S.T. Welfare & Tourism and Culture be pleased to state:

(a) the steps taken to develop Golconda Fort after celebrating the Independence Day on 15th August;

(b) the quantum of funds allocated for the development of slum areas near the for; and

(c) the steps taken on encroachers of fort areas?

Minister for S.T. Welfare and Culture (Sri Azmeera Chandulal):- (a) The Golconda Fort is a protected monument under the control of Archaeological Survey of India, Government of India.

After 15-08-2014, several steps have been taken by Archaeological Survey of India for conservation of Historical Structures within Golconda Fort with an outlay of Rs. 65.90 Lakhs.

The State Government have also taken up works to improve Sound and Light show at Golconda Fort with an outlay of Rs. 120.00 Lakhs.

(b) 13 works at a cost of Rs. 120.01 lakhs were sanctioned in 14 slums near the Golconda Fort by the Greater Hyderabad Municipal Corporation (GHMC).

(c) Show-cause notices were issued to 113 unauthorized constructions in the prohibited and regulated areas of Golconda Fort by Archaeological Survey of India.

*751-Q.- Sri Bigala Ganesh:- Will the Minister for Irrigation be pleased to state:

(a) whether it is a fact that huge damage is causing due to erosion by Phulong River in Nizamabad town;

(b) if so, the extent of damage caused in and around Nizamabad;

(c) whether there is any proposal to construct flood banks on either side of the river;

(d) if so, the details thereof?

Minister for Irrigation (Sri Thanneeru Harish Rao):- (a) & (b) Phulong River is a seasonal river. During floods it sometimes causes minor erosion in its course.

(c) & (d) No such proposal is there for construction of flood banks in Phulong River.

*721-Q.- Sarvasri Vemula Prashanth Reddy, Guvvala Balaraju, Vemula Veeresham, Aroori Ramesh, Durgam Chinnaiah, Manohar Reddy Dasari, B. Sanjeeva Rao and Challa Dharma Reddy:- Will the Minister for Excise and Sports and Youth Services be pleased to state:

(a) whether it is a fact that the Government has decided to promote sports and games in the State;

(b) if so, the measures taken so far for the said purpose;

(c) whether the Government has decided to construct Mini Stadiums in all districts;

(d) if so, the details thereof?

Minister for Excise & Sports and Youth Services (Sri T. Padma Rao):- (a) Yes Sir.

(b) Steps are taken to encourage sports persons from the State by providing incentives for outstanding achievements and to create sports infrastructure.

(c) Yes Sir.

(d) The Government have decided to Construct Mini Stadia in all Districts in a phased manner.

*626-Q.- Sarvasri Bhatti Vikramarka Mallu, Patlolla Kista Reddy, Smt. Aruna D.K. and Sri Ajay Kumar Puvvada:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that Cyber Crime has increased in Hyderabad City during the past few years;

(b) if so, the details of such Cyber Crimes cases registered during the last five years; and

(c) the action taken in this regard?

Minister for Home (Sri Naini Narsimha Reddy):- (a) Yes Sir.

(b) Cyber Crimes cases registered during the last five years:

| Sl.No. | Units | 2011 | 2012 | 2013 | 2014 |
|---|---|---|---|---|---|
| 1. | Hyderabad City | 74 | 48 | 167 | 373 |
| 2. | Cyberabad | 31 | 62 | 109 | 259 |
| | Total | 105 | 110 | 276 | 632 |

(c) The action taken in this regard:

(1) The Government of Telangana State has taken several steps to prevent the crime rate in the State.

(2) Cases are being registered promptly and investigated thoroughly.

(3) The Government has launched public awareness campaign against crimes and frauds in Telangana State.

(4) News Items are being published periodically both in vernacular and electronic media to bring awareness among the public. All the police websites do have information and alerts on this issue.

MR.SPEAKER: The Question Hour is over. Remaining questions are deemed to have been answered.

## ప్రభుత్వ తీర్మానములు

### 1. ప్రభుత్వ లెక్కల సమితి సభ్యుల ఎన్నిక గురించి

SRI T. HARISH RAO : Speaker Sir, I beg to move:

" That the Members of this House do proceed to elect 9 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2015-2016, in the manner required under Rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly."

### 2. అంచనాల సమితి సభ్యుల ఎన్నిక గురించి

Sir, I beg to move:

" That the Members of this House do proceed to elect 9 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2015-2016, in the manner required under Rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly."

### 3. ప్రభుత్వ రంగ సంస్థల సమితి సభ్యుల ఎన్నిక గురించి

Sir, I beg to move:

" That the Members of this House do proceed to elect 9 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2015-2016, in the manner required under Rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly."

MR.SPEAKER: Motions moved. The question is:

" That the Members of this House do proceed to elect 9 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2015-2016, in the manner required under Rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly."

" That the Members of this House do proceed to elect 9 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2015-2016, in the manner required under Rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly."

" That the Members of this House do proceed to elect 9 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2015-2016, in the manner required under Rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly."

(PAUSE)

Motions were adopted unanimously.

## ప్రకటన

### ప్రభుత్వ లెక్కల సమితి, అంచనాల సమితి మరియు ప్రభుత్వ రంగ సంస్థల సమితి సభ్యుల ఎన్నిక షెడ్యూల్ గురించి

MR.SPEAKER: In accordance with the practice for conduct of elections to the Committee of Public Accounts, the Committee on Estimates and Committee on Public Undertakings for the year 2015-2016 according to the principle of proportional representation by means of single transferable vote, I fix up the following programme:

Last date for filing of nominations : Upto 3.00 pm on 23-3-15.

Date of scrutiny of nominations : At 5.00 pm on 23-3-2015.

Last date for withdrawal of candidatures : Upto 3.00 pm on 24-3-2015. Date on which a poll shall, if necessary, be held : Between 10 am and 1 pm on 25-3-2015

Now I request the Ministers to move the demands.

## 2015-2016 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

SRI T. HARISH RAO : (Deputizing the Hon'ble Chief Minister): Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.6153,91,39,000/- under Demand No. XXI (21) – Social Welfare."

SRI T. HARISH RAO : (Deputizing the Hon'ble Chief Minister): Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.1105,36,06,000/- under Demand No. XXIV (24) – Minorities Welfare."

" That the Government be granted a sum not exceeding Rs.873,63,77,000/- under Demand No. XVIII (18) – Housing."

SRI CHANDULAL AZMEERA - Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.3309,05,18,000/- under Demand No. XXII (22) – Tribal Welfare."

SRI JOGU RAMANNA: Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.2172,18,59,000/- under Demand No. XXIII (23) – Backward Classes Welfare."

SRI TUMMALA NAGESHWAR RAO: Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.1559,39,38,000/- under Demand No. XV (25) – Women, Child and Disabled Welfare."

## కోత తీర్మానముల ప్రతిపాదన

DEMAND NO. XVIII - HOUSING

Sri S.A. Sampath Kumar:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.873,63,77,000/- for Housing Rs. 100/-

అర్హులైన అనేక మంది లబ్దిదారులను ఇందిరమ్మ గృహాల జాబితా నుండి తొలగించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.873,63,77,000/- for Housing Rs. 100/-

ఇందిరమ్మ గృహాలకు సంబంధించి పెండింగ్ బిల్లులను విడుదల చేయనందుకు నిరసనగా.

Dr. K. Laxman:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.873,63,77,000/- for Housing Rs. 100/-

రాజీవ్ స్వగృహ పథకంలో భాగంగా నిర్మిస్తున్న 10 వేల ఇండ్లను పూర్తి చేయడానికి నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.873,63,77,000/- for Housing Rs. 100/-

ముషీరాబాద్‌లోని అన్నానగర్, L.B. Nagar, Bagath Singh Nagar, Lambadi Thanda లో వుంటున్న S.C./S.T. మురికివాడల ప్రజలకు ఇళ్ళ నిర్మాణానికి నిధులు కేటాయించనందున.

Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.873,63,77,000/- for Housing Rs. 100/-

గత ప్రభుత్వ కాలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ఇంతవరకు నిధులను విడుదల చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.873,63,77,000/- for Housing Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం తన మానిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం పేదలకు డబుల్ బెడ్ రూం కట్టిస్తానని, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు అమలు చేయడం లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.873,63,77,000/- for Housing Rs. 100/-

మరుగుదొడ్ల సౌకర్యంలో రెండు గదులతో పక్కా ఇండ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.873,63,77,000/- for Housing Rs. 100/-

ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సి.ఐ.డి. విచారణ పూర్తి చేసి, నిందితులను గుర్తించడంలో విఫలమైన ప్రభుత్వ చర్యల గురించి.

To reduce the allotment of Rs.873,63,77,000/- for Housing Rs. 100/-

ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై విచారణ జరిపించనందులకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.873,63,77,000/- for Housing Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో, చర్ల మండలం, కుదునూరు గ్రామంలో దళితులకు, గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.873,63,77,000/- for Housing Rs. 100/-

రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం ద్వారా ప్రారంభించిన ఇండ్లు అసంపూర్తిగా మిగిలిపోయిన వాటికి బిల్లులు మంజూరు చేసి, పూర్తి

చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు, బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.873,63,77,000/- for Housing Rs. 100/-

భద్రాచలం పట్టణ ప్రజలకు తక్కువ రేటుకే ఇసుక యిప్పించాలని, ఇందిరమ్మ ఇండ్లకు మరియు గిరిజనులకు ఉచితంగా ఇప్పించాలని, గ్రామ పంచాయితీ ద్వారా గ్రామ సభ నిర్వహించి గ్రామ కమిటీని ఎన్నుకొని ర్యాంపు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXI - SOCIAL WELFARE

Sri S.A. Sampath Kumar:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

రాష్ట్రంలోని అనేక సంక్షేమ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

పలు సాంఘీక సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థులకు నాసిరకం ఆహారాన్ని అందిస్తున్నందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు పెట్టడానికి రూల్స్ రూపొందించి, వాటికి నోడల్ ఏజెన్సీ ద్వారా ఖర్చు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులు 17 శాతం, 9 శాతం పెంచాలని, శాఖలవారిగా కేటాయించే బడ్జెట్‌తో పాటు సబ్ ప్లాన్ కింద ప్రత్యేకంగా కేటాయించే నిధులు నోడల్ ఏజెన్సీ ద్వారా ఖర్చు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీ నిధులను దళిత వాడలలో మౌళిక సదుపాయాల కల్పనకు, హాస్టళ్ళు, విద్యా రంగాలలో ఖర్చుచేయాలని, ఆ సంవత్సరం ఖర్చు చేయగా మిగులు బడ్జెట్‌ను వచ్చే సంవత్సరానికి కలిపి ఖర్చు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీలకు బడ్జెట్‌లో నిధుల మాదిరిగా సబ్‌ప్లాన్ మాదిరిగా భూమిలో కూడా వాటా కేటాయించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీస్ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, అనేక రకాల వివక్షతలను రూపుమాపాలని, హీనంగా, వివక్షతతో చూస్తున్న ఈ వర్గాల వారికి సామాజిక భద్రత కల్పించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీలకు 3 ఎకరాల భూమి కేటాయింపు అమలు చేయాలని, అన్యాక్రాంతమైన అసైన్డ్ ప్రభుత్వ భూములను వశపర్చుకొని భూమిలేని పేదలకు పంచాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న సామాజిక దాడులు, దౌర్జన్యాలను అరికట్టాలని, వివక్ష రూపాలను శాశ్వతంగా రూపుమాపాలని, ప్రభుత్వం తగిన ప్రసార మాధ్యమాల ద్వారా నిరంతరం ప్రచారం చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీలు యితర బలహీనవర్గాల వారిపై చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలనాసరంగా సజీవదహనాలు, హత్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మూఢ నమ్మకాలను విముక్తి కలిగించేదుకు అవసరమైన చైతన్యం కల్పించేందుకు ప్రయత్నించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీలపై సామాజిక దాడులు, వివక్ష రూపాలను రూపు మాపేందుకు జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

విద్యార్థులకు పెండింగ్‌లో వున్న స్కాలర్‌షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని దరఖాస్తు చేసుకున్న వారందరికి సకాలంలో మంజూరు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

సంక్షేమ హాస్టళ్ళలో సన్నబియ్యం క్వాలిటీ, క్వాంటిటి పెంచాలని, అదేవిధంగా మెనూ ఛార్జీలు పెంచాలని, కనీస వసతి సౌకర్యాలు మెరుగుపర్చాలని, వైద్య సౌకర్యం కల్పించాలని, ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని దానికి తగిన బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

టి. ఆర్. ఎస్. ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో కులాంతర వివాహం చేసుకున్న వారికి 1 లక్ష రూపాయలు, ప్రభుత్వ ఉద్యోగం, సామాజిక రక్షణ కల్పిస్తామని యిచ్చిన హామీని 9 నెలల కాలంలో అమలు జరపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

కులాంతర వివాహాలు చేసుకున్నవారికి 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఇంటి స్థలం, 3 ఎకరాల భూమి, రక్షణ చట్టం, విస్తృత ప్రచారం, సంక్షేమ పథకాలలో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ షెడ్యూల్ కులాలవారికి సబ్సిడీలో రుణాలను బ్యాంక్‌ల ద్వారా ఇచ్చేందుకు కఠినమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXII - TRIBAL WELFARE

Sri C. Vamshi Chand Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన తాండాలను పంచాయితీలుగా గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

అనేక గిరిజన వాడలలో మౌలిక సదుపాయాలను కల్పించలేక పోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్ సౌకర్యం కల్పించ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించ లేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన వాడలలో అంటువ్యాధుల ప్రబలతను నియంత్రించ లేకపోయినందుకు నిరసనగా.

Dr. K. Laxman:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

SC, ST ల భూ పంపిణీకోసం భూమి కొనుగోలు చేయడానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని టేకులగూడెం గ్రామంలో గోదావరి నదిపై ఎత్తిపోతల పథకం I.T.D.A. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిర్మించిన లిఫ్టు రిపేరులో వుంది. గిరిజన రైతులకు సాగునీరు అందుటకు లిఫ్టు మరమ్మత్తు చేయమని, I.T.D.A. వారిని కోరినా నిధులు మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని వాజేడు మండలం కడికలు గ్రామంలో గోదావరి నదిపై ఎత్తిపోతల పథకం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా I.T.D.A. నిర్మించిన లిఫ్టు రిపేరులో వుండి గిరిజన రైతులకు సాగునీరు పంటపొలాలకు యివ్వటం లేదు. ఆ ఎత్తిపోతల పథకం మరమ్మత్తు చేయమని I.T.D.A. అధికారులకు విజ్ఞప్తి చేసినా నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం పట్టణ కేంద్రంలో గిరిజన విలువిద్యాకారులకు ప్రత్యేక ప్రాంగణం మరియు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని I.T.D.A. వాటిని ప్రభుత్వాన్ని కోరినప్పటికి ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

భద్రాచలం I.T.D.A. పరిధిలో B.Ed., పూర్తి అయిన గిరిజన అభ్యర్థులకు ఏజెన్సీ D.S.C. స్పెషల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికి ఏజెన్సీ స్పెషల్ D.S.C. పెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో Daily wage worker గా 20 సంవత్సరాల నుండి పని చేయుచున్న కార్మికులను రెగ్యులర్ చేయమని విజ్ఞప్తి పలు పర్యాయాలు కోరినప్పటికి ప్రభుత్వం, I.T.D.A. స్పందించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

ఐ.టి.డి. ఎ.లలో ఐ. ఎ. ఎస్. స్థాయి అధికారులను కనీసం మూడు సంవత్సరాలు కొనసాగించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని, ప్రభుత్వమే జి.సి.సి. ద్వారా కొనుగోలు చేయాలని కోరుతున్నా పట్టించుకోకుండా, మధ్యదళారులను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

ఐ.టి.డి.ఎ. సంస్థల్లో సి.ఆర్.టి. దినసరి కూలీ వ్యవస్థను రద్దు చేయాలని, రెగ్యులర్ స్థాయిలో పూర్తి వేతనంతో నియమించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకులాలకు సరైన సమయంలో మెస్ ఛార్జీలు, వేతనాలు, పెట్టెలు, దుప్పట్లు వంటి సౌకర్యాలు, అతిధి ఉపాధ్యాయులకు వేతనాలు లేకపోవడం, వందలాది పోస్టులు ఖాళీగా ఉండటంవల్ల విద్యార్థుల చదువులు నష్టపోతున్న విషయాలు ప్రభుత్వం దృష్టికి తెస్తున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకులాలకు రాష్ట్ర విభజన తర్వాత ఒక ఐ.ఎ.ఎస్. స్థాయి అధికారి నియామకం లేకపోవడంవల్ల ఇన్‌ఛార్జిల పాలన కారణంగా సరైన విధాన నిర్ణయాలు చేయలేకపోవడంతో అనేక యిబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని పరిశీలించకపోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకులాల్లో కుక్, కిచెన్ హెల్పర్‌లుగా పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులు అనారోగ్యంతో బాధపడుతున్నందుకు వారికి పదోన్నతి కల్పించి, గురుకుల బైలాను మార్పు చేయించి అటెండర్లుగా కన్వర్షన్ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకుల పాఠశాలల యందు పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని, వేతనాలు పెంచాలని, యితర సౌకర్యాలు పెంచాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గురుకులాల్లో పనిచేస్తున్న ఎ. ఎన్. ఎం.లకు స్టాఫ్ నర్సుగా ట్రైనింగ్ యిప్పించుట మరియు 6 సంవత్సరాలు/12 సంవత్సరాలు, 18 సంవత్సరాలు, 24 సంవత్సరాల సర్వీసు వున్న వారికి స్పెషల్ గ్రేడ్ స్కేల్ వర్తింప చేయాలని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గురుకులాల్లో అర్హులైన బోధనేతర సిబ్బందికి టీచింగ్ విభాగానికి మార్పు కోరుతూ అనేక పర్యాయాలు విన్నవించుకున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకుల కళాశాలల్లో/అప్‌గ్రేడెడ్ జూనియర్ కళాశాలల్లో నూతనంగా ప్రారంభించిన పాఠశాలలు/కళాశాలల్లో బోధనేతర సిబ్బంది పోస్టుల మంజూరుకై ప్రభుత్వానికి పంపబడిన ప్రతిపాదనను ఆమోదించకుండా నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకులం కేంద్ర కార్యాలయం/ఐ.టి.డి.ఎ. పరిధిలోని గురుకుల సెల్స్ పరిధిలో డిప్యూటీ సెక్రెటరీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సూపరింటెండెంట్, యు.డి.సి. జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, అటెండర్లు, యితర బోధనేతర సిబ్బంది పోస్టుల మంజూరుకై ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలను నేటికి ఆమోదించ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేసే అన్ని రకాల రుణాలు మంజూరు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలకు సంబంధించిన అన్ని సొసైటీలను ఒకే డైరెక్టరేట్ గొడుగు కిందకు తీసుకురావడానికి ఉపాధ్యాయ సంఘాలతో కలిసి కృషిచేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సొసైటీ కార్యాలయాల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి హెల్త్ కార్డులను అందరికి వర్తింపజేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకులం సెల్స్‌కు బడ్జెట్ కేటాయించాలని, 010 హెడ్ క్రింద ప్రతి నెలా జీతాలు యివ్వాలని, ఎంసెట్ కోచింగ్ నడిపిస్తున్న కళాశాలల నాన్ టీచింగ్ సిబ్బందికి జి. ఓ. ప్రకారం అలవెన్సులు యివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

ఖమ్మం, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో వున్న పోడు భూములను రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

ఎస్.టి., ఎస్.సి., బి.సి. రైతులకు మూడు ఎకరాల భూకేటాయింపులో భాగంగా ఇంతవరకు సరైన చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

రాష్ట్ర వ్యాపితంగా అన్ని మండలాలను పంచాయితీలుగా గుర్తించాలని కోరుతూ.

DEMAND NO. XXIII-BACKWARD CLASSES WELFARE

Sri S.A. Sampath Kumar:- Speaker Sir, I beg move:

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

ముదిరాజ్ కులస్థులను B.C.-D నుండి B.C.-A జాబితాలోకి మార్చేందుకు త్వరితగతిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg move:

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

రాష్ట్రంలో లక్షలాది మంది చేతివృత్తిదారుల ఫెడరేషన్లకు బడ్జెట్‌లో కేటాయించే అరకొర నిధులలో పూర్తి నిధులు ఖర్చు చేయడంలేదు. జనాభాలో అత్యధిక జనాభా కలిగిన వారి సంక్షేమాన్ని విస్మరిస్తున్నారు. కాబట్టి చేతివృత్తిదారులకు సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

చేతి వృత్తిదారుల ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, చేతి వృత్తులను ఆధునికరించాలని, ప్రత్యామ్నాయ వృత్తిని ఎంచుకున్న వారికి శిక్షణ, ఉపాధి, రుణ సౌకర్యం కల్పించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

చేతి వృత్తిదారుల పిల్లలకు చదువులు, ఉపకార వేతనాలు, కుటుంబాలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

రజకులకు ముడిసరుకు సబ్సిడిపై సరఫరా చేయాలని, దోభీఘాట్ల నిర్మాణానికి రుణ పరిమితి పెంచి, ఇవ్వాలని, ప్రభుత్వరంగ సంస్థలు, ఆస్పత్రుల బట్టలను కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా వాస్తవ వృత్తిదారుల సొసైటీలకే ఇచ్చి, ఉపాధి కల్పించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

గొర్రెలు, మేకల పెంపకం దారులకు అన్ని జిల్లాల్లో ఎన్.సి.డి.సి. రుణాల అందేలా కృషి చేయాలని, అడవులు, చెరువులు, శిఖం భూములు, ప్రభుత్వం భూముల్లో ఉచితంగా మేపుకునే అవకాశం కల్పించాలని, పెంపకం దారులకు ప్రమాద భీమా, ఎక్స్‌గ్రేషియా, దొంగలు, భూస్వాముల దాడుల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ.

Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్‌కు అవసరమైన నిధుల కేటాయింపులో విఫలమైన ప్రభుత్వ చర్యలకు నిరసనగా.

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

రాష్ట్రంలో వున్న బి.సి. సంక్షేమ శాఖ అధిక నిధులు కేటాయించనందుకు నిరసనగా.

DEMAND NO. XXIV - MINORITY WELFARE

Sri Challa Vamshi Chand Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

ముస్లింలలో బాల్య వివాహాలను అరికట్టలేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

ముస్లిం బాలికల కాంట్రాక్ట్ వివాహ్ సంఘటనలను అరికట్టలేక పోయినందుకు నిరసనగా.

Smt. D.K. Aruna:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

షాదిముబారక్ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేయలేకపోతునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

అరబ్ షేక్‌లతో ముస్లిం బాలికల బలవంతపు వివాహాలను అరికట్టలేక పోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

అర్హులైన నిరుపేద ముస్లింలకు హజ్ యాత్రకు ఆర్థిక సహాయాన్ని చేయలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

ముస్లిం మైనార్టీలలో ఉన్న పేదరికాన్ని తగ్గించడానికి చర్యలను చేపట్టనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

మైనార్టీలకు, వికలాంగులకు కూడా కేటాయించే నిధులు సక్రమంగా వారి సంక్షేమానికే ఖర్చు చేయాలన్నా సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

రాష్ట్రంలో మైనార్టీ కార్పొరేషన్ అంటే కేవలం గుడులు, మసీదులు, కట్టే కార్పొరేషన్లుగా ఉపయోగపడటం ఆయా వర్గాల ఉపాధి, సంక్షేమం, నివాస ప్రాంతాల అభివృద్ధి తదితర సౌకర్యాలు తీర్చే విధంగా పనిచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు నగరంలో పనిచేస్తున్న ఉర్దూ టీచర్సకు వేతన బకాయిలు ఇవ్వాలని, టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, ఉర్దూ అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు వేతనాలు ఇవ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

రాష్ట్రమైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉన్నతాధికారి జనరల్ మేనేజర్ సయ్యద్ విలాయట్‌హుస్సేన్ బోగస్ సర్టిఫికేట్‌తో చలామణి అవతున్న విషయంలో పరిశీలించి, వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

రాష్ట్ర మైనార్టీల అభివృద్ధికి సచార్, రంగానాథ్ మిశ్రా కమిటీ సిఫారసులను అమలు చేయాలని కోరుతూ.

DEMAND NO. XXV - WOMEN, CHILD AND DISABLED WELFARE

Dr. T. Ram Mohan Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలోని అంగన్ వాడి కేంద్రాలన్నింటికీ సొంత భవనాలను సమకుర్చలేక పోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలో అనేక అంగన్ వాడి కేంద్రాలలో వసౌలిక సదుపాయాలను కల్పించలేక పోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలోని గర్భినీలందరికి పౌష్టికాహారంను అందించక పోతున్నందుకు నిరసనగా.

Sri S.A. Sampath Kumar:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

వికలాంగుల కుటుంబాలలో జీవన ప్రమాణాలను పెంచలేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలో భ్రూణ హత్యలను నియంత్రణ చేయలేక పోతున్నందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిన్నందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలో మహిళా జనాభాకు అనుగుణంగా బడ్జెట్‌లో స్త్రీ, శిశు సంక్షేమానికి 30% బడ్జెట్ కేటాయించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మీ పథకం సక్రమంగా అమలు చేయనందుకు, నిబంధనలు సరళతరం చేయనందుకు, దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లో డబ్బులు చెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది ఒటరి మహిళల సామాజిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధ్యయన కమిటీ వేయాలని, వారికి భద్రత, ఉపాధి, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం 2012 డి. ఎస్.సి. వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు తక్షణం భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

2014 నవంబర్ 18న చలో హైదరాబాద్ సందర్భంగా పెన్షన్‌తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని కోరుతున్న పట్టించుకోనందుకు, వేతనాలు నెలనెలా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నందుకు నిరసనగా.

MR.SPEAKER: Motions moved.Cut motions from 1 – 88 are deemed to have been moved.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

1. డా.కె.లక్ష్మణ్ గారు రాష్ట్రంలోని దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు, సిబ్బందికి ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించుట గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

2. శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ గారు మధ్యాహ్న భోజన పథకంలో వంట కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని మరియు ఈ పథకంలో మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

3. శ్రీ సున్నం రాజయ్య గారు రాష్ట్రంలో మూసివేసిన పరిశ్రమలను తిరిగి తెరిపించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

## జీరో అవర్

శ్రీ దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి): అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలోని చాలా వెనుకబడిన ప్రాంతం అయిన బెల్లంపల్లి నియోజకవర్గంలో 1926 సంవత్సరంలో సింగరేణి యాజమాన్యం ఆ ప్రాంతంలో బొగ్గు బావులను పెట్టడం జరిగింది. సింగరేణి సంస్థ అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం ద్వారా బొగ్గు బావులకు భూమిని లీజు కోసం అనుమతి తీసుకోవడం జరిగింది. ఇప్పుడు అక్కడ ఉన్నటువంటి బొగ్గు బావులు వేరే ప్రాంతానికి తరలిపోయినప్పటికి, బెల్లంపల్లి పట్టణంలో అక్కడి ప్రాంతంలో ఇండ్లను నిర్మించుకొని గత 50-60 సంవత్సరాల నుంచి అదే ప్రాంతంలో ఉంటున్న ప్రజలకి సింగరేణి యాజమాన్యం ఇండ్లకు సంబంధించిన పట్టాలు, హక్కులు ఇవ్వనందున అక్కడి ప్రజలు చాలా నష్టపోవడం జరుగుతున్నది. కాబట్టి, సింగరేణి యాజమాన్యంతో ప్రభుత్వం చర్చించి ఆ ప్రాంతంలో ఇండ్లను నిర్మించుకొని గత 50-60 సంవత్సరాల నుంచి ఉంటున్నటువంటి ప్రజలకు ఇండ్ల పట్టాలను, హక్కులను ఇప్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న (అటవీ శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోటు చేసుకోవడం జరిగింది.

سری ٹی۔راجا سنگھ (Sri T.Raja Singh): اسپیکر صاحب! حلقہ اسمبلی گوشہ محل کے بیگم بازار علاقہ میں ایک Fish Market ہے۔اس فش مارکٹ کے فروغ کے لئے National Fishing Development Board کے ذریعہ Rs.2,25,00,000/- اور مونسپل کارپوریشن کے ذریعہ Rs.3,00,000/- پچھلے 2009 میں منظور ہوئے تھے،لیکن وہاں پر کچھ لوگ illegal قبضہ کرکے اور وہاں کے کچھ لوگوں Heritage Department میں لیٹر دے کر Fish Market کے کچھ part کو heritage میں ڈال دیا۔میں آپ سے یہ گزارش کرنا چاہتا ہوں کہ Model Fish Market کے لئے جو Rs.5,25,00,000/- جو sanction ہوئے ہیں، اس کے صحیح استعمال کے لے اس مارکٹ کی تعمیر کے لئے میں ہمارے منسٹر صاحب سے یہ گزارش کرتا ہوں کہ تھوڑا سا وقت نکال کر اگر Fish Market کو visit کریں گے تو ایک Model Fish Market بنے گا،اور اسپیکر صاحب! کرانہ مارکٹ بہت بڑا مارکٹ ہے بیگم بازار کے علاقہ میں،وہاں پر رہنے والے راجستھانی سماج کے،مارواڑی سماج کے،جین سماج کے،ایسے بہت سارے لوگ اس مارکٹ کے اطراف رہتے ہیں،وہ Fish Market کی گندگی کی وجہ سے وہاں کے لوگوں کو اتنی پریشانی جھیلنی پڑ رہی ہے جس کو ہم بتا نہیں سکتے۔میں آپ سے یہ گزارش کرتا ہوں کہ ہمارے منسٹر صاحب سے بھی گزارش کرتا ہوں کہ اس علاقہ کا دورہ کریں تو ایک Model Fish Market بنانے میں ایک بہت ہی اچھا تعاون رہے گا۔شکریہ۔

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ (వాణిజ్య పన్నుల శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన బేగంబజార్ మార్కెట్ విషయాన్ని నోటు చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిష్కారిస్తాం.

శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల్): అధ్యక్షా, మొన్న సభలో ఒక అంశంపై చర్చ జరుగుతున్న సందర్భంలో నేను మహిళల యొక్క గౌరవం తగ్గించే విధంగా చేస్తున్నటుగా ఒక మహిళ సభ్యురాలు చెప్పడం జరిగింది. ఆ విధంగా మాట్లాడిన మహిళసభ్యురాలు ★★ చాలా వార్త పత్రికల్లో వచ్చిన అంశాల కటింగ్స్‌ను మీకు పంపిస్తాను. ప్రజా సమస్యలపై మాట్లడితే 'మహిళలు సిగ్గుపడే విధంగా వ్యవహరిస్తున్నావని' చెప్పిన మహిళ ఈ విషయంలో గౌరవంగా వ్యవహరించారా? అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ టి. పద్మారావు (ఎక్సైజ్ శాఖ మంత్రి): గౌరవ సభ్యురాలు కేవలం కొన్ని మీడియాల్లో, వార్త పత్రికల్లో వచ్చిన అంశాల ఆధారంగా ఇతరులపై వ్యాఖ్యానాలు చేస్తారా. లేదా, నిజాలు తెలుసుకోనే ప్రయత్నం ఏమైనా చేస్తారా? ఆ మహిళ సభ్యురాలు నాకు చెల్లెలుతో సమానం. ఈ విషయంపై నేను కానీ, గౌరవ సభ్యురాలు కానీ ఏమైనా చెప్పామా? వార్తపత్రికల్లో వచ్చిన అంశాల ఆధారంగా ఇక్కడ మాట్లాడితే ఎలా? ★★ ఏదో యాక్టివిటీస్‌లో వచ్చి ఉండొచ్చు. అవసరమయితే అతని పై యాక్షన్ తీసుకోండి. కానీ, ఇలా మాట్లాడం ఏమి పద్ధతి?

**10.45 ఉ.** శ్రీమతి జి. సునీత (ఆలేరు): అధ్యక్షా, ఒక గౌరవ సీనియర్ సభ్యురాలై వుండి, పేపర్ లో వచ్చిన ఒక స్టేట్‌మెంట్‌ని పట్టుకుని ఈ రోజు ★★ దానిని ప్రూవ్ చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని నేను అడుగుతున్నాను. ఆ రోజు వచ్చింది నేను సైన్ చేసి పాస్ ఇచ్చి పంపించిన నా పర్సనల్ పి.ఆర్.ఓ. గౌరవ సభ్యులు ఎంతో మంది మేము యాదగిరి గుట్ట దర్శనానికి వస్తున్నాము, మాకు అక్కడ ఏమైనా దర్శన సదుపాయాలు కల్పించడాని అవకాశం వుంటుందా అన్న విషయం చూసేందుకు నేను ఒక పి.ఆర్.ఓ ని నియమించాను. అతని పేరు ప్రకాష్. You can check the footage from the CC cameras. The person who has entered into lobby is Mr.Prakash. I have appointed him as my private PRO. ఎవరైనా మన వాళ్లు దర్శనానికి వస్తే అక్కడ దర్శనానికి సహాయం చేయడానికి అతనిని నియమించడం జరిగింది. వారు ఈ రోజు ఒక నింద వేసేప్పుడు, ఒక ఆరోపణ చేసేప్పుడు, నేను చాల మంచిదానను అయినా నా మీద ఒక మాట అన్నారు. మీరు పేపర్ స్టేట్‌మెంట్‌ని గురించి పాయింట్ అవుట్ చేస్తున్నారు, పేపర్ లో మరో స్టేట్‌మెంట్ కూడా వచ్చింది. మరి మేము కూడా దీనిని గురించి మాట్లాడవచ్చునా అధ్యక్షా. ★★ దీనికి ఏమి చెప్పాలి, మేము పేపర్ లు చూసి చదివి చెప్పం. జరిగినవి జరిగాయి కాబట్టి మీరు అక్కడ వున్నారు, మేము ఇక్కడ వున్నాము. మేము ప్రజల్లో పోరాటం చేసి ఇక్కడకు వచ్చాము ★★

(Interruptions from the Members belonging to the Congress party)

MR.SPEAKER: No personal allegations. This is Zero Hour. I appeal to all the members. జీరో అవర్ కావాలని అంటారు. జీరో అవర్ ఇవ్వలేదని అంటారు. ఇచ్చిన తరువాత. . . No allegations and counter allegations in Zero Hour. There is no such practice of allegations and counter allegations in Zero Hour.

(అంతరాయం)

جناب سید احمد پاشاہ قادری (Janab Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب ! میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ کل ضلع عادل آباد میں نرمل کے قریب خانہ پور میں تین مسلم نوجوانوں کو اشرار نے حملہ کرکے زخمی کر دیا اور دو نوجوانوں کو نظام آباد سے حیدرآباد منتقل کیا جا رہا ہے۔ چند شرپسند لوگ تھوڑے تھوڑے دن سے وہاں پر گڑبڑ کر رہے ہیں اور شرپسندی کرکے وہاں کے امن کو خراب کرنا چاہ رہے ہیں۔ میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب سے کہوں گا کہ وہاں پر امن کو برقرار رکھنے کے لئے اقدامات کیجئے اور اشرار کو فوری گرفتار کریں اور ان کو سخت سے سخت سزا دلائیں تاکہ امن بحال ہو سکے اور مسلمانوں کا پولیس پر اعتماد

* Expunged as ordered by the Chair.

* Expunged as ordered by the Chair.

بحال ہو سکے۔ اشرار چاہتے ہیں کہ وہاں کے حالات کو خراب کریں۔ اس سے پہلے بھی وقفہ وقفہ سے ایسے شر پسندی کے واقعات ہو رہے ہیں، لیکن پولیس کا کام ہے کہ وہاں پر کنٹرول کرے۔ شر پسند چاہے وہ کوئی بھی ہو، اس کے خلاف سخت کاروائی کریں، اس کو گرفتار کریں ،اور زخمی نوجوانوں کے علاج کے لئے بھی آپ حکومت کی طرف سے ڈاکٹرس کو ضروری ہدایت دیں۔ ایک پر امن مقام پر جہاں امن برقرار رہتا ہے، وہاں پر غریب مسلم نوجوان بچوں کو جن کے نام شیخ افروز، شیخ معین، شیخ الطاف اور شیخ احمد ہیں، ان کو لاٹھیوں اور لوہے کے راڈس سے مار کر زخمی کیا گیا۔ میں چاہوں گا کہ ہوم منسٹر صاحب اس پر توجہ کریں، وہاں پر امن برقرار رکھنے کے لئے کاروائی کریں اور شر پسندوں کو فوری گرفتار کریں تا کہ ہماری ریاست کی صورت حال بہتر ہو۔ ان لوگوں کے ناپاک عزائم کو موقع نہ دیں جو شہر کے اور اس مقام کے امن کو خراب کرنا چاہتے ہیں۔ شکریہ۔

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (హోం శాఖ మంత్రి)ః నోట్ చేసుకున్నాము తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ రాథోడ్ బాబూరావు (బోథ్)ః అదిలాబాద్ జిల్లాలో గిరిజన సంస్థ అయిన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాల ఎక్కువ వున్నది, ఒక్కొక్క పాఠశాలలో ఆరు వందల నుండి ఏడు వందల మంది విద్యార్థులు వున్నారు వారికి కనీస అవసరాలైనటువంటి వసతి, త్రాగడానికి నీరు, లేవు ఇటువంటి పాఠశాలలు అనేకం వున్నాయి కాబట్టి, వాటి మీద దృష్టి పెట్టాలి. బోథ్ నియోజక వర్గంలో ఏడు మండలాలు వున్నాయి అ ఏడు మండలాలల్లోను ఇప్పటి వరకు ఒక్క డిగ్రీ కళాశాల కూడా లేదు కావున డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని ప్రభుత్వానికి వినతి పత్రం పెట్టుకోవడం జరిగింది మరియు ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా 108 సర్వీసును ఏర్పాటు చేయాలని, ఆసుపత్రులలో కూడా విద్యార్థులకు ప్రత్యేకవార్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ః గౌరవ సభ్యులు చెప్పినటువంటి అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

(Interruptions from the Members belonging to the Congress Party)

MR SPEAKER: I will verify the records. Allegations and counter allegations will not go into the record. I assure all of you. Please take your seats.

(Continued interruptions from the Members belonging to the Congress)

జీవన్ రెడ్డి గారు, రికార్డులు పరిశీలించి అలిగేషన్స్, కౌంటర్ అలిగేషన్స్ వుంటే రికార్డుల నుండి తొలగిస్తామని తెలుపుతున్నాను.

(Continued interruptions from the Members belonging to the Congress)

Once again, I am reassuring that I will verify the records and, if there are any allegations or counter allegations, they will be expunged from the records.

Now Tea break for 10 minutes.

(The House then adjourned at 10.54 am for 10 minutes.)

11.45 ఉ. THE HOUSE REASSEMBLED AT 11.50 A.M.

(HON'BLE SPEAKER IN THE CHAIR)

(సభ ప్రారంభమువగానే కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీమతి డి.కె. అరుణ తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు)

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు గవర్నమెంట్ రిజల్యూషన్ ఉంది. తరువాత మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, రాష్ట్ర హైకోర్టుకు సంబంధించి మనం తీర్మానం చేసి పంపించవలసిన అవసరం ఉంది. ఈ తీర్మానం తరువాత వారికి అవకాశం ఇవ్వండి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత, రాష్ట్ర హైకోర్టు విభజన జరగలేదు కాబట్టి ఆ విభజన అసంపూర్ణంగా ఉంటుందని చాలా సందర్భాలలో, చాలా మంది ప్రధాన మంత్రికి, కేంద్ర నాయ శాఖా మంత్రికి వినతులు, విజ్ఞప్తులు చేయడం జరిగింది. అనేక కారణాల వల్ల తాత్సారం జరుగుతూ వస్తున్నప్పటికీ కేంద్ర న్యాయ శాఖామంత్రి సదానంద గౌడ గారు ఇటీవల హైదరాబాదు సందర్శించినప్పుడు కావొచ్చు లేదా నిన్న పార్లమెంట్‌లో అధికారికంగా ప్రకటన చేస్తున్నప్పుడు కావొచ్చు, రాష్ట్రప్రభుత్వం నుండి సత్వర ప్రతిపాదన వస్తే అతిత్వరలోనే తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఏర్పాటు చేస్తామని చెప్పారు. అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మనం ఉభయ సభలలో తీర్మానం చేసి పంపిస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను. గౌరవ సభ్యులందరికీ నా మనవి ఏమిటంటే, రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించింది కాబట్టి అందరూ కలసి ఏకగ్రీవంగా పాస్ పంపించినట్లయితే మనకు న్యాయం జరిగే అవకాశం ఉంటుంది.

## ప్రభుత్వ తీర్మానము
## నూతనంగా ఏర్పడిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హైదరాబాదులోని ఉమ్మడి ఉన్నత న్యాయస్థానాన్ని విభజించడం గురించి

Speaker sir, I beg to move that:

" This House unanimously resolves to request the Government of India to bifurcate the common High Court of Judicature at Hyderabad forthwith to

facilitate the successor States of Telangana and Andhra Pradesh to have separate High Courts as per the provisions of Article 214 of the Constitution of India read with Section 31 of the A.P. Reorganization Act, 2014. “

MR. SPEAKER: Resolution moved. Now, discussion on the Resolution.

## ప్రభుత్వ తీర్మానము
## నూతనంగా ఏర్పడిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హైదరాబాదులోని ఉమ్మడి ఉన్నత న్యాయస్థానాన్ని విభజించడం గురించి – చర్చ
## (ఏకగ్రీవంగా ఆమోదించబడింది)

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జున సాగర్): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మా పక్షం నుండి బలపరుస్తున్నాను. అందులో ఒక సవరణ. హైదరాబాదులో దానికి అవసరమైన వసతిని కూడా మా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆ తీర్మానంలో కలిపి చదివితే బాగుంటుంది.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, జానారెడ్డి గారు చక్కటి సూచన చేశారు. Constitutional provisions ప్రకారం మనం తీర్మానాలు చేయాలి. టెక్నికల్ మ్యాటర్ అది. అందుకే దానిని కన్సైజ్ చేసి పెట్టడం జరిగింది. ఈ తీర్మానం పాస్ అయిన తరువాత నేను సెక్రటేరియేట్‌కి వెళ్తాను. ముఖ్యమంత్రి గారి నుండి సెపరేట్‌గా లెటర్ వస్తే బాగుంటుందని కేంద్ర మంత్రి కోరడం జరిగింది. ఫుల్ లెటర్ డ్రాఫ్ట్ అవుతుంది. వారి చేసిన సూచనను తప్పక పరిగణనలోకి తీసుకుంటాము. వసతి ఎక్కడ, ఏ బిల్డింగ్ అనే వివరాలను ఇవ్వాలి. ఆ లెటర్‌ను లా సెక్రటరీ గారు ఢిల్లీ తీసుకొని వెళ్తారు. లా మినిస్టర్ గారి అపాయింట్‌మెంట్ కోరడం జరిగింది. రేపు ఉదయం 9.00 గంటలకు లా మినిస్టర్ గారి నివాసంలో వారిని కలిసి, ప్రభుత్వ పక్షాన లా సెక్రటరీ గారు ఆ లెటర్‌ను అందజేస్తారు. ఆ విధంగా జానారెడ్డి గారి సూచనను గౌరవిస్తున్నామని, ప్రత్యేకంగా లేఖ కూడా పంపిస్తున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, గత నెలాపదిహేను రోజుల నుండి రాష్ట్రంలో ఉన్నటువంటి న్యాయవాదులు కోర్టులకు వెళ్లకుండా విధులను బహిష్కరిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని జుడీషియల్ పోస్టుల రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి కూడా ఆందోళన ఉంది. ఆ విషయమై సుప్రీంకోర్టుకు కూడా వెళ్లారు. తెలంగాణ, ఆంధ్రా హైకోర్టులు విభజన జరిగేంతవరకూ ఆ రిక్రూట్‌మెంట్‌ను ఆపాలని తీర్మానంలో ప్రవేశపెట్టాలని నా అభిప్రాయం. ఒకసారి రిక్రూట్‌మెంట్ జరిగితే మనకు నష్టం జరుగుతుంది, రానున్న రోజులలో ఉన్నత పదవులకు మన తెలంగాణ ఉండరనే భావన తెలంగాణ అడ్వొకేట్స్‌లో ఉంది కాబట్టి రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి కూడా తీర్మానంలో జోడిస్తే బాగుంటుందని నేను ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, కిషన్ రెడ్డి గారు చెప్పిన అంశంపై అందరికీ కన్సర్న్ ఉంది. వారు చెప్పిన దాంట్లో న్యాయం ఉంది. న్యాయవాదుల కోరికకు సంబంధించి అందరూ సపోర్ట్ చేయాలి. ఇది టెక్నికల్ సబ్జెక్ట్ కాబట్టి, తీర్మానం అంతవరకే ఉండాల్సిన అవసరం ఉంది. అఫీషియల్ ఫైల్‌లో మొత్తం డీటెయిల్స్ ఉంటాయి. జానారెడ్డి గారు, కిషన్‌రెడ్డి గారు చెప్పిన విషయాలను నేను రాసే లేఖలో వంద శాతం పొందుపరుస్తాను. దీనిని యధాతధంగా పాస్ చేసుకోవాలి. అడ్వొకేట్ జనరల్ ఇచ్చిన సూచన మేరకు తయారైన తీర్మానం ఇది. లీగల్ ఫ్రేంలో ఉంటుంది కాబట్టి ఆ ప్రకారం ముందుకు వెళ్దాము.

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): This is a very important issue. چیف منسٹر صاحب نے جو resolution move کیا ہے، ایم آئی ایم پارٹی کی طرف سے ہم اس کا خیر مقدم کرتے ہیں اور ہم مجلس اتحاد المسلمین کی جانب سے اس کی پوری تائید کرتے ہیں۔ ساتھ ہی ساتھ ہم حکومت سے یہ بھی کہنا چاہیں گے کہ جو بھی نیا ہائی کورٹ ان شاء اللہ bifurcation کے بعد بنے گا تو تلنگانہ کا ہائی کورٹ اسی مقام پر رہے جہاں پر ہو موجود ہے پرانے شہر میں۔ اس سلسلہ میں ہم چیف منسٹر صاحب کو توجہ دلانا چاہیں گے کہ ہم بالکل اس کی پوری تائید کرتے ہیں اور ایم آئی ایم اس کو support کرتی ہے۔ Thank you.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు హైకోర్టుకు సంబంధించి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మధ్య కాలంలో మన తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులు కూడా ఆందోళన చేస్తున్న సందర్భంగా ఈ తీర్మానాన్ని సపోర్ట్ చేస్తున్నాను.

12.00 మ. శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ):- అధ్యక్షా, గత రెండు మాసాలుగా మన తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులందరూ చాలా పెద్దఎత్తున హైకోర్టు విభజన జరగాలని ఉద్యమిస్తూ అనేక రకాల నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నారు. అదే విధంగా న్యాయస్థానాలలో పనులన్నీ నిలిచిపోయాయి. అదే సందర్భంలో మన రాష్ట్రప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారు హైకోర్టు విభజన కొరకు ఈరోజు శాసనసభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న లా మినిస్టర్ గారు కూడా తప్పకుండా హైకోర్టును విభజించడానికి అనుకూలంగా ఉన్నాం కాబట్టి రాష్ట్రప్రభుత్వం నుంచి ముందుగా తీర్మానం చేసి పంపమని అడిగిన సందర్భంలో ఈ శాసనసభలో ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సిపిఐ పార్టీ తరపున పూర్తిగా మద్దతు తెలుపుతున్నాము. పెద్దలు జానారెడ్డి గారు, కిషన్‌రెడ్డి గారు

చెప్పినట్లుగా కొన్ని విషయాలు ఉన్నాయి. ఆ విషయాలను కూడా ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వానికి పంపించే ఉత్తరంలో పొందుపరుస్తామని చెప్పారు కాబట్టి ఆ విషయాలను పొందుపరిచి తప్పకుండా న్యాయం చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సిపిఎం పార్టీ తరఫున సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నాను. గత కొంత కాలంగా హైదరాబాదులో ఉన్న మన రాష్ట్రానికి సంబంధించిన న్యాయవాదులు మన రాష్ట్రానికి ప్రత్యేకమైన హైకోర్టు కావాలని ప్రత్యేక ఆందోళన చేసిన నేపథ్యంలో ఈరోజు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా లా సెక్రటరీ గారిని ఢిల్లీకి పంపించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆలోచన చేస్తున్నారు. త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని రకాలైన సహాయ సహకారాలు రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులతోబాటు మిగతా పక్షాలకు చెందిన నాయకులందరూ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినందుకు ముందుగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ తమరు ఈ తీర్మానాన్ని అడాప్ట్ చేయించాల్సిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: The question is:

“ This House unanimously resolves to request the Government of India to bifurcate the common High Court of Judicature at Hyderabad forthwith to facilitate the successor States of Telangana and Andhra Pradesh to have separate High Courts as per the provisions of Article 214 of the Constitution of India read with Section 31 of the A.P. Reorganization Act, 2014. “

(PAUSE)

The Resolution was adopted unanimously.

MR. SPEAKER: Now, discussion on demands.

(INTERRUPTIONS FROM SMT. D.K. ARUNA)

## సభా కార్యక్రమము

రికార్డులు పరిశీలించి అభ్యంతరకరమైన అంశాలుంటే తొలగించడం జరుగుతుందని మీకు ముందే చెప్పాను. Now, discussion on demands.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, నిన్న మేం చేసిన విజ్ఞప్తి మేరకు ఈరోజు జీరో అవర్‌లో ఇద్దరు సభ్యులు లేవనెత్తిన అంశాలకు అవకాశమిస్తానని మీరు హామీ ఇచ్చారు. మీ హామీని నమ్మి నిన్న ఆ అంశాన్ని మేం అంతటితో వదిలివేశాం. ఆ రోజు కూడా అది పూర్తిచేయకుండానే మీరు జీర్ అవర్‌ను క్లోజ్ చేశారు. కానీ సభలో కొంత అల్లరి జరగడంవలన మీరు సభను వాయిదా వేశారు. అలా ఎందుకు జరిగిందో నేను ఒక మాటలో తెలియజేస్తాను. సభా ప్రాంగణంలో జరిగిన అంశానికి సంబంధించి సభాపతి గారు సీరియస్‌గా తీసుకోవాలని సభ్యురాలు మీ దృష్టికి తీసుకొచ్చారు. ఫలానా సభ్యులపై అభియోగం చేయాలని కాదు. సభా సంప్రదాయాలను పాటించాల్సిన అవసరాన్ని గుర్తుచేయడానికి ప్రయత్నిస్తున్నాను. కానీ ఆ ఉద్దేశం వేరుగా ఉందనే భావనతో ఇంకొక సభ్యురాలు అందుకు ప్రతిగా వ్యక్తిగతంగా అభియోగం మోపడానికి ప్రయత్నం చేయడంతో వారికి అవకాశం ఇవ్వడం సమంజసం కాదు. వారి పేరును, కుటుంబాన్ని ప్రస్తావించినందుకు మా సభ్యురాలికి ఒక నిమిషం సమయం ఇచ్చి వారు చెప్పడానికి అవకాశమివ్వండి. అదే విధంగా భట్టి విక్రమార్క గారు కూడా ఇదే పనిలో ఉన్నారు. వారికి కూడా ఒక నిమిషం అవకాశమివ్వమని కోరుతున్నాను.

శ్రీ టి.హరీశ్‌రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడిన తరవాత శ్రీమతి డి.కె.అరుణగారు జీరో అవర్‌లో అవకాశం తీసుకున్నారు. ఇటువైపువారికి కూడా మీరు జీరో అవర్‌లో అవకాశమిచ్చారు. జీరో అవర్‌లో ఏ సభ్యులైనా ఏ అంశాన్ని అయినా లేవనెత్తడానికి అవకాశముంటుంది. గౌరవసభ్యురాలు మాట్లాడుతూ ఒక పత్రికలో వచ్చిన వార్తను ఆధారంగా చేసుకొని మీరు మాట్లాడుతున్నారు. మేం కూడా మాట్లాడాలనుకొంటే మేం కూడా అదే పత్రికలో వచ్చిన వార్తను ఆధారంగా చేసుకొని మాట్లాడవచ్చు. కానీ మాకు ఆ విధంగా మాట్లాడే సంస్కృతి లేదు, ఈ రోజు కూడా ఈ విధంగా వార్త వచ్చింది తప్ప మేం ఆ విధంగా మాట్లాడదలచుకోలేదు. పత్రికల్లో వచ్చిన వార్తలను ఆధారంగా చేసుకొని నిజాలుగా భావించి మనం ఇక్కడ మాట్లాడుకోవడం ఈ సభకు మంచిది కాదు, హుందాతనం కాదని గౌరవసభ్యురాలు గొంగిడి సునీత గారు చెప్పారు. ఆ తరవాత మీరు కూడా రికార్డులను పరిశీలించి సభా సంప్రదాయాలకు విరుద్ధమైన అంశం ఏదైనా ఉంటే రికార్డుల నుంచి తొలగిస్తామని మీరు హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని అక్కడితో వదిలివేయడం మనకందరికీ హుందాగా ఉంటుందని మీ ద్వారా గౌరవ ప్రతిపక్షనాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(శ్రీమతి డి.కె.అరుణ నుంచి అంతరాయం)

MR.SPEAKER: Now, Zero Hour is also over. జీరో అవర్‌లో దాదాపు ఏడెనిమిది మంది సభ్యులు మాట్లాడారు.

శ్రీ టి.హరీశ్‌రావు: అధ్యక్షా, మీద్వారా శ్రీమతి డి.కె.అరుణగారి విజ్ఞప్తి చేస్తున్నాను. సభాపతి గారు రికార్డులను పరిశీలించి అభ్యంతరకమైన అంశాలుంటే తొలగిస్తానని చెప్పారు కాబట్టి ఆ

అంశాన్ని అంతటితో వదలివేయడం మనకు హుందాగా ఉంటుంది. దయచేసి సహకరించండి. Let us go into the debate. ఆ అంశాలు రికార్డులలో ఉండాలని మేం పట్టుబట్టడంలేదు. స్పీకర్‌గారు చెప్పినట్లు ఇరువైపులా ఏమైనా అభ్యంతరకర అంశాలుంటే తొలగిస్తామని వారు చెప్పారు. We will leave it to the Hon'ble Speaker. మనం బీఏసీలో నిర్ణయించినట్లుగా పద్దులమీద చర్చ జరిపి ఉన్నతమైన సంప్రదాయాలను సభలో నెలకొల్పుదామని అనుకున్నాం. గతంలో ఎపుడూ పద్దులమీద చర్చ జరగకుండా చివరిరోజు ఒకేసారి అన్నీ మాట్లాడి గిలెటిన్ చేసే సంప్రదాయం ఉంది. దానిని మనం మార్చి ఏ రోజుకు ఆ రోజు పద్దులపై చర్చించి సాయంత్రమే మనం ఆమోదించినట్లయితే అదొక మంచి సంప్రదాయంగా తెలంగాణ శాసనసభలో నెలకొల్పినవారమవుతాం. వర్కింగ్ లంచ్‌కు కూడా ఏర్పాట్లు చేసి ఉన్నాం కాబట్టి దయచేసి పద్దులమీద చర్చను ప్రారంభించండి. బడ్జెట్‌పై చాలా వివరంగా అన్ని విషయాలు మాట్లాడారు. అప్రొప్రియేషన్ బిల్లు మీద కూడా మాట్లాడతారు. శాసనసభలో పార్టీల సభ్యుల సంఖ్యను ఆధారంగా చేసుకొని సమయం ఇచ్చి ఆ సమయం ప్రకారం చర్చించినచో ఏ రోజు పద్దులు ఆ రోజు ముగించవచ్చు. మీరు మంచి సూచనలు, సలహాలు ఇచ్చి పరస్పర విమర్శలు చేయకుండా తప్పులుంటే ఎత్తి చూపండి. మంచి ఉంటే చెప్పండి. అలా చేస్తే పద్దులపై పూర్తి స్థాయిలో చర్చ జరిగేందుకు అవకాశముంటుంది. ఆ విధంగా ముందుకు వెళ్లడానికి సభ్యులందరూ సహకరించాలని, సమయం కేటాయించాలని మిమ్మల్ని కూడా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్‌: ఇపుడు పద్దులపై చర్చిద్దాం. సంపత్‌కుమార్ గారూ.

(శ్రీమతి డి.కె. అరుణ నుంచి అంతరాయం)

(ఇదెక్కడి సంప్రదాయం సార్ అని శ్రీ మల్లు భట్టి విక్రమార్క అన్నారు)

ఇదేమి సంప్రదాయం చెప్పండి. రికార్డులు పరిశీలించి అందులో అభ్యంతరకమైన విషయాలుంటే తొలగిస్తామని హామీ ఇచ్చిన తరవాత బిజినెస్ నడవాలని నేను చెబుతుంటే బిజినెస్ అడ్వాన్సు కాకుండా రకరకాల కారణాలు చెప్పడం కరెక్ట్ కాదు.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

వారు చెప్పడం కాదు. మీకు మైక్ ఇచ్చేది లేదు. Now, discussion on demands.

(అంతరాయం)

మంచి సంప్రదాయంతోనే నిన్న చెప్పినందున ఈరోజు జీరో అవర్‌లో అవకాశం ఇచ్చాను. జీరో అవర్ తరవాత చాలా అంతరాయం కలిగింది కాబట్టి అప్పుడు బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది.

## 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ

శ్రీ పుట్టా మధూకర్‌: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో బడ్జెట్ ప్రవేశపెట్టిన తరవాత ఆ బడ్జెట్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు, మంత్రివర్యులు హరీశ్‌రావుగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఈ సభకు మొదటిసారిగా ఎన్నికైన నేను ఈ సభలో కాంగ్రెస్ పార్టీవారిని చూస్తుంటే నాకు జాలి కలుగుతున్నది. ఈ రాష్ట్రాన్ని ఎక్కువ కాలం పరిపాలించినది కాంగ్రెస్ పార్టీ అయినా ఈ రాష్ట్రంలోని బడుగు బలహీనవర్గాల ప్రజలు ఇంకా అణగారి ఉన్నారంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీయే.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, మరలా నేనొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇపుడు అంశమేమో సభకు సంబంధించినది. కానీ జీరో అవర్‌లో సభ్యుల వ్యక్తిగతమైన అంశాలు అనగా కుటుంబానికి సంబంధించిన అంశాలు లేవనెత్తారు. దానిపై మీరు రికార్డులు పరిశీలించి తగు చర్య తీసుకుంటానన్నారు. వారి పేరు ప్రస్తావించారు కాబట్టి వారి వెర్షన్ వారు చెప్పడానికి ఒక నిమిషం అవకాశమివ్వాలి. సభ్యుల పేరు ప్రస్తావించినందున వారు చెప్పడానికి ఒక నిమిషం సమయమివ్వమని మరోసారి కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్‌: జీరో అవర్‌లో చాలామంది సభ్యులు మాట్లాడారు. మీరు అభ్యంతరం చెప్పడంతో పరిశీలించి రికార్డుల నుంచి తొలగిస్తానని హామీ ఇచ్చాను. ముగిసిన అంశాన్ని మరలా తెరచి సభను సక్రమంగా జరగకుండా చూద్దామని చెప్పే ధోరణి మంచిది కాదు.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వానికి విషయం తెలియజేస్తూ సభ సజావుగా జరగడానికి సూచనలు, సలహాలు ఇస్తూ మేం సహకరిస్తున్నప్పటికీ అధ్యక్షస్థానంనుంచి గానీ, ప్రభుత్వం నుంచి గానీ ప్రతిపక్షానికి గుర్తింపులేదని సభ్యులు ఆవేదన చెందుతున్నారు. అందుకు నిరసనగా సభనుంచి వాకౌట్ చేస్తున్నాం.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ పుట్టా మధుకర్ : అధ్యక్షా, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఆ పార్టీ ఈ సభలో చాలా అంశాలు ప్రస్తావనకు వస్తాయని, తెలంగాణ రాష్ట్రానికి

మేలు జరుగుతుందని అనుకున్నాను. వారంతా సీమాంధ్ర నాయకత్వంలోనే పనిచేయాలని ఉన్నారు కానీ తెలంగాణ ప్రజలకు సేవల చేయాలనే ఆలోచన లేకపోవడం చాలా దురదృష్టకరం. 2009లో కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో గుడిసెలేకుండా చేస్తామని చెప్పారు. గుడిసెలు లేని రాష్ట్రంగా అంటే గుడిసెలు తీసేసి పందిళ్లు వేశారు. కానీ ప్రజలు మాత్రం ఇళ్లు కట్టుకోలేదు. ఒక గ్రామంలో వంద ఇళ్లు ఇస్తే ఆ గ్రామం మొత్తం గుడిసె లేని గ్రామం అవుతుందని చెప్పి వంద ఇళ్లను మాత్రం ఇచ్చారు కానీ దాంట్లో పది ఇళ్లు కూడా నిర్మాణం చేయలేదు.

**12.15 మ.** 10 ఇండ్లను కూడా కట్టకుండా 100 ఇండ్ల బిల్లులను తీసుకొని కాంగ్రెస్ కార్యకర్తలు తమ జేబులు నింపుకోవడం జరిగింది. ఇండ్లు సాంక్షన్ అయినటువంటి నిజమైన లబ్ధిదారులు తమకు బిల్లులు వచ్చాయా రాలేదా అసలు ఏమి జరుగుతుందో కూడా తెలియని ఇబ్బందికర పరిస్థితులో ఉన్నారు. అలాంటి సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఇండ్ల నిర్మాణాల్లో జరిగిన అవినీతి, అక్రమాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి సిబిఐ విచారణకు ఆదేశించడాన్ని పూర్తిగా స్వాగతిస్తున్నాను. అవినీతి, అక్రమాల వంటి పరిస్థితులు పునరావృతం కాకుండా, ప్రజలకు నీతి వంతమైన పాలనను అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు పేద ప్రజల కోసం 3.5 లక్షల రూపాయల వ్యయంతో రెండుపడకగదులు, హాలు, కిచెన్‌తో కూడిన ఇంటిని నిర్మించి అందచేయాలనే గొప్ప ఆలోచనలో భాగంగా.. హైదరాబాదులో 350 ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ముఖ్యమంత్రి గారు వరంగల్ పర్యటనలో భాగంగా ఇరుకైన చిన్న చిన్న ఇండ్లల్లో ఉంటున్న పేదల పరిస్థితి స్వయంగా గమనించి అక్కడ కూడా 4,500 ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది. మెదక్ జిల్లాలో కూడా 3,000 ఇండ్లను నిర్మించడానికి శ్రీకారం చుడుతున్నట్లుగా తెలియడం జరిగింది. ఇండ్ల నిర్మాణాల్లోని అక్రమాల విషయంలో సిబిఐ విచారణను పూర్తి చేసి కాంగ్రెస్ పార్టీ వాళ్ల పుణ్యాన ఎవరైతే ఇండ్ల నిర్మాణాలను మొదలు పెట్టుకొని సాంక్షన్ అయిన బిల్లులు రాక ఇబ్బందుల పాలవుతున్న నిజమైన లబ్ధిదారులకు వెంటనే బిల్లులను చెల్లించాలని మీ ద్వారా ప్రియతమ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా ఆ బిల్లులను చెల్లిస్తూనే ఎక్కువ సంఖ్యలో కొత్త ఇళ్లను నిర్మించడానికి కృషి చేయాలని కోరుతున్నాను. తెలంగాణలోని ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నవంటి పెన్షన్స్, బియ్యం పంపిణి మొదలైనటువంటి సంక్షేమ కార్యక్రమాలు ఒక్కొక్కటిగా గ్రామాల్లోకి, తెలంగాణలోని ప్రజలందరికి చేరుతుండం వల్ల గ్రామాల్లో, ప్రతిచోట ప్రతి రోజు కూడా పండుగ వాతావరణంతో అందరూ ఆనందంగా ఉండగా కాంగ్రెస్ పార్టీ మాత్రమే బాధపడుతున్నది. గత 65సంవత్సరాల పాలనలో కాంగ్రెస్, తెలుగు దేశం ప్రభుత్వాలు ఏనాడు కూడా మహిళల సంక్షేమం గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ, మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు తెలంగాణలోని పొద్దుగూకులు పని చేసుకొని ఇంటికి వచ్చిన అక్కాచెల్లెళ్లు మరల బింద భుజాన వేసుకొని మంచినీళ్లు తెచ్చుకోవడం కోసం వెళ్లకుండా వారు ఏ మాత్రం బాధపడకూడదని, మహిళందరిని గౌరవించుకొనే విధంగా వారందరి కోసం 'వాటర్ గ్రిడ్' పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు చెప్పడం జరిగింది. గర్భిణి స్త్రీల కొరకు, బాలింతలకు గతంలో నెలకు 25 గుడ్లను మాత్రమే ఇచ్చేవారు. గర్భిణి స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టేటువంటి శిశువులు కూడా ఆరోగ్యంగా ఉంటారనే ఆలోచనతో ఇప్పుడు ప్రతిరోజు కూడా ఒక గుడ్డును ఇచ్చేటువంటి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు తీసుకోవడం జరిగింది. రెండూ, మూడు నెలల తరువాత సన్నబియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతామని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు మహిళలను అన్ని విధాల గౌరవిస్తు, వారికి పెద్దపీట వేస్తున్నారు. సమైక్య రాష్ట్రంలో మన తెలంగాణ ఆడపడుచుల గొప్ప పండగైన బతుకమ్మ పండగని ఏనాడు కూడా పట్టించుకోకుండా చిన్నచూపు చూసి, సంక్రాంతి పండుగను గొప్పగా చేసుకోవడంతో మన ముఖ్యమంత్రి గారు తెలంగాణ రాగానే 'బతుకమ్మ' పండుగను మన రాష్ట్రపండుగగా గుర్తించి ఈ పండగను గొప్పగా చేసుకునేందుకు అనేక ప్రోత్సహకాలు, ఆర్థికసహాయం ప్రకటించి నిధులు కూడా కేటాయించడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే మహిళలు ఈ పండుగ రోజుల్లో మధ్యాహ్నం వరకు విధులను నిర్వహించి సాయంకాలం నుండి బతుకమ్మ పండుగను చేసుకొనే అవకాశాన్నిచ్చి, పండుగ సంప్రదాయాన్ని పెంచుకునే విధంగా, మహిళలను గొప్పగా గౌరవించుకోవడం జరిగింది. మహిళలను గౌరవించుకునే దిశగా, మహిళలను ఈవ్ టీజింగ్ నుండి రక్షించడం కోసం 'షీ టీమ్స్'ను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ విధంగా మంచి పనులు చేస్తున్నప్పటికి కూడా ప్రతిపక్షం పనిగట్టుకొని ప్రభుత్వాన్ని నిందిస్తోంది. ప్రభుత్వాన్ని నిందిస్తే ప్రజల నుంచి స్పందన వస్తుందని భావనతో ఉన్నారు. కానీ, ఈ రోజు టీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ మీద వ్యతిరేకంగా మాట్లాడేవారికి మైనస్ మార్కులే వస్తున్నాయని, ఎటువంటి ప్రతిఫలం కూడా దొరకడం లేదని ఈ సందర్భంగా మీఅందరికి మనవి చేస్తున్నాను. వాళ్లు పేపర్లల్లో, టీవిల్లో ఆ కొద్ది సమయం కనబడినప్పటికీ, ప్రజల్లో మైనస్ మార్కులే పడుతున్నాయి. ఈ రోజు కేసీఆర్ గారు ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలన్ని కూడా రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పేద ప్రజలకు చేరుతున్నాయనే విషయాన్ని మీ అందరికి మనవి

చేస్తున్నాను. బతుకమ్మకు కావలసిన తంగేడూ, బంతి పూలు ప్రజలందరికి పండగ సమయంలో విరివిగా దొరికే విధంగా రైతులకు నూటికి నూరు శాతం సబ్సిడీలిచ్చి ఈ బంతి తోటలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు మీ అందరికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. జై తెలంగాణ.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్): అధ్యక్షా, బడ్జెట్‌కు సంబంధించిన డిమాండ్స్ విషయంలో మాట్లాడే అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. వెనుకబడిన తరగతులకు సంబంధించిన కేటాయింపుల విషయం చాలా ముఖ్యమైనది. ముఖ్యమంత్రి గారు తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతం వెనుకబడిన వర్గాల ప్రజలున్నారని పదేపదే చెబుతున్నారు. కానీ, ఈ మధ్య కాలంలో జరిగిన 'నీతి ఆయోగ్' సమావేశంలో గుజరాత్ మరియు తెలంగాణలు రెండూ కూడా ధనిక రాష్ట్రాలని తెలిపిన విషయం మనందరికి కూడా తెలుసు. కానీ, ఆ లెక్క ప్రకారం చూసినట్లయితే తెలంగాణలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కొరకు, అభివృద్ధి కొరకు, సంక్షేమం కొరకు ఈ ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లోని కేటాయింపులు, గత ఆర్థిక సంవత్సరం ఖర్చు చేసిన నిధులను చూసినట్లయితే బ్యాక్ వర్డ్ ఉన్న సెక్షన్స్ ను ఫార్వర్డ్ తీసుకువెళ్లాలనే ఆచరణలో మాత్రం **ఆక్వార్డ్‌గా** ఉన్నదని చెప్పక తప్పదు. మనం 2012లోనే నాయిబ్రాహ్మణ, వాషర్‌మెన్, కుమ్మరి, వడ్రంగి, కమ్మరి, శాలివాహన, వాల్మీకి, బోయ, సగర, భట్రాజు,మేదరి, కృష్ణబలిజ అనే రకాల ఫెడరేషన్‌లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరం కేటాయింపులు, ఖర్చులు పరిశీలించినట్లయితే అన్నింటిలోనూ డ్యాష్‌లుగానే ఉన్నాయి. ఈ ఫెడరేషన్‌లన్నీ కూడా నామమాత్ర శాఖలుగానే ఉండిపోయాయి. ఈ కులాలను సంతృప్తి పరచడానికి ఈ ఫెడరేషన్‌లను ఏర్పాటు చేశారనేది గత అంశం కాగా మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఒకవైపు బంగారు తెలంగాణను నిర్మించే దిశలో సామాజిక వర్గాల పాత్ర ఆధారంగా సామాజిక దిశగా అడుగులు వేస్తారని ప్రజలు ఆశించారు. గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను పరిశీలించినట్లయితే పూర్తి సంవత్సరానికి సంబంధించినది కాకపోయిన కొన్ని నెలల కొరకు కేటాయించిన నిధులు, చేసిన ఖర్చులు కూడా చాలా ఘోరంగా ఉన్నట్లయితే ఏవిధంగా ఆ రంగాన్ని ముందుకు తీసుకెళ్లగలుగుతాము. వాళ్లను ఏవిధంగా సంతృప్తి పరచగల్గుతామనేది ఎండమావిలా మిగిలిపోకుండా ఉండాలనేదే మా కోరిక. ఆర్థిక మంత్రి గారు ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ఒక్కో ఫెడరేషన్‌కు రూ.13 కోట్లు, రూ.4కోట్లు , రూ.2 కోట్లుఈ విధంగా కేటాయించడం వాస్తవమే. ఈ కేటాయింపుల్లోనైనా వాస్తవ కార్యాచరణను దాల్చి ముందుకు ప్రయాణిస్తారని ఆశిస్తున్నాను. బీసీల అభ్యున్నతి కొరకు, వారు అభివృద్ధి దిశగా రాణించేందుకు బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. బీసీ విద్యార్థి కానీ, బీసీ నిరుద్యోగి కానీ కార్పోరేషన్‌లో దరఖాస్తు చేసుకొని మార్జిన్ మనీకి అనుమతి పొంది లోను కొరకు జాతీయ బ్యాంకులకు వెళ్తే మార్జిన్ మని కట్టనిదే బ్యాంకులు వాళ్లకు లోన్లు ఇవ్వడం లేదు. ఒక వేళ బ్యాంకు మీద ఒత్తిడి తీసుకువచ్చి ఆ బ్యాంకు ఖచ్చితంగా ఇచ్చి తీరాల్సిందే అని స్థానిక ప్రజాప్రతినిధులు, గౌరవ శాసన సభ్యులు గానీ ఒత్తిడి చేసి కన్సర్న్ లెటర్ ఇచ్చినట్లయితే బీసీ కార్పోరేషన్ రుణాలు ఇచ్చే పరిస్థితిల్లో లేదు.

**12.30 ప.** వెనుకబడిన తరగతుల ఆర్థిక సహాయ సంస్థ లాగా వున్నప్పటికి పూర్తిగా వెనుకబడిన తరగతులను ఆదుకునేటట్టుగా లేదని మనకు కనబడుతున్నది. కాబట్టి దానిని మనం ఏ రకంగా పూర్తిగా మార్చాలి అనే విషయానికి వచ్చినప్పుడు, కనీసం ఈ ఆర్థిక సంవత్సరానికైన వెనుకబడిన కులాలైనటువంటి షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, బలహీన వర్గాలు, మైనారిటీలకు సంబంధించిన సోదరుల సంక్షేమ పథకాల అమలు మరియు స్వయం ఉపాది ఋణాలకు సంబంధించి ప్రభుత్వం తలపెట్టే కార్యక్రమాల అమలుకు సంబంధించిన విషయంలో ప్రతి ఏటా ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందు మరియు ముగింపు సమయంలో తప్పకుండా ప్రత్యేక బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేసి, జాతీయ బ్యాంకులకు కూడా టార్గెట్స్‌ను విధించాల్సిన అవసరం వుంది. లేకపోతే మన కేటాయింపులు మొత్తం నీటి మీద రాతల్లాగానే మిగిలిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఏసి రూమ్‌లలో కూర్చుని, బి.సిల గురించి డి.సి పేపర్ ముందు పెట్టుకుని ఆలోచించే పరిస్థితి తప్పకుండా ఏర్పడుతుందని చాల స్పష్టంగా పేర్కొంటున్నాను. విద్యార్థుల విషయానికి వస్తే, బి.సి, ఎస్.సి, మైనారిటీలకు సంబంధించిన మూడు నుండి ఐదు తరగతులకు చెందిన విద్యార్థులకు బోర్డర్స్‌కి రూ.750-850 ఇస్తున్నాము. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మొత్తం వాళ్లకు ఏ ప్రకారంగా ఇస్తే సరిపోతుందో ఆలోచించి ఇప్పటికైనా వాటికి సంబంధించిన కేటాయింపులు మార్చకపోతే వారికి పౌష్టికాహారం లభించే పరిస్థితి లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కాస్మొటిక్స్ ఖర్చుల విషయానికి వస్తే బాలునికి రూ.50/-, బాలికకు రూ.55/-, పదవ తరగతి విద్యార్థికి రూ.75/- ఇస్తున్నాము. ఒక పియర్స్ సబ్బు కొంటే యాభై రూపాయలు, అది వారం రోజుల కన్నా ఎక్కువ రాదు. మరి ఏ రకంగా కాస్మొటిక్ చార్జెస్ ఇస్తున్నాము? ఆ నగదు సరిపోతుందా లేదా అనే విషయాన్ని మనం గమనించాల్సిన అవసరం వుంది. ఇవన్నీ ఏనాడో నిర్ణయించిన

కేటాయింపులు ఆరోజుల్లో ఆ మొత్తం సరిపోయేది. మరి ఇప్పుడు మనం 2014 లో వున్నాము. 2015-2016 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ప్రవేశ పెట్టుకుంటున్నాం. మారుతున్న కాలానికి అనుగుణంగా కాస్మొటిక్ చార్జీస్ పెంచవలసిన అవసరం వుంది. ఒక విద్యార్థి హెయిర్ కటింగ్ చేయించుకోడానికి రూ.12/- మాత్రమే చెల్లిస్తున్నాము. దీనిని కూడా పెంచవలసిన అవసరం వుంది. సన్న బియ్యం ఇస్తున్నామని చెబుతున్నారు బాగానే వుంది. అందరూ కోరుకునేది కూడా ఇదే. ఇక్కడ వున్న అనేక మంది గౌరవ సభ్యులు కొంతమంది విద్యార్థి దశలో విద్యార్థి నాయకులుగా వున్నప్పుడు సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో గురుకుల పాఠశాల మరియు యూనివర్సిటీ మెస్‌లలో వుండి, తిని పోరాటం చేసిన వారే. ఆ విధమైన పోరాటాలతో, ఉద్యమాలతో చట్ట సభల్లోకి వచ్చి చట్టాల్ని రూపొందించే స్థితికి, స్థాయికి ఎదిగిన తరువాత కూడా ఈ కేటాయింపుల విషయంలో మనకై మనం కొత్త చట్టాలను తీసుకొచ్చి మార్చుకోకపోతే, అన్ని సంవత్సరాలు చేసిన పోరాటాలకు అర్థం వుండదని మనవి చేస్తున్నాను. అనేక చోట్ల కుమ్మరి, దర్జీ, వడ్రంగి కుల వృత్తులకు సంబంధించినవారు పొట్ట కూటి కొరకు కుల వృత్తిని నమ్ముకుని గ్రామాల్లో వుంటూ కష్టపడి చెమటోడ్చి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. యాభై సంవత్సరాలు నిండినటువంటి దర్జీ మిషన్ కుట్టాలంటే ఎంత దుమ్ము వస్తుంది. ఒక కార్పెంటర్ దూళ పట్టాలంటే చాలా పొల్యూషన్ వుంటుంది. ఒక కుమ్మరి ఇనుమును వేడి చేసి కొట్టి కొట్టి ఎలా చదును చేస్తాడో మనకు తెలుసు. ఈ రకంగా కుల, చేతి వృత్తులకు సంబంధించిన వారు చిన్న చిన్న మిషన్‌లు పెట్టుకుని కరెంటుతో మోటర్లు పెట్టుకుని వారి జీవనం నడుపుతూ సమాజానికి కూడా ఎంతో సేవ చేస్తున్నారు. ప్రభుత్వం వ్యవసాయానికి ఉచిత విద్యుత్తునిస్తోంది. కనీసం కుల వృత్తుల వారికి, చేతి వృత్తుల వారికి ఉచితంగా విద్యుత్తును ఇవ్వలేమా? దర్జీ పెట్టుకునే మోటర్‌కు, కుమ్మరి, కార్పెంటర్ వుపయోగించే మిషన్‌కు ఉచిత విద్యుత్తునిచ్చి మనం సహకరించాలి. దీని వలన ఎంతో మంది జీవితాల్లో వెలుగును నింపిన వారమౌతాము. కల్లు కాంపౌండ్‌లు హైదరాబాద్ లోను, గ్రామాల్లోను తెరిపించాము అందులో కల్లే అమ్మాలి అంటున్నాము, కొన్ని కొన్ని సందర్భాల్లో స్వచ్ఛమైన కల్లు తాగమని డాక్టర్లే సూచిస్తున్నటువంటి సందర్భాలు కూడా వున్నాయి. ఈ కల్లు సొసైటీలను పెంచడం గురించి మొక్కుబడిగా 5 ఎకరాలివ్వాలని G.O లో వుంది కాని విధిగా మాత్రం చెట్ల పెంపకం కొరకు ఇవ్వడంలేదని అనేక సొసైటీల ద్వారా తెలుస్తుంది. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు రెండు బెడ్ రూమ్‌ల ఇళ్ల నిర్మాణం చేపడతామని వారెన్నో సందర్భాల్లో పేర్కొన్నారు. వాస్తవంగా గత ప్రభుత్వ కేటాయింపుల ప్రకారం పట్టణాల్లో 18,068 లక్ష్యంగా ఎంచుకుంటే గత ఆర్థిక సంవత్సరంలో కేవలం 1034 ఇళ్లను మాత్రమే నిర్మాణం చేసినట్లుగా లెక్కలు చూపించారు. గ్రామాల్లో చూసినట్లైతే 47 వేల వరకు సాధించామని పేర్కొనడం జరిగింది. హైదరాబాద్ మహా నగరంలో JNNURM క్రింద కట్టిన ఇళ్లను ఇంకా మనం కేటాయించుకోలేదు అవి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా వుంది. దానితోపాటు చర్లపల్లి, అన్నోజి గూడ, శేర్‌లింగంపల్లి వంటి ప్రాంతాల్లో వున్నటువంటి JNNURM క్రింద కట్టిన ఇళ్లకు మంచి నీటి లేదు. వేల మంది అక్కడ వుంటూ మంచినీటి సదుపాయం లేక తీవ్రమైనటువంటి నష్టాలకు, కష్టాలకు గురవుతున్నారు. మన కేటాయింపుల్ని ఆచరణాత్మకంగా వుంచడం, ఆ ప్రాజెక్టులను పూర్తి చేసుకోవడం, కేటాయింపుల్ని ఏర్పాటు చేసుకోవడం చేయాలి. ఈ ఆర్థిక సంవత్సరంలో రెండు బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి కేటాయింపులు జరపకపోతే వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి కేటాయింపులు మొదలైనప్పటికి, ప్రణాళికలు రూపొందించినప్పటికి, ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి కావాలంటే మన అందరి టర్మ్ కూడా పూర్తి అయిపోయే పరిస్థితి కూడా వుంది. కావున పెద్ద ఎత్తున కేటాయింపులు ప్రారంభించాలి కొత తీర్మానాలకు, వాయిదా తీర్మానాలకు కూడా అనుమతి ఇవ్వడం లేదు. ఈ బడ్జెట్‌ను సంపూర్ణమైన, వాస్తవమైన దృక్పధాల్ని చేరుద్దామన్నా చేర్చలేనటువంటి పరిస్థితి వస్తుంది. గౌరవ లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రిగారు చెప్పినట్లుగా మొదటిసారి అసెంబ్లీలో డిమాండ్స్ మీద చర్చ జరుపుకుంటున్నాము. ఈ చర్చ అర్థవంతంగా, నిర్మాణాత్మకంగా, విపక్షాలు చెప్పిన సూచనలను పరిగణనలోకి తీసుకుని మార్పులు చేర్పులు చేస్తారని ఆశిస్తున్నాము. కాని ఆ ప్రకారంగా కేటాయింపులు వున్నట్లుగా ఎక్కడ కనిపించడం లేదు. అనేక దోభీ ఘాట్‌లకు సంబంధించి 3-5 ఎకరాలు సొసైటీలకు మనం ఇచ్చాము. అక్కడ దోభీలు దోభీ ఘాట్ నిర్మాణం చేసుకుని, పంప్‌హౌస్ పెట్టుకుని, బట్టలుతుకుంటూ ఆరేసుకుంటున్నారు. అదే ప్రాంగణంలో మరొకరెండున్నరెకరాలు వున్నట్లుగా సమాచారం. అదే ప్రాంగణంలో మరో హౌసింగ్ స్కీమ్‌ని దోభీ ఘాట్‌ల గురించి తీసుకున్నట్లైతే మనకు ల్యాండ్‌కి ల్యాడ్ వుంటుంది. వాళ్ల కార్పోరేషన్, కో-ఆపరేషన్ ద్వారా గృహ నిర్మాణ సముదాయాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశం వుంటుంది. వికలాంగులకు, మైనారిటీలకు, మాతా శిశు సంరక్షణకు సంబంధించిన విషయాలు కూడా వున్నాయి.

అధ్యక్షా, మరో ముఖ్యమైన విషయం ఏమంటే వికలాంగులకు కేంద్రం సహకారంతో పెన్షన్‌లను పెంచాము. వృద్ధులకు, చేతి వృత్తులవారికి, వితంతువులకు పెన్షన్‌లు పెంచాము. వికలాంగులు పెన్షన్స్ పొందాలంటే సదరు సర్టిఫికేట్ ప్రభుత్వం అడుగుతుంది.

ఆ సర్టిఫికెట్లు జారీ చేయడానికి ఒకవైద్య శిభిరాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. సర్టిఫికెట్ల విషయంలో జాప్యం మూలంగా రంగారెడ్డి జిల్లాలో వికలాంగులు పెన్షన్ పొందలేకపోతున్నారు. విరివిగా ఎక్కువ ప్రదేశాల్లో వికలాంగులకు క్యాంపులు పెట్టి వారందరిని ఆదుకోవలసిన అవసరం వుంది. బిసి, మహిళా, ఎస్టీ, మైనారిటీ కమిషన్‌లు వేసుకోమని రాజ్యాంగం చెప్పింది. ప్రభుత్వం కూడా ముందుకు వచ్చింది. కొత్త రాష్ట్రంలో ఈ వర్గాలకు ఇంత వరకు కమిషన్‌లు వేయలేదు. ఆ కమిషన్‌లు కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ప్రతిసారి స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినప్పుడు బిసిల జనాబా విషయంలో శాస్త్రీయమైన సర్వే లేకపోవడం వలన అన్యాయం జరుగుతున్న విషయం వాస్తవం. కనుక ఈసారి సరే సకల జనుల సర్వే సందర్భంలో బిసిల జనాభా వివరాలన్ని వచ్చాయని, కులాల పరంగా కూడా వున్నాయని ప్రభుత్వం చెబుతోంది. దీనికి చట్టబద్ధత కల్పిస్తూ కులాల యొక్క వివరాల్ని విడుదల చేయడం ద్వారా రిజర్వేషన్‌లలో బిసిలకు అన్యాయం జరగకుండా చూడడానికి ఇది ఒక పెద్ద అవకాశంగా వుంటుందని నేను భావిస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** ప్రభాకర్‌గారు చాల టైమ్ తీసుకున్నారు. రెండు మూడు నిమిషాల్లో కంప్లీట్ చేయండి.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ :అధ్యక్షా, కంక్లూడ్ చేస్తున్నాను, ఎస్.సి వెల్ఫేర్‌కి సంబంధించిన కేటాయింపులు చేసుకున్నాము. పోయినసారి కూడా ఇదే శాసన సభలో ఎవరూ చేయనటువంటి విధంగా ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్ చేసుకున్నాము. తరువాత అన్ని మంత్రిత్వ శాఖలకు సంబంధించిన నిధులు ఈ వర్గాలకు ఖర్చు పెట్టడంలో ప్రణాళికలు రూపొందించుకోవాలని, అన్నిటిని ఒకమెయిన్ లైన్ లోకి, స్ట్రీమ్ లైన్ లోకి తీసుకురావాలని ప్రయత్నం చేసినా కూడా ప్రత్యేకంగా పరిశీలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్‌లో కూడా మన లక్ష్యాలను మనం నెరవేర్చుకోలేక పోయాము. రాజ్యాంగ పరంగా ఖర్చు పెడతామని చట్టం చేసిన తరువాత కూడ మన లక్ష్యాన్ని సాధించుకోలేకపోతే మనం ఏ దిశగా వెళుతున్నట్టు? అయినా ఏడెనిమిది నెలల బడ్జెట్ అని మనం ఆలోచించిన, ఈ ఆర్థికసంవత్సరానికైనా మొత్తం కేటాయింపులు సరిగ్గా ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. మరో ముఖ్యమైన అంశం ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ వెల్ఫేర్‌ల గురించి మరియు కళ్యాణ లక్ష్మి అనేది బ్రహ్మాండమైన పథకం. ఒకసారి పథకం అమలుకు సంబంధించిన విషయంలో ఏ స్థాయిలో వేగాన్ని పుంజుకోవాలో ఆ స్థాయిలో వేగాన్ని పుంజుకోలేదు. ఆన్ లైన్ ద్వారానే పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు. కాని పేదవాళ్లు, సామాజికంగా వెనుకబడిన వర్గాలవాళ్లు ఎక్కడ కంప్యూటర్ దగ్గరకు పోవాలి. ఎవరి దగ్గర కూర్చుని అప్‌డేట్ చేసుకోవాలి ఇటువంటి సమస్యలు చాల వున్నాయి. కళ్యాణ లక్ష్మిని గురించి అధికారులు ప్రయత్నం చేసినప్పటికి పెళ్లిళ్లు చాలా జరుగుతున్నాయి కాని, కళ్యాణ లక్ష్మి అనేది ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీలకు అందుతున్నది మాత్రం చాలా స్వల్పంగా వుంది. కాబట్టి దానిని సరళతరం, వేగవంతం చేయాలి. కేటాయింపులు అందరికి అందే విధంగా ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**12.45 ము.** శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ (అలంపూర్): అధ్యక్షా, పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యల గురించి ప్రస్తావించే అవకాశం దొరికినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమానికి సంబంధించిన డిమాండ్స్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రజల చేత మెప్పించబడి అధికారంలోకి వస్తాము. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను, మేనిఫెస్టోలోని అంశాలను తూచ తప్పకుండా అమలుచేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ఎస్.సి, ఎస్.టి, బీసి, మైనారిటీలకు, మహిళలకు సంబంధించి ఏ రకమైన సంక్షేమ కార్యక్రమాలను వాళ్ల ముందు పెట్టి ఈరోజు అధికారంలోకి వచ్చారో, వాటిని విస్మరించారు అని చెప్పడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. గౌరవ ఆర్థిక శాఖామాత్యులు బడ్జెట్ ప్రసంగంలో ఒక విషయం చెప్పారు. బడ్జెట్ అంటే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, వారి కళ్లల్లో తొణికిసలాడుతున్న కలలు, వారి ఆశలను, ఆకాంక్షలను నిజంగా చేసే నిర్మాణాత్మక ప్రణాళిక అని చెప్పడం జరిగింది. ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీలు, మహిళలు, వికలాంకుల అభివృద్ధికి సంబంధించి నేను గమనించినప్పుడు, ఆర్థిక మంత్రి గారు చెప్పినటువంటి విషయాలు వాస్తవానికి చాలా దూరంగా ఉన్నాయని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, భారతదేశంలో బీద, బిక్కి, అట్టడుగు వర్గాలకు అండగా నిలిచిన శ్రీమతి ఇందిరా గాంధీ గారు తీసుకున్న కూడు, గూడు, గుడ్డ అనే స్లోగన్‌ని యావత్ భారత దేశంలోని అన్ని ప్రభుత్వాలు ఆచరిస్తున్నాయి. హౌసింగ్‌కి సంబంధించి, గూడు లేని నిరుపేదలకు ఇళ్లు ఇస్తామని, గుడిసె లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఒక మహా సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ఒక నిర్ణయం తీసుకుంది. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వానికి ఉండాలని, అప్పుడే సర్వతోముఖాభివృద్ధి దిశగా రాష్ట్రం ముందుకు వెళ్తుందనే నమ్మకంతో ఆరోజు తీసుకున్నటువంటి ఒక మహత్తరమైన కార్యక్రమంలో ఒకటి ఇందిరమ్మ కార్యక్రమం అధ్యక్షా. మీ చలువ వల్ల ఇదే అంశంపై క్రిందటి బడ్జెట్ సమావేశాలలో కూడా మాట్లాడడం జరిగింది. నేను ఆ రోజు చెప్పడం జరిగింది, మొన్న మా నాయకుడు జానారెడ్డి గారు కూడా

చెప్పడం జరిగింది. బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీ సభ్యుడిగా చెప్పిన విషయాలను మళ్లీ చెప్పి, గుర్తుచేసే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడినందుకు చింతిస్తున్నాను అని మా నాయకుడు అన్నారు. ఆ రోజు కూడా నేను హౌసింగ్ డిమాండ్స్‌పై మాట్లాడాను. ఆరోజు నుండి ఈరోజు వరకూ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. ఆరోజు వెయ్యి కోట్ల రూపాయలు హౌసింగ్‌కి అలకేట్ చేస్తే, అప్పుడే ప్రశ్నించాము. దాదాపు నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల ఇళ్లు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్నాయి. అవి బేస్‌మెంట్ లెవల్‌లో కావొచ్చు, లింటల్ లెవల్‌లో కావచ్చు అని చెప్పాను. నిరుపేదలు అప్పు తెచ్చుకొని ఇళ్లు కట్టుకుంటున్నారు, ఆ అప్పుకు వడ్డీలు పెరిగిపోతున్నాయి, పెండింగ్ బిల్స్‌ని పే చేయవలసిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. ఆ రోజు కేటాయించిన వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించారు. అప్పటికే వివిధ దశల్లో ఉన్న ఇళ్లకు సంబంధించి రూ. 1520 కోట్ల మేరకు పెండింగ్ బకాయిలున్నాయి. ఆ రోజు ప్రశ్నించాము. విజనరీ పాలసీలతో ముందుకు వచ్చిన పార్టీగా ఆరోజు చెప్పాము. మీరు వెయ్యి కోట్ల రూపాయలు అలకేట్ చేశారు, పెండింగ్ బిల్స్‌కి రూ. 1520 కోట్లు కావాలి, రెండు పడకగదుల ఇంటి హామీని ఏ రకంగా పూర్తి చేయగలరని నేను ప్రశ్నించడం జరిగింది. వెయ్యి కోట్ల రూపాయలలో ఒక్క రూపాయి కూడా నిరుపేదలకు ఈ ఏడాది కాలంలో చెల్లించలేదు. ఏడాదికి ముందు రాష్ట్రపతి పాలన అని, ఎన్నికల కోడ్ అని బిల్లులు రాని మాట వాస్తవం. బిల్లులు రాని కారణంగా తెచ్చుకున్న అప్పుకు వడ్డీ పెరిగిపోతూ ఎంతో కాలంగా నిరుపేదలు ఇబ్బందులు పడిన మాట వాస్తవం. ఇప్పటికీ సిఐడి ఎంక్వైరీ జరుగుతుందని కుంటిసాకు చూపి కక్షపూరితంగా వ్యవహరిస్తున్న తీరు బాధాకరం. నిన్న ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇళ్లు బరాబర్ కట్టిస్తామని అన్నారు. దొంగ బిల్లులు తీసుకున్నటువంటి వారి దగ్గర నుండి ముక్కు పిండి వసూలు చేసి కట్టిస్తామన్నారు. ఆ మాటలు యతిప్రాసాలకు బాగానే ఉంటుంది. ముక్కు పిండి వసూలు చేస్తారా, ముక్కు నేలకు రాసి వసూలు చేస్తారా అనే విషయం కాదు. బిల్లులు చెల్లిస్తారా లేదా అనేది విషయం. సీఐడీ ఎంక్వైరీ అని కాదు, ఎటువంటి విచారణకైనా టైంబౌండ్ పెట్టండి. ఎవరు అవినీతికి పాల్పడ్డా చర్యలు తీసుకోండి, మేము కూడా సహకరిస్తాము. కాని ఆ కుంటి సాకుతో పేదవాడిని హింసించే ఈ కక్షపూరిత చర్య మంచిది కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ముక్కు పిండి వసూలు చేసి పేద వాడికి ఇస్తామంటున్నారు. పెద్ద కాంట్రాక్టర్లకు, ఇండస్ట్రియలిస్టులకు కోట్ల రూపాయలను, బకాయిల పేరుతో వసూలు చేసి ఇస్తున్నారు. బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న కాంట్రాక్టర్ల ముక్కులు పిండి వసూలు చేసి వారికి ఇస్తామని చెప్పవలసింది. అదే విధంగా ఇండస్ట్రియలిస్టులకు చెప్పవలసింది. ప్రజాధనాన్ని వారికి ఇస్తున్నారు. పేదవారికి, ఇళ్లు లేని వారికి ఇవ్వకుండా కుంటిసాకుతో కాలయాపన చేయడం ఎంతవరకూ సబబు? నేను నిరుపేద కుటుంబం నుండి వచ్చాను. ఇప్పటికీ అటువంటి కుటుంబాలతో సహచర్యం చేస్తున్న వాడిని. తెచ్చిన అప్పు కట్టలేక, అప్పుకు వడ్డీని చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిరుపేదలకు చెల్లించకుండా, ముందుకు వెళ్లడానికి ఏ రకంగా మనసు ఒప్పుతుంది? Downtrodden sections of the society should be uplifted. ప్రభుత్వ బాధ్యత అది. అభివృద్ధి, సంక్షేమాలను కలిపి తీసుకెళ్లాలంటే, సొసైటీలో ఉన్నటువంటి డౌన్‌ట్రాడన్ సెక్షన్స్‌ని పైకి తీసుకెళ్లాలి. అప్పుడే సమానత్వం వస్తుంది, సామాజిక న్యాయం పెరుగుతుంది. అటువంటిది, పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలకు, వేల కోట్ల రూపాయలు ఇచ్చి, నిరుపేదలను హింసించడం దౌర్భాగ్యం. ఈ ప్రభుత్వానికి ఎంత చెప్పినా వినదని, బీదల ఆర్తనాదాలు అర్థం కాదని, అర్థం కావడానికి ఛలోక్తితో ఒకమాట చెప్పాను. గతంలో ముఖ్యమంత్రి గారు గ్రామాలలో పెళ్లిళ్లకు వెళ్లినప్పుడు, గుడిసెలో కాలు చాపుకోడానికి లేదు, మేకలు అందులోనే కడుతున్నారని,కోడలు వస్తే ఎట్లా, అల్లుడు వస్తే ఎట్లా అని డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టిస్తామని చెప్పారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ ఏమీ లేదు. ఈ అల్లుళ్లు, కోడళ్లు జేఏసీగా ఏర్పడి ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి సిద్ధమవుతున్నారని ఆరోజు తెలియజేశాను. ఆరోజు పెళ్లి చేసుకున్న దంపతులకు పిల్లలు పుట్టారు, వాళ్లు కూడా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పేదవాడి ఆందోళనను అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. వారికి బిల్లులు చెల్లించాలని కోరుతున్నాను. ఎంత దౌర్భాగ్యం అంటే, పెద్దఎత్తున హౌసింగ్ కార్యక్రమానికి సంబంధించి బడ్జెట్‌లో ఒక్క పదమైనా లేకపోవడం అంటే, హౌసింగ్ కార్యక్రమాన్ని పూర్తిగా విస్మరించడం జరిగిందని, తుంగలోకి తొక్కారని ఇది ప్రజలను మోసం చేయడం కాదా అని అడుగుతున్నాను. ఎస్.సి, ఎస్.టి, బీసి, మైనారిటీలకు సంబంధించి, ఆ రోజు ఒక రాజకీయ పార్టీగా, పెద్దఎత్తున ఈ దళితులను, బడుగు, బలహీన వర్గాలను ఆకర్షించడానికి, వాళ్ల అండదండలు కావాలని, ఓట్లు కోసం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాటలు ఇంకా మన కళ్ల ముందు కదులుతున్నాయి. ఏ ఒక్క హామీని ఇంతవరకూ అమలు చేయలేదు. దళితులకు సంబంధించిన హామీలు అమలు చెయ్యలేని పరిస్థితులలో మిగిలిన వర్గాలకు ఏ రకంగా న్యాయం జరుగుతుందో ఒకసారి ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. ఒక దళితుడిగా ఆవేదనతో గుండె బరువు ఎక్కి మాట్లాడుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, యువకుడు, ఉత్సాహవంతుడు బాగా మాట్లాడాలని కోరుతున్నాను. స్వీపింగ్ రిమార్క్స్ మాత్రం

చేయకూడదు. ఏ ఒక్క హామీని అమలు చెయ్యలేదని అంటున్నారు. మా సభ్యుడికి నేను వివరాలు పంపిస్తాను. 2009లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 9 అంశాలను పొందుపరిచారు. అయిదేళ్లు మీరు అధికారంలో ఉండి ఏ ఒక్క హామీనైనా అమలుచేశారా? 24 గంటలూ కరెంట్, రైతులకు 9 గంటల కరెంట్, ప్రతి ఇంటికి గ్యాస్ సిలెండర్ ఇస్తామన్నారు. 24 లక్షల ఎకరాల ఆయకట్టును సృష్టిస్తామన్నారు, ఆరు కేజీల బియ్యాన్ని అందిస్తామన్నారు. ఒక్కటైనా అమలుచేశారా మిత్రమా? మీరు గతంలో లేకపోవచ్చు, ఇక్కడున్న చాలా మంది అప్పుడున్నారు. ఒక్కటి కూడా అమలు చేయని చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని మనవి చేస్తున్నాను. మా ముఖ్యమంత్రి గారు ఎన్నికల్లో చెప్పిన దాంట్లో భాగంగా రూ. 1000 పెన్షన్‌ని ఇస్తామన్నారు. మీ నియోజకవర్గాలలో అమలు జరిగిందా లేదా అని అడుగుతున్నాను. రిక్షా కార్మికులకు, ఆటో కార్మికులకు పన్ను రద్దు చేయడం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాదు, ఎన్నికల్లో హామీలివ్వని కళ్యాణలక్ష్మి పథకం కూడా అమలుజరుగుతుంది. పాత సన్న బియ్యంతో విద్యార్థులకు అన్నం పెట్టడం జరుగుతుంది. నేను చెప్పాలంటే చాలా చెప్పవచ్చు. వారు ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు, అది తప్పు. ఏ ఒక్క హామీని అమలు చేయని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఆ ఘనత వారికే దక్కిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్.ఏ. సంపత్‌కుమార్ : అధ్యక్షా, ఒక విజ్ఞప్తి. నేను కొత్త సభ్యుడినని మంత్రి గారన్నారు. మా అజయ్‌కుమార్ గారికి అవగాహన లేదని అన్నారు. కొత్త సభ్యుడిని కనుక మధ్యలో డిస్టబ్ చేయవద్దని మనవి చేస్తున్నాను. నా ప్రసంగం అయిన తరువాత వారు ఆన్సర్ చెప్పేటప్పుడు క్లారిఫై చేయవచ్చు. ప్రజల ఆందోళనను, ఆవేదనను సభ దృష్టికి తీసుకొచ్చి, పరిష్కారం చేయమని ప్రజలు మనల్ని ఇక్కడికి పంపించారు. హరీష్‌రావు గారు మాట్లాడారు, చాలా సంతోషం.

**1.00 మ.** ప్రతి సందర్భంలో ఆరోజు సమైక్య పాలనలో అని మీరు చేయలేదని అంటున్నారు. అప్పుడు ఒకవేళ ఎవరైనా చెయ్యలేని పరిస్థితి ఉండి చెయ్యకపోతేనే ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారు, మీకు కూడా రాబోయే కాలంలో ప్రతిపక్షంలో కూర్చోవాలని ఉన్నదా అని అడుగుతున్నాను. అరవై సంవత్సరాల ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కలను నెరవేర్చిన గొప్ప నాయకురాలు మా సోనియాగాంధీ గారు. ఆ తల్లి దయవల్లనే ఈరోజు హరీశ్‌రావు గారు శాసనసభా వ్యవహారాల మంత్రిగా ఉన్నారు. ఈ తెలంగాణ శాసనసభలో మిగతా సభ్యులం కూడా ఉండగలిగామంటేనే కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ గారి దయవల్లనే ఉన్నామని తెలియజేస్తున్నాను. మా పార్టీ 60 సంవత్సరాల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ కాబట్టి అంత ఈజీగా కామెంట్ చేయకూడదు. నేనొక దళిత శాసనసభ్యుడిగా చాలా ఆవేదనతో, ఆందోళనతో మాట్లాడుతున్నాను. సమాజంలో దాదాపు 17శాతమున్న దళితుల విషయంలో రూ.5547కోట్లు ఎస్సీల అభివృద్ధి కొరకు, సబ్‌ప్లాన్ కింద రూ.8,057కోట్లు కేటాయించడం జరిగింది. నేను ఇంతకు ముందు చెప్పాను, ఇపుడు కూడా చెబుతున్నాను. ఎస్సీలకు ఇచ్చిన ఏ హామీని కూడా వంద శాతం పూర్తిచేయలేదు. మూడెకరాల భూమి ఎస్సీలకు ఇస్తామని చెప్పినపుడు దళితులందరం చాలా సంతోషించాం. మొత్తం ఎస్సీ జనాభా ఎంత? భూమిలేని నిరుపేదలైన ఎస్సీల సంఖ్య ఎంత? దాదాపు ఏడు లక్షల మంది భూమిలేని దళితులున్న ఈ రాష్ట్రంలో మూడెకరాల భూమి ఇస్తే వ్యవసాయం చేసుకొని బాగుపడతామని పెద్దఎత్తున సంతోషించి ఈ పార్టీకి, నాయకులకు అండగా నిలిచారు. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులకిచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కిన ప్రభుత్వం వారిది కాదా? ఏడు లక్షల మంది భూమిలేని నిరుపేద దళితులుంటే ఈ ఏడాది కాలంలో కేవలం 525 మందికి భూమి ఇచ్చారు. మా పార్టీ కూడా గతంలో అధికారంలో ఉంది. ఏ కార్యక్రమమైనా దశలవారీగా అమలుచేస్తారు. సంవత్సరానికి 525 మందికి భూమి ఇచ్చుకుంటూ పోతే ఏడు లక్షల దళితులకు భూమి ఇవ్వడానికి ఎన్ని సంవత్సరాలు కావాలి? ఆ పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.1000కోట్లు కేటాయించారు. అందులో ఎంత మొత్తం ఖర్చు చేశారో చెప్పమనండి. రూ.40కోట్లు వెచ్చించి 1402 ఎకరాలు మాత్రమే దళితులకిచ్చారు.

ఎస్సీ సబ్‌ప్లాన్‌లో రూ.7,579కోట్లు కేటాయించినందుకు చాలా సంతోషించాం. సోదరుడు రసమయి బాలకిషన్‌తో కూడా చర్చించాం, చాలా సంతోషించాం. ఎస్సీ సబ్‌ప్లాన్‌లో రూ.7,579కోట్లు చూపిస్తే ఈ రాష్ట్రంలోని దళితులు ఎంతో సంబరపడ్డారు. గత సంవత్సరం కేటాయింపులో కేవలం 15శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. రూ.2220 కోట్లు విడుదలైతే 1175 కోట్లు మాత్రమే ఖర్చు అయిన విషయాన్ని ప్రభుత్వానికి మీద్వారా తెలియజేస్తున్నాను. ఇపుడు సబ్‌ప్లాన్‌లో రూ.8089కోట్లు, రూ.5547కోట్లు ఎస్సీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ ద్వారా ఖర్చు చేస్తామని చెబుతున్నారు. గతంలో నేను, అపార అనుభవమున్న మా నాయకుడు జానారెడ్డిగారు ఈ ప్రభుత్వం కళ్లు తెరవాలని అపుడు ఎంతగా చెప్పామో ఇపుడు అదే జరిగింది. కేటాయించిన నిధులన్నీ పూర్తిగా ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి సంవత్సరం రూ.10వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.50వేల కోట్లు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. గత సంవత్సరం కేవలం రూ.40కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. అయిదు సంవత్సరాలకు కేవలం రూ.200కోట్లు మాత్రమే అవుతుంది.

రూ.50వేల కోట్లకు, రూ.200కోట్లకు పొంతన ఉందా? అంకెల గారడీతో దళితులను మోసం చేయవద్దు.

రిజర్వేషన్ల ప్రకారం తమకు ఉద్యోగాలు వస్తాయని దళిత యువకులు, విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. ఏడాది గడచినా కానీ ఒక్క ఉద్యోగం కూడా దళితులకిచ్చిన పాపాన ఈ ప్రభుత్వం పోలేదు. ఈ రాష్ట్రంలో ఒక్క యువకునికి, విద్యార్థికీ కూడా ఉద్యోగం రాలేదు గానీ వారి కుటుంబంలోని సభ్యులందరికీ పూర్తిగా ఉద్యోగాలొచ్చాయి. టీపీఎస్సీ నియమించి 9 నెలలు అయింది కానీ ఒక్క ప్రకటన కూడా విడుదల కాలేదు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ కాలేజీ ముందు తెలంగాణ ఉద్యమం ఎంతగా రగిలిందో, ఏ ఉద్యమంవల్ల మీరు అందలమెక్కినారో, ఆ ఉద్యమంలో అసువులు బాసిన యువకులను అవహేళన చేసే విధంగా తూతూ మంత్రంగా టీపీఎస్సీ వేశారు కానీ ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల కాలేదు. కానీ మీ ఇంటి నిండా ఉద్యోగాలు వచ్చాయి కానీ నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం?

(శ్రీ రసమయి బాలకిషన్ నుంచి అంతరాయం)

(మేడమ్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

నేను ఎక్కడా వయలేట్ చేయడంలేదు. ఎక్కడా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. రసమయి బాలకిషన్‌కు ఉద్యోగం వస్తే అయిపోయిందా? ఆర్ట్స్ కాలేజీ దగ్గర ఏమి జరుగుతుందో ఒకసారి చూడండి. ఈరోజు ఈ సభలో మనం కూర్చున్నామంటే ఆర్ట్స్ కాలేజీ దగ్గర విద్యార్థులు చేసి పోరాటాలకు ఫలాలు మనం ఇపుడు అనుభవిస్తున్నాం. ఇపుడు అదే ఆర్ట్స్ కాలేజీ దగ్గర ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మలు తగులబెడుతున్నారు. అటువంటి దౌర్భాగ్య పరిస్థితి వద్దని ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

పరిశ్రమల విషయంలో ఎన్నికల సమయంలోగానీ, ఈ సభలో గానీ ముఖ్యమంత్రిగారు చేసిన ప్రసంగాలలో గానీ, హామీలలో గానీ పరిశ్రమలలో దళితులకు పెద్దఎత్తున భాగస్వామ్యం కల్పిస్తామన్నారు. పారిశ్రామిక విధానంలో ఇప్పటివరకు ఒక్క దళితునికి కూడా లబ్ధి చేకూరలేదు, మంజూరు చేయలేదు, సబ్సిడీ కూడా ఇవ్వలేదు.

గౌరవ ఆర్థిక మరియు పౌరసరఫరాల శాఖామాత్యులు, నేనూ ప్రభుత్వం హాస్టళ్లలో ఉన్నవారమే. అక్కడి పరిస్థితులు నాకూ, వారికీ బాగా తెలుసు. కానీ సన్నబియ్యం పేరుమీద ఎన్ని పథకాలను తొక్కిపెడుతున్నారో అర్థం కావడంలేదు. దళితులు, బీద, బిక్కి, బడుగు బలహీనవర్గాల విషయం వస్తే సన్నబియ్యం గురించి చెబుతారు. ఆర్థిక శాఖామంత్రి రాజేందర్ గారు ప్రస్తుతం సభలో లేరు కాబట్టి మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఆర్థిక శాఖామంత్రిగారి తాత కొర్రన్నం తినేవారు, వారి తండ్రి రాగి సంకటి తినేవారు, వారు దొడ్డుబియ్యం తినేవారు. అలాగే మా తాత కొర్రన్నం తిన్నాడు, మా నాన్న రాగి సంకటి తిన్నాడు, నేను దొడ్డుబియ్యం తిన్నాను. దేవుడు చల్లగా చదివించాడు కాబట్టి ఇపుడు సన్నబియ్యం తింటున్నా. నా కొడుకు రేపు బాస్మతి తింటాడేమో! ఒకప్పుడు హాస్టల్ విద్యార్థులకు బట్టలు ఇచ్చేవారు కాదు, ఇటువంటి తిండి కూడా ఉండేది కాదు, కేవలం చారు పోసేవారు. ఆ విధంగా పరిణామక్రమంలో నిరంతర ప్రక్రియలో భాగంగా జరిగే మార్పుల్లో ఇటువంటి మార్పులు జరుగుతాయి. 2019లో జరిగే ఎన్నికల్లో మా పార్టీ అధికారంలోకి వచ్చి నేను ఆర్థికమంత్రినో, పౌరసరఫరాల శాఖమంత్రినో అయితే ప్రతి ఆదివారం హాస్టల్ విద్యార్థులకు బాస్మతి బియ్యంతో మటన్ బిర్యానీ అందిస్తా. ఆ విధంగా పరిణామక్రమంలో నిరంతర ప్రక్రియలో ఇవన్నీ జరుగుతుంటాయి. కానీ సన్నబియ్యం అందిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం కాదు.

అంబేద్కర్ ఆశించిన, కలలుగన్న భారతదేశంలో దళితుల అభ్యున్నతికి రాజ్యాంగబద్ధంగా రాజకీయాల్లో, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లతోబాటు రాజ్యాధికారం దళితుల అభ్యున్నతికి చాలా ముఖ్యమైనది. (బెల్) రాజ్యాధికారం వచ్చిననాడే దళితులు, బీద, బిక్కి, బడుగు బలహీనవర్గాలు, మైనారిటీలకు సమన్యాయం జరుగుతుందనే ఆరోజు చెప్పారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: తొందరగా ముగించండి.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్: అధ్యక్షా, అటువంటి దళితులకు రాజ్యాధికారం ఇవ్వడంలో కేవలం హాస్టళ్లలోని విద్యార్థులకు సన్నబియ్యం అందించడంలాంటి ఒకటో, రెండో చిన్నచిన్న కార్యక్రమాలు చేసి మొత్తం అభివృద్ధిని తుంగలోకి తొక్కడమే కాకుండా దళితులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్న వాస్తవాన్ని గ్రహించమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. (బెల్)

మేడమ్ డిప్యూటీ స్పీకర్: తొందరగా ముగించండి.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్: అధ్యక్షా, ఎవరికైనా దోషికి ఉరిశిక్ష వేస్తే చివరి కోరిక అడుగుతారు. కనీసం వారికి కనీసం వివరణ ఇచ్చుకొనే అవకాశం లేదు. యావత్ దళితజాతిని డబుల్ బెడ్‌రూం ఇళ్ల విషయంలో, ఉద్యోగాల విషయంలో మోసం చేశారు, అన్యాయం చేశారు. దళిత వ్యతిరేక ప్రభుత్వమని, రాష్ట్రమని యావత్ తెలంగాణ రాష్ట్రంలో కొనియాడబడుతుంటే దళిత ఉపముఖ్యమంత్రిపై ఎటువంటి ఆరోపణలు వచ్చాయో కూడా ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయకుండా..........

మేడమ్ డిప్యూటీ స్పీకర్: తొందరగా ముగించండి.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్: అధ్యక్షా, నేను సబ్జెక్ట్ డీవియేట్ కావడంలేదు. దళితుల గురించే మాట్లాడుతున్నాను.

DEPUTY SPEAKER: Please confine to the subject only.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్: అధ్యక్షా, అటువంటి దళితులను అవమానపరచి గవర్నర్ నడవలేకపోయినా వారిని పరుగెత్తించి గంటలోనే దళిత ఉపముఖ్యమంత్రిని తొలగించారు. ఎంత ఘోరమంటే, దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పినా కూడా వారి పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత దళితులకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వకపోగా దళితులకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి అర్థాంతరంగా ఆ ఉప ముఖ్యమంత్రిని తొలగించి ఈ ప్రభుత్వం ముమ్మాటికీ దళిత వ్యతిరేక ప్రభుత్వంగా ముందుకు పోతున్నది. ఆ విధానం మంచిది కాదని మీద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఏ దళిత వ్యతిరేక ప్రభుత్వమూ ఎక్కువ కాలం మనుగడ సాధించలేదు కాబట్టి అటువంటి ప్రయత్నం చేయవద్దని మరోసారి తెలియజేస్తున్నాను. దళితులుగా మాకు సహనం, ఓర్పు ఎక్కువగా ఉంటుంది కాబట్టి భరిస్తుంటాం. కానీ వారికి తెలియవలసిన విషయం ఒకటుంది. మా జాతి లక్షణాలు చెబుతున్నాను కాబట్టి అనుమతించాలి. కానీ దళితులు తమను ఎవరైనా మోసం, దగా చేసినట్లు తెలిస్తే వేచి చూస్తారు కానీ సమయం వచ్చినపుడు మాత్రం రోషం, పౌరుషమున్న జాతిగా తప్పకుండా దెబ్బకు దెబ్బ వేసేందుకు దళిత జాతి వేచి చూస్తున్నది. కాబట్టి అటువంటి దళిత వ్యతిరేక అడుగులు వేయకండి అని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

మీ పార్టీ మేనిఫెస్టోలో తెలిపినట్లు ఈ ప్రభుత్వం వంద శాతం పూర్తి చేసిన హామీ ఏదైనా ఉందా? నేను ఇంతకు ముందు చెప్పిన దానికి ఇపుడు కూడా కట్టుబడి ఉన్నాను. 12 శాతం రిజర్వేషన్లు, హెలికాప్టర్ అంబులెన్స్‌లు ఏమైనాయి? వాటి గురించి ఈ బడ్జెట్‌లో క్లారిఫై చేసి ఉంటే మీరు ఇన్ని మాటలు పడవలసి వచ్చేది కాదు. నేనింత ప్రశ్నించే అవకాశం కూడా ఉండేది కాదు. నేను విమర్శించదలచుకోలేదు కానీ మీరు కళ్లు తెరిచి బీద, బిక్కి, బలహీన వర్గాల పట్ల మీరు చెప్పిన మాటలకు, చేస్తున్న పనులకు పొంతన లేదు. మీరిచ్చిన లెక్కలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయి. గత సమావేశాలలో కూడా ఎస్.టిల గురించి నేనే మాట్లాడాను.

1.15 మ.

ఆ రోజు పెట్టిన దాంట్లో 11శాతం కూడా ఖర్చు చేయలేదు. తండాల్లో గిరిజనులు ఎంతో సంతోషంతో పండుగలు చేసుకున్నారు. 4,403 కోట్ల రూపాయలకుగాను, 1,163కోట్ల రూపాయలు రిలీజ్ కాగా దాంట్లో రూ.499 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. అంటే కనీసం 11శాతం కూడా ఖర్చు చేయలేదు. ఈ రోజు పెట్టినటువంటి రూ.5,036 కోట్లల్లో కూడా అటువంటి డొల్లతనం కనబడుతున్నది. గిరిజనులను మోసం చేసే పరిస్థితి తీసుకురాకండి. గిరిజనులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రయత్నం చేయండి. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తామన్నారు. ఆ విధంగా చేయడానికి ఎన్ని రోజులు కావాలి. ఇంకా పరిశీలన జరుగుతోందని అంటున్నారు. గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ ఇచ్చే విషయంలో క్లారిటి లేదు. ఒక సర్వే లేదు, ఒక కమిషన్ లేదు, ఏ రకమైన ప్రొగ్రెస్ లేకుండా ఉన్నది. గిరిజన భవన్, దళిత భవన్, జోడేఘాట్ భవన్, ఆదివాసి భవన్ ఇలా భవనాలు కట్టిస్తున్నారు. ఆ రోజు ఏదైతే సెంటిమెంట్‌ను ఉపయోగించుకొని అధికారంలోకి వచ్చిన విధంగానే అదే సెంటిమెంట్‌ను వాడుకుంటే ఇంకో పది కాలాల పాటు అధికారంలో ఉంటామనే కుటిల రాజకీయాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీలందరిని మోసం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ శాసనసభ్యులందరిని కూడా గుండె మీద చేయి వేసుకొని ఈ భవనాలు ఎక్కడున్నాయని చెప్పమని అడుగుతున్నాను. నా జాతికి, నా ప్రజల పక్షాన నిలబడి ఈ రోజున్న ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వమని చెప్పకపోతే దళిత శాసన సభ్యుడిగా నాకు నేనే మోసం చేసుకున్నవాడిని అవుతాను. అక్కడ ఉన్నవాళ్లయిన, ఇటువైపున్న వాళ్లయిన ఇది దళిత వ్యతిరేక ప్రభుత్వమని అనకపోతే మీ జాతికి మోసం చేసుకున్న వాళ్లు అవుతారు. మీరు గుండె మీద చేయి వేసుకొని చెప్పండి ఎక్కడున్నది గిరిజన భవన్, ఎక్కడున్న దళిత భవన్.....

(అంతరాయం)

మేడమ్ డిప్యూటి స్పీకర్: మీరు కంక్లూడ్ చేయకపోయినట్లయితే వేరే సభ్యులకు అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది.

(అంతరాయం)

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్: అధ్యక్షా, నేను సబ్జెక్ట్‌ను డీవియేట్ అయితే మైక్ కట్ చేయండి. నేను రూల్స్ వయలేట్ చేస్తే మైక్ కట్ చేయండి. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చేయకపోతే ప్రశ్నించని వాళ్లు ఈ రోజు ఏవిధంగా ప్రశ్నిస్తారు.

మేడమ్ డిప్యూటి స్పీకర్: మైక్ను ఇచ్చినపుడు ఉపయోగించుకోపోతే ఎలా. పాయం వెంకటేశ్వర్లు గారు మీరు మాట్లాడండి.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఈ రోజు.....

(అంతరాయం)

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్: అధ్యక్షా, నా కమ్యూనిటి వారైన ఎస్సీ, ఎస్టీ ల గురించి మాట్లాడి బీసీల గురించి మాట్లాడకపోవడం మంచి పద్ధతి కాదు. బీసీ ల విషయంలో, 52 శాతం ఉన్న జనాభకు ఈ 2,172కోట్ల రూపాయలు సరిపోవని, వాటిని పెంచాలని యావత్ సభ కోరుతుంటే ఆరోజు నుంచి ఇప్పటివరకు ఏమైనా మార్పు వస్తదేమో అని, ఏమైనా పెంచుతారేమో అని.. బీసీల, దళితుల పట్ల ఏమైనా దయచూపిస్తారేమోనని ఎదురు చూస్తుంటే అప్పటిలాగానే రూ.2,172 కోట్లు పెట్టడం జరిగింది. బీసీ శాఖ మంత్రి గారు సభలో ఉన్నందున ఫెడరేషన్ ల విషయాన్ని సభ దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. ఫెడరేషన్‌లు నిర్వీర్యమైపోయాయి. బీసీల్లోని అన్ని కులాలను ఆదుకోవాలని, వారికోసం 9 ఫెడరేషన్‌లను వేసి వాళ్లను మాప్రభుత్వం అక్కున చేర్చుకున్న విషయాన్ని ఈ సందర్భంగా మీ అందరికి గుర్తుచేస్తున్నాను. 'కళ్యాణలక్ష్మి 'పథకాన్ని బీసీలకు కూడా వర్తింపచేయమని అడిగాము. ఈ రోజు మనమిక్కడ కూర్చోడానికి కారణమైన అంశాలన్నింటిలోకి ప్రధానమైనది 'సకల జనుల సమ్మె'. ఇది చారిత్రాత్మకమైనది. 'సకల జనుల సమ్మె'లో చాకలి, కుమ్మరి, వడ్రంగి ఇలా అన్ని రకాల కులవృత్తుల వారు పాల్గొన్నారు. వారందిరిని కాపాడాల్సిన అవసరమున్నది. వారందరికి కేటాయింపులు పెంచాల్సిన అవసరమున్నది. అన్ని వర్గాలకు 'కేజీ టూ పీజీ' ఉచిత విద్యనందిస్తామంటే ప్రజలు పెద్దఎత్తున సంతోషపడ్డారు. ఇప్పటికే ఒక సంవత్సరం కాలం, ఒక బడ్జెట్ కూడా అయిపోయింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా ఈ విషయం గురించి లేదంటే ఈ సంవత్సరం కూడా అయిపోయినట్లు గానే గమనించాలి. నాకున్న ఒకే ఒక ఆస్థి నా చదువే. చదువు లేకపోతే ఈరోజు ఇక్కడికి వచ్చేవాడినే కాదు. ఇప్పటికీ ఆర్థికమంత్రిగారు ఈ విషయంలో సమగ్రమైన పరిశీలన, ఏదో మథనం జరుగుతోందని చెబుతున్నారు. ఆ పథకాన్ని చేపట్టలేనిదే ఎందుకు హామి ఇచ్చారని, ఎందుకు మోసం చేసారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అన్ని వర్గాలకు సంబంధించిన విషయానికి వచ్చినట్లయితే .. పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులివ్వడం లేదని, భూములు ధరలు తగ్గినందువల్ల ఆ బడ్జెట్‌లో కేటాయించిన రూ.6,500కోట్ల రూపాయల్లో రూపాయి కూడా రాకపోవడం మళ్లీ రూ.13,500 కోట్లు కేటాయిస్తే ఈ రోజు అది కూడా రాలేదని, గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు రావాల్సిన దాంట్లో 20,192 కోట్ల రూపాయలు రావాల్సినదానికి తక్కువగా ఇచ్చిందని, ఈ సంవత్సరం ఇంకా తక్కువగా ఇస్తదని.....

రివైజ్డ్ బడ్జెట్‌లో చాలా గొప్పగా చెప్పుకునే వాళ్లు, ప్రసంగాలిచ్చే వాళ్లు 14 సంవత్సరాలు ఉద్యమంలో ఉన్నటువంటి, చూసినటువంటి వాళ్లు, వాస్తవాలు తెలిసి ప్రవేశ పెట్టావమని చెప్పినవారే, 14 సంవత్సరాలుగా వారిపై కనికరం కలుగలేదా, ఎక్కడా బీసీలు, ఎస్సీలు కనబడలేదా వాళ్లపై కనికరం కలగలేదా అని అడుగుతున్నాను. రివైజ్డ్ బడ్జెట్‌లోనైనా ఓ పది రూపాయలు ఇచ్చినట్లయితే ఒకటో, రెండో రూపాయలు దళితులకు ఇవ్వాలనిపించలేదా అంత కర్కశమా అంత ప్రేమా లేదా రివైజ్డ్‌లో ఒక్క రూపాయి కూడా పెంచలేదు.

(అంతరాయం)

మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్‌ను ఇస్తామనడం గొప్ప విషయం. మైనారిటీల సంక్షేమాన్ని చూసే మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. Minorities within the Minorities. మైనారిటీలలో ముస్లింలతోపాటుగా క్రిస్టియన్లు అధికంగా ఉంటారు. వీరికి రాజకీయాలపై పెద్దగా అవేర్‌నెస్ ఉండదు. వాళ్ల సమస్యలపై ప్రశ్నించే వాళ్లు కానీ, అడిగే వాళ్లు కానీ ఉండరు. సభలో ఒక నామినేటేడ్ సభ్యుడు ఉన్నాడనుకొంటాను. మాట్లాడటానికి వారికెప్పుడు అవకాశం వస్తుందో, ఆ నలుగురు సభ్యులకు తప్ప మరెవరికి కూడా మాట్లాడే అవకాశం రాని ఈ సభలో వారికెప్పుడు అవకాశం రావాలి.

మేడమ్ డిప్యూటి స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్. మీరు సబ్జెక్టు నుంచి డీవియేట్ అయినట్లయితే మైక్‌ను వేరే సభ్యులకు ఇవ్వాల్సి ఉంటుంది.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్: అధ్యక్షా, క్రిస్టియన్ మైనారిటీలకు, ఈ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లను పెంచుతామని అన్న దాంట్లో yes there are technical reasons. అపారమైన అనుభవమున్న వాళ్లము కనుక 4శాతమైన రిజర్వేషన్స్ ఇస్తామని చెప్పి పుణ్యం కట్టుకున్న వాళ్లము మేము. దాంట్లో క్రిస్టియన్లకు 1నుంచి 2శాతంకు రిజర్వేషన్‌ను పెంచి ఇవ్వాలని కోరుకుంటున్నాము. ఎస్టీల, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్స్‌ను ఇస్తామనే విషయంలో ప్రభుత్వం ఎటువంటి ప్రస్తావన చేయడం లేదు. మహిళలకు సంబంధించిన అంశాల గురించి మాట్లాడకుండా ఇంటికివెళ్తే మహిళల గురించి ఎందుకు మాట్లాడలేదని మా భార్య గొడవపెట్టుకుంటది.

మేడమ్ డిప్యూటి స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్. రెండు నిమిషాల్లో పూర్తి చేస్తానని చెప్పారు. మీకు ఇప్పటికే రెండు సార్లు సమయం ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్: మహిళల విషయంలో ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అంగన్‌వాడి వర్కర్లకు, ఆయాలకు జీతాలు పెంచినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మహిళలకు అందించే పావలా వడ్డీ రుణాల్లో సంవత్సర కాలంగా ఉన్న బకాయిలను నిన్న ఇచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఒక సంవత్సరం

తరువాతైన మహిళల విషయంలో దయతలిచినందుకు, కళ్లు తెరిచినందుకు సంతోషిస్తున్నాను. గ్రామాల్లో ఎక్కడికి వెళ్లిన అభయహస్తం గురించి మహిళలు ఎక్కువగా అడుగుతున్నారు.

(అంతరాయం)

ఏడాది తరువాత కండ్లు తెరడమెందుకని అడుగుతున్నాను. కండ్లు తెరిపిస్తాం, మెడలు వంచుతాం, ప్రభుత్వాన్ని ప్రజల ప్రభుత్వంగా ముందుకు తీసుకుపోతామనే విషయంలో అనుమానమేమీ లేదు. కానీ, ఏడాది తరువాత కళ్లు తెరవడం కాదు. ఏడాది కాలం ఎందుకు పట్టిందని, మొద్దు నిద్రలో ఎందుకు ఉన్నారని ఈ సభ ద్వారా ప్రశ్నిస్తున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: సంపత్ గారుమిమ్మల్ని మాట్లాడటానికి అనుమతించను. పాయం వెంకటేశ్వర్లు గారు మీరు మాట్లాడండి.

శ్రీ పి. వెంకటేశ్వర్లు: అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ రోజు గృహ నిర్మాణం, ఎస్సీ, బీసీ, మైనారిటీ, ఎస్టీ వెల్ఫేర్, స్త్రీ, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖల మీద మాట్లాడే అవకాశం .....

(అంతరాయం)

మేడమ్ డిప్యూటి స్పీకర్: సంపత్ గారుమిమ్మల్ని మాట్లాడటానికి అనుమతించను. మీరిప్పటికే 40 నిమిషాల పాటు మాట్లాడారు. పాయం వెంకటేశ్వర్లు గారు మీరు మాట్లాడండి.

శ్రీ పి. వెంకటేశ్వర్లు: హౌసింగ్ విషయానికి వస్తే గతంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా బలహీన బడుగు వర్గాలకు మంజూరైన ఇండ్ల విషయంలో పేదలు తమకున్న ఇండ్లను తీసేసి, వివిధ దశల్లో ఇండ్లను నిర్మాణం చేసుకున్నా వాటికి సంబంధించి బిల్లులు రాక బడుగు, బలహీన వర్గాల వారు అనేక కష్టాలు పడుతుండడాన్ని మనందరం చూస్తున్నాం. బంగారు తెలంగాణ వైపు అడుగులేసే ఈ తొలి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పెండింగ్‌లో ఉన్నటువంటి కోట్లాది రూపాయలను ఈ బడ్జెట్ సమయంలోనే చెల్లించి .....

(అంతరాయం )

మేడమ్ డిప్యూటి స్పీకర్: సంపత్ గారుమిమ్మల్ని మాట్లాడటానికి అనుమతించను. ఒక గౌరవ సభ్యుడికి అవకాశమిచ్చి ఆ సభ్యుడి మాట్లాడుతున్న సమయంలో వేరే వారికి అవకాశం ఇచ్చి ఆ సభ్యుడిని అగౌరవ పరచడం మంచి పద్ధతి కాదు.

శ్రీ పి. వెంకటేశ్వర్లు: పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేసి పేదల పక్షపాతిగా ఉండాలని ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్: మేడమ్ ప్రొటెస్ట్ చెబుతాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: ప్రొటెస్ట్ దేనికి చేస్తారు. మినిస్టర్ గారి నుంచి సరైన రిప్లై రాకపోతే ప్రొటెస్ట్ చేస్తారు.

శ్రీ పి. వెంకటేశ్వర్లు: ప్రభుత్వం 3.5లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన గృహ నిర్మాణం .....

(అంతరాయం )

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్( మైక్ లేకుండా): మేడమ్ ప్రొటెస్ట్ చెబుతాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

(అంతరాయం )

శ్రీ పి. వెంకటేశ్వర్లు: అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టాలని కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: ప్రొటెస్ట్ దీంట్లో చేయరండి. సంపత్ గారు మిమ్మల్ని మాట్లాడటానికి అనుమతించను.

1.30 మ. **శ్రీ పాయం వెంకటేశ్వర్లు** : బలహీన వర్గాల అభివృద్ధి కోసం మీరు చెప్పినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం చేపట్టడం ద్వారా పక్కా ఇంటి నిర్మాణం లేనటువంటి పేదలందరికి మేలు కలిగే అవకాశం వుంది.

(అంతరాయం)

**మేడమ్ డిప్యూటి స్పీకర్** : వెంకటేశ్వర్లు గారు మీరు కూర్చోండి. కాంగ్రెస్ సభ్యులకు పద్దుల మీద మాట్లాడడానికి కేవలం పదిహేను నిమిషాలు మాత్రమే కేటాయించడం జరిగింది. కాని, మీరు నలభైఐదు నిమిషాలు తీసుకోవడం జరిగింది. ఇంత సమయం తీసుకున్న తరువాత కూడా కంక్లూడ్ చేయమని మళ్లీ మళ్లీ చెప్పను. అయినప్పటికి నేను నాలుగు సార్లు కంక్లూడ్ చేయమని చెప్పడం జరిగింది. అందుకు ఈ సభ, మీ సభ్యులు సాక్ష్యం. మీరు ఇప్పటికీ కంక్లూడ్ చేయలేదు కాబట్టి నేను మిమ్మల్ని అలో చేయడం లేదు. సభ్యులు వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ మధ్యలో వున్నారు. వాళ్లను డిస్టర్బ్ చేయడం మీకు కూడా మంచిది కాదు. వెంకటేశ్వర్లు గారు మీరు మాట్లాడండి.

(అంతరాయం )

(కొంత మంది కాంగ్రెస్ సభ్యులు ప్రొటెస్ట్ చేస్తామని నినాదాలు చేశారు )

ప్రొటెస్ట్ ఎవరి మీద చేస్తారు? మంత్రిగారి నుండి సమాధానం సరిగా రాకపోతే ప్రొటెస్ట్ చేస్తారు. సభను డిస్టర్బ్ చేయడం రైటా? ఇదెక్కడి సాంప్రదాయం? సంపత్ కుమార్ గారు దయ చేసి

కూర్చోండి. సభకు సభా సాంప్రదాయాలుంటాయి. ఆ సాంప్రదాయం ప్రకారం నడుచుకోవాలి. మీరు ఛెయిర్‌ని ప్రశ్నించకూడదు.

(కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం )

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి :** అధ్యక్షా, అధ్యక్ష స్థానంలో వున్న స్పీకర్‌ని ప్రశ్నిస్తున్నారు. కాగ్రెస్ పార్టీ, జాతీయ పార్టీ అంటారు. చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. స్పీకర్‌ని బెదిరిస్తారా? మీకంత ధైర్యమా? ఎవరిచ్చారు మీకంతధైర్యం? మీ ఫ్లోర్ లీడర్‌గారు మీ ధోరణి చూడలేక బయటకు వెళ్లిపోయారు. ఎట్టి పరిస్థితిలోను కాంగ్రెస్ వాళ్ల బెదిరింపులకు భయపడే ప్రశక్తే లేదు. గౌరవం, మర్యాద లేకుండా వ్యవహరిస్తున్నారు కాబట్టి క్షమాపణ చెప్పాలి.

(అంతరాయం )

కొంత మంది అధికార పక్ష సభ్యుల నుండి

**మేడమ్ డిప్యూటి స్పీకర్ :** యాదగిరి రెడ్డిగారు, బాబు మోహన్ గారు కూర్చోండి. మంత్రిగారు మీరు మాట్లాడండి.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు (రోడ్లు, భవనముల శాఖ మంత్రి):** గీతా రెడ్డిగారు, స్పీకర్‌గారు సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారిని పిలిచిన తరువాత సభ్యులు సంపత్ కుమార్ గారు కూర్చున్నారు. సభకొనసాగుతోంది. మరల కంక్లూజన్ గురించి ఇన్సిస్ట్ చేస్తున్నారు. మాట్లాడిందంతా మాట్లాడి, ప్రోవెర్బ్ చేసేదంత చేసి, ఎంత వరకు ఇన్‌డైరెక్టుగా మాట్లాడాలో మాట్లాడిన తరువాత ప్రొటెస్ట్ అంటే మంచిది కాదు. డిప్యూటీ స్పీకర్ గారి ఆదేశాలను పాటిస్తే మంచిది. సంపత్ గారు కొత్త సభ్యులు, మీకున్న సంతోషం, ఆవేదన, ఆయా వర్గాల పట్ల మీకున్న చిత్తశుద్ధిని ఎవరూ శంఖించడంలేదు కాని సంయమనంతో సభలో మంచి పేరు తెచ్చుకుంటే బాగుంటుంది. మీరు ఇంత చేసినప్పటికి ప్రభుత్వం సంయమనంతో వుంది. మీరు కొత్త సభ్యులు కాబట్టి మేము అర్థం చేసుకోగలుగుతున్నాము. మీరింత ఆక్రోసంతోను, ఆవేశంతోను, ఆందోళనతోను, నిర్వేదంతోను మాట్లాడడం సమంజసం కాదు. దయచేసి ఛెయిర్‌ని గౌరవిస్తే మంచిది.

**మేడమ్ డిప్యూటి స్పీకర్ :** సంపత్ గారు ఒకే ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

**శ్రీ ఎస్. ఎ. సంపత్ కుమార్ :** గౌరవ డిప్యూటి స్పీకర్ గారి మీద నాకు కూడా అపారమైన గౌరవ మర్యాదలు వున్నాయి. ఈ విషయమై మేడమ్ గారు ఇబ్బంది పడలేదు కాని, మేడమ్ గారిని మెప్పించడానికి మీ పార్టీ సభ్యులు ఇబ్బంది పడినట్లుగా నాకు అనిపిస్తుంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం )

**మేడమ్ డిప్యూటి స్పీకర్ :** సంపత్ గారు దయ చేసి కుంక్లూడ్ చేయండి. మైక్ ఇచ్చింది కంక్లూడ్ చేయమని, అంతే గాని మళ్లీ విమర్శలు చేయమని కాదు.

**శ్రీ ఎస్. ఎ. సంపత్ కుమార్ :** ఒకవేళ ఎవరికైన గౌరవం చూపించలేదని అనిపించినట్లైతే మన్నించమని అడుగుతున్నాను. పెద్దలు హోమ్ శాఖ మంత్రి గారు మాట్లాడినట్లు నేను మాట్లాడలేను. గృహ నిర్మాణం లో ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, మహిళా మరియు వికలాంగులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాల గురించి జరుగుతున్న పవిత్రమైనటువంటి చర్చా కార్యక్రమం ఇది. ఇందులో భాగంగా హౌసింగ్ అంటే పేదవాళ్లు, ఇళ్లు లేని నిరుపేదలు వుంటారు. అటువంటి దళితులకు సంబంధించిన చర్చలో దళితుల విషయాలను చెబుతుంటే అనేక రకాలుగా ఇబ్బంది పెడుతూ ఈ ప్రస్తావన రానివ్వకపోవడం చూస్తుంటే, మరియు అన్ని శాఖల చర్చలు క్రోడీకరించి గమనించినట్లైతే ఈ ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వమని అర్థమౌతుంది. ఏ రకమైన ఆరోపణలు లేకున్నా దళితులను ఇబ్బంది పెడుతూ, ఎన్నో ఆరోపణలున్నటువంటి మంత్రులను మాత్రము కొనసాగిస్తున్న ఈ ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వంగా భావిస్తూ మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్‌చేశారు)

**శ్రీ పాయం వెంకటేశ్వర్లు :** డిప్యూటి స్పీకర్ మేడమ్, గృహ నిర్మాణం విషయంలో CBCID ఎంక్వైరీతో కాలయాపన చేయకుండా పేదల పెండింగ్ బిల్లుల విషయలో త్వరితగతిన నిర్ణయం తీసుకుని మీరు చెప్పినట్లుగా గృహ నిర్మాణ పథకం ప్రారంభించి బడుగు బలహీన వర్గాలకు ఆసరాగా వుండాలని కోరుతున్నాను. సమైఖ్య రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం గురించి ఎస్.సి సబ్ ప్లాన్‌లో గిరిజనుల సంక్షేమం అనేది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల గురించి ఆలోచిస్తే అందని ద్రాక్షలాగా వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేక అభివృద్ధి కోసం ఏర్పాటు చేసినప్పటికి ఆయా ఏజెన్సీ ప్రాంతాలు సరిగా అభివృద్ధి చెందకపోగా, కనీస సౌకర్యాలైనటువంటి త్రాగడానికి నీరు, వుండడానికి ఇల్లు, రవాణాకు సంబంధించి రహదారులు, వంతెనలు, వ్యవసాయం సాగు చేసుకునేందుకు సాగు నీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది, చట్టబద్ధత వచ్చింది. కాబట్టి, గిరిజనుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి, ఎస్.టి సబ్ ప్లాన్‌ను గురించి ఆలోచించాలని కోరుతున్నాను. దీనికి సంబంధించి గత బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. కాని, పూర్తి స్థాయిలో ఖర్చు కాలేదు, ఆ నిధులను ఏమి చేయబోతున్నారు? కొత్తగా 2015-2016

సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. పోయినసారి బడ్జెట్ కన్నా ఈ సంవత్సరం బడ్జెట్‌ని కొంత పెంచి చూపించారు. గత బడ్జెట్‌లో మిగిలిన డబ్బుల పరిస్థితి ఏమిటి? ఈ సంవత్సర బడ్జెట్‌కు సంబంధించి ఒక ఆలోచనతో, సక్రమమైన పద్ధతిలో ప్రతి ఒక్క పైసా ఏజెన్సీ ప్రాంతంలో వున్న గిరిజన సంక్షేమానికి ఉపయోగ పడే విధంగా ఈ ఎస్.టి సబ్ ప్లాన్ చట్టబద్ధతకు లోబడి ఒక కార్యాచరణ రూపొందించేందుకు ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఎస్.సి సంక్షేమానికి, ఎస్.సి సబ్‌ప్లాన్‌కి సంబంధించి, తెలంగాణ రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో అభివృద్ధి విషయంలో ఎదుగు బొదుగు లేకుండా పోయింది. గతంలో ఎస్.సిలకు సంబంధించి భూమి కొనుగోలు పద్ధతి వుండేది. ఖమ్మం జిల్లాలో భూమి కొనుగోలు విషయంలో, గత ప్రభుత్వంలోను న్యాయం జరగలేదు. కొత్తగా వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో భూమి కొనుగోలు పథకంతో బాటు, దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తామనే కార్యక్రమం చేపట్టారు. కాబట్టి అర్హత వున్న ప్రతి దళిత కుటుంబానికి భూమి ఇవ్వడం ద్వారా గిరిజనుల సంక్షేమానికి ఇది ఒక మంచి నిర్ణయంగా చెప్పవచ్చు. ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాలను అనుసరించి అక్కడ వున్న వారికి మూడెకరాల భూమి ఇచ్చే పరిస్థితి వారికి వుండదు. మూడెకరాల భూమికి అయ్యే ఖర్చులో, కుటుంబంలో వున్న దళిత మహిళ పేరు మీద ఫిక్సిడ్ డిపాజిట్ చేస్తే ఆ మొత్తం మీద ప్రతి నెలా వచ్చే వడ్డీతో వారి కుటుంబాన్ని నడిపే ఆస్కారం వుంటుంది. ఎస్.సి, ఎస్.టి. సబ్‌ప్లాన్‌కు సంబంధించిన నిధులను సక్రమంగా ఖర్చు పెట్టడానికి అనుభవజ్ఞులచేత ఒక కమిటీ వేసి, వివిధ శాఖలకు కేటాయించకుండా సబ్ ప్లాన్‌కు మాత్రమే ఖర్చు పెట్టడానికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను. మైనారిటీ వెల్ఫేర్ విషయంలో **'షాదీ ముబారఖ్'** అనే ఒక కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది చాల సంతోషం. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ, గతంలో **సచార్ కమిటీ** సలహాలు, సూచనలు ఇచ్చింది. వాటిని కూడా అమలు చేస్తామని చెప్పారు. అవన్నీ అమలైతే గనుక మైనారిటీ వెల్ఫేర్‌లో ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులకు సంబంధించిన సమస్యలు పరిష్కారం అవుతాయి. కాబట్టి, **సచార్ కమిటీ**ని కూడా పరిగణనలోకి తీసుకుని, అమలు చేయడం ద్వారా మైనారిటీ వర్గాల్లో వున్న ఇబ్బందులు, కష్టాలు తొలగించడానికి అవకాశం వుంటుందని కోరుతున్నాను. బి.సి. సంక్షేమానికి సంబంధించి, తెలంగాణ రాష్ట్రంలో వున్న జనాభాలో 45% బి.సి.లు వున్నారు. బి.సి. సబ్ క్యాస్ట్‌లో వున్న వర్గాలకు బి.సి. లకు కేటాయించిన నిధులు వారికి అందడం లేదు. వారికి అన్యాయం జరుగుతోంది. కనీసం, ఈ సంవత్సరం బడ్జెట్‌లో అయినా బి.సి. లకు కేటాయించిన నిధులను సబ్ క్యాస్ట్‌ల వారికి కూడా అందే విధంగా చూడాలని, వారి ఇబ్బందులను దూరం చేయాలని కోరుతున్నాను. 'ఆసరా పథకం' పేరుతో పెన్షన్‌ల కార్యక్రమం చేపట్టి వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు పెన్షన్‌లు పెంచారు చాల సంతోషం. అర్హత వున్న వారందరికి పెన్షన్ వచ్చే విధంగా చూడాలి. చాలా ప్రాంతాల్లో జిల్లా, మండల స్థాయిల్లో కొంత మంది అధికారులు ఇబ్బంది పెడుతున్న పరిస్థితులు కూడా వున్నాయి. ఆ పరిస్థితి ఎదురు కాకుండా, గతంలో వున్న పెన్షన్‌లు రద్దు చేయకుండా కొత్త పెన్షన్‌లు ఇవ్వడానికి ముందుకు వెళ్లాలి. పెన్షలకు సంబంధించి వికలాంగులకు సంబంధించిన అంగవైకల్యం 40% దాటితే వికలాంగుల పెన్షన్ వస్తుందని ప్రభుత్వం చెప్పింది. కాని, దీనిని 40% కాకుండా కొంత వెసులుబాటు చేసి మిగిలిన వికలాంగులకు కూడా ఈ పెన్షన్ అందే విధంగా చూడాలని కోరుతున్నాను. 40% దాటిన వారికి కూడా కొంతమందికి పెన్షన్ రావడం లేదు. మరి కొంత మంది సర్టిఫికెట్స్ తీసుకోవాలంటే జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే చాల ఇబ్బంది పడుతున్నారు.

**1.45 ప.** అధ్యక్షా, అంగవైకల్యాన్ని నిర్ధారించడానికి "సదరం" క్యాంపులను నిర్వహిస్తున్నారు. దూరప్రాంతాల నుండి వికలాంగులు ఆ క్యాంపులకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారు ఆర్థికంగా నష్టపోతున్నారు, వారికి పెన్షన్ వచ్చే పరిస్థితి లేదు. ప్రతి మండల కేంద్రంలో "సదరం" క్యాంపులను పెట్టి, వికలాంగులకు సర్టిఫికేట్లు ఇవ్వాలని తెలియజేస్తున్నాను. అర్హత కలిగిన వారికి ఆసరా పథకం ద్వారా పెన్షన్లను ఇవ్వాలని కోరుతున్నాను. వృద్ధులకు సంబంధించి చాలా మందికి పెన్షన్స్ రావడం లేదు. రేషన్ కార్డులో ఒక వయసు, ఆధార్ కార్డులో ఒక వయసు ఉందని కాబట్టి పెన్షన్ రాదని చెప్పడంతో వృద్ధులు ఆవేదన చెందుతున్నారు. వికలాంగుల వేతనాల పెంపుకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. మహిళా మరియు శిశు సంక్షేమం విషయానికొస్తే, అంగన్‌వాడీ వర్కలు, వారి సమస్యలను పరిష్కరించాలని ఎప్పటినుండో ఆందోళన చేస్తున్నారు. ఆ విషయమై గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి వేతనాలను పెంచడం కోసం నిర్ణయం తీసుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆశ వర్కర్లు, ఐకెపి కార్మికులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆశ వర్కర్లకు నెలకు రూ. 400 గౌరవ వేతనం ఇస్తున్నారు. వారికి ఏ విధంగా ఆ డబ్బు సరిపోతుంది? వారికి అయిదు సంవత్సరాల నుండి గౌరవ వేతనాన్ని ఇవ్వలేదు. వారు చాలా కష్టాలు పడుతున్నారు. వారికి కనీసం నెలకు పది వేల రూపాయల గౌరవ వేతనం ఇచ్చే విధంగా ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. ఐకెపి వర్కర్లు కూడా ఎంతో కష్టపడుతున్నారు. వారి

సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను. మధ్యాహ్న భోజనానికి సంబంధించి స్కూళ్లలో, హాస్టళ్లలో భోజనం వొండి పెడుతున్న మహిళలు కూడా చాలీచాలని జీతంతో ఇబ్బంది పడుతున్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనుల డెవలప్‌మెంట్ కోసం కృషి చేయాలి. అక్కడ రోడ్లు వేయాలన్నా, బ్రిడ్జిలు నిర్మించాలన్నా, కరెంట్ ఇవ్వాలనా, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అబ్జెక్షన్ చేస్తుంది. ఆ విషయంలో రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. అటవీ హక్కుల చట్టానికి సంబంధించి గిరిజనులు బాగా ఇబ్బందులు పడుతున్నారు. పోడు భూములకు సంబంధించి కూడా ఫారెస్ట్ అధికారులు గిరిజనులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. 2005 డిసెంబర్‌కు ముందు నుండీ పోడు చేసుకునే గిరిజనుల పట్ల కేసులు పెడుతున్నారు, దౌర్జన్యం చేస్తున్నారు. గిరిజనుల పొట్టకొడుతున్నారు. పోడుభూముల విషయంలో గిరిజనులకు హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం చక్కటి ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. వెల్ఫేర్‌కి సంబంధించి బడ్జెట్‌లో కేటాయింపులు బాగానే ఉన్నాయి. 2015-16 సంవత్సరంలో, గృహనిర్మాణం, ఎస్.సి, ఎస్.టి, బీసి, మైనారిటీ, మహిళ, శిశు సంక్షేమ వెల్ఫేర్‌కి సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలు పకడ్బందీగా అమలు జరపడానికి ఆలోచన చెయ్యాలి. ఈ బడ్జెట్ నిధులను ఈ వర్గాలకు ఖర్చుపెట్టే విధంగా ప్రభుత్వం ఆలోచన చెయ్యాలి, ఈ వెల్ఫేర్ డిమాండ్స్‌కి సంబంధించి మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ : అధ్యక్షా, హౌసింగ్, ఎస్.సి, ఎస్.టి, బీసి, మైనారిటీ, మహిళా, శిశుసంక్షేమం, వికలాంగుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్స్‌పై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తొమ్మిదిన్నర నెలలు పూర్తి అయినప్పటికీ హౌసింగ్ విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వెయ్యలేదు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అవకతవకలు జరిగాయి కాబట్టి, సిఐడి ఎంక్వైరీ వేశాము, ఆ ఎంక్వైరీ తరువాత అవినీతికి పాల్పడిన వారికి శిక్ష విధించి కొత్త ఇళ్ల జోలికి వెళ్తామని చెబుతున్నారు. అది చాలా మంది పేద వారికి సంబంధించిన విషయం. వారు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూడున్నర లక్షల రూపాయలతో డబుల్ బెడ్‌రూమ్, హాల్, కిచెన్, టాయిలెట్స్‌తో ఇల్లును నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రచారం చేశారు, ఓట్లు వేయించుకున్నారు, అధికారంలోకి వచ్చారు. రెండవ బడ్జెట్ కూడా పూర్తి అవుతుంది. హౌసింగ్‌కి సంబంధించిన కొత్త విధివిధానాలు రూపొందించలేదు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి. పాత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎవరైనా అవకతవకలకు పాల్పడితే వారిపై చర్య తీసుకోండి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సమగ్ర కుటుంబ సర్వేని నిర్వహించారు. కోటి కుటుంబాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని ఈ సర్వేలో వెల్లడయ్యింది. ఇంతవరకూ కేవలం 42.40 లక్షల ఇళ్లు మాత్రమే పూర్తి చేసినట్లుగా గృహనిర్మాణ శాఖ వారిచ్చిన సమాచారంలో ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అరవై లక్షల మందికి పైగా ఇళ్లు లేని నిరుపేదలున్నారు. వారిలో మూడున్నర లక్షల మంది నిరుపేదలు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకోసం ఎదురుచూస్తున్నారు. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించాలి. జీహెచ్‌ఎంసీ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఇళ్ల స్థలాల కేటాయింపుకి సంబంధించి పాత ప్రభుత్వంలో ఒక జీఓ ఇష్యూ చేశారు. ఇళ్ల స్థలాలివ్వడానికి వీలు లేదని చెప్పారు. ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ఏ విధంగా ఇళ్లు నిర్మిస్తారు? ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి దాదాపు అరవై రెండు వేల మంది లబ్దిదారులు ఇళ్లు కట్టుకున్నారు. ఆ ఇళ్లకు సంబంధించి రెండు, మూడు వందల కోట్ల రూపాయల వరకూ బిల్స్ చెల్లించాలి. రేషన్ కార్డు ఉంటే చాలు మీ అందరికీ ఇల్లు ఇస్తామన్నారు. ఆ విధంగా నమ్మి వారు, ఉన్న గుడిసెలను పీక్కున్నారు, బజారున పడ్డారు. కొద్దోగొప్పో ఇళ్లు నిర్మించుకున్న వారికి సంబంధించిన, ఆ మూడు వందల కోట్ల రూపాయిల బకాయిలను చెల్లించాల్సిన అవసరం ఉంది. దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. గతంలో అడ్డగోలుగా మంజూరు చేశారు. ఈ ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేయడానికి ఎంహెచ్‌ఓలను పెట్టారు. ఎంఆర్‌ఓలు, ఎంపిడిఓలు అందరిని ఇన్‌వాల్వ్ చేయించారు, హౌసింగ్‌కి సంబంధించి అవగాహన లేని వారిని ఇన్‌వాల్వ్ చేయించడం వల్ల చాలా అవినీతి, అక్రమాలు జరిగాయి. సిఐడి ఎంక్వైరీ జరిగిందంటున్నారు, ఆ రిపోర్ట్‌ను శాసనసభ ముందుపెట్టాలని కోరుతున్నాను. ప్రభుత్వం అనుకున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కి సంబంధించి పోయిన బడ్జెట్‌లో ఎస్.సిలకు రూ. 7500 కోట్లు, ఎస్.టిలకు రూ. 4500 కోట్లు కేటాయించారు. పది మాసాల కాలంలో ఈ డబ్బును ఖర్చు చేశారా? ఎన్ని స్కీములకు ఈ పథకాన్ని వర్తింపచేశారు? మంత్రి గారు పూర్తి వివరాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఈ బడ్జెట్‌లో సబ్‌ప్లాన్‌కి సంబంధించి ఎస్.సిలకు రూ. 8889 కోట్లు, ఎస్.టిలకు రూ. 5036 కోట్లు కేటాయించారు. ఈ సంఖ్య చూస్తే వారి కడుపు నిండిపోతుంది. సంఖ్య చూపిస్తున్నారు కాని, అమలు విషయంలో చిత్తశుద్ధితో ప్రభుత్వం ప్రవర్తించడం లేదు. గిన్నెలోని అన్నం ఉందని చెబుతున్నారు, అన్నం పెట్టడం లేదు. కడుపు నిండా భోజనం పెట్టడం లేదు. అంకెలు కాదు చెప్పడం,

చిత్తశుద్ధితో ఎస్‌సిఎస్‌పి, టిఎస్‌పి నిధులను ఖర్చు చేయాలని తెలియజేస్తున్నాను. దళితులకు మూడెకరాల భూమికి సంబంధించి ముఖ్యమంత్రి గారు ఒక ప్రకటన చేశారు. ఎంత మందికి వీలైతే అంత మందికి భూమినిస్తామని చెప్పారు. ఆర్థిక మంత్రి గారు 1400 ఎకరాలను 525 కుటుంబాలకు ఇచ్చామని చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎకరం భూమి లేని దళితులు మూడు లక్షల ముప్పై వేల మంది ఉన్నట్లుగా మన అధికారులు గుర్తించారు. దళితులకు భూమిని కొనుగోలు చేసి ఇవ్వాలి. అదే విధంగా గిరిజనులకు కూడా ఇస్తామని చెప్పారు. అందుకు సంబంధించి ఈ బడ్జెట్‌లో ఎక్కడా చర్చ లేకపోవడం విశేషం. తెలంగాణలో గిరిజనులకు సంబంధించి భూమి కొనుగోలు పథకానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించకపోవడం వల్ల గిరిజన సోదరులు నిరాశ చెందారు. ప్రభుత్వం ఈ విషయమై ఆలోచించాలి. గిరిజనులకు పన్నెండు శాతం రిజర్వేషన్ అమలుచేస్తామని అంటున్నారు. రెండు ఉపకులాలను జాతిలో చేర్చేదెప్పుడు, పన్నెండు శాతం రిజర్వేషన్ ఇచ్చేదెప్పుడు? తెలంగాణ రాష్ట్రంలో గిరిజన జనాభా 9.34 శాతం ఉన్నారు. దాదాపుగా తొమ్మిదిన్నర శాతం అన్నమాట. రెండు సంవత్సరాల కాలంలో లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి గారన్నారు. ఈ తొమ్మిదిన్నర శాతం రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేసే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

**2.00 మ.** అదే విధంగా గత రెండు సంవత్సరాలుగా పరిశ్రమల శాఖల ద్వారా పారిశ్రామిక సేవారంగాలలో లబ్ధిదారులైన ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించిన పెట్టుబడులు గానీ, రాయితీ సబ్సిడీలు రాకపోవడంతో ఎస్.సి, ఎస్.టిలకు చెందిన చిన్న చిన్న పారిశ్రామికవేత్తలు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి దీని గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలని తమరిద్వారా కోరుతున్నాను.

అదే విధంగా నిరుద్యోగ యువతీ యువకులకు సంబంధించిన స్వయం ఉపాధి పథకం కింద ఎస్.సి, ఎస్.టి కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులను గుర్తించి బ్యాంకులు రుణాలు ఇచ్చిన తరువాత కూడా ఇప్పటివరకు సబ్సిడీ ఇవ్వకపోవడంవల్ల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చాలా గ్రామాలలో గిరిజనులు, హరిజనులు తమపై అగ్రవర్ణాలవారిపై ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీకి సంబంధించిన దరఖాస్తులు ఇస్తే పోలీసు సిబ్బంది స్పందించడం లేదు, వారికి న్యాయం జరగడం లేదు కాబట్టి చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా గత తొమ్మిదిన్నర మాసాల కాలంలో ఇంతవరకు ఎస్.టి. కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ఛైర్మన్, డైరెక్టర్ లేరు. వీరి నియామకాలు వెంటనే చేపడితే ఎస్.టి.లకు న్యాయం జరుగుతుంది. ఎస్.సి, ఎస్.టిలకు ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ల కొరకు మన శాసనసభలో ఒక తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన పంపించి కేంద్రం కూడా ఆమోదిస్తే ప్రైవేట్ రంగంలో కూడా ఎస్.సి, ఎస్.టి.లకు రిజర్వేషన్లు కల్పిస్తే వాళ్లు కూడా కొంత లబ్ధి పొందడానికి అవకాశమున్నది.

అదే విధంగా ఎస్.సి, ఎస్.టి.లకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టులను ఇప్పటివరకూ భర్తీ చేయకపోవడంతో ఎస్.సి, ఎస్.టి. యువత ఎదురుచూస్తున్నారు కాబట్టి బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో దారుణమైన పరిస్థితులున్నాయి. 1 నుంచి 7వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మెస్ ఛార్జీగా రూ.550 మాత్రమే ఉంది. దానిని రూ.1500లకు పెంచితే వారికి న్యాయం చేసినట్లవుతుంది. 8వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.850 ఇస్తున్నారు. దానిని రూ.1,800లకు పెంచితే వారికి న్యాయం చేసినట్లవుతుంది. ఇంటర్‌మీడియట్ నుంచి పి.జి. విద్యార్థులకు రూ.1050 మాత్రమే ఇస్తున్నారు. దానిని రూ.2500లకు పెంచాలని కోరుతున్నాను. హాస్టల్ విద్యార్థులకు ప్రతివారం ఎఎన్ఎంతో పరీక్షలు చేయించి అంటువ్యాధులు, ఇతర రోగాలు రాకుండా చర్యలు తీసుకోవాలి.

రాష్ట్రంలోని చాలా హాస్టళ్లలో వార్డెన్, కుక్, కామాటి పోస్టులు ఖాళీగా ఉన్నందున విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఆ పోస్టులన్నీ వెంటనే భర్తీ చేసి వారిని ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాను. ప్రభుత్వంలో జరిగే చిన్నచిన్న అభివృద్ధి కార్యక్రమాల పనులలో కాంట్రాక్టులను ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చినచో వారు పనులు చేసుకొన్నచో ఆర్థికంగా వారికి వెసులుబాటు కలిగే అవకాశముంది కాబట్టి ఆ దిశలో ఆలోచించాలని కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాసళ్లు చాలావరకు అద్దె భవనాలలో ఇరుకైన చిన్నచిన్న భవనాల్లో ఉంటున్నాయి. నల్గొండ జిల్లాలో 240 హాస్టళ్లు అద్దె భవనాలలో ఉన్నట్లుగా అధికారులు చెప్పారు. బీసీ హాస్టళ్లు 80శాతం దాకా అద్దె భవనాలలో ఉంటున్నందున విద్యార్థులకు ఇబ్బందులున్నాయి. హాస్టళ్లలో పరిశుభ్రత లేక హాస్టల్ పరిసరాల్లో కుక్కలు, పందులు తిరుగుతుండడంతో విద్యార్థులు వాటితో సహజీవనం చేస్తున్నట్లుగా ఉండడంతో భోజనం కలుషితమై విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అన్ని హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను చేపట్టాలి.

దేవరకొండ నియోజకవర్గం నల్గొండ జిల్లాలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం. మా ప్రాంతంలో గిరిజన ఆడశిశువుల అమ్మకాలు జరుగుతున్నాయి. కన్నబిడ్డలను పెంచి పోషించి విద్య నేర్పించి పెళ్లిళ్లు చేయలేని పరిస్థితుల్లో మా గిరిజన ప్రాంతంలో

గిరిజనులు ఆడపిల్లలను అమ్ముకుంటున్నందున అలాంటి ప్రాంతాలకు ఒక ప్రత్యేక రూపొందించి ఆడిపిల్లల అమ్మకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. గిరిజన తాండాలను, గూడేలను గ్రామపంచాయతీలుగా గుర్తిస్తామన్నారు. కానీ అందుకోసం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఎస్టీలకు సంబంధించిన ఎన్ఎస్టీఎఫ్టీసీ, ట్రైకార్లనుంచి 60శాతం టర్మ్ లోనుగా, 30శాతం స్టేట్ కార్పోరేషన్‌గా, పది శాతం లబ్ధిదారుడు భరించాలని 1.7.2007లో పాలకవర్గంలో ఒక నిర్ణయం తీసుకున్నారు. కానీ ఆ నిర్ణయం ఎక్కడా కూడా అమలుచేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీలు పరిశ్రమలు స్థాపించడంలో ఇబ్బందులుపడుతున్నారు కాబట్టి ప్రభుత్వం ఆలోచించాలని మరోసారి కోరుతున్నాను. బీసీలకు గత బడ్జెట్‌లో రూ.2000కోట్లు కేటాయించగా రాష్ట్రజనాభాలో 45శాతంగా ఉన్న బీసీలకు అన్యాయం జరిగిందని ప్రతిపక్షపార్టీల సభ్యులుగా మేమంతా ఈ సభలోనే ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చాం. బీసీలకు చాలా అన్యాయం జరిగిందని బయట పెద్దఎత్తున బీసీ సంఘాలు ఉద్యమం చేస్తుంటే ఈ బడ్జెట్‌లో కూడా కేవలం రూ.2170కోట్లు మాత్రమే కేటాయించారు. గత బడ్జెట్‌కంటే కేవలం రూ.50కోట్లు మాత్రమే పెంచి వారికి అన్యాయం చేస్తున్నారు కాబట్టి మరోసారి ఆలోచించాలని కోరుతున్నాను. బీసీలకు సంబంధించి మన రాష్ట్రంలో 12 కార్పోరేషన్లకు చేసిన కేటాయింపులు కూడా చాలా తక్కువగా ఉన్నాయి కాబట్టి నిధులు పెంచి బీసీలను ఆదుకోవాలి.

(బెల్)

మేడమ్ డిప్యూటీ స్పీకర్: రెండు నిమిషాలలో పూర్తి చేయండి.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, అయిదు నిమిషాలలో ముగిస్తాను. తెలంగాణ రాష్ట్రంలో కమ్మరి, వడ్రంగి, కంచరి, శిల్పి, స్వర్ణకారులు అత్యధికంగా ఉన్నారు. అలాంటివారికి జనాభా ప్రాతిపదికగా బడ్జెట్‌లో కేటాయింపులు జరిగితే వారికి న్యాయం జరిగేది. ఆయా కులాల అభివృద్ధికి ఈ బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయించకపోవడం శోచనీయం. వారికి రూ.500కోట్లు కేటాయించి ఆదుకోవాలి. కల్యాణలక్ష్మి పథకాన్ని ఇతర బీసీ కులాలకు కూడా వర్తింపజేసి ఆదుకోవాల్సిన అవసరముంది.

కులవృత్తిదారులకు ఆరోగ్యకార్డులు ఇచ్చినచో బీసీలలో కొన్ని కులాలను మనం ఆదుకున్నవారమవుతాం. తెలంగాణలో గీతపనివారు చాలా అధికసంఖ్యలో ఉన్నారు. వీరికి సంబంధించి ఒక సమగ్ర చట్టం తయారుచేసి అన్ని సొసైటీలకు ప్రభుత్వ భూములిచ్చి వారిని ఆదుకోవాల్సిన అవసరముంది. గీతవృత్తిలో మరణించిన, వికలాంగులైన గీతకార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి వారిని ఆదుకోవాల్సిన అవసరముంది. గీత కార్మికులకు 50 సంవత్సరాలకే పింఛను ఇస్తున్నది. పింఛను మొత్తాన్ని వెయ్యి నుంచి రెండువేలకు పెంచాలని కోరుతున్నాను. గీతవృత్తిని పరిశ్రమగా గుర్తించి గీతపనివారిని ఆదుకోవాల్సిన అవసరముంది. గీత కార్మికుల సంక్షేమానికి రూ.100కోట్లు కేటాయించి ఆదుకోవాలి.

చేనేత కార్మికులకు సంబంధించి కూడా అనేకసమస్యలున్నాయి. నల్గొండ జిల్లాలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నందున మా జిల్లాలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి. మరమగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు లక్ష రూపాయలవరకు రుణమాఫీ చేశాం కానీ చేనేత కార్మికులను మనం మరచిపోయాం. చేనేత కార్మికుల రుణ మాఫీ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లేయర్ క్లాత్‌ను ప్రభుత్వ పాఠశాలలో యూనిఫాంగా సరఫరా చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల విద్యార్థులకు టవల్, బెడ్‌షీట్‌లను లేయర్ క్లాత్‌లో అందించినచో చేనేత కార్మికులకు ఉపాధి కల్పించినవారం, విద్యార్థులకు మంచి వస్త్రాలు ఇచ్చినవారమవుతాం కాబట్టి ప్రభుత్వం ఆలోచించాలి. గొర్రెలు, మేకల పెంపకందార్లకు సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయి. బీసీలు జనాభాలో 45శాతం పైగా ఉన్నారు కాబట్టి వారికి కూడా ప్రత్యేక సబ్‌ప్లాన్ పెట్టి వారిని ఆదుకొంటే బాగుంటుంది.

మైనారిటీలకు సంబంధించి గత బడ్జెట్‌లో రూ.1050కోట్లు, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.1100కోట్లు కేటాయించారు. రిక్షా కార్మికులు, పండ్లు విక్రయిస్తూ మైనారిటీలు చాలా ఇబ్బందులుపడుతున్నారు. విద్యలో వెనుకబడి ఉన్న మైనారిటీలకు బడ్జెట్ పెంచాలి. మహిళా, స్త్రీ, శిశు సంక్షేమశాఖకు గత బడ్జెట్‌లో రూ.1103.88కోట్లు కేటాయించి ఈసారి భారీగా కోత విధించడం జరిగింది. ఈ సంవత్సరం కేవలం రూ.771కోట్లు మాత్రమే కేటాయించారు. కేంద్రం నుంచి రావలసిన నిధులు మహిళా, స్త్రీ, శిశు సంక్షేమశాఖకు రాకపోవడంవల్ల భారీగా కోత విధించారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు కేంద్రం నుంచి నిధులు రాకపోయినా మన రాష్ట్ర బడ్జెట్‌నుంచి కేటాయించుకొంటే బాగుంటుంది. మహిళలకు భద్రత కల్పించడానికి, ఈవ్ టీజింగ్‌ను అరికట్టడానికి హోంశాఖ మంత్రిగారు మంచి చర్యలు తీసుకొంటున్నారు. పోలీసు శాఖకు కొత్త వాహనాలు కల్పించారు, పరిస్థితులు సంతృప్తికరంగా ఉన్నాయని చెప్పుకోవచ్చు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: తొందరగా ముగించండి.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, గృహిణులకు సంబంధించి హోంమేడ్‌కు సంబంధించి బడ్జెట్ కేటాయించినచో జనాభాలో సగభాగమైన మహిళలకు కొంత బడ్జెట్ కేటాయిస్తే బాగుంటుంది. అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు వేతనాలు పెంచాలని మేం ఎన్నో

ఏళ్లుగా చేస్తున్న పోరాటాన్ని గుర్తించి ముఖ్యమంత్రిగారు వారి జీతభత్యాలు పెంచడం అభినందనీయం కాబట్టి స్వాగతిస్తున్నాం. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న 60వేల మంది మహిళలు శ్రమదోపిడీకి గురవుతున్నారు. వారికి కేవలం నెలకు వెయ్యి రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పాఠశాల విద్యార్థులకు వారానికి రెండుసార్లు కోడిగుడ్లు అందించేందుకు రూ.4.30 మాత్రమే ఇస్తున్నారు. దానిని రూ.15కు పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరుతున్నాను. ఆ పథకంలో పనిచేస్తున్న 60వేల మంది మహిలలకు నెలకు రూ.15వేలు అందిస్తే మహిళలను గౌరవించినవారమవుతాం.

(బెల్)

వికలాంగులు సమాజంలో వివక్షకు గురవుతున్నారు. వికలాంగుల సంక్షేమానికి గత సంవత్సరం రూ.35కోట్లు, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.42కోట్లు మాత్రమే కేటాయించారు. వికలాంగుల కళాశాలకు మమ్మల్ని ఆహ్వానించినపుడు వారు చాలా దయనీయ పరిస్థితుల్లో ఉండడం గమనించాం. వారి సమస్యలు పరిష్కరించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటుచేసి వారిని కూడా సమాజంలో భాగంగా గుర్తించాలి. వికలాంగులకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయాలి. వికలాంగులకు ఉద్యోగ హామీ కొరకు ప్రత్యేక పథకాన్ని ఏర్పాటుచేయాలి. వికలాంగులకు కృత్రిమ పరికరాలు, ఆరోగ్యకార్డులు జారీచేయాలి, ఉచిత రుణా సదుపాయం, ఉచితంగా గృహనిర్మాణం చేసి అందించాలి. రాష్ట్రంలో వికలాంగులు 20లక్షలుంటే మనం మాత్రం 10లక్షలుగా చూపిస్తున్నాం. 20 లక్షల వికలాంగులు రాష్ట్రంలో ఉన్నట్లుగా మాకు సమాచారముంది కాబట్టి వికలాంగుల గణన చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రాష్ట్రాలు తమ బడ్జెట్‌లో 3శాతం వికలాంగులకు కేటాయించాలని ప్రణాళికా సంఘం అన్ని రాష్ట్రాలకూ సూచించింది కాబట్టి ఆ విధంగా కేటాయించాలి. వికలాంగులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీలైనా వారిని వివాహం చేసుకోవడానికి ఎవరూ ముందుకు రారు కాబట్టి వికలాంగులలో కులాలకు, మతాలకు అతీతంగా కళ్యాణలక్ష్మిలో అందరికీ ప్రయోజనం కలిగించాలి. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లో ఉన్న నిధులు ఒకసంవత్సరం ఖర్చుకాకపోతే మరుసటి సంవత్సరానికి క్యారీ ఫార్వర్డ్ చేయడానికి అవకాశముందని ప్రభుత్వం చెబుతున్నది. ఆ విధంగా గత సంవత్సరం మిగిలిన బడ్జెట్‌ను ప్రస్తుత బడ్జెకు కలిపి వారి అభ్యున్నతికి ఖర్చు చేస్తే ఎస్సీ, ఎస్టీలు ప్రభుత్వాన్ని గుర్తుంచుకోవడానికి అవకాశముంటుంది. ఆ సబ్‌ప్లాన్ నిధులకు నోడల్ ఏజెన్సీ ద్వారా ఖర్చుచేస్తే ఈ రాష్ట్రంలోని ఎస్.సి., ఎస్.టి.లను ఆదుకోవడానికి ఉపయోగపడుతుంది. రాష్ట్ర జనాభాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు 85శాతం ఉన్నారు. రాష్ట్ర జనాభాలో బీసీలు 45శాతం ఉన్నారు కాబట్టి వారికి కూడా సబ్‌ప్లాన్ ఏర్పాటుచేస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు రావడానికి అవకాశముంటుంది.

2.15 మ.

శ్రీ ఆర్. బాలకిషన్ (మానుకొండూర్): అధ్యక్షా, అణగారిన, అణిచి వేయబడుతున్నటువంటి, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నటువంటి, పల్లెల్లో ఉన్న దళిత కులాల సముద్ధరణే తన ఎజెండాగా పెట్టుకొని, తెలంగాణాలో ఏజాతి ప్రజలు నిరాధారణకు గురయ్యారో, బడుగుబలహీన వర్గాల సంక్షేమమే తెలంగాణ నవనిర్మాణంగా పెట్టుకొని బడ్జెట్‌లో వారి సంక్షేమం కొరకు అత్యధిక నిధులు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి దళిత బిడ్డగా మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ రోజు శాసన సభలో నిలబడి మా గురించి మేము చెప్పుకోగల్గుతున్నామన్నా, ఈ చెప్పుకోగలిగే అవకాశాన్నిచ్చి మమ్మల్ని కూడా ప్రభుత్వంలో భాగస్వాములుగా చేసిన చరిత్ర ఊరికే వచ్చింది కాదు. భూమి కోసం, భుక్తి కోసం చాలా ఉద్యమాలు జరిగాయి. భూమి కోసం, భుక్తి కోసం జరిగే విముక్తే తెలంగాణ విముక్తిగా భావించి ఊరువాడల్లో అనేక సందర్భాల్లో తెలంగాణ కన్నీళ్ల మీద, బ్రతుకులపై మేము అనేక ప్రాంతాల్లో కైగట్టి పాట పాడిన సందర్భం నాకు గుర్తుకు వస్తోంది. ఒకానొక సందర్భంలో ఈ రోజు.. చస్తే చావు కొరకు, బ్రతికితే బొంద కొరకు వలసపోయిన జనం వచ్చిపోతుంటారు ఇల్లిల్లి శోకాలతో తెలంగాణ తెల్లవారుతుందిరా అని చెప్పి మేము కైగట్టి పాట పాడిన పల్లెల్లో వెలుగులు నింపాలని, బ్రతుకులు పండాలన్న ఒక సంకల్పానికి మన రాష్ట్ర 1,15,000కోట్ల రూపాయల బడ్జెట్‌లో రూ. 6,150కోట్ల నిధులు సంక్షేమం కొరకు ప్రవేశ పెట్టి దళితుల బ్రతుకులకు ఒక భరోసా ఇచ్చినటువంటి ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మా ఊరు రావుల గుండ్ల, సిద్ధిపేట మండలం. మా ఊరికి ఎదురుగా ఒక పెద్దాయన కోట గోడ ఉండేది. నేను బాలశిక్ష చదువుకునే రోజుల్లో దాని మీద "దున్నే వాడికే భూమి కావాలి" అనే మాటల్ని చూశాను. ఎవరు వ్రాశారో, ఎందుకు వ్రాశారో కూడా తెలియదు. కానీ, పెరుగుతూ పెరుగుతూ కాలక్రమంలో నాకు 30 సంవత్సరాలు వచ్చేవరకు కూడా గోడ కొద్దికొద్దిగా కూలిపోయింది దానిపై రాతలు కూడా పోయాయి. ఆ విధంగానే ఆ సంకల్పం కూడా నేరవేర లేదు. కానీ, ఈ రోజు దున్నే వాడికే భూమి కోసం, ఏ సమాజం కోసమైతే పోరాటం చేశారో ఆ దున్నే వాడికి భూమినిచ్చి దళితులకు మూడెకరాల భూమిని ఇచ్చి, ఆత్మస్థైర్యాన్నిచ్చిటువంటి ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజెస్తున్నాను. అధ్యక్షా, చాలా మంది చాలా మంది

చెప్పుకుంటున్నారు. ఇందాక కాంగ్రెస్ వాళ్లు కూడా .. విమర్శ కాదు. కానీ, ప్రజల సంక్షేమం గురించి బాగా మాట్లాడిన వాళ్లు సంక్షేమం గురించి చర్చ జరుగుతుంటే బాల్కనీల్లో బాతకానీలు కొట్టుకున్నవాళ్లు ఈ రోజు సంక్షేమం గురించి మాట్లాడి ఎక్కడున్నారు ఆ మాట్లాడిన వాళ్లు.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటి స్పీకర్: సబ్జెక్ట్ ప్లీజ్.

శ్రీ ఆర్. బాలకిషన్: విమర్శ కోసం కాదు. ఆవిధంగా మాట్లాడిన వాళ్లు ఎక్కడున్నారని అడుగుతున్నాను. తెలంగాణ రాష్ట్రసాధన వెనుక కోట్లాది ప్రజల ఆకాంక్ష ఉన్నది. తెలంగాణ వస్తే ఏమొస్తదంటే.. తెలంగాణ వస్తే మేము ఆత్మగౌరవంగా బ్రతుకుతాము, మేము తెలంగాణ వస్తే తలెత్తుకొని బ్రతుకుతాం అనేటువంటి అనేక సుదీర్ఘ దశాబ్దాల పోరాటల ఫలితమే ఈ తెలంగాణ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధిలో ముందుండాలని కోరుకుంటున్న సందర్భంలో మనం ఆ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలే తప్పా, ఈ విధంగా నిరాధారమైన ఆరోపణలతో వారు సభా సమయాన్ని వృధా చేస్తున్నారు. ఈ రోజు నేను ఒక సందర్భాన్ని గుర్తు చేస్తాను. కానీ అది విమర్శ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రధానమంత్రి శ్రీ మన్మోహన్ సింగ్ గారిని హెలికాప్టర్‌లో మా జిల్లాకు తీసుకువచ్చారు. తిప్పిర్రు, తిప్పిర్రు పుట్టలు చూపించారు, రాళ్లు చూపించారు. పత్తా లేకుండా పోయారు. ఆ కాలం పోయింది, కాంగ్రెస్ వాళ్ల పాలన పోయింది. ఈ రోజు దళిత కుటుంబాలకు ప్రభుత్వం ఒక భరోసా ఇచ్చింది. ఇప్పటికి కూడా దళితులను అక్కున చేర్చుకుంటామన్న వాళ్లు కనీసం ఆ జాగ ఎక్కడున్నదో చూపించారా. ఈ రోజు దళితుల కుటుంబాలకు ప్రభుత్వం ఒక భరోసా ఇచ్చింది. ఒక శిశువు జన్మించాలంటే తల్లి కడుపులోనే 9 నెలల సమయం కావాలి. కానీ, 9 మాసాల కాలం కూడా నిండనటువంటి ప్రభుత్వాన్ని పట్టుకొని మీరది చెయ్యలేదు, మీరదిచెయ్యలేదు, ఇదా అధ్యక్షా. ఎన్ని లక్షల మంది ఉండనీ, మేము ఒక లక్ష్యసాధనతో ముందుకు వెళ్తున్నాం. మేమున్న దానిలో ఒక లక్షమంది దళితుల బ్రతుకుల్ని తీర్చిదిద్దిన మా జన్మ ధన్యమవుతుందని భావించినటువంటి ముఖ్యమంత్రి గారు ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని గర్వంగా చెప్పడం జరిగింది. ఒక విత్తనం వేయగానే మొక్క మొలుస్తది, జుట్టు వస్తది, విత్తనాలు, కంకులు వస్తాయి కాల్చుక తింటామంటే ఎట్లా. దేనికైనా సమయం పడుతుంది. గృహ నిర్మాణం మొదలైనప్పుడు పునాది తీసుకోవాలి, రాళ్లు కట్టుకోవాలి, గోడకట్టుకోవాలి, దానికి సున్నం వేసుకోవాలి ఇంత పనుంటుంది. ఊరికే వచ్చింది కాదు. లక్ష్య సాధన ముఖ్యం కాబట్టి ఒక విషయాన్ని నేను సగర్వంగా సగర్వంగా చెబుతాను. వారు సన్న బియ్యం గురించి మాట్లాడారు. మానుకొండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మొదటిసారి హాస్టల్లో సన్నబియ్యం పథకం అమలుకై జనవరి1వ తేదిన వెళ్లిన సందర్భంలో నాకు ఆనందంతో దుఃఖం వచ్చింది. 30 సంవత్సరాలుగా సన్న బియ్యం ఎలాగుంటాయో మాకు తెలువదు. సన్న బియ్యం అన్నం ఎలాగుంటుందో కూడా తెలువకుండా పెరిగినాము. కానీ, మా పిల్లలకు ఒకటో తరగతిలోనే సన్న బియ్యం అన్నం పెడుతున్న సందర్భంలో ఆనందంతో దుఃఖం వచ్చింది. చాలా మంది మాట్లాడుతారు. కానీ, గుర్తుకుపెట్టుకొని ఏ జీవితాల నుంచైతే వచ్చారో, ఏ పోరాటం నుంచైతే వచ్చారో ముఖ్యమంత్రి గారు అవ్వన్నింటిని గుర్తుకు పెట్టుకొని.. దళితులు ఈరోజు పల్లెంలో సన్న బువ్వ తింటున్నారో చూసి దానిని ఆనందించాల్సిందిపోయి దానిని రాజకీయం చేస్తామంటే నిజానికి నాకు సభలో మాట్లాడాలనిపించడం లేదు. ముఖ్యమంత్రి గారి మనుమడి పల్లెంలోని మెతుకులైతే ఉన్నాయో ఆ మెతుకుల్నే బాలరాజు కొడుకు పల్లెంలో కూడాపెట్టినటువంటి గొప్ప ముఖ్యమంత్రి గారి గురించి మాట్లాడుకోవాలి కదా. ఒక దళిత బిడ్డగా నేను ముఖ్యమంత్రిగారిని అభినందించుకోవాల్సిన అవసరమున్నది. గీతా రెడ్డి గారు దళిత యువత పరిశ్రమల్లో బాగా రాణించడానికి 'డిక్కి' అనే సంస్థను స్థాపించి చాలా గొప్ప కృషిచేయడం జరిగింది. నేను ఈ రోజు వారిని గురించి మాట్లాడాలనుకోవడం లేదు. గత ప్రభుత్వంలో 'డిక్కి' కి ఉన్నటువంటి రూ.470కోట్ల బకాయిలను కూడా మా ముఖ్యమంత్రి గారే చెల్లించి ఈ రోజు వాళ్ల కోసం ఒక ప్రత్యేకమైన పాలసీని తీసుకువచ్చి, దళితులు ఆత్మగౌరవంతో నిలబడాలన్న సంకల్పానికి శ్రీకారం చుట్టిన సందర్భం. గీతా రెడ్డి గారికి తెలుసు. కాబట్టి, వారు దాని గురించి గొప్పగా చెప్పుకోవాలి. మా ముఖ్యమంత్రి గారు ఇలా చేశారనే గౌరవం కూడా లేకుంటే ఎలా ఉంటుంది. ఈ రోజు మా సంపతన్న కు ఒక విషయాన్ని చెప్పాలనుకుంటున్నాను. ఈ రోజు దళితులకు నీకేనా నీకేనా అంటే. అవును మర్చిపోయారా ఒక దళిత మహిళ భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా ఉంటే ఓర్చుకోలేనటువంటి వాళ్లు నిరాధారమైన ఆరోపణలు చేసి జైల్లో పెట్టాలని చూస్తే ఆ తల్లి కన్నీళ్లు పెట్టుకుంటే ఆ తల్లి కన్నీళ్ల గురించి మరిచిపోయారా ఆ విషయంలో నాకు దుఃఖం వస్తున్నది. నేను ఈ రోజు ఒక మాట చెప్పదల్చుకున్నాను.

(అంతరాయం)

దళితులపట్ల వాళ్లకెంత గౌరవముందో నేను చెప్పదల్చుకున్నాను. ఉన్నత చదువులు చదువుకున్నటువంటి భారీ పరిశ్రమల శాఖ మంత్రి గీతా రెడ్డి గారి అమ్మ గారు.. మా దళిత జాతికి తల్లి, ఈశ్వరి బాయి,

మా అమ్మ అయినటువంటి వీరవనిత గురించి ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఆ తల్లి భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా ఉంటే ఏనాడైనా అధికారికంగా వారి అమ్మగారికి వేడుకలు నిర్వహించిందా మీ ప్రభుత్వం. మా ముఖ్యమంత్రి గారు ఆమెను తల్లిగా భావించుకొని మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ పరంగా ఆమె వర్ధంతి చేసుకున్నాం, జయంతి జరుపుకుంటున్న సంకల్పానికి దళితుల పట్ల మా ముఖ్యమంత్రి గారికి దళితుల పట్ల గౌరవం ఏవిధంగా ఉన్నదనే విషయాన్ని కనీసం అనుభవించినవాళ్లుగా అది కూడా గుర్తుపెట్టుకోకపోతే **ఈ రోజు** మేము ఏమీ మాట్లాడుతాము. మీరే అర్థం చేసుకోవాలి. (గీతారెడ్డి గారిని ఉద్దేశించి)మీరు పెద్దవాళ్లు కూర్చోండమ్మా. మీ పిల్లలాంటి వాళ్లం మీకు చెబూతవమా కూర్చోండమ్మా. మీరెన్ని చూడలేదమ్మా. దయచేసి కూర్చోండి.

మేడమ్ డిప్యూటి స్పీకర్‌ఃసబ్జెక్టుపై మాట్లాడండి.

(అంతరాయం )

శ్రీ ఆర్. బాలకిషన్‌ః అధ్యక్షా, సద్దితిన్న దేవుడిని తలుచుకోవాలి. పశువులు గడ్డి మేసి ఇంటికి వచ్చిన తరువాత మరల ఆగడ్డిని నెమరేసుకుంటాయి. ఆ కడుపునింపిన గడ్డిని కూడా తల్చుకుంటాయి. ఒక దళిత బిడ్డగా మాకు ఇంత గొప్పగా చేసినటువంటి సంక్షేమాలను, అభివృద్ధి ఫలాలను గుర్తుకుపెట్టుకొని, నెమరువేసుకొని ఏ సంక్షేమం కోసమైతే ఎవరైతే నిలబడ్డారో వాళ్లగురించి చెప్పుకునే, తలుచుకునే అవకాశం .. (గీతారెడ్డి గారిని ఉద్దేశించి) నేను కూర్చున్న తరువాత మీరు మాట్లాడండి. తల్లి మీ బాధ నాకు తెలువదా అమ్మా. తల్లి లాంటిదానివి నీ బాధ నాకు తెలువదా. కూర్చోండమ్మా మీ బాధ నాకు తెలువదా.

(అంతరాయం )

దళితుల పేర్లు చెప్పుకొని దళితుల ఓట్లు అడుక్కోవడమనేది దళితుల సంక్షేమం కాదు. రాజకీయంగా, ఆర్థికంగా వాళ్లను నిలబెట్టడానికి సాగుతున్నటువంటి లక్ష్య సాధన గల ఏకైక వ్యక్తి మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారే. ఈ రోజు చాలా మంది చాలా మాట్లాడారు. ఎవరేం చేశారో తెలువదా. మిస్టర్ సంపత్.. కొట్టుర కొట్టు డప్పుల మీద నిప్పుల దండోరా తెలంగాణ చిన్నోడా నీ ఆటపాట కన్నా. కాలికి గజ్జ కట్టి డప్పును సంకన వేసుకున్న ఒక దళిత బిడ్డను సాంస్కృతిక సారధి ఛైర్మన్ గా చేసిన చేసిన ఘనత కేసీఆర్ గారికి ఉన్నది. మిస్టర్ సంపత్ మీకు ఉన్నదా చరిత్ర. తీయండి ఏ చరిత్రలోంచి తీస్తారో. మీరెక్కడి నుంచి వచ్చారో గుర్తుకు పెట్టుకోండి.

(కాంగ్రెస్ సభ్యుడు ఎస్.ఎ. సంపత్ కుమార్ నుంచి అంతరాయం )

మేడమ్ డిప్యూటి స్పీకర్‌ః (కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి) ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. బాల కిషన్ గారు సబ్జెక్టుపై మాట్లాడండి.

(అంతరాయం )

శ్రీ ఆర్. బాలకిషన్‌ః మిస్టర్ సంపత్ ఒకమాట విను. ఆ తరువాత మాట్లాడు. రాజకీయంగా తెలంగాణ బిడ్డలను అభివృద్ధి పరచాలనే సంకల్పంతో గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు మార్కెట్, దేవాలయ కమిటీల్లో కూడా దళితులకు ఒక అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశంతో మొదటిసారిగా రిజర్వేషన్స్‌ను అమలుపర్చిన ఏకైక వ్యక్తి మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు.

మేడమ్ డిప్యూటి స్పీకర్‌ః (కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి) ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

(అంతరాయం)

శ్రీ ఆర్. బాలకిషన్‌ః(సంపత్‌ను ఉద్దేశించి) దళితుల గురించి మాట్లాడే సమయంలో నిజంగా నీవు దళిత బిడ్డవైతే అరవకుండా సహకరించు. నిజంగా దళిత బిడ్డవైతే సంక్షేమం గురించి సలహాలు ఇవ్వు. గొప్ప పథకమైన "కళ్యాణ లక్ష్మి పథకం" గురించి ఒక మాటను గుర్తుకు చేసుకోవాలి.....

మేడమ్ డిప్యూటి స్పీకర్‌ః గీతా రెడ్డి గారూ ఒక నిమిషం పాటు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ ఆర్. బాలకిషన్‌ః అధ్యక్షా, నడుస్తున్న చరిత్రలో మీరు లేరు. గడిచిన చరిత్రను తల్చుకోని కూర్చోండి. నేను ముఖ్యమంత్రి గారి గురించి చెబితే పొగుడుతున్నానని అనుకుంటారు. నేను ఇంటికి పోగానే మా అమ్మమ్మ కేసీఆర్ సార్ బాగున్నాడా బిడ్డ అని అడిగింది. నీవు నన్ను యాధి చేయాలగానీ, ఆ సార్‌ని ఎందుకు యాధి చేస్తున్నావని అడిగితే ఆ సార్ బాగుంటే అందరూ బాగుంటారనే నమ్మకాన్ని కలిగించినటువంటి నేత మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. ॥కళ్యాణ లక్ష్మి॥ ఊరికే వచ్చిందా, తెలువదా అధ్యక్షా. 13-14 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్న దళిత బిడ్డల పెళ్లిళ్లు చేసిన సందర్భాన్ని నేను స్వయంగా చూశాను ఎందుకంటే చాలా మంది పెళ్లిళ్లప్పుడు పిల్ల ఎదుగుతుంటే నేను పెళ్లి చేయలేమననే భావనతో చుట్టాలకు, దూర బంధువులకు, మేనపిల్లలకు పెళ్లీడు రాకున్నప్పటికి కూడా పెళ్లి చేసిన సందర్భంలో ఈ రోజు మీ పిల్లలు ఆర్థికంగా నిలబడాలి, ఉన్నత చదువులు చదువుకోవాలి, అభ్యున్నతి దిశలో ప్రయాణించాలని, మీ పిల్లలకు భరోసా ఇచ్చామని 'కళ్యాణ లక్ష్మి ' పథకాన్ని ప్రవేశ పెట్టిన నేత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు.

2.30 మ. డా.జె. గీత (జహీరాబాద్): అధ్యక్షా, నాకు వారి సింపతీ అక్కరలేదు. ఆయనకు సబ్జెక్ట్ కూడా సరిగ్గా తెలియదు. నాకు అవకాశం వచ్చినప్పుడు నేను మాట్లాడదామని ఎదురు చూశాను. అది సబ్జుడీస్ మ్యాటర్. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడ లేరు. మాటిమాటికీ, కేటీఆర్ గారితో సహా ...... ఇంకొక సభ్యుడు కూడా ఉన్నాడు, ఆయన పేరు కూడా నాకు తెలియదు.

(అంతరాయం)

ఇప్పుడు రసమయి గారు అంటున్నారు. రసమయి గారు నాకు బాగా తెలుసు. మా అమ్మ గారి గురించి మాట్లాడారు, వారికి నేను అభినందనలు కూడా తెలియజేస్తున్నాను. రసమయి గారు చాలా సమయం మాట్లాడారు. ఆ మాట మాట్లాడడం అనవసరం. ఎవరో చేసినా తప్పు అది. అప్పుడు మేము మంత్రులుగా ఉన్నాము కాబట్టి మా పేర్లు వచ్చాయి. ఆ మ్యాటర్ కోర్టులో ఉంది. కోర్టు తీర్పు రావలసి ఉంది. ముఖ్యమంత్రి గారిని మా ఫైల్ తెప్పించుకోమనండి. ఆ ఫైల్‌లో మొత్తం డీటెయిల్స్ ఉన్నాయి. మై హోమ్ సంస్థ గురించి, నా గురించి వారు చెప్పారు. సభ్యులకి వివరాలు తెలియవలసి ఉంది. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నప్పుడు నేను మళ్లీ ఒకసారి రెయిజ్ చేస్తాను. వారికి తెలియనప్పుడు తెలుసుకోవాలి. ఒక దళిత మహిళటట ఇరికిచ్చారని చెప్పడం చాలా పొరపాటు.

(ట్రెజరీ బెం౹ల నుండి అంతరాయం)

నో మీరు వినాలి. మీకు తెలియనప్పుడు వినాలి. అక్కడ క్యాస్ట్‌కి సంబంధం లేదు. చాలా మంది కొత్త సభ్యులున్నారు.

(అంతరాయం)

మేడమ్ వాళ్లను కూర్చోమనండి. నేను ఒక ఇంపార్టెంట్ ఇష్యూ గురించి డిస్కస్ చేస్తున్నాను. నేను చాలా సేపు కొట్లాడి మైక్ తీసుకున్నాను. మీరు కూడా ఒక మహిళ. నాకు అవకాశం ఇవ్వాలి. ఆ సబ్జెక్ట్‌కి సంబంధించి దళిత మహిళ అని కాకుండా ....... ఆఫీషియల్స్ ఉన్నారు, మంత్రులున్నారు. ఇది కులానికి సంబంధించిన విషయం కాదు. ఒక సబ్జెక్ట్ వచ్చింది. తరువాత దాని విషయం బయట పడినప్పుడు, అందరికీ వివరాలు తెలుస్తాయి. మీ ద్వారా నేను ముఖ్యమంత్రి గారికి రిక్వెస్ట్ చేసుకుంటున్నాను. ఆ ఫైల్ తీసుకొచ్చి చదవండి. మాతో పనిచేసిన అధికారులు ఇప్పుడు ముఖ్యమంత్రి గారి దగ్గర ఉన్నారు. దయచేసి ఆ ఫైల్‌లో ఏముందో చదివి సభ్యులకి బోధిస్తే మళ్లీ ఆ మాట ఎత్తరు. యస్, సబ్జుడీస్ ఇష్యూస్ మళ్లీ ఇక్కడ ఎత్తనవసరం లేదని గట్టిగా చెబుతున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్ : అధ్యక్షా, ఇది శాసనసభ. ఈ శాసనసభలో గౌరవనీయ శాసనసభ్యుడు నిరాధారమైన ఆరోపణలు చేశారు కాబట్టే వాటిని గుర్తుచేశాను. మాకు కూడా బాధగా ఉంది అధ్యక్షా. దానిని వదిలేద్దాము. వాళ్లు చాలా మాట్లాడారు. నేను పిహెచ్‌డి స్టూడెంట్‌ని, నేను చదువుకున్నటువంటి వాడిని, విజ్ఞానవంతుడిని. ముఖ్యమంత్రి గారు 14 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమం చేశారు. ఒక క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా విజ్ఞానాన్ని పంచారు. విజ్ఞానాన్ని నేర్చుకున్నటువంటి వారము మేము. ముఖ్యమంత్రి గారు దళితులకు మూడెకరాల భూమిని ఇవ్వడమే కాకుండా, నాణ్యవంతమైన, సారవంతమైన భూమిని, సాగుకి యోగ్యమైనటువంటి భూమిని దళితులకు ఇవ్వడమే కాకుండా, పంట చేతికి వచ్చే వరకూ ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుంటే, ప్రతిపక్షాలు చూసి తట్టుకోలేకపోతున్నారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

గీతారెడ్డి గారంటే మాకు చాలా గౌరవం. వారు కన్నీళ్లు పెట్టుకున్నప్పుడు, ప్రపంచం అంతా చూసింది. దానిని వదిలేద్దాము. దళితుల ఓట్లపై చాలా మంది రాజకీయం చేశారు.

డా.జె. గీత: థాంక్యూ మేడమ్. ఈ కొత్త సభ్యులు ఈ విధంగా మాట్లాడడం పద్ధతి కాదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

మీరు కూర్చోండి. She has given me permission. మీరు కూర్చోండి అక్కడ. నేను ఆవిడతో మాట్లాడుతున్నాను. She is a Speaker. మేడమ్ మాటిమాటికి దళితులకు ఏమీ చేయలేదు, దళితులను అవమానించామని అంటున్నారు. దానితోబాటు నా పేరును తీస్తున్నారు. దళిత ముఖ్యమంత్రి రాలేదు మనకి, దళిత ఉపముఖ్యమంత్రిని తీసి పడేసారు. ఎందుకు తీసారో ఎవరికీ తెలియదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

ఇక్కడ ఈ విధంగా చేస్తే తప్పు కాదా.

శ్రీ రసమయి బాలకిషన్ : అధ్యక్షా, గీతారెడ్డి గారు చాలా సంవత్సరాల నుండి విజ్ఞతతో ఉన్నారు. వారు అలాగే ఉండాలి. ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. వారు చెప్పిన వాళ్లే దళితులా, ఇంకెవరూ దళితులు కారా? ఎట్లా అధ్యక్షా? ప్రతిపక్షసభ్యులను గౌరవించుకునే సంస్కృతి మాకుంది. ఎదుటి వారిని గౌరవించుకుంటాము. 45 నిమిషాలు ఆయన మాట్లాడాడు. వారు మాట్లాడేటప్పుడు మేము ప్రస్తావిస్తే తట్టుకోలేరు. ఎన్నడు తట్టుకున్నారని? తెలంగాణ అభివృద్ధిని చూసి తట్టుకోలేరు, సంక్షేమాన్ని చూసి తట్టుకోలేరు, దళితుల ఎదుగుదలను చూసి ఓర్వలేకపోతున్నారు. మనం చర్చకి వెళ్దాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

గీతారెడ్డి గారు మీరు పెద్దలు. మీకు మేము చెప్పవలసిన అవసరం లేదు. మీ దు:ఖం, మీ బాధ తెలిసినవాడిని. సంపూర్ణంగా మీ గురించి తెలిసినటువంటి వాడిని, మీ బిడ్డ లాంటి వాడిని, మీకు తెలియదా? మీ కన్నీళ్లను చూసి కన్నీళ్లు పెట్టానమ్మా నేను. మీకు తెలియదా, ప్రపంచం చూడలేదా? సందర్భం వచ్చింది కాబట్టి ఈరోజు నేను గుర్తుచేస్తున్నాను. మా ముఖ్యమంత్రి గారు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. ఇళ్లగురించి చాలా మాట్లాడారు. ఎవరైతే ఇళ్లు పూర్తి చేస్తున్నారో, వాళ్లకు డబ్బు చెల్లించే ప్రయత్నం చేస్తున్నాను అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. చెప్పుకోడానికి అవమానకరంగా ఉంది అధ్యక్షా. ★★ఎంక్వైరీ జరుగుతుందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఎట్లా మాటాడాడు అధ్యక్షా ఆయన. మా ముఖ్య మంత్రి గారు స్వయంగా చెప్పారు. ఎవరో అడిగితే డబుల్ బెడ్‌రూం ఇళ్ల గురించి మేనిఫెస్టోలో పెట్టలేదు. దళితుల పరిస్థితిని ప్రత్యక్షంగా చూశారు. దళిత కాలనీలో ఉన్నారు, దళిత కాలనీలలో అన్నం తిన్నారు. దళితులకు మంచి జీవితం ఇవ్వాలని ఈ పథకం ప్రవేశపెట్టారు. తప్పకుండా సుసాధ్యం చెయ్యగలరని మనవి చేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఎందుకు ఉలికిపాటు, దేనికి ఉలికిపాటు? సబ్‌ప్లాన్ నిధులను ఇతరులకు, ఇతర ప్రాంతాలకు మళ్లించిన చరిత్ర మీది కాదా? వ్యక్తిగత ఆరోపణలు చేయలేదు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

సంపత్, నువ్వు ఇప్పుడు గుండె మీద చెయ్యి వేసుకొని మాట్లాడు. అధ్యక్షా, మాకు సంస్కారం ఉంది. సభలో లేని వారి గురించి మేము ప్రస్తావించం. కులంతో కాదు, గుణంతో దళితులకు ఇవన్నీ మన ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

బెదిరిస్తున్నారా?

మేడమ్ డిప్యూటి స్పీకర్ : రికార్డ్సును పరిశీలించి అన్‌పార్లమెంటరీ పదాలుంటే నేను ఎక్స్‌పంజ్ చేస్తాను.

శ్రీ రసమయి బాలకిషన్ : దళితుల మీద ఆరోపణలు చేస్తున్నారు. మా దళితులు అందరూ ఆనందంగా ఉన్నారని ఒక దళిత శాసనసభ్యుడిగా చెబుతున్నాను. దానిని చూసి తట్టుకోని వారు ఇవ్వాళ చర్చను కూడా పక్కదారి పట్టిస్తున్నారు. ఉద్యమంలో అన్నీ నేర్చుకున్నవాడిని, తెలంగాణ ఎలా ఉండాలో కలలు కన్న వాడిని. మొదటి వాడు, చివరి వాడు అని కాదు అధ్యక్షా. ఎప్పుడు వచ్చామా అన్నది కాదు, బుల్లెట్ దిగిందా లేదా అనేది ముఖ్యం. అది నేర్చుకోండి. మేము ఊరికే వచ్చామా? వారికంటే ఎక్కువ మెజారిటీతో గెలిచి వచ్చాము, ప్రజలు పంపిస్తే ఇక్కడికి వచ్చాము. సంపత్ గారూ, మీరు బాగా చదువుకున్నవారు. తోటి శాసనసభ్యుడు మాట్లాడుతుంటే ఇదేనా పద్ధతి?

అధ్యక్షా, గిరిజనుల పేరు ఎత్తినప్పుడు కన్నీళ్లు వస్తాయి. ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా నిజాన్ని చెబుతున్నాను. తెలంగాణ ఉద్యమంలో భాగంగా ముఖ్యమంత్రి గారు ప్రతి తండాలో తిరిగారు, తండాలలో నిద్రించారు. గిరిజన సంస్కృతికి ప్రపంచంలో అత్యున్నత గౌరవాన్ని అందించాలని ప్రయత్నిస్తున్నాము. పాలమూరు గిరిజన తల్లులు, హైదరాబాదు ఫ్లైఓవర్ల కింద పళ్లు అమ్ముకున్నప్పుడు ఏ పార్టీ అధికారంలో ఉంది? తల్లులు బిడ్డలను అమ్ముకున్నారు. యస్, అది పోవాలి.

2.45 మ. మా గిరిజనులు ఆత్మగౌరవంతో నిలబడాలని నేను ధూంధాం కార్యక్రమం వేదికమీద పాటపాడాను. అమ్మా నన్ను అమ్మకే ఓయమ్మా అని లంబాడీ బిడ్డలను తల్లులు అమ్ముకుంటుంటే తల్లి దుఃఖం మీద పాటలు పాడాను. అమ్మా ఓపిక పట్టండమా? తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతుంది, మంచి రోజులు వస్తాయని ఆ తల్లులను ఓదార్చుకున్నాం. అంతే కాకుండా వాళ్లను నిలబెట్టడం కొసం మా ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది. వారికి ఆత్మ గౌరవాన్ని ఇవ్వాలనే ఒక ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ఆ బిడ్డలకు ఆత్మస్థైర్యాన్నిచ్చి గిరిజన హాస్టళ్లలో నాణ్యతతో కూడిన విద్యను అందిస్తున్నది. దళిత బిడ్డలు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహిస్తే ఫోటోలకు ఫోజులిచ్చారు కానీ మా ముఖ్యమంత్రి గారు మాత్రం వారిని గుర్తు పెట్టుకొని రూ.25 లక్షల నగదు ప్రోత్సాహంతోబాటుగా వారి కుటుంబ భారాన్ని కూడా ప్రపంచానికి చాటిచెప్పే విధంగా చేశారు.

సంపత్ గారూ మనం దళిత బిడ్డలుగా మాట ఇచ్చామంటే ప్రాణమైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉండే విధంగా ఒక దళిత బిడ్డగా మనం మాట్లాడుకుందాం. ఏరివేయబడిన తండాలు అంటే ఊరికి ఆమడ దూరంలో చెట్లల్ల, గుట్టలల్ల గుడిసెలు వేసుకొని చెట్టును నమ్ముకొని, గుట్టను నమ్ముకొని జీవితాంతం బ్రతికిన అనేక మంది లంబాడీ తండాలను ఎవరు గుర్తించారు? ఓట్లప్పుడు తండాలకు ఉరుక్కుంటు వెళ్లి ఓట్లు వేయమని అడిగాం. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 65 సంవత్సరాలైనప్పటికీ కనీసం ఆ తండాలలో ఉన్న మనుషులను మనుషులుగా గుర్తించలేదు. వాళ్ల ఊర్లను ఊర్లుగా గుర్తించలేదు. అటువంటి పరిస్థితులలో ముఖ్యమంత్రి గారు తండాలను పంచాయతీలను చేస్తామనే సంకల్పానికి ఒక రిటైర్డ్

* Expunged as ordered by the Chair.

ఐఏఎస్ చెల్లప్ప గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేయడం జరిగింది. పనిచేసే వారి గురించే మేం చెప్పుకుంటుంటాం. తండాలను పంచాయతీలను చేస్తామనే సంకల్పాన్ని కూడా మెచ్చుకోకుండా దానిని కూడా రాజకీయం చేసే విధంగా చేస్తుంటే మేం ఎలా మాట్లాడకుండ ఉంటాం?

గతంలో బంజారాహిల్స్‌కు విఐపిలు రాగానే బంజారాలను పిలిచి ఫోటోలు తీసుకొని వెళ్లగొట్టారు తప్ప వారి గురించి ఎవ్వరూ పట్టించుకోలేదు. హైదరాబాదు నగరానికి తలమానికమైన బంజారాహిల్స్‌లో మా బంజారాలకు వారి ఆత్మగౌరవాన్ని పెంచుకునే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు బంజారా భవన్‌ను కానుకగా ఇచ్చారు. అంతే కాకుండా కొమురంభీం గారు తెలంగాణ సాయుధ విముక్తి పోరాటంలో తన ప్రాణాన్ని దారపోసిన అడవి బిడ్డ. ఒక గోండు గిరిజన సాబ్ "జల్ జమీన్, జై జంగల్ హమారా" అని నినదించినటువంటి ఒక కొమురంభీం గారిని గత ప్రభుత్వాలు గుర్తించాయా? గత పాలకులు కేవలం హెలికాప్టర్‌లో అక్కడి వెళ్లి కొమురంభీం విగ్రహానికి దండవేసి ఫోటోలకు ఫోజులిచ్చి వచ్చేవారు. మా ముఖ్యమంత్రి గారు స్వయంగా అక్కడికి వెళ్లి కొమురంభీం ఉత్సవాలకు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలోని అమరులను గౌరవించుకున్న సంస్కృతి మా ముఖ్యమంత్రి గారికే దక్కింది. "జల్, జమీన్, జంగల్ హమారా" అని నినదించినటువంటి ఒక కొమురంభీం గారి నినాదానికి వారసత్వంగా మా ముఖ్యమంత్రి గారే స్వయంగా అక్కడికి వెళ్లి స్వయంగా వాళ్లతో ఉండి రూ. 25 కోట్లతో కొమురంభీం విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటుచేసి ప్రపంచానికి గిరిజనుల గొప్పతనాన్ని చాటిచెప్పే ప్రయత్నం మా ముఖ్యమంత్రి గారు చేశారు. గిరిజనులలో ఒక గిరిజనుడు మా ముఖ్యమంత్రి. వారికొక స్వప్నం, ఆశయం ఉన్నది. ఇవ్వాళ మనం మాట్లాడుకోవాలి. ఎందుకంటే మనుషులమై ఉండి మనం మాట్లాడకపోతే ఇంకెవరు మాట్లాడతారు. మంచి పని చేసిన వ్యక్తిని మనిషిగా, దేవునిగా కొలుస్తారు. అడగకుంటే అమ్మైనా బువ్వపెట్టదు. మొక్కకుంటే దేవుడైనా వరమివ్వడు. కానీ అడగకుండానే సంక్షేమానికి పెద్దపీట వేసిన మా ముఖ్యమంత్రి గారి గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదు. ట్యాంకుబండ్ మీద తెలంగాణ మహానుభావుల విగ్రహాలు పెట్టడానికి ఎన్ని పోరాటాలు చేయాల్సి వచ్చింది, కొంచెమైనా సోయి ఉన్నదా అని అడుగుతున్నాను.

సేవాలాల్ మహరాజ్ ప్రపంచంలోనే శాంతి, స్వప్నానికి ఒక నిండైన దైవం, ఇవ్వాళ మా గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ గురించి ఎంతమందికి తెలుసు? ఆ మహనీయుని జయంతి ఉత్సవాలు అధికారికంగా జరిపి గిరిజనులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి జిల్లాకు రూ.10 లక్షలు కేటాయించి సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు జరుపుకునేలా అవకాశం కల్పించారు. కనీసం సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలలో ఎవరైనా ప్రతిపక్ష సభ్యులు పాల్గొన్నారా అని అడుగుతున్నాను. ఏ సంక్షేమ పథకాలను మనం అనుభవిస్తున్నామో దానిని గుర్తు పెట్టుకోవాలి. ప్రభుత్వం, ప్రతిపక్షం అంటే వేరా? తెలంగాణ అంటే పది జిల్లాల ప్రాణం మాది. పది జిల్లాల అభివృద్ధే మా ధ్యేయంగా మేం ముందుకు పోతాం. తెలంగాణ ఉద్యమంలో కూడా అన్ని సంపన్న కులాల వారు పాల్గొన్నారు. అందరి ఆశయం ఒక్కటే ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రాంత ప్రజల బ్రతుకులలో వెలుగులు నిండుతాయనే నమ్మకంతో ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించుకున్నాం కాబట్టి దానిని ఇవ్వాళ గుర్తు చేసుకుంటున్నాం.

జనాభాలో బి.సిలు మొత్తం భారతదేశంలోనే అత్యధికంగా ఉన్నారు. బి.సిల మీద మనం పాటలు పాడుకున్నాం.

" కుమ్మరి వాములో తుమ్మలు మొలిసెను,
కుమ్మరి కొలిమిలొ దుమ్ము పేరెను
సాలెల మగ్గం సరుకులిరిగినది
పెదబాడిష సాను దువ్వారినది
చేతి వృత్తులా చేతులిరిగినాయో నా పల్లెల్లోనా
ఆ గ్రామ స్వరాజ్యం గంగలోనపాయే తెలంగాణాలోనా"

ఇలా పాడితే శాసనసభలో రసమయి ధూంధాం చేస్తాడని అంటారు, అది కూడా నాకు తెలుసు. నేను పాటలు పాడుకునే వాడిని. నాకు మాటలు రావు. వారి జీవితాల గురించి నాకు పాటలే వస్తాయి.

తెలంగాణలోని సకల కులాల వారిని ఆదుకోవడం కోసం మా ముఖ్యమంత్రి గారు " మిషన్ కాకతీయ " ను ప్రారంభించారు.

( శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ నుంచి అంతరాయం )

అరవడం అనేది ఇంటర్‌వెల్‌లో వచ్చే అడ్వర్టైజ్‌మెంటు వంటిది. చెరువు నిండితే మా గంగపుత్రులకు బ్రతుకు దొరుకుతుంది. చెరువు నిండితే కుమ్మరి వాళ్లకు కుండలు తయారు చేసుకొని బ్రతికే అవకాశముంటుంది. చెరువు నిండితే చాకలివాళ్లు బ్రతుకుతారు. చెరువు నిండితే చెరువు మీద ఆధారపడి వ్యవసాయం చేసుకునే సకల బి.సి కులాల వారందరికీ జీవనాధారం లభిస్తుందనే ఉద్దేశంతోనే చెరువుల పునర్‌నిర్మాణమే తెలంగాణ నవ నిర్మాణంగా భావించుకున్నాం. బి.సిల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి గారికి ఎంత ప్రాధాన్యత ఉన్నదనేది కూడా ప్రతిపక్షాలు గుర్తు పెట్టుకోవాలి. ఇందాక

ప్రభాకరన్న మాట్లాడుతూ ఇంత తక్కువ కేటాయింపులు చేశారని అన్నారు. 29 రాష్ట్రాలు కలిగిన భారతదేశంకే రూ.1000 కోట్లు కేటాయిస్తే తెలంగాణ రాష్ట్రంలో రూ.2000 కోట్లకలు పైగా కేటాయించుకున్న తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ గురించి ఎలా మాట్లాడుతారు? అసలు కేంద్రంలో బి.సిలకు ఒక ప్రత్యేక శాఖ ఉన్నదా? మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేవలం పది జిల్లాలకే బి.సిల గురించి ఒక శాఖను పెట్టుకున్నాం. అద్భుతమైన సిరిసంపదలు కలిగిన మా ఆదిలాబాద్ జిల్లా గురించి అదొక వెనుకబడిన ప్రాంతమని చెప్పుకుంటున్న మీ జిల్లాకు చెందిన వ్యక్తికే మంత్రి పదవినిచ్చిన ఘనత మా ముఖ్యమంత్రి గారికే దక్కింది. అంతే కాకుండా బి.సిల అభివృద్ధిని కూడా ముఖ్యమంత్రి గారి చేతుల్లో పెట్టి ముందుకు వెడుతున్నాం. పురిటి నొప్పుల బాధ కన్న తల్లికే తెలుస్తుంది, కానుపు చేసే మంత్రసానికి తెలియదన్న విషయం కూడా ప్రతిపక్షాలు గుర్తు పెట్టుకోవాలి. ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా ఒక్కొక్క శాఖ గురించి రాత్రింబవళ్లు ఆలోచించి వాళ్ల సంక్షేమం ఏ విధంగా చేస్తే బాగుంటుందని చూసి ఏర్పాటు చేసిన బడ్జెట్ ఇది.

యాభై శాతానికి పైగా బి.సి బిడ్డలకు ప్రయోజనం చేకూరుతుందనే ఒక ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు బి.సిలకు కేటాయించే బడ్జెట్ గురించి గానీ అనేక రకాలైన నిర్మాణాత్మకమైన, ఆచరణయోగ్యమైన రీతిలో వారిని అభివృద్ధి పథంలోకి తీసుకుపోతున్న సందర్భాన్ని మనం గుర్తు చేసుకోవాలి.

ఆసరా పథకం గురించి చెప్పాలంటే గీత కార్మికులకు, అగ్గిపెట్టెలో పట్టు వస్త్రాలను నేసినటువంటి పద్మశాలీలను, దారం పోగులతో దూలాలకు ఉరితాళ్లు పడుతున్న సందర్భాలలో కూడా గత ప్రభుత్వాలు వారికి ఒక్క పైసా నష్ట పరిహారం కూడా ఇవ్వలేదు. ఇప్పుడు అటువంటి వారికి బడ్జెట్‌లో ప్రాధాన్యతనివ్వడమే కాకుండా ఆసరా పథకంలో కూడా వారికి వయసు సడలించి వారిని ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి గారు ఆసరా పథకంలో వాళ్లను చేర్చారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి.

మైనారిటీ సంక్షేమం గురించి మాట్లాడుకుంటుంటే మైనారిటీల పేర్లు చెప్పుకొని ఓట్లు అడుక్కున్నవాళ్లు, రాజకీయ నాయకులుగా ఎదిగిన వాళ్లు చాలా మంది ఉన్నారు, నేను ఆ చర్చలోకి వెళ్లదల్చుకోలేదు. మైనారిటీలకు ఒక గొప్ప సంస్కృతి ఉంటుంది. మా ఊర్లో హిందూ, ముస్లింలు కలిసి అలాయ్ బలాయ్ చేసుకుంటుంటాం, అందరం ఒకే తల్లి పిల్లల మాదిరిగా కలిసి జీవించిన సంస్కృతి తెలంగాణ గడ్డది కాబట్టి మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసి సుమారు రూ.1100 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

( శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ నుంచి అంతరాయం )

నిజాలు ఆయన వినలేడు ఎందుకంటే నిజాలు వింటే ఆయనకు చెవులు తూట్లు పడతాయి. మా ముఖ్యమంత్రి గారు మహమూద్ అలీ గారికి ఉప ముఖ్యమంత్రి పదవినిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ఇటువంటి చరిత్ర ఉన్నదా అని అడుగుతున్నాను.

(సభ్యులు శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ నుంచి అంతరాయం)

MADAM DEPUTY SPEAKER: Please Sampath Garu resume your seat.

శ్రీ రసమయి బాలకిషన్: సంపత్ కుమార్ గారూ చదువుకున్న వాడివి, శాసన సభ్యుడివి. సభలో ఎలా వ్యవహరించాలో నీకు తెలియదా?

MADAM DEPUTY SPEAKER: Please confine to the subject only.

శ్రీ రసమయి బాలకిషన్: మైనారిటీలకు పెద్దపీట వేసే క్రమంలోనే మా ముఖ్యమంత్రి గారు ఆలోచించి వారికి మైనారిటీ అనే పదం ఉండొద్దు, వారు అభివృద్ధిలో మనతోబాటు సమానంగా ఉండాలి, వారి ఎదుగుదలలో మనకంటే ముందుండాలనే వారికి ఉద్దేశంతో రూ.1100 కోట్ల నిధులు కేటాయించారు. షాదీ ముబారక్ అనే పథకం ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేదు. కోహినూరు వజ్రానికి జన్మనిచ్చిన గడ్డమీద ఉన్న మా ముస్లిం సోదరుల కోసం ప్రవేశపెట్టారు. ఇవ్వాళ ముస్లిం సోదరులను షాదీ ముబారక్ ద్వారా ఆదుకుంటున్నారు. అనేకమంది ముస్లిం అమ్మాయిలకు చిన్నప్పుడే పెళ్లి చేసుకొని పరదేశాలకు వెళ్లిపోతుంటే వారిని ఆదుకోవాలి, వారికి భరోసానివ్వాలి, వారిని విజ్ఞానవంతులుగా నిలబెట్టాలనే ఉద్దేశంతో షాదీ ముబారక్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టుకొని వారికి ఓదార్పుగా నిలబడతాం, వాళ్లకు తోడుగా ఉంటాం, వాళ్లకు ముఖ్యమంత్రి గారు అన్నలాగా ఉంటున్న సందర్భాన్ని మనం గుర్తు పెట్టుకోవాలి. మా ఊర్లో నేను ముస్లీం పిల్లల గురించి ఒక పాట పాడాను.

"పరక చాపలకు దానాలేసే
తురకలపోరలు యాడికిపోయిరి
లారీలల్లా క్లీనర్లయ్యిరి
బస్టాండ్లల్లా బంధువులయ్యిరి
దూది సేమియకు దూరమయ్యినారా
మా సాహెబు పిల్లలు"

ఆ పిల్లల కోసం నేను పాట పాడాను.

3.00 మ. తెలంగాణ రాష్ట్రం గొప్పగా అభివృద్ధి కావాలనే ఒక ఉద్దేశంతోటి ముఖ్యమంత్రిగారు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ముస్లీం, క్రిస్టియన్‌ల కోసం ఒక ప్రత్యేకమైన భవనాలని

ఏర్పాటు చేసి మీకు మేము భరోసాగా ఉన్నామని, మీరు మైనారిటీలు కాదని మీరు మైనారిటి అనే పదం నుంచి చెరిపివేయబడాలని, మీరు కూడా అందరిలా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతోనే ఈ రోజు ఇలాంటి కార్యక్రమాలను తీసుకున్నాము.

(అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, ఇదేమైనా "ధూం ధాం" కార్యక్రమమా లేదా శాసన సభా అనే విషయాన్ని వివరించాల్సిన అవసరమున్నది. గంటసేపటి నుంచి వింటున్నాను. దానికి కూడా హద్దు, ఆలోచన ఉంటుంది. ఒక సారి, రెండు సార్లు కాదు 12సార్లు విమర్శించినా ఫర్వాలేదు. చరిత్ర గురించి చెబుతున్నారు. దళితుడిని ముఖ్యమంత్రిగా చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉన్నదనే విషయం నీకు తెలుసా? సేవాలాల్ మహారాజ్ ను ఉటంకించిన నీవు, ఈ లంబాడీలకు.....

(అంతరాయం)

వాళ్లు సేవలాల్ గురించి చెప్పారు. ఈ రోజు ఆయన ఆత్మకు శాంతి కలిగేలా లంబాడాలకు హక్కు, రిజర్వేషన్ కలిపించిన చరిత్ర కాంగ్రెస్‌దే. ఈ పద్ధతి ఈ రోజు మహారాష్ట్రలోనూ మరెక్కడా కూడా లేదు. ఈ విధంగా చేసిన ఘనత కాంగ్రెస్‌ది కాదా. ఈ సభలో సమస్యలను ఉటంకిస్తూ ఆ పార్టీ లేదా ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను తెలియజేస్తూ ఆ సమస్యలన్ని పరిష్కారం చేస్తూ ప్రజలను అభినందింపజేసుకోవడంలో అభ్యంతరం లేదు. మీ హయాంలో మాకు మీరు సమయం లేదన్నారు. మీరు మీకున్న సమయాన్ని తీసుకోండి. అభినందింపబడండి. కానీ, నిమిషనిమిషానికి ధూంధాం వినిపిస్తూ సభను ప్రక్కదోవ పట్టిస్తే.. సభ్యులు ఆవేశకావేశాలకు లోనవుతారు లేదంటే ఇతర సభ్యులు కూడా ఆవిధంగా మాట్లాడ్డానికి ప్రయత్నం చేస్తారు. ఈ సభ అలాంటి సమస్యలకు సంకేతం కాదని భావించి మేము బయటకు పోవాల్సిన పరిస్థితి వస్తుంది. ఇది ప్రజాసామ్యానికి మంచిదా, సరైనదా చెప్పండి. రెండుమూడు సార్లు ఈ ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వమని మా సభ్యుడు విమర్శించడం వాస్తవమే. వైఫల్యం జరిగిందనే విషయాన్ని తెలియజేశాడు. అందులోని ఒకటిరెండు మాటలను ఉటంకించినా ఉటంకించవచ్చు. అయినప్పటికి మీరు వాదించారు, తెలియజేశారు, ఆఖరికి అతనికి మైక్‌కూడా కట్ చేశారు. ఆ విషయంలో మాకు అభ్యంతరం లేదు. అయినప్పటికి మేము దానిని ఆమోదించాము. కానీ, ఇది ఎన్ని గంటలు. గంటసేపటికి పైగా ఇలా ఒకేమాట, మాట్లాడుతున్నారు. ఇది తగునా అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్ః టీఆర్ఎస్ పార్టీ సభ్యులు 2.25 నిమిషాలకు ప్రారంభించి 40 నిమిషాల సమయం మాట్లాడారు. సంపత్ కుమార్ గారు45 నిమిషాల సమయం పాటు మాట్లాడారు. టైమ్ కేటాయించే విషయంలో ఎక్కడా తేడా లేదు.

శ్రీ టి. హరీష్ రావుః కాంగ్రెస్ పార్టీ వాళ్లకు ఇచ్చిన టైమ్ ఎంత, 60 మంది సభ్యులున్న టిఆర్ఎస్ పార్టీకి ఎంత టైమ్ ఇవ్వాలనే విషయాన్ని దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. బాలకిషన్ః అధ్యక్షా, పెద్దలు జానారెడ్డి గారిపై మాకు అపారమైన గౌరవం ఉన్నది. వారికి నా ధూం ధాం చూసి చూసి నేను మాట్లాడుతుంటే కూడా ధూం ధాం లాగానే ఉంటుంది. నేను ధూం ధాం బిడ్డనే. నేను మాట్లాడితే ధూం ధాం లాగానే ఉంటుంది. గౌరవ పెద్దలు జానారెడ్డి గారి అనుభవమంత ఉండదు నా వయస్సు. సంపత్‌కుమార్ గారు మాట్లాడే సమయంలో జానారెడ్డి గారు ఈమాటలే చెబితే ఇదంతా ఉండదు కదా.

మేడమ్ డిప్యూటి స్పీకర్ః వారు మీకు ఒక సూచన చేశారు.

శ్రీ ఆర్. బాలకిషన్ః మా ముఖ్యమంత్రి గారు ఎవరు ఎంత అరిచిన, ఏమి చేసిన దళిత, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే తెలంగాణ నవనిర్మాణంలో ఉంటుందని మొదటగానే ప్రకటించుకున్నారు మరియు అదే విధంగా సంక్షేమం కోసం కట్టుబడి, ఆ సంక్షేమ ఫలాలను ప్రజలకందిస్తున్నందున ప్రజలందరూ కూడా సంతోషంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. మైనారిటీల కోసం అజ్మీర్ దర్గాలో ఒక వసతి గృహాన్ని నిర్మించుకుంటున్నాము మరియు బాబు షర్ఫుద్దీన్ దర్గా కొరకు రూ.9కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి గారు ఇటీవల ప్రకటించడం జరిగింది. నిరాధారణకు గురైనవాళ్లందరు కూడా అభివృద్ధి చెందాలని, వారికి కూడా ఆత్మ గౌరవం ఇవ్వాలనే సంకల్పానికి, శ్రీకారానికి ముగ్గులు పోసుకున్న సందర్భం కాబట్టి ఈ రోజు తక్కువ కాలం అయినప్పటికి కూడా మన ఆచరణ, మన పనులు చూసి తెలంగాణ లాంటి ఆచరణ, మ్యానిఫెస్టో విజన్ ఉండాలని ప్రపంచంలోని అనేక మంది ఆలోచిస్తున్న సందర్భానికి శ్రీకారం చుట్టినటువంటి సందర్భాన్ని ముఖ్యమంత్రి గారికి ఒక దళిత బిడ్డగా ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను. సంక్షేమ ఫలాలు అనుభవించిన వాడిగా, నా తల్లిదండ్రుల ఆనందాన్ని, నా సబ్బండ సకల కులాల ఆనందాన్ని నిండైన సభలో మీ ద్వారా చెప్పడానికి అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, సంబంధిత శాఖ మంత్రి గారికి, సభ్యులందరికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. జై తెలంగాణ.

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): شکریہ ڈپٹی اسپیکر میڈم! میں سب سے پہلے کل جو مسائل مجلس کی جانب سے اٹھائے گئے تھے، ہمارے فلور لیڈر اکبرالدین اویسی صاحب نے اٹھائے تھے، وہ تمام مطالبات کو جناب چیف منسٹر صاحب نے نہ صرف مانا بلکہ بعض کا جی او بھی نکالا۔ جامعہ نظامیہ کے تعلق سے فوری جی او جاری کیا گیا اور بھی بہت سارے مسلم مسائل یہاں پر ہاؤز میں اکبرالدین صاحب نے جو اٹھائے تھے، یہاں پر ہاؤز میں تیقنات دئے گئے جس کی وجہ سے مجلس اتحادالمسلمین نے ان کا شکریہ ادا کیا اور یہ امید بھی کرتی ہے کہ جو تیقنات جناب چیف منسٹر صاحب نے یہاں پر ہاؤز میں دئے ہیں، ان تمام کے تمام کو عملی جامہ پہنایا جائے گا۔ اس کے ساتھ ہی ساتھ آج Demands کے اوپر میں یہ کہنا چاہوں گا کہ یہاں پر اقلیتوں کے جو Pre Matric Hostels ہیں، ان کے اندر اسٹاف کی کمی ہے۔ اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کے سامنے پیش کرنے کے لئے یہ لانا چاہوں گا کہ نہ صرف اسٹاف کی کمی ہے، بلکہ نہیں کے برابر بن کے کدار کے اوپر آ کر یہ residential hostels کھڑے ہوئے ہیں۔ یہاں پر اسٹاف کا فوری طور پر تعاون کرنا ضروری ہے اور نہ صرف اسٹاف کو یہاں پر پوسٹ کرنا ہے، بلکہ نئے تقررات کرنا ہے۔ ساتھ ہی ساتھ نئے Study Circles اور نئے residential schools بھی اقلیتوں کے لئے قائم کرنا بہت ضروری ہے۔ Pre Matric Scholarships نہیں دئے جا رہے ہیں۔ میں خیر مقدم کرتا ہوں کہ چیف منسٹر صاحب کے اعلان کو جو اکبرالدین صاحب نے کہا تھا، Pre Matric Scholarships کا فنڈ جو ہمیں مرکزی حکومت سے آ رہا ہے، اس کے اندر کچھ matching grant ملا کر ہم ان تمام بچوں کو جو Central Government Scholarship ہے، Pre Matric میں 6th-10th Class کے بچوں کو 5,000 scholarship مرکزی حکومت سے ملتی ہے۔ گزشتہ ریاستی حکومت جو اسکالرشپ دیتی تھی، وہ صرف 600 روپے تھی، آج ہم کو ضرورت ہے تمام اقلیتوں بالخصوص مسلم بچوں کو جو scholarship مرکزی حکومت دیتی تھی وہ تمام بچوں کو 5,000 روپے اور اس سے زیادہ دیا جائے تا کہ جو سب سے زیادہ dropout age ہے اسکولس میں وہ اقلیتوں کا ہے، خاص طور سے اقلیتوں میں بھی اس کے اندر مسلمانوں کا ہے۔ میں آپ سے کہوں گا کہ اسکالرشپس جس کا چیف منسٹر صاحب نے کل اعلان کیا، مجلس کے مطالبہ پر وعدہ کیا، میں یہ کہنا چاہوں گا کہ جلد سے جلد آنے والے سال میں اس کو عملی جامہ پہنایا جائے تا کہ بہت سارے بچوں کو اس میں راحت ملے اور ساتھ ہی ساتھ مسلمانوں کے واسطے مجلس کی نمائندگی پر سیٹون قائم کیا گیا تھا۔ آج سیٹون کی حالت خستہ ہوتی جا رہی ہے۔ کیوں نہ حکومت اقلیتی مالیاتی کارپوریشن کے ذریعہ اس کو لنک کرے تا کہ ہماری خواتین اور ہمارے نوجوان روزگار سے منسلک ہو سکیں اور اس سے استفادہ حاصل کر سکیں۔ ایسی کچھ اسکیمات بنانا چاہئے۔ آج سیٹون کو خالی کر دینے کی نوٹس دی گئی ہے، اس عمارت کی حالت خستہ ہو چکی ہے، حکومت کو چاہئے کہ ایک نئی عمارت تعمیر کی جائے۔ Minorities Finance Corporation and Minorities Welfare Department کو ہدایت جاری کی جائے کہ سیٹون کو قائم کرنے کے لئے نئی عمارت تعمیر کی جائے اور نیاک اور سیٹون کو ملا کر دونوں کے ذریعہ Minorities Department ہمارے نوجوانوں میں، ہماری خواتین میں، دونوں کو ملا کر کام کر سکتا ہے۔ ایک Apparel Park اوپل میں قائم کیا گیا جہاں پر عورتوں کے لئے سیونگ سنٹرس ہیں ہیں، اور بہت ساری training and coaching وہاں دی جا رہی ہے۔ کیوں نہ اس کے اندر کچھ ratio ہماری خواتین کے لئے مقرر کیا جائے، اقلیتوں کی اتنی خواتین جا کر اس میں ٹریننگ حاصل کر سکتی ہیں۔ نہ صرف یہ حاصل کیا ہے کہ percentage of Muslims کو وہاں پر بھیجا جائے، بلکہ اسی طرز کے اوپر پرانے شہر میں بھی ایک سنٹر قائم کیا جائے۔ Vocational Training Centre کی بہت ضرورت ہے۔ اکبرالدین صاحب نے کل بھی تقریر میں کہا تھا کہ بہت زیادہ Vocational Training Centres کی ضرورت ہے۔ Women and youth کو ہم زیادہ سے زیادہ ٹریننگ دلا سکتے ہیں۔ آج ایک بھی ٹریننگ سنٹر صحیح نہیں چل رہا ہے۔ میں آپ سے یہی کہوں گا کہ ٹریننگ سنٹرس قائم کئے جائیں۔ اور ساتھ ہی ساتھ petty cash interest free loan اقلیتی مالیاتی کارپوریشن سے چھوٹے بیوپاریوں کو دینے کی حکومت ہدایت دے تا کہ وہ اپنے کاروبار اور اپنے روزگار کے ذریعہ زندگی گزار سکیں۔ اور bankable schemes، میں آپ کے ذریعہ حکومت کے سامنے یہ لانا چاہوں گا، بالخصوص چیف منسٹر کے سامنے، اس کے اندر ضروری ہے کہ چیف منسٹر صاحب مداخلت کریں، bankable schemes پورے nil ہو کر رہ گئے ہیں۔ Minorities Finance Corporation کے ذریعہ جاری ہونے کے باوجود بھی کوئی بینک اپنا share نہیں دے رہا ہے۔ اس کے اندر تو اتنا بڑا اسکانڈل چل رہا ہے اسپیکر صاحب، کہ یہ ضروری ہے کہ حکومت اس میں مداخلت کرے۔ اگر کسی اقلیتی شخص کو دو لاکھ روپے لون منظور ہوتا ہے تو ایک لاکھ روپے سبسڈی Minorities Finance Corportion سے release ہو جاتا ہے۔ Release ہونے کے باوجود بینک والے اپنا matching amount دے کر دو لاکھ روپے release نہیں کر رہے ہیں، البتہ یہاں تک کہ beneficiary کو بلا کر جو subsidy amount اپنے پاس بینک میں رکھ کر جو matching amount بینک میں دینے کا ہوتا ہے، وہ پلٹ کر beneficiary کے حساب سے واپس لے رہے ہیں۔ اس کے باوجود بھی ان کو پیسہ نہیں دیا جا رہا ہے۔ یہ بہت ضروری ہے کہ چیف منسٹر صاحب اس میں مداخلت کریں، تمام بینکرس کو بلا کر ایک میٹنگ کریں، میٹنگ کر کے ان کو ہدایت دیں، جیسے ہی beneficiary کو subsidy amount جاری ہوتا ہے، فوری beneficiary کو اس کی رقم دے دی جائے۔ اس کے ساتھ ہی ساتھ میں آپ سے یہ بھی کہنا چاہوں گا کہ banking scheme کا جی او جاری کیا گیا۔ 16 مارچ کو جی او جاری کیا گیا، 31 مارچ اس کی آخری تاریخ ہے۔ اتنے کم عرصہ میں آج تک کئی لوگوں کو پتہ بھی نہیں کہ جی او بھی جاری کیا گیا ہے، برابر طریقہ سے تشہیر نہیں کی گئی۔ میں آپ کی جانب سے حکومت سے یہ کہنا چاہوں گا کہ اس کے اندر مناسب وقت بڑھایا جائے تا کہ bankable schemes میں subsidy amount جو Minorities Finance Corporation دے رہا ہے، اس سے استفادہ کیا جا سکے۔ اس تاریخ کو ایک مہینہ بڑھا کر 30 اپریل تک کر دیا جائے۔ اور اسکالرشپس کا جی او جاری کیا گیا ہے لیکن آج تک اس کی تاریخ نہیں آئی، آپ بخوبی واقف ہیں کہ ریاست میں امتحانات چل رہے ہیں، اس کے لئے ایک لمبی تاریخ دی جانی چاہئے، کیونکہ کئی لوگ اسکالرشپس کے لئے پریشان تھے، بہت دیر سے ہمارے پاس اسکالرشپس کا جی او جاری کیا گیا، لیکن اس کی تاریخ بھی دی جائے۔ ساتھ ہی ساتھ اس پر اچھا خاصہ وقت دیا جائے تا کہ لوگ اسکالرشپس کے لئے apply کر سکیں۔ اور Industries کے لئے

تو ہم یہ کہیں گے کہ ایسی کئی زمینات ہیں جو road widening میں affect ہوئی ہیں، اوقافی زمینات کے پیسے ابھی تک حکومت سے release نہیں ہوئے۔ اس کے پیسے بھی release کرنا چاہئے۔ شادی مبارک اسکیم بھی بہت اچھی اسکیم ہے۔ مجلس اتحادالمسلمین اس کے لئے عرصہ دراز سے نمائندگی کرتی آئی ہے۔ آج ٹی آر ایس حکومت شادی مبارک اسکیم لے کر آئی ہے، ہم اس کا خیر مقدم کرتے ہیں۔ لیکن اس کے سخت لزومات ہیں، کل ہمارے فلور لیڈر مل کر چیف منسٹر صاحب سے کہنے کے بعد چیف منسٹر صاحب نے Birth Certificate کا جو criteria تھا عمر کے لئے Voter ID Card کا criteria اس کے اندر add کیا۔ اس کا بھی آرڈر جلد سے جلد جاری کیا جائے تا کہ شادی مبارک اسکیم سے ہماری کئی غریب عورتیں استفادہ حاصل کرسکیں۔ Disabled کی، اپاہج لوگوں کی سب سے زیادہ تعداد اگر ہے تو وہ پرانے شہر میں ملک پیٹ اور پرانی حویلی، ہمارے علاقوں میں ہے، کسی ایک disabled کے لئے اور child کے لئے ایک سنٹر بھی نہیں ہے، تو حکومت کو چاہئے کہ اس کا جائزہ لے اور نئے Disabled Centres بنائے جائیں۔ بی سیز کے بارے میں میں یہ کہنا چاہوں گا اسپیکر صاحب، کہ بی سیز کا بھی سب پلان عرصہ دراز سے pending ہے، بی سیز کا بھی سب پلان بنایا جائے، ایس سیز و ایس ٹیز کے طرز پر بی سیز کا سب پلان بھی تشکیل دیا جائے اور بی سیز کے بھی اسکالر شپس release کئے جائیں، اور بی سیز کے اسکالر شپس کے سلسلہ میں Minorites Finance Corporation سے اسکالر شپس دی جارہی ہیں، بی سی ای کے زمرہ میں جو بھی آتے ہیں، ان کو بھی کئی طرح سے نظر انداز کیا جارہا ہے۔ ہاؤزنگ کا مسئلہ یہ ہے کہ پچھلے دس سال سے ہم صرف ہاؤزنگ کا نام ہی سن رہے ہیں، پچھلے دس سال میں حیدرآباد میں ایک بھی گھر نہیں بنایا گیا، آج یہ حکومت آئی ہے، اس سے ہم کو امید ہے کہ یہ ہاؤزنگ کے لئے کچھ کام کرے گی۔ انٹی انٹی اندرما کے نام پر گزشتہ حکومتوں نے غریبوں کے کروڑوں روپے لئے ہیں، ہر ایک سے ایک ایک ہزار روپے لے کر، غریبوں کے کروڑوں روپے لے کر ان کو ٹھگا گیا۔ آج کیا ان کو گھر مل سکتا ہے؟ ایک ایک ہزار کے حساب سے بے حساب لوگوں نے پیسہ بھرا، یہاں تک کہ غریبوں نے سود پر لے کر 8-10 ہزار روپے حکومت کو بھرے۔ آج اس کا کوئی پتہ نہیں، کوئی اس کا پرسان حال نہیں ہے، کیا ہوا اس پیسہ کا؟ غریب کو کیا وہ پیسہ واپس ملے گا؟ کیا غریب کی جو آس ہے گھر کے سلسلہ میں، جو غریب نے گزشتہ حکومتوں کو جو پیسہ دیا، کیا وہ گھر ان کو نہیں ملے گا؟ تو آج گھروں کی سب سے زیادہ ضرورت حیدرآباد میں ہے۔ میں آپ سے کہنا چاہوں گا کہ آپ خاص طور پر پرانے شہر میں سروے کروایئے۔ پرانے شہر کی آدھی سے زیادہ آبادی کرائے کے گھروں میں رہتی ہے، وہاں پر پرانے شہر میں ان کو گھروں کی ضرورت ہے، زمینوں کی بھی نشاندہی کرائی گئی۔ اکبرالدین اویسی صاحب نے زمینوں کی بھی نشاندہی کی کہ کہاں کہاں پر مکانات کی تعمیر کی جائے۔ حلقہ چندرائن گٹہ میں 100 ایکڑ سے زیادہ زمین ہے، آج اس پر ریونیو ڈپارٹمنٹ کسی قسم کی سنجیدگی نہیں دکھاتا ہے، الٹا land grabbers کی مدد کر کے land grabbers کو support کر کے ان پر cases بنا کر ان کو litigation میں ڈال کر الٹا بنایا جاتا ہے، جبکہ یہ ریونیو ڈپارٹمنٹ کی ذمہ داری ہے کہ جن زمینوں کی نشاندہی کی گئی، ان کو protect کرے اور ان پر housing scheme لے کر آئے۔ آج اس بجٹ میں حکومت کی جانب سے یہ کہا گیا ہے کہ urban areas میں تقریباً 2700 مکانات بنائے جائیں گے۔ تو میں آپ سے یہ کہوں گا کہ اگر یہ 2700 مکانات کو urban

اقلیتوں کو انڈسٹریز میں، ایس سیز و ایس ٹیز کو جو مراعات حاصل ہیں، جو concessions ایس سیز اور ایس ٹیز کو دئے جارہے ہیں، اسی طرز پر اقلیتوں کو بھی دینے کے لئے اس سے پہلی بھی چیف منسٹر صاحب نے بل لایا تھا، اس وقت مجلس کے مطالبہ پر چیف منسٹر صاحب نے کہا تھا کہ ہر کام میں ایس سیز، ایس ٹیز کے طرز پر جو مراعات وسہولیات ہیں، مسلمانوں کو بھی وہ تمام سہولیات دئے جائیں گے۔ میں ایک بار پھر حکومت کو یاد دلانا چاہ رہا ہوں کہ آج industries کو develop کرنے کے لئے تلنگانہ حکومت بہت سارے اقدامات کررہی ہے۔ اس کے اندر مسلمانوں کو بھی وہ تمام سہولتیں دی جائیں جو ایس سیز اور ایس ٹیز کو دئے جارہے ہیں۔ اقلیتوں کا سب پلان ہونا ضروری ہے۔ میں چیف منسٹر صاحب کے کل کے اعلان کا شکریہ ادا کرتا ہوں اور پھر ایک بار خیر مقدم کرتا ہوں جو اکبرالدین اویسی صاحب کے مطالبہ پر تمام کا تمام بجٹ green channel سے جاری کرنے کے لئے کہا گیا، اس کے لئے ہم شکریہ ادا کرتے ہیں۔ ساتھ ہی ساتھ ہم حکومت سے یہ بھی کہنا چاہتے ہیں کہ اقلیتوں کے لئے سب پلان لانے کی بے حد ضرورت ہے۔ اقلیتیں کن کن شعبوں سے جڑے ہوئے ہیں، یہ دیکھنا ضروری ہے۔ اس کی اچھے طریقہ سے انکوائیری کر کے ایک سب پلان لانا چاہئے۔ اور مسلمان جن کاموں سے جڑے ہوئے ہیں، مسلمان زراعت میں ہیں، لیکن بہت کم ہیں، مسلمان دوسرے شعبوں سے جڑے ہوئے ہیں، اس کا اچھے طریقہ سے سروے کروا کر ہم کو ایک نیا سب پلان لانا چاہئے اور اس کے اندر اچھا بجٹ دینے کی ضرورت ہے۔ جو 4% تحفظات ہیں، حکومت کو چاہئے کہ ان پر سخت طریقہ سے عمل آوری کرے۔ ہم تلنگانہ حکومت اور کے سی آر صاحب کا شکریہ ادا کرتے ہیں، خیر مقدم کرتے ہیں کہ انہوں نے 12% تحفظات کے لئے کمیٹی تشکیل دی، لیکن اس کمیٹی میں ایک IAS Officer کو رکھا گیا، ہاں آپ رکھئے ایک IAS Officer کو، لیکن ساتھ ہی ساتھ یہ بھی ضروری ہے کہ تمام قانونی پہلوؤں کو دیکھنے کے لئے، کسی قسم کی قانونی اڑچن نہ آئے، اس کے لئے ضروری ہے کہ ایک Retired Judge کو بھی اس میں رکھا جائے تا کہ before hand عمل آوری سے پہلے ہم یہ دیکھ سکیں کہ ہمیں کسی قسم کی قانونی اڑچن نہ آئے، اور اس کے ساتھ ہی ساتھ Survey and Statistics کے ایک آدمی کو بھی اس کمیٹی میں رکھا جائے تا کہ وہ تمام سروے جمع کرے، مسلمانوں کی معاشی حالت کیا ہے، مسلمان کس طریقہ سے پسماندہ ہیں، وہ تمام سروے جمع کر کے صحیح طریقہ سے 12% تحفظات کی عمل آوری کرے، اور جو 4% تحفظات دئے جارہے ہیں، اس پر سختی سے عمل آوری ہو، مناسب employment کے اندر بلکہ حکومت کو چاہئے، ہم جانتے ہیں کہ Contract employees کے اندر ان تحفظات کو نہیں دیا جا رہا ہے، Contract basis پر جتنے بھی ملازمین کو رکھا جارہا ہے، یہ ضروری ہے کہ 4% تحفظات Contract کے سلسلہ میں بھی دئے جائیں۔ ساتھ ہی ساتھ وقف بورڈ کے bifurcation کا بھی بہت اہم مسئلہ ہے، ہمارے فلور لیڈر صاحب نے بھی اس سے پہلے مطالبہ کیا تھا کہ وقف بورڈ کو فوراً الگ کرنا چاہئے اور wakf lands کے لئے district level کے اوپر task force تشکیل دینا چاہئے۔ تو یہ مسئلہ بھی بہت زمانہ سے pending ہے، اس پر بھی حکومت کو غور کرنا چاہئے کہ جلد سے جلد district level پر task force committees قائم کی جائیں۔ اور اسپیکر صاحب! حکومت کئی زمینات پر قبضہ کرچکی ہے، اوقافی جائیدادوں کی جس طریقہ سے لوٹ مار ہوئی ہے، اکبرالدین اویسی صاحب کے بولنے کے بعد اس کی چیف منسٹر صاحب نے بھی ہاؤز میں گواہی دی ہے۔

constituencies میں تقریباً 70 urban constituencies اس میں آتے ہیں، اگر ان کو divide کیا جائے تو ایک assembly constituency میں 40 مکانات بھی نہیں آئیں گے۔ آج urban constituencies کے اندر جو مکانات تعمیر کرنے کی بات کی جارہی ہے، ایک عرصہ دراز سے حیدرآباد کے لوگ مکانوں کی امید میں بیٹھے ہوئے ہیں۔ ہر حکومت آتی ہے، تیقن دیتی ہے کہ ہم حیدرآباد میں خاص طور پر مسلمانوں کے لئے یہ housing scheme لے کر آئیں گے، لیکن آج تک کسی قسم کی عمل آوری نہیں ہوئی۔ میں حکومت سے یہ کہنا چاہوں گا کہ ہر constituency کے اندر آپ کو اور بالخصوص پرانے شہر کے اندر زمینوں کی ہم نشاندہی کرائیں گے، کم از کم اس بجٹ میں 1,000 گھر پرانے شہر کے مسلمانوں کے لئے رکھنا چاہئے تا کہ 1,000 لوگوں کو ہم نیا گھر دے سکیں۔ اور ہاؤزنگ کے علاوہ اس سے پہلے جو مکان بنائے گئے ہیں، جو ساڑھے چار لاکھ مکان spill over کام رکا ہوا ہے، اس کا کیا ہوگا، وہ مکانات کب تکمیل ہوں گے، ان کا construction کب ہوگا اور کب وہ مکانات غریبوں کو دئے جائیں گے؟ جی ایچ ایم سی حیدرآباد میں تقریباً 2,000 سے زیادہ سلم ہیں۔ Phase wise میں حکومت ایک اچھا پروگرام بنائے اور phase wise پر یہ سب سلمس کو develop کرنے کا پروگرام بنا سکتے ہیں تا کہ حیدرآباد سلم فری حیدرآباد ہو سکے، اور موجودہ بجٹ جو ہاؤزنگ کے لئے رکھا گیا ہے، میں حکومت سے کہنا چاہوں گا کہ یہ بجٹ نا کافی ہے۔ ہاؤزنگ کی بہت زیادہ شدید ضرورت ہے، جتنا زیادہ ہم ہاؤزنگ کے لئے بجٹ رکھیں، کم پڑے گا۔ ہم مجلس کی جانب سے حکومت سے یہ مطالبہ کریں گے کہ اس کے بجٹ میں اضافہ کیا جائے تا کہ بے گھر لوگوں کو گھر مل سکے۔ ایس سے ایس ٹی سب پلان کے اندر پھر ایس سی ایس ٹی سب پلان کی proper عمل آوری، proper طریقہ سے اس کا implementation ہونا چاہئے، اور ایس سیز ایس ٹیز کے اندر ایک قوم ایسی ہے جو عرصہ دراز سے جدوجہد کرتی آرہی ہے جس کا نام پٹللو ہے، جو برابر ہے نکللو کے۔ میں ہریش راؤ صاحب کی اس پر توجہ چاہوں گا کہ آپ ریونیو ڈپارٹمنٹ کو ایک آرڈر جاری کیجئے کہ پٹللو لوگ ایس ٹی کمیونٹی کے لوگ ہیں، عرصہ دراز سے ان کو ایس ٹی کا درجہ نہیں دیا جارہا ہے۔ ریونیو ڈپارٹمنٹ کو آرڈر جاری کریں کہ ان کو بھی ایس ٹی کے برابر کریں، یہ نکللو کے برابر ہے پٹللو، تو بہت سارے لوگوں کو اس سے استفادہ ہوگا۔ یہ بہت ہی غریب کمیونٹی ہے، میں آپ سے گزارش کرتا ہوں کہ آپ فوراً اس پر غور کریں اور اس کے اندر ریونیو ڈپارٹمنٹ کو آرڈر جاری کیجئے کہ ان لوگوں کو بھی اسی طریقہ سے لیا جائے۔ اور کلیان لکشمی اسکیم کے implementation کے لئے حکومت کی جانب سے موثر اقدامات کئے گئے تا کہ غریب خواتین کو اس سے فائدہ ہو سکے۔ آج کی تاریخ میں ایس سی کے کئی workers ایسے ہیں جو واٹر ورکس ڈپارٹمنٹ میں daily wages پر کام کر رہے ہیں، میں سمجھتا ہوں کہ ہریش راؤ صاحب اس سے بخوبی واقف ہیں، ان کو regularize کرنے کی ضرورت ہے، ان کے wages میں ان کو بڑھوتری دینے کی ضرورت ہے، اس ہاؤز میں سب سے زیادہ ہریش راؤ صاحب اس سے بخوبی واقف ہیں، اگر ہریش راؤ صاحب دلچسپی لیں گے تو عرصہ دراز سے pending پڑا ہوا مسئلہ حل ہو جائے گا۔ میں حکومت سے گزارش کروں گا کہ ان لوگوں کے بارے میں سوچا جائے تا کہ ان لوگوں کا مسئلہ حل کیا جائے۔ یادو کمیونٹی عرصہ دراز سے مطالبہ کر رہی ہے کہ 1500 گز زمین ان کے بھینسوں کو چرانے کے لئے ان کو موسی ندی کے پاس چاہئے، اگر حکومت یہ بھی دے دے تو ان کا ایک بہت بڑا مسئلہ حل ہو جائے گا۔

میں حکومت کا ایک اور بار اس چیز کے سلسلہ میں شکریہ ادا کرتا ہوں کہ اس سے پہلے گزشتہ سیشن میں اکبرالدین اویسی صاحب کے مطالبہ پر بنجارہ ہلز میں حکومت نے بنجارہ بھون منظور کیا ہے اور معزز چیف منسٹر صاحب نے اس کا سنگ بنیاد بھی رکھا، ہم اس کا شکریہ ادا کرتے ہیں اور اس فیصلہ کا خیر مقدم کرتے ہیں۔ اور اس مطالبہ کے ساتھ ساتھ اکبرالدین اویسی صاحب نے ایک مطالبہ اور کیا تھا کہ ایس ٹی لوگ اگر سب سے زیادہ کہیں ہیں تو حلقہ چندرائن گٹہ میں ہیں، وہاں پر بھی ایک بنجارہ بھون کی ضرورت ہے۔ اکبرالدین صاحب کے مطالبہ پر چیف منسٹر صاحب نے ایک بنجارہ بھون کا سنگ بنیاد رکھا، اس کے ہم شکر گزار ہیں، لیکن ایک بنجارہ بھون کی ضرورت پرانے شہر میں بھی ہے، وہاں پر بھی بنجارہ بھون کے لئے منظوری دیجئے۔ اور کئی مسائل ہیں۔ کل جو بھی مسائل ہمارے فلور لیڈر اکبرالدین اویسی صاحب نے اٹھائے، ان تمام مسائل کے اوپر چیف منسٹر صاحب نے منظوری دی ہے، اس کے لئے ہم پھر ایک بار شکریہ ادا کرتے ہیں۔ شکریہ صاحب۔

**3.15 మ.** శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, గృహనిర్మాణం, సోషల్‌వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మహిళా శిశు సంక్షేమం, మైనారిటీ వెల్ఫేర్‌లకు సంబంధించిన డిమాండ్స్‌పై మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు కాని ఆ డిమాండ్స్‌కు సంబంధించిన పుస్తకాలు నిన్న గాని మొన్న గాని ఇచ్చుంటే బాగుండేది. ఈరోజే పుస్తకాలు ఇవ్వడం వల్ల కొంచెం ఇబ్బందిగా ఉంది. గిరిజన సంక్షేమానికి సంబంధించి రూ. 3309.05 కోట్లు కేటాయించారు. గిరిజనుల అభివృద్ధికి కనీసం పదివేల కోట్ల రూపాయలు కావాలి. ఈ కేటాయింపులు సరిపోవని సిపిఐ(ఎం) పార్టీ తరఫున నేను తెలియజేస్తున్నాను. గిరిజన హాస్టల్స్, విద్య, వైద్యానికి సంబంధించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నప్పటికీ పర్యవేక్షణ ఎంతో అవసరం. మనకు భద్రాచలం, ఏటూరునాగారం, ఉట్నూరులలో ఐటిడిఏలున్నాయి. ఆ మూడు జిల్లాలలో కోయ, లంబాడి ప్రజలు ఎక్కువగా ఉన్నారు. ఆ మూడు జిల్లాల గిరిజనుల అభివృద్ధికి సంబంధించి ఐటిడిఏ అధికారులు కనీసం మూడు సంవత్సరాలు ఆయా ప్రాంతాలలో పనిచేస్తే, అక్కడ మంచినీళ్లు, రోడ్లు, కరెంట్, ఉద్యోగాలు, హాస్టల్స్, కాలేజీలు వంటివి బాగుపడతాయి. గత ప్రభుత్వంలో ఆరు నెలలొకసారి, సంవత్సరానికొకసారి ఐటిడిఏ పీఓలను మారుస్తున్నారు. మూడు సంవత్సరాలు వారు ఖచ్చితంగా అక్కడుంటే, ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి వీలుంటుంది.

**3.30 మ.** అట్లాగే రాష్ట్రంలో వైద్యం చాలా ఇబ్బందికరంగా ఉన్నది. ఎందుకంటే మారుమూల ప్రాంతమైన మా వాజేడు మండలంలో ఒక పేషెంటు కండీషన్ సీరియస్‌గా ఉండి భద్రాచలం ఏరియా ఆస్పత్రికి వెళ్లాలంటే సుమారు 500 కిలోమీటర్లు ఉంటుంది. అక్కడి ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు ఒకవేళ పేషెంటును

హైదరాబాదు ఆస్పత్రికి తరలించమంటే డబ్బులు లేని పరిస్థితులు ఉంటున్నాయి. ఉస్మానియా, గాంధీ, నిమ్స్ వంటి ప్రభుత్వాసుపత్రులలో గిరిజనులకు మెరుగైన వైద్యం అందించడానికి సంవత్సరానికి కనీసం ఒక్కొక్క ఆస్పత్రికి రూ.20 నుంచి 30 కోట్లు కేటాయించాల్సిన అవసరమున్నది. నా నియోజకవర్గంలో గడచిన జూలై మాసంలో ఒక పేషెంటుకు సీరియస్ అయినందున భద్రాచలం నుంచి హైదరాబాదుకు తరలించాలంటే చాలా ఇబ్బంది పడ్డాం కాబట్టి ఇటువంటి వారి కోసం సత్వర చర్యలు ఏం తీసుకుంటున్నారని సంబంధిత శాఖ మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉట్నూరు, భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనులకు మంచి వైద్యం అందించాలంటే హైదరాబాదు వెళ్లక తప్పదు. అందుకోసం బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపు ఉందో, లేదో చెప్పాలి. రాష్ట్రంలోని రహదారులకోసం పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖలలో కొంత కేటాయింపు చేశారు కానీ ఆర్టికల్ 275 ప్రకారం మారుమూల ప్రాంతాలలోని గిరిజన గ్రామాలకు ప్రత్యేకంగా రహదారులు నిర్మిస్తే తప్ప గిరిజనులకు విద్య, వైద్యం అందించడం వీలుకాదు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నా, గిరిజనులు తమ బాధలను అధికారులకు చెప్పుకోవడానికి వెళ్లేందుకు వీలుగా రహదారులు నిర్మించాలి. గిరిజనులు, ఆదివాసీలు జనజీవన స్రవంతిలో కలవడానికి వీలుగా రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించాలి.

ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో మూడు డిగ్రీ కళాశాలలలో మాత్రమే సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టళ్లున్నాయి. జూనియర్ కళాశాలలున్న చోట సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టళ్లు పెట్టండి. మా నియోజకవర్గంలో సుమారు వంద గ్రామాలున్నాయి. ఒక్కో నియోజకవర్గానికి 50 నుంచి 60 గ్రామాలున్నాయి. డిగ్రీ, జూనియర్ కళాశాలలున్న చోట్ల విద్యార్థినీ విద్యార్థులకు వేరుగా సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టళ్లు ఉంటే గానీ వారికి సరైన విద్య అందదు. గిరిజనులలో అక్షరాస్యత పెంపుకు ఏవిధమైన చర్యలు తీసుకున్నారో చెప్పాలి. 3,05,977ఎకరాలు అటవీ హక్కుల చట్టం కింద గిరిజనులకు పంచామని ప్రభుత్వం చెబుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో అడవిపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులు సుమారు పది లక్షలవరకు ఉన్నారు. ప్రధానంగా మూడు జిల్లాలలో అటవీహక్కులపై ఆధారపడి ఉన్నవారు ఆ చట్టం కింద భూమిపై హక్కులు కల్పించాలని దరఖాస్తులు చేసుకున్నా అవి స్వీకరించడంలేదు. తీవ్రమైన నిర్బంధకాండ ఉండడంతో ప్రభుత్వం కూడా స్పందించింది. అటవీహక్కుల చట్టం ఆషామాషీగా రాలేదు. ఆదివాసీ, గిరిజనులు అడవితల్లిని నమ్ముకుని బతికేవాళ్లకు భూములపై హక్కులు కల్పించాలని వామపక్షాలు ఉద్యమం చేపట్టి యూపీఏ ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడంతో అటవీహక్కుల చట్టం వచ్చింది కానీ ఇప్పటికీ కూడా పూర్తిగా కార్యరూపం దాల్చలేదు. దరఖాస్తుల స్వీకరణకు, పరిష్కారానికి రోడ్డు మ్యాప్ వేయండి. పోలీసు, అటవీశాఖలనుంచి నిర్బంధాలను ఆపండి, కేసులు నమోదుచేయకుండా ఆదేశించండి. ఇటీవల అడవిని నరికి సాగుచేస్తున్నవారికి పట్టాలు ఇవ్వమని మేం కోరడంలేదు. చాలాకాలంగా అటవీభూములను సాగుచేసుకుంటూ జీవిస్తున్నవారికి మాత్రం ఆ చట్టం అమలుచేయండి. ప్రతి పేద గిరిజనులకు పదెకరాల భూమిపై హక్కులు కల్పించమని ఆ చట్టంలో ఉంది కాబట్టి కార్యచరణ ప్రకటించి అమలుచేయండి. చాలామంది గిరిజనులు ఆ భూముల్లో మిర్చి, ప్రత్తి పండిస్తున్నారు. ఆ భూములనుంచి గిరిజనులను తొలగించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. పోడువ్యవసాయం చేసేవారికి కూడా అటవీహక్కుల చట్టం అమలుచేసి అడవిపై ఆధారపడి ఉన్న సుమారు పది లక్షల మంది గిరిజనులున్నందున వారికి భద్రత కల్పించండి. ప్రొక్లైనర్లు తీసుకొనివెళ్లి గిరిజన గ్రామాలను తొలగించాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది కాబట్టి అటువంటి ప్రయత్నాలు విరమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎస్సీల అభివృద్ధికి రూ.615391.39లక్షలు కేటాయించారు. జనాభాలో 16శాతం ఎస్సీలున్నారు. కానీ ప్రభుత్వం కేటాయించిన మొత్తం ఎస్సీల సంక్షేమానికి, విద్య, వైద్యకు ఏమాత్రం సరిపోదు. ఎస్సీ సబ్‌ప్లాన్‌తోబాటు ఎస్సీల అభివృద్ధికి కనీసం రూ.16వేల కోట్లు కేటాయించినచో వారి అభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఎస్సీలకు ఇంకా చేయూతనివ్వాల్సిన అవసరముంది కాబట్టి ఆ శాఖకు కేటాయింపులు పెంచాల్సిన ఆవశ్యకత ఉంది. అంబేద్కర్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం చేయూతనిస్తున్నందుకు చాలా సంతోషం. నియోజకవర్గాల కేంద్రాలలో కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని ప్రభుత్వంపై వత్తిడి తీసుకొనివచ్చినా నిర్మించలేదు. మా నియోజకవర్గ కేంద్రమైన భద్రాచలంలో ఎస్టీల తరవాత ఎక్కువ సంఖ్యలో ఎస్సీలున్నారు. ఆ విషయం మా జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారికి బాగా తెలుసు. నేను ఇంతకు ముందు రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా ఉన్నప్పుడు పదేపదే భద్రాచలంలో కమ్యూనిటీ భవనం కావాలని కోరినపుడు ప్రభుత్వంనుంచి ఉలుకూపలుకూ లేదు. భద్రాచలం నడిబొడ్డులో ఉన్న స్థలం వివాదం కూడా ముగిసింది కాబట్టి కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. వాజేడు, చర్ల, వెంకటాపురం, దుమ్ముగూడెం, భద్రాచలం నియోజకవర్గకేంద్రంలో హాస్టళ్ల భవన నిర్మాణం చేపట్టాల్సిన అవసరముంది. బిల్డింగ్ ఉంటే కరెంటు ఉండదు, కరెంటు ఉంటే

ఫ్యాన్ ఉండదు. ఫ్యాన్ ఉంటే నీరుండదు, నీరుంటే బక్కెట్లు ఉండవు. అలాంటి పరిస్థితులున్న సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి మెరుగుపరచడానికి ఏమి చర్యలు తీసుకొంటారో ప్రభుత్వం చెప్పాలి. ఎస్సీ, ఎస్టీల పిల్లలు కూడా బాగా చదువుకోవాలని, సమాజంలో తలెత్తుకొని తిరగాలనే ఆలోచన దళితులు, గిరిజనులలో వచ్చింది. ఎస్సీ, ఎస్టీల హాస్టళ్లలో చాలా దయనీయ పరిస్థితులున్నందున వాటిని మెరుగుపరచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నేను నా నియోజకవర్గంలో పర్యటించినపుడు ఆయా ప్రాంతాలలోని హాస్టళ్లను పరిశీలిస్తుంటాను. హాస్టల్ విద్యార్థులకు మూడు సంవత్సరాలకు ఒక బకెట్, చెంబు, దుప్పటి, పెట్టె ఇస్తున్నారు. ఆ పరిస్థితులను మార్చడానికి ఈ ప్రభుత్వమైనా ఆలోచించాలి. ప్లేట్, గ్లాస్ హోల్‌సేల్‌గా కొంటే రూ.50 అవుతుంది. కొత్తగా చేరే విద్యార్థినీ, విద్యార్థులకు ఒక బకెట్, చెంబు, దుప్పటి, పెట్టె ఇస్తారట కానీ పాత విద్యార్థులకు ఇవ్వడంలేదు. ఇదెక్కడి న్యాయం? ప్రతి విద్యార్థికీ ప్రతి సంవత్సరం ఒక బకెట్, చెంబు, దుప్పటి, పెట్టె, ప్లేట్, గ్లాసు ఇవ్వాలి.

గతంలో పల్లెలలో, ఏజెన్సీ ప్రాంతాలలో తాటిదొనెలతో నీరు తాగేవారు. కానీ హాస్టల్ విద్యార్థులు నీరు తాగాలంటే బోరుదగ్గరకు వెళుతున్నారు. అటువంటి పరిస్థితులు రానీయకండి. విద్యార్థులకు ఒక బకెట్, చెంబు, దుప్పటి, పెట్టె ఇవ్వాలి. అన్ని సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు ఆ విధంగా అందించాలని కోరుతున్నాను. హాస్టళ్లలో పరిస్థితులు మెరుగుపరచేందుకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుందో చెప్పాలి. కొత్త రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది కాబట్టి హాస్టళ్లలో పరిస్థితులు మెరుగుపరచాలని కోరుతున్నాను.

గృహనిర్మాణ విషయానికొస్తే గత ప్రభుత్వాల హయాంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టారు. ఇందిరమ్మ ఇళ్లలో ఇంటింటా ఈగల మోత. వారు ఇళ్లు పీకి పందిరేశారు. మీరు అధికారంలోకి వచ్చిన తరవాత పేదలకు ఒక్కో ఇల్లు మూడున్నర లక్షల రూపాయలతో రెండు బెడ్‌రూంలతో నిర్మిస్తామన్నారు. గతంలో ప్రారంభించి నిలిచిపోయిన ఇళ్ల పరిసితి ఏమిటి? ఒక్కో నియోజకవర్గంలో సుమారు 5వేల ఇళ్లు బేస్‌మెంట్, రూఫ్ లెవల్‌కు వచ్చి ఆగిపోయాయి కాబట్టి వారిని పూర్తి చేయడానికి మీరేమి చర్యలు తీసుకుంటున్నారు? నా నియోజకవర్గంలో చర్ల మండలం కుద్నూరు వెళితే దళితులు తమ ఇళ్లను మూడు సంవత్సరాల క్రితం తొలగించామని, కొంత స్టీల్, కొన్ని బస్తాల సిమెంట్ మాత్రమే ఇచ్చారని చెప్పారు. నిర్మాణాల మధ్యలో ఉన్న ఇళ్లను పూర్తి చేయండి. గృహనిర్మాణంలో అక్రమాలకు పాల్పడినవారిని శిక్షించండి. అసలు నిర్మాణం ప్రారంభించని ఇళ్లను కొత్త పథకంలో చేర్చండి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతోబాటు ఉన్నతవర్గాలలోని పేదలు కూడా ఇళ్లకోసం ఎదురుచూస్తున్నారు కాబట్టి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి.

(బెల్)

ప్రస్తుత బడ్జెట్‌లో మైనారిటీలకు రూ.1100కోట్లు కేటాయించారు. గిరిజనులకన్నా ఎక్కువగా 14శాతం మన రాష్ట్రంలో మైనారిటీలున్నారు. అసంఘటిత రంగంలో రెక్కాడితే గాని డొక్కాడని మైనారిటీల సంక్షేమానికి ఆ మొత్తం సరిపోదు. వారికి ఉద్యోగం, భూమి, ఉపాధి అవకాశాలు గానీ మెరుగుపరచాలంటే వారి సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు పెంచి వారి సంక్షేమంపై ఎక్కువ దృష్టి పెట్టాలి.

స్త్రీ శిశు సంక్షేమం చాలా కీలకమైనది. ఎందుకంటే స్త్రీ శిశు సంక్షేమశాఖలో పనిచేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లకు రూ.7వేలు, ఆయాలకు రూ.4,500లు చెల్లిస్తున్నందుకు చాలా సంతోషం. కుదిలి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్లలో మూడు గంటలవరకు పిల్లలు వరండాలోనే పడుకుంటున్నారు. అక్కడ పిల్లలు పడుకోవడానికి అవసరమైన పరిస్థితులు మెరుగుపరచడానికి నిధులు సత్వరమే విడుదలచేయాలి. ఐకెపిలోని సుమారు 25వేల మంది మహిళలు గతంలో ఆందోళనచేసి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. వారికి వేతనం పెంచుతామని ప్రభుత్వం అంగీకరించినా గత 20నెలలుగా వారి వేతనం పెంచలేదు. సుమారు 25 రకాలు పనులుచేసే ఐకెపిలోని సభ్యులందరికి కూడా వేతనం పెంచాల్సిన అవసరముంది కాబట్టి ఆ పద్ధతిలో ఆలోచించాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**3.45 ఌ.** ఐకెపి వాళ్లు చాలా ముఖ్యమైన వాళ్లు. 'ఇందిరా క్రాంతి' పథకాన్ని గ్రామాల్లో, మారు మూల ప్రాంతాల్లో వెలుగులోకి తీసుకువెళ్లేది వారే. మనం తీసుకువచ్చిన పథకాన్ని గ్రామస్థాయిలో తీసుకువెళ్లేది వాళ్లే కావున, వారి వేతనాల విషయంలో స్పష్టమైన అస్యూరెన్స్‌ను ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. వికలాంగులకు నెలకు రూ.1500 పింఛను ఇవ్వడమనేది చాలా ఆనందించాల్సిన విషయం. ఇంకా, చాలా మంది వికలాంగులకు ఈ పెన్షన్లు అందకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికోసం నిర్వహిస్తున్న 'సదరం' క్యాంపులను ఇంకా అదనంగా పెంచి వాళ్లకు లబ్ధి చేకుర్చాలని కోరుతున్నాను. బీద, బిక్కి అయిన వికలాంగులు సాధరణ వ్యక్తుల వలె ఎటువంటి పనులకు కూడా వెళ్లలేరు. ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా మూడు, నాలుగు శాతం రిజర్వేషన్లను ఇచ్చి వారిని ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. కండ్లు, చేతులు, కాళ్లు లేని వారికి మనం చేయుతనిస్తే మేలు జరుగుతుందని, ఆ విధంగా చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. సమాజంలో

70-75శాతంగా ఉన్న ఈ దళిత, వెనుకబడిన, గిరిజన, వికలాంగుల మైనారిటీ ప్రజల సంక్షేమం, అభ్యున్నతి, అభివృద్ధి కొరకు, సంక్షేమ పథకాలను అమలు జరపడానికి ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఏమాత్రం కూడా సరిపోవు. ఈ బడ్జెట్‌ను అవసరమైతే రివైజ్ చేసి సంక్షేమ కార్యక్రమాల కోసం నిధులను పెద్దఎత్తున కేటాయించాలని సిపియం పార్టీ తరుపున నేను డిమాండ్ చేస్తున్నాను. మేమిచ్చిన సూచనలను ప్రభుత్వం స్వీకరించి వచ్చే 2016 సంవత్సర బడ్జెట్‌లో సంక్షేమ కార్యక్రమాలను పరిపుష్టి చేయడానికి, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి నిధులు పెచ్చించాలని, కేటాయింపులు కూడా పెంచాలని సిపియం పార్టీ తరుపున నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఈ అవకాశమిచ్చిందుకు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

SRI ELVIS STEPHENSON: Speaker Sir, thank you for giving me this opportunity to speak in the House for the first time. I thank the Hon'ble Minister Sri T. Harish Rao garu. I thank the great Visionary and great Liberator who liberated the State – the Hon'ble Chief Minister Sri K. Chandrasekhara Rao garu for nominating me as MLA in this House to represent the Anglo Indian Community, Christian Community and Catholic Community.

This is the Second Budget Session. Several Speakers have participated in various Debates in this Budget Session. Even in the First Budget Session, numerous Speakers deliberated upon various issues. I am sad to say that none of the Speakers spoke about our Community.

Sir, we run Hospitals, we run Educational Institutions, we run Home for the Aged, Home for Destitute, Home for Disabled, Home for Streat children – boys and girls etc., We serve humanity. We serve the Society irrespective of Caste, Creed or Color. We were left without being recognized in this House as a Christian Community who serves humanity. We especially the Anglo Indian Community have problems. We have Housing problem. It is a great problemfor us because of our eating habits or cultural habits. Every Anglo Indian has some Pets or Musical Instruments, plays music loudly which causes disturbance to neighbors. So, I request the Hon'ble Chief Minister through you to allot us some land. We want some land. We don't want outside - 20 or 30 kms. away for housing. We want somewhere in Tarnaka, Lalaguda, Mettuguda or Boiguda. If 300 to 400 sq. yards land is given, we can build our houses. In fact the Anglo Indian Community is a Minority in the Minority. We are micro Minority. We need protection. We need at least one per cent reservation in Government Jobs.

Sir, this is the First Chief Minister who has given some benifits to the Christian Community. People are benefited by what the Hon'ble Chief Minister had given to us. Earlier, though many governments had given the benifits, they were given to the Institutions but not to the individuals exclusively. I thank the Hon'ble Chief Minister wholeheartedly for giving us 10 GOs however big or small given to us.

I thank you once again for giving me this opportunity.

శ్రీ ఇంద్రకరణ్‌రెడ్డి. ఎ ః అధ్యక్షా, గృహ నిర్మాణ శాఖ డిమాండ్స్ పై సభ్యులు మాట్లాడిన విషయాల పై మొట్టమొదటి సారిగా మాట్లాడే అవకాశమిచ్చిన మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. పేదలను ఎండ, వాన, చలి నుండి రక్షించడానికి ప్రభుత్వాలు గృహాలను కేటాయిస్తుంది. గృహ నిర్మాణ పథకం ప్రారంభమయిన నాటి నుండి నేటి వరకు 42లక్షల గృహాలను నిర్మాణం చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర కులాల్లోని పేద వారికి ఇవ్వడం జరిగిందనే విషయం గత లెక్కల ద్వారా మనకు తెలుస్తుంది. గడిచిన 5సంవత్సరాల కాలంలో రచ్చబండ, వివిధ పథకాల ద్వారా 4,69,000 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. గౌరవ సభ్యులందరు వీటిలో అవకతవకలు జరిగాయని, ఇండ్లను నిర్మించుకున్న లబ్ధిదారులకి బిల్లులు రాలేదని, లబ్దిదారులు ఇండ్లను నిర్మించకుండానే బిల్లులను తీసుకున్నారనే ఆరోపణలు రావడం వల్ల ఈ ప్రభుత్వం ఆ అక్రమాలపై విచారణ నివేదిక కోసం సిఐడిని ఆదేశించడం జరిగింది. గృహనిర్మాణంలో భారీగా అవకతవకలు, అక్రమాలు జరిగాయనే విషయాన్ని మనం వార్తపత్రికల్లో కూడా చూస్తున్నాము. ఈ అంశంపై ఇప్పటివరకు సిఐడి నివేదిక రాలేదు.

(అంతరాయం)

మా నియోజకవర్గంలో జరిగిన గృహ నిర్మాణం విషయంలో ఎటువంటి అవకవతలు జరగలేదు. గత 5 సంవత్సరాల కాలంలో జరిగిన ఇండ్ల నిర్మాణ విషయంలో అవినీతి జరిగిందనే విషయాన్ని సభాముఖంగా అందరికి తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు మ్యానిఫెస్టోలో ప్రకటించిన రెండు పడకల గదులు గృహ నిర్మాణ కార్యక్రమము ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో మొదలైన విషయాన్ని గమనించాలని సభ్యులను కోరుతున్నాను. జి.హెచ్.ఎమ్.సి ఆధ్వర్యంలో ఐడిహెచ్ కాలనీలో ఈ 396 ఇండ్ల నిర్మాణం మొదలైన

విషయాన్ని తెలియజేస్తున్నాను. వరంగల్, మహబూబ్‌నగర్, గజ్వేల్‌లో, నిజామాబాద్‌లో 7,072 రెండు పడకగదుల నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరిగింది. కలెక్టర్ల ద్వారా లేఅవుట్ కూడా రావడం జరిగింది. స్థల లభ్యత, ప్రజల కోరిక మేరకు జీ +1, జీ+2 విధానంలో ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుంది. పట్టణాల్లో ఎక్కువ శాతం జీ +1 విధానంలో నిర్మాణాలను తీసుకోవడం జరుగుతుంది. JNNURM, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 92 కాలనీల్లో 46,487 ఇండ్లకు హైదరాబాద్‌లో మంజూరు ఇవ్వడం జరిగింది. దాంట్లో 36,923 గృహాలు పూర్తయ్యాయి, 9,514 గృహాలు వివిధ దశలో ఉన్నందున. వీటిని పూర్తి చేయడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో, మున్సిపాల్టీల్లో కూడా గృహనిర్మాణ పథకంలో భాగంగా చేపట్టిన 2009 ఇండ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం "సర్దార్ వల్లభాయ్ పటేల్" గారి పేరుతో కొత్తగా ఇండ్లను నిర్మించే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు మనకు ఎటువంటి ఆదేశాలు రాలేదు. కేంద్రం నుంచి ఆదేశాలు వచ్చిన తరువాత ఈ పథకాన్ని మన ప్రభుత్వం నిర్మించే "రెండు పడక గదుల ఇంటి" నిర్మాణానికి టైఅప్ చేయాలా వద్దా అనే విషయాన్ని ప్రణాళిక సంఘం ఇచ్చిన గైడ్ లైన్స్ ఆధారంగా చేపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. JNNURM పథకంలో భాగంగా హైదరాబాదులో 92కాలనీల్లో నిర్మాణం చేయడం జరిగింది. ఇండ్లకు త్రాగునీటి వసతి లేదని గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు తెలియజేశారు. 92 కాలనీల్లోని 48 కాలనీల్లో గల 33,163 గృహాలకు మెట్రో వాటర్ బోర్డు ద్వారా మంచినీరు ఇవ్వడం జరుగుతోందని తెలియజేయడం జరిగింది, బోర్‌వెల్స్, లోకల్‌సోర్సెస్ ద్వారా 42 కాలనీల్లోని 10,681 గృహాలకు మంచినీటి వసతిని కల్పించడం జరుగుతుందని మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు తెలియజేసిన విధంగా గతంలో మాదిరిగా గృహ నిర్మాణాల్లో అవినీతి జరుగకుండా మంచి సంకల్పంతో ఒక కొత్త పద్ధతిలో ఇండ్లను నిర్మాణం చేసుకునే దిశలో ప్రభుత్వం పని చేస్తుందని, పేదల్లోని అతిపేదలందరికి కూడా ఇళ్లను నిర్మించి ఇచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తప్పకుండా తీసుకుంటుందని సభ్యులకు మనవి చేస్తున్నాను. సభ్యులు తమ కట్ మోషన్స్ ఉపసహరించుకొని ప్రభుత్వం కేటాయించిన పద్దులను ఆమోదించాలని సభను కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రభాకర్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2013-14 సంవత్సరానికి సంబంధించి బీసీ కార్పొరేషన్‌కి మరియు 10 ఫెడరేషన్‌లకు సంబంధించిన బడ్జెట్ ఎన్నికల కోడ్ మరియు రాష్ట్రవిభజన ప్రక్రియ మొదలైన సందర్భంగా సొమ్ము ఖర్చు కాలేదనే విషయం మనందరికి కూడా తెలుసు. బీసీ కార్పొరేషన్‌కు తేది.16.12.2014న అదేవిధంగా 2013-14 సంవత్సరానికి సంబంధించి ఫెడరేషన్స్‌కు తేది.12.3.15 న ఉత్తర్వులు జారీ చేశాం.

4.00 సా. అధ్యక్షా, 2013-14 సంవత్సరంలో 15085 లబ్ధిదారులకు సహాయం చెయ్యడానికి బీసి కార్పొరేషన్‌కు 40 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగింది. అదే విధంగా 1890 లబ్ధిదారులకు సహాయం అందించడానికి పది ఫెడరేషన్స్‌కు 4.63 కోట్ల రూపాయలను రిలీజ్ చేశాము. 2014-15 సంవత్సరానికి సంబంధించి పది ఫెడరేషన్స్‌కు రూ.155.93 కోట్లను, 62373 లబ్ధిదారులకు ఇవ్వడానికి మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా కార్పొరేషన్ ద్వారా రూ.115.35 కోట్లు, 41998 లబ్ధిదారులకు ఇవ్వడానికి మంజూరు చేయడం జరిగింది. లబ్ధిదారుల ఎంపిక కోసం, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కి 26-03-2015 వరకూ గడువును విధించడం జరిగింది. 2015-16 సంవత్సరానికి గాను, 156.3 కోట్లు, కార్పొరేషన్‌కు, అదే విధంగా ఫెడరేషన్‌కు 129.6 కోట్లు రెండూ కలిపి రూ. 285.95 కోట్లను బడ్జెట్‌ను రిలీజ్ చేయడం జరిగింది. 375 దోబీ ఘాట్ల నిర్మాణానికి రూ. 21 కోట్లు కేటాయించడం జరిగింది. వీటి నిర్మాణానికి సంబంధించిన స్థలసేకరణకు, లబ్ధిదారుల ఎంపిక కోసం జిల్లా కలెక్టర్లకు మరియు ఈడిలకు ఆదేశాలివ్వడం జరిగింది. 2015-16 సంవత్సరానికి గానూ 410 దోబిఘాట్ల నిర్మాణానికై రూ. 23 కోట్లు ప్రతిపాదించడమైనది. హాస్టల్స్‌లోని మెస్ ఛార్జీలను పెంచాలని ప్రభాకర్ గారు అడిగారు. ప్రస్తుతం మూడవ తరగతి నుండి ఏడవ తరగతి చదివే పిల్లలకు నెలకు రూ.750 చొప్పున, ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి చదివే పిల్లలకు నెలకు రూ.850 చొప్పున ఇస్తున్నాము. ఈ సంవత్సరం సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తున్నాము. అదే విధంగా మెస్ ఛార్జీల పెంపు అంశం పరిశీలించి తగు చర్య తీసుకుంటాము. ప్రస్తుతం బాలురకు సంబంధించి నెలకు రూ. 55 కాస్మొటిక్ ఛార్జీలకు మరియు రూ.12 కటింగ్ ఛార్జీలకు ఇస్తున్నాము. ఆడపిల్లలకు రూ. 75 కాస్మొటిక్ ఛార్జీలను ఇస్తున్నాము. వీటిని రెట్టింపు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2015-16 సంవత్సరంలో అమలు చేస్తాము. 2014-15 సంవత్సరానికి సంబంధించి అన్ని పథకాలకు కలిపి రూ. 2022 కోట్లు కేటాయించారు, 2015-16 సంవత్సరానికి సంబంధించి రూ. 2172 కోట్లు కేటాయించారు. సభ్యులు చేసిన సూచనలపై సమీక్షచేసి మార్పులు చేసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. వెంకటేశ్వర్లు గారు అడిగిన విధంగా బీసి కార్పొరేషన్ ద్వారా అన్ని కులాలకు ఆర్థిక సహాయం అందజేయడం

జరుగుతుంది. రోడ్ల ఏర్పాటుకై ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నుండి అనుమతులు రావడం లేదని అన్నారు. రోడ్ల ఏర్పాటుకై పంచాయత్‌రాజ్‌మరియు ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌శాఖల ద్వారా ఫారెస్ట్ క్లియరెన్సులు ప్రతిపాదనలు అటవీ శాఖకు సమర్పిస్తే వెంటనే అనుమతులు ఇప్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అటవీ భూముల ఆక్రమణ చేసిన వారిపై చర్యలు తీసుకోబడ్డాయి. హాస్టల్స్‌లో అనేక ఖాళీలున్నాయి. గతంలో అనేక సంవత్సరాల నుండి వాటిని ఫిలప్ చేయలేదు. కమలనాథన్ కమిటీ రిపోర్ట్ వచ్చిన తరువాత తెలంగాణ డిఎస్‌సి ద్వారా నియామకాలు జరుగుతాయని ముఖ్యమంత్రి గారు చాలా సార్లు చెప్పారు. హాస్టళ్లలో ఖాళీగా ఉన్న హార్డెన్, కామాటి, వాచ్‌మెన్ మరియు కుక్ పోస్టులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా, డిఎస్‌సి ద్వారా ఫిలప్ చేసుకుంటామని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలోని హాస్టళ్ల మరమ్మతులకు రూ. 5.4 కోట్లు, నూతన భవన నిర్మాణాలకు రూ. 84 కోట్లు కేటాయించడం జరిగింది. బీసి సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు సన్నబియ్యం పంపిణీకి కొత్త పథకం ప్రవేశపెట్టడం జరిగింది. బీసి విద్యార్థులకు ఉపకార వేతనాలు మరియు బీసి, ఈబీసి విద్యార్థులకు ట్యూషన్ ఫీజు, రీయింబర్స్‌మెంట్ మంజూరు చేయడం జరుగుతుంది. ఆన్‌లైన్ ద్వారా ఈ స్కాలర్‌షిప్స్ మంజూరు చేయడం జరుగుతుంది. 2010 సంవత్సరం నుండి 2-06-2014 వరకూ ఉన్న ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిల నిమిత్తం బీసి, ఈబీసిలకు, రూ. 986 కోట్లను ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత విడుదల చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వసతిగృహాల నిర్వహణకు సంబంధించి మొత్తం ఆన్‌లైన్ చేయబడింది. హాజరు పట్టికల పర్యవేక్షణ, బిల్స్ క్లెయిమ్ చేసుకోవడం వంటివి అన్నీ వెబ్‌సైట్‌ల ద్వారా నిర్వహించడం జరుగుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో 490 హాస్టల్స్ ఉంటే, 125 హాస్టల్స్‌కు పక్కా భవనాలు లేవు. ఇప్పటికీ నేల పైనే విద్యార్థులు పడుకుంటున్నారు. పేద విద్యార్థులు పాము కాటుకు గురి కాకుండా, బెడ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. విద్యార్థులకు సంబంధించి బట్టల విషయంలో అనేక అవకతవకలు జరిగాయి. రాబోయే అకడమిక్ ఇయర్ కంటే ముందే పిల్లలకు నాలుగు జతల బట్టలు ఇవ్వాలని, ఒక స్పోర్ట్స్ డ్రెస్ కూడా ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా సీసి కెమెరాలను ఏర్పాటు చేయడం, హాజరు నమోదుకు బయోమెట్రిక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రంలో 19 బీసి గురుకుల పాఠశాలలు, 1 జూనియర్ కాలేజి ఉంది. తెలంగాణ ఏర్పడిన తరువాత మూడు గురుకుల పాఠశాలలు, రెండు జూనియర్ కళాశాలలు, 1 డిగ్రీ కాలేజీని మంజూరు చేయడం జరిగింది. ప్రస్తుతం ఉన్న 17 పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. పోస్ట్ మెట్రిక్, తదనంతరం స్కాలర్‌షిప్స్‌కి 201415 లో రూ.342 కోట్లు, 201516 సంవత్సరానికి 354.08 కోట్లు కేటాయించడం జరిగింది. బీసి విద్యార్థులకు ట్యూషన్ ఫీజులకు సంబంధించి 201415 లో రూ.753 కోట్లు, 201516 సంవత్సరానికి రూ.753 కోట్లు కేటాయించడం జరిగింది. ఈబీసి విద్యార్థులకు సంబంధించి ట్యూషన్ ఫీజ విషయానికి వస్తే, 201415 లో రూ.252 కోట్లు, 201516 సంవత్సరానికి రూ.252 కోట్లు కేటాయించడం జరిగింది. అదే విధంగా రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించి 201415 లో రూ.35.30 కోట్లు, 201516 సంవత్సరానికి రూ. 44.85 కోట్లు కేటాయించడం జరిగింది. స్టడీ సర్కిల్స్‌కు, ప్రభుత్వ వసతి గృహాలకు, భవనాల నిర్మాణానికి, రాజీవ్ అభ్యుదయ యోజన, వెనుకబడిన తరగతుల ఆర్థిక సహాయ సంస్థలకు బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌ను కేటాయించరు. ఆర్థిక, సామాజిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ కేటాయించడం జరుగుతుంది. గత ప్రభుత్వాలు వాటికి చాలా తక్కువ బడ్జెట్‌ను కేటాయించారని గుర్తుచేస్తున్నాను. 197475 నుండి 201213 వరకూ కేవలం రూ.253 కోట్లు కేటాయించారు, ఉద్యమం చేస్తున్నారని లాస్ట్ బడ్జెట్‌లో మాత్రం రూ.2000 కోట్లు కేటాయించారు. ఈ విషయాలను పెద్దలు ఆర్థం చేసుకోవాలి. ఈ ప్రభుత్వం బీసిలను, మిగతా కులాలను ఆదుకుంటుందని, కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, సంక్షేమానికి సంబంధించిన పద్దులపై మధు గారు, సంపత్‌కుమార్ గారు, పాయం వెంకటేశ్వర్లు గారు, రసమయి బాలకిషన్ గారు, రాజయ్య గారు, రవీంద్రకుమార్ గారు, బలాల గారు వారి అమూల్యమైన సూచనలను ప్రభుత్వానికి అందించారు. కొత్త రాష్ట్రంలో సంక్షేమ రాజ్యాన్ని సృష్టించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు సంక్షేమానికి పెద్ద పీట వేశారని బడ్జెట్ ద్వారా తెలుస్తుంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన ప్రభుత్వం ఇది. ప్రజల కోర్కెలను తీర్చడం కోసం, ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉండాలని, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దఎత్తున నిధులు కేటాయించడం జరిగింది. మహిళా, శిశు సంక్షేమానికి సంబంధించి గతంలో కేంద్రం నుండి ఎక్కువ సహాయం వచ్చేది. ఈ సంవత్సరం కొత్త పాలసీ ప్రకారం, గతంలో వచ్చిన బడ్జెట్‌లో సగభాగమే

మహిళ, శిశు సంక్షేమ శాఖకు వచ్చే అవకాశం ఉంది. అయినా సరే రాష్ట్రప్రభుత్వం ఏమాత్రం వెనుకడుగు వేయకుండా, కేంద్రం ఇచ్చినా ఇవ్వకపోయినా, మహిళా, శిశు సంక్షేమాన్ని, వారి అభివృద్ధిని కోరుకున్న వారిగా, ఆ బడ్జెట్‌ను ఏమాత్రం తగ్గించకుండా కొనసాగిస్తున్నామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు జనవరి 1 నుండి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి గర్భిణీ స్త్రీకి, బాలింతలకు ఫుల్ మీల్ భోజనాన్ని ఏర్పాటు చేయాలని ఆ నిర్ణయం తీసుకున్నారు. వాళ్లకు పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని, పుట్టినటువంటి బిడ్డలు సంతోషంగా ఉండాలని, ఎన్ని కోట్లు ఖర్చైనా వారికి భోజనాన్ని వండి పెట్టాలని ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రారంభించాము. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాము. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా, వారికి సేవలను అందించాలని, ఆ పిల్లలకు విద్యాబుద్ధులతోపాటు, పౌష్టికాహారం అందించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఖర్చు పెరిగినప్పటికీ, గొప్ప సేవ చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లకు, సహాయకులకు జీతాలను పెంచడం జరిగింది.

**4.15 సా.**

ఏ రాష్ట్రంలో లేనటువంటి జీతాలు తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్నాం. గౌరవసభ్యులు మీమీ నియోజకవర్గాలలో అంగన్‌వాడీ సెంటర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకొని మీమీ గ్రామాల్లో గర్భిణీస్త్రీలు, బాలింతలు, పిల్లలకు ఇచ్చేటటువంటి ఆహారజు పూర్తిగా సద్వినియోగం చేసుకొనే రీతిలో దృష్టిపెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో వారి జీతభత్యాలకు రూ.264కోట్లు కేటాయిస్తే ప్రస్తుతం వారి జీతాలు పెరిగినందున ఆ మొత్తం రూ.450కోట్లకు పెంచాం. ముఖ్యమంత్రిగారిది ఒకటే లక్ష్యం. పేదలకు సహాయంచేసే అంగన్‌వాడీ వర్కర్లకు, ఆయాలకు సంతృప్తికంగా జీతం ఇవ్వాలనే ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రిగారు వారి డిమాండుకు మించి ఇవ్వడం ఈ రాష్ట్రంలో మంచి అవకాశాన్ని ఇచ్చినట్లయింది. కాబట్టి వందల కోట్లు రూపాయలు ఖర్చుపెట్టే ఈ అంగన్‌వాడీ సెంటర్లను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, వీటి ద్వారా సంపూర్ణ సేవలు అందాలని ముఖ్యమంత్రిగారి కోరిక అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా 6,367,448 మంది ప్రీ-స్కూలు పిల్లలు ఈ కేంద్రాల ద్వారా లబ్ధి పొందుతున్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ కింద అన్ని సంస్థలు పనిచేస్తున్నాయి. స్టేట్‌హోమ్స్, సర్వీస్ హోమ్స్, మహిళా హాస్టళ్లు, రిస్క్ హోమ్స్, ఫీల్డ్ హోమ్, పిల్లల హోమ్స్, శిశుగృహాలు ఈ రాష్ట్రంలో పనిచేస్తున్నాయి. అవి సక్రమంగా పనిచేసే అవకాశాన్ని ఈ బడ్జెట్‌ద్వారా తీసుకుంటామని విజ్ఞప్తి చేస్తున్నాను. మెస్‌ఛార్జీలు పెంచడంతోబాటు ఆహారంకోసం కూడా నిధులు పెంచడం జరుగుతుంది. భోజనంతోబాటు గుడ్లు, పాలు ఇచ్చే విధంగా చేస్తున్నాం. రాష్ట్రంలో 31వేలకు పైగా అంగన్‌వాడీ సెంటర్లున్నాయి. అధికారులతోబాటు మీరు కూడా మీమీ నియోజకవర్గాలలోని గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులందరితోబాటు మండలస్థాయిలోని ఉద్యోగులు కూడా ఆ కేంద్రాలను తనిఖీ చేసేలా, ప్రభుత్వం అందిస్తున్న సేవలు, ఆహారం అర్హులకు అందేలా గౌరవ సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు అందించిన ఈ అవకాశాన్ని, ఈ పద్దును అందరూ అభినందించారు, అభిలషించారు. కాబట్టి ఈ శాఖ తరఫున అమలుజరిగే కార్యక్రమాల సక్రమ అమలుకు మీమీ నియోజకవర్గాలలో మీరు బాధ్యత వహించమని కోరుతూ, ఈ పద్దును ఆమోదించమని గౌరవసభ్యులను మీద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: Now reply on Tribal Welfare by Sri A.Chandulal garu.

శ్రీ ఏ.చందూలాల్: అధ్యక్షా, గిరిజన సంక్షేమ పద్దులపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. గిరిజన సంక్షేమంలో 2014-15లో రూ.455.96 లక్షలకు బడ్జెట్ విడుదల ఉత్తర్వులు జారీచేయడం, ఖర్చు చేయడం కూడా జరిగింది. దానిలో భాగంగానే బి.ఆర్.ఓ కింద 1494.74 కోట్లను యాక్చువల్ రిలీజ్ రూ.686.15కోట్లను ఖర్చు చేయడం జరిగింది. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పెద్దఎత్తున కేటాయింపులు చేసినందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఆశ్రమ పాఠశాలలు 283 కాగా విద్యార్థులు 85.834 లక్షల మంది ఉన్నారు. ప్రైమరీ పాఠశాలలు 15,013 విద్యార్థులు విద్యార్థులు 32,653. అదే విధంగా బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు 56 ఉన్నాయి. అందులో విద్యార్థులు 4,02,701. హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో 285 మంది చదువుతున్నారు. హాస్టళ్లు 2012 కాగా 40,763 మంది విద్యార్థులున్నారు. పోస్ట్-మెట్రిక్ హాస్టళ్లు పది కాగా విద్యార్థులు 20,100 మంది విద్యార్థులున్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు 35కాగా విద్యార్థులు 1526. రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు 28 కాగా విద్యార్థులు 7,840. కస్తూర్బా గాంధీ బాలవికాస్ విద్యాలయాలు 59 కాగా, విద్యార్థులు 1165. మినీ గురుకులాలు 29 కాగా విద్యార్థులు 4478. మొత్తంగా 2,02,369 మంది విద్యార్థులున్నారు. బంజారా భవన్ కావాలన్నా, మరో భవన్ కావాలన్నా కూడా కనీసం 500 గజాలు ఇవ్వని ప్రభుత్వాలు గతంలో ఉన్నాయి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత బంజారా భవన్ నిర్మాణానికి ఎకరం స్థలం కేటాయించి

శంకుస్థాపన కూడా చేశారు. కానీ ఆ భూమి వివాదంలో ఉన్నందున కోర్టులో కేసు పరిష్కారమైన తరవాత భవన నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుంది. చాలా మంది గౌరవసభ్యులు మాట్లాడారు. గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు, సంపత్‌కుమార్‌గారు, రవీంద్రకుమార్‌గారు, వెంకటేశ్వర్లు గారు, బాలకిషన్ గారు, బాలరాజు గారు, రాజయ్యగారు పలు సూచనలు చేశారు. హాస్టళ్లను వచ్చే విద్యాసంవత్సరానికి రెనోవేట్ చేసి, టాయిలెట్లు, వాటర్‌ప్లాంట్ ఏర్పాటుచేసి సిద్ధంగా చేస్తాం. హాస్టళ్లలో పిల్లలు కింద పడుకుంటున్నందున వారందరికీ బెడ్స్ ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకొంటాం. కల్యాణలక్ష్మి పథకం 2,328 మంది రిజిస్టర్ చేసుకున్నారు. పెండింగ్ 138 ఉన్నాయి. 1260 మందికి మంజూరు చేశాం. అన్ని హాస్టళ్లకు పక్కా భవనాలు వచ్చే విద్యా సంవత్సరానికి పూర్తిగా నిర్మిస్తామని తెలియజేస్తూ ఈ పద్దులను ఆమోదించవలసిందిగా గౌరవసభ్యులను మీ ద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: Minorities Welfare and Social Welfare. Harish Rao garu.

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, ఇప్పటికే సమయం సా.4.30 కావస్తోంది కాబట్టి ఎక్కువ సమయం తీసుకోకుండా గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. గౌరవసభ్యులు చాలామంది ఉపకారవేతనాల గురించి ఎక్కువగా అడిగారు. గత బకాయిలు దాదాపు రూ.2వేల కోట్ల వరకు విడుదల చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడా ఉపకారవేతనాలకు దరఖాస్తులు కోరుతున్నాం. పోస్ట్-మెట్రిక్ ఉపకారవేతనాలు ఉంటాయా, ఉండవా అని కొంతమంది సభ్యులు అడిగారు. దానిలో ఎటువంటి ఇబ్బంది లేదు, కొనసాగుతుంది. 2014-15లో ఉపకారవేతనాలలో ఏ విధానం ఉందో 2015-16లో కూడా అదే విధానాన్ని కొనసాగిస్తున్నాం. స్థానికత విషయంలో రాష్ట్రపతి ఉత్తర్వులకు లోబడి 1వ తరగతి నుంచి పదో తరగతి వరకు నాలుగు సంవత్సరాలు కంటిన్యువస్‌గా చదువుకున్నట్లయితే వారిని స్థానికులుగా గుర్తించడం జరుగుతుంది. మెస్ బిల్లులు సరిపోవడంలేదని కొందరు చెప్పారు. మెస్ బిల్లును రూ.750 నుంచి రూ.850 ఇస్తున్నాం. ప్రభుత్వ హాస్టళ్లలో కూడా సన్న పాతబియ్యంతో భోజనం పెడుతున్నాం. మధ్యాహ్న భోజనం పాఠశాలల్లోనే తింటున్నారు కనుక ఉదయం టిఫిన్, నాలుగు గంటలకు స్నాక్స్, రాత్రి భోజనం అందిస్తున్న రూ.750లు సరిపోతున్నట్లుగా సమాచారముంది. ఇంతకు ముందు మధ్యాహ్నానికి హాస్టల్‌నుంచి టిఫిన్ తీసుకొనిపోయేవారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మంచి భోజనం పెడుతున్నందున హాస్టల్‌లో ఒకపూట భోజనం తగ్గడంవలన ఆ మొత్తం సరిపోతున్నది. మిత్రులు సంపత్‌కుమార్‌గారు చెబుతున్నట్లు హెయిర్ కటింగ్ రూ.12లకు ఎవరూ చేయడంలేదు. నేను కూడా ప్రతి సంవత్సరం నాలుగైదుసార్లు హాస్టళ్లలో రాత్రిపూట పడుకుంటాను. మంత్రి అయిన తరవాత కూడా హాస్టళ్లలో పడుకున్నాను. హెయిర్ కటింగ్ రూ.25లకంటె తక్కువగా ఎక్కడా చేయడంలేదు. సభ్యులు చెప్పిన విషయం కూడా వాస్తవం. కాస్మోటిక్ ఛార్జీల కింద బాలురకు రూ.50, బాలికలకు రూ.75 ఇస్తున్నాం. ఆ మొత్తం ఏమాత్రం సరిపోవడంలేదని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చింది. ఇటీవల కేబినెట్ సమావేశంలో కూడా చర్చించడం జరిగింది. ఏప్రిల్ 1వ నుంచి ఛార్జీలు పెంచాలనే ప్రతిపాదనతో ఫైల్ ముఖ్యమంత్రిగారి వద్ద ఉంది. కాస్మోటిక్ ఛార్జీలతోబాటు, హెయిర్ కటింగ్ ఛార్జీలు కూడా పెంచడం జరుగుతుంది.

వైసీపీ సభ్యులు పింఛన్ల గురించి అడిగారు కానీ వారు సభలో లేరు. కొత్త కార్యక్రమం ప్రవేశపెట్టినపుడు సహజంగానే ప్రజలలోకి వెళ్లడానికి కొంత సమయం పడుతుంది. అందుకోసం ప్రభుత్వం రూ.150కోట్లు బడ్జెట్ పెట్టింది. 4,714 దరఖాస్తులు ఎస్సీలనుంచి వస్తే 3,751మందికి ఈ పథకం కింద రూ.51వేలు ఒక్కొక్కరికి మంజూరుచేయడం జరిగింది. 2404 దరఖాస్తులు ఎస్టీల నుంచి వస్తే 1,547 మందికి ఇప్పటివరకు మంజూరుచేసి నిధులు కూడా విడుదల చేయడం జరిగింది. ముస్లిం మైనారిటీలకు షాదీ ముబారక్ పథకం కింద 5,647 దరఖాస్తులు వచ్చే 4,090 మందికి రూ.51వేలు ఒక్కొక్కరికి మంజూరు చేయడం జరిగింది. ఈ పథకాలలో నిబంధనలు సరళతరం చేయడంతోబాటు మారుమూల తాండాలకు, గోండు గూడేలకు కూడా ఈ సందేశం తీసుకెళ్లి ప్రతి పేదవారికి అందించాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. ప్రభుత్వం సంక్షేమ ప్రచార రథాలు ఏర్పాటుచేసి ప్రజలలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. టీవీల ద్వారా, పత్రికల ద్వారా, రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో కళాబృందాల ద్వారా సాంస్కృతిక ప్రదర్శనలు ప్రతి పల్లెలో ఏర్పాటుచేసి ప్రచారం కల్పిస్తున్నాం. ప్రతిపక్ష సభ్యులు కూడా గ్రామగ్రామాన తెలియజేయాలి. ఎన్ని దరఖాస్తులు వచ్చినా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం మంజూరుచేయడానికి సిద్ధంగా ఉంది. ఎటువంటి నిబంధనలు లేవు కాబట్టి మీరు దరఖాస్తు చేపించండి. మీ

నియోజకవర్గాలలో ఇన్ని పెళ్లిళ్లు జరుగుతున్నాయి, మంజూరు చేయాలని మీరు దరఖాస్తు పెట్టించండి. అర్హులైన ప్రతి ఒక్కరికీ మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో వార్డెన్లు ఉన్నారు కాబట్టి వారి ద్వారా నిజంగా పెళ్లి జరిగిందా, లేదా అని సింపుల్ వెరిఫికేషన్ చేసి వారికివ్వడం జరుగుతున్నది. ఈ సంవత్సరం కూడా రూ.157కోట్లు ఈ పథకం కింద కేటాయించుకున్నాం కాబట్టి ఎంతమంది దరఖాస్తు చేసుకున్నా అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేస్తాం. సరిపోకపోతే మరో రూ.100కోట్లు అయినా పెంచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది, వెనుకడుగు వేయదు.

హాస్టల్ భవనాల నిర్మాణానికి ఈ సంవత్సరంలో రూ.157కోట్లు పెట్టుకున్నాం. ఎస్సీలకు ఉచిత కరెంటు అందిస్తున్నందున దానిని కొనసాగిస్తున్నారా, లేదా అని అడిగారు. అందుకోసం రూ.65కోట్లు బడ్జెట్‌లో పెట్టుకున్నాం. 2,71,000 మంది ఈ పథకం కింద అర్హత కలిగిఉన్నారు. 50 యూనిట్లలోపు విద్యుత్ వాడుకుంటున్న ఎస్సీ కుటుంబాలకు ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుంది. రూ.15 కోట్లతో అంబేద్కర్ భవనాలు హైదరాబాద్‌తోబాటు మూడు జిల్లా కేంద్రాలలో ఈ సంవత్సరం కట్టడానికి నిర్ణయించడం జరిగింది. లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ భవన్ కూడా ఆధునీకరించి అద్భుతమైన పెద్ద భవనం నిర్మించడానికి రూ.10కోట్లు కేటాయించుకున్నాం. 137 అంబేద్కర్ భవనాలు ఒక్కొక్కటి రూ.7.50 లక్షల చొప్పున నిర్మించడానికి రూ.10.26కోట్లు బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. భూమి కొనుగోలు విషయంలో నిన్న కూడా చాలా సేపు చర్చించాం కాబట్టి మరలా ఆ విషయం లోతుల్లోకి వెళ్లను కానీ 66.17 లక్షలు ఖర్చుపెట్టి 1872ఎకరాలు, 701 మంది లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. గౌరవ శాసనసభ్యులు మీమీ నియోజకవర్గాలలో మార్గదర్శకాలకు లోబడి భూమి అమ్మేవారితోబాటు అర్హులైనవారి జాబితా సిద్ధం చేసినచో ఈ సంవత్సరం మరింత బాగా అమలుచేయడానికి ప్రభుత్వం కృషిచేస్తుంది. మైనారిటీ వెల్ఫేర్ తరపున గౌరవ సభ్యులు బలాలా గారు చాలా ఇష్యూల గురించి రెయిజ్ చేశారు. Hon’ble Chief Minister has already replied with regard to most of the issues yesterday.

سی ایم صاحب بیشتر مسائل کے بارے میں کل جواب دے چکے ہیں، مجھے مزید بولنے کی ضرورت محسوس نہیں ہو رہی ہے، پھر بھی میں کچھ نہ کچھ بولنے کی کوشش کروں گا۔

**4.30 సా.**

بلعلہ صاحب! آپ پوچھ رہے تھے کہ سی ایم صاحب نے جو assurance دیا ہے، اس کے آرڈرس کب نکلیں گے؟ وہ process میں ہے، ہم جلد سے جلد نکالیں گے۔ اور Minority Residential Schools میں جو Lecturers نہیں ہیں، وارڈنس نہیں ہیں اور اسٹاف نہ ہونے کے بارے میں کہا، اس کے recruitment کے لئے فائیل already process میں ہے، ہم جلد سے جلد آرڈر دے کر پورے طریقہ سے recruitment کروائیں گے اور Residential Schools میں Study Circles کی ضرورت کے بارے میں آپ نے کہا۔ سی ایم صاحب نے کل assure بھی کیا تھا۔ اس بجٹ میں 60 کروڑ، 65 لاکھ روپے Study Circles and Residential Schools کے لئے ہم نے مختص کیا ہے۔ اور Pre Matric Scholarships کے بارے میں کل سی ایم صاحب نے جو بتایا تھا، تھوڑے پیسے مرکزی حکومت سے بھی آ رہے ہیں، باقی جتنے بھی کم ہوں، وہ ہماری ریاستی حکومت سے ملا کر، وہ اندازہ ابھی تک نو، دس لاکھ بچے رہتے بول کر figure ہے، جتنے بھی بچے ہیں، کیونکہ ایس سی اور ایس ٹی کو دے رہے ہیں، ویسے ہی اقلیتی طلبہ کو دینے کی ضرورت ہے۔ اقلیتوں میں بہت کچھ drop outs ہو رہے ہیں۔ ساتوں اور آٹھویں جماعت کے بعد بہت drop outs ہو رہے ہیں۔ اقلیتوں میں تعلیم بڑھانے کے لئے اور drop outs کو کم کرانے کے لئے اس سال سے Pre Matric Scholarships ضرور دیں گے، اس کے آرڈرس بھی ایک دو ہفتے میں ضرور نکل جائیں گے۔ اور آپ نے سیٹون کی بات کہی۔ ہم اس کو examine کریں گے۔ اس کو Minorities Welfare Department میں merge کرنے کے بارے میں request کی، جیسا بھی ہم کو فائدہ ہوگا، link تو ضرور کریں گے۔ جو minority youth ہے، زیادہ سے زیادہ ان کو training دلوانے کے لئے ضرور حکومت examine کرے گی۔ دوسری بات آپ نے Vocational training centre کو NAC سے ملا کر training دینے کی بات کی، ہم ضرور اس کے بارے میں بھی examine کریں گے۔ ابھی جو National Academy of Construction ہے، آندھرا اور تلنگانہ میں bifurcation کا کام چل رہا ہے، جیسے ہی اپنا الگ ہو جائے گا تب ضرور اپنا کنٹرول آ جائے گا۔ اس میں examine کر کے ہم ضرور اس کو implement کریں گے۔ اور بینکوں کے بارے میں آپ نے جو بات کی، کئی لونس منظور ہو رہے ہیں، لیکن بینکس اس کو release نہیں کر رہے ہیں، ground نہیں کر رہے ہیں بول کر آپ نے بتایا، ہم State Level Bankers Committee Meeting میں ان کے نظر میں لا کر جلدی سے جلدی اس کو ground کرنے کے لئے حکومت کی طرف سے پوری کوشش کریں گے۔ ضرور ہم اس کام کے لے زیادہ ٹائم دیں گے اور اس کو 31st March کے بعد بھی بڑھائیں گے، ایسی کوئی بات نہیں ہے، جتنے غریب لوگوں کی مدد کرنے میں حکومت کو interest ہے، کوئی cut off date ہو تو ہی لوگ جلدی کرتے ہیں، یہ آپ کو بھی معلوم ہے۔ آپ ایک مہینہ وقت دیں تو پہلے 25 دن میں کوئی درخواست نہیں دیتے، پھر آخر کے پانچ دن میں ہی پورے کے پورے لائین میں ٹھہر کر درخواست دیتے، یہ تو human psychology ہے، ایسی ہی ایک تاریخ ہو تو کام بنے گا، ورنہ دیر ہو جائے گی۔ اور تحفظات وغیرہ کے بارے میں آپ نے کہا، ان سب چیزوں کو ہم نظر میں رکھیں گے اور ان کو حل کرنے کی پوری کوشش کریں گے۔

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, హౌసింగ్ విషయాన్ని కాంగ్రెస్ తరుపున మేము పదేపదే సభ దృష్టికి తీసుకువస్తున్నాము. ముఖ్యమంత్రి గారు సభలో లేకున్నప్పటికి సభలో ఉన్నటువంటి హౌసింగ్ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గారు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి హరీష్ రావు గారు చొరవ తీసుకొని సరైన సమాధానాన్ని చెబుతారని ఆశిస్తున్నాను. పక్కా గృహం కావాలనేదే ప్రతి ఒక్క బీదవాడి కల. ఆ కలను సాకారం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా 2004-14 వరకు గల 10సంవత్సరాలల్లో సమైక్య రాష్ట్రంలో 24 లక్షలను ఇండ్లను కట్టడం జరిగిందని, వీటితోబాటుగా మరో 12,69,000 ఇండ్లకు కూడా మంజూరు ఇవ్వడం జరిగింది. వీటిలో 8 లక్షల ఇండ్లు అసలు మొదలే కాలేదు. కానీ, 4,69,000ఇండ్లు వివిధ దశల్లో.. బేసే మెంట్, లెంటల్, స్లాబ్, ఫైనల్ స్టేజీల్లో ఉన్నాయి. ప్రభుత్వం వీటి కోసం రూ.1,500కోట్లు కూడా ఖర్చు చేయడం జరిగింది. ప్రభుత్వం నిధులను ఇస్తుందనే ఉద్దేశంతో బీదవాళ్లు ఎక్కడ దొరికేతే అక్కడ వడ్డీకి డబ్బులు తెచ్చుకొని కొంత మంది నిర్మాణాలను పూర్తి చేసుకున్నారు మరియు మరికొంత మంది ఆపకుండా ఇంకా నిర్మాణాలు చేసుకుంటునే ఉన్నారు. అలాంటి బీదవాళ్లకి బిల్లు ఇవ్వకపోవడానికి గల కారణమేమీ. మార్చి 31తో ముగిస్తున్న ఆర్థిక సంవత్సరానికి రూ.1,000కోట్లు కేటాయించుకోవడం జరిగింది. రూ. 3.5 లక్షలతో నిర్మించే "రెండు పడకగదుల" నిర్మాణాలను ఇప్పటివరకు ఒక్కదానిని కూడా నిర్మాణం చేయలేదు. ఏదైతే వివిధ దశల్లో ఆగిపోయిన 4,69,000 ఇండ్లకైనా ఆ బిల్లులు చెల్లించినట్లయితే ఆ ఇండ్ల నిర్మాణాలు పూర్యయ్యేవనే విషయాన్ని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ ఇండ్లను ఎంత కాలంలో పూర్తి చేస్తారనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ హౌసింగ్ డిపార్ట్‌మెంట్ 2004-14 వరకు 24లక్షల ఇండ్లను కట్టేటువంటి అతి పెద్ద ప్రోగ్రామును చేపట్టడం వల్ల ఆ శాఖలో ఉన్నటువంటి తక్కువ సిబ్బంది అలసిపోయిందనే ఉద్దేశంతో వారికి ఈ సంవత్సరం రెస్ట్ ఇచ్చారని మేము అనుకొంటున్నాము. ఇప్పటికి కూడా ఆ రూ.1,000కోట్లతో ఈ ఇండ్లను పూర్తి చేసే అవకాశమున్నది. ఈ వెయ్యి కోట్ల రూపాయలతో పెండింగ్‌లో ఉన్నటువంటి ఆ 4,69,000 ఇండ్లను పూర్తి చేయండి. ఆ తరువాత ఆగస్టు 19న నిర్వహించిన "సమగ్ర కుటుంబ సర్వే"లో మరో 20లక్షల కుటుంబాలకు ఇండ్లు కావాలనే డిమాండ్ వచ్చిందనే విషయాన్ని కూడా మీకు మనవి చేస్తున్నాను. ఈ 20లక్షల ఇండ్లల్లో గతంలో మంజూరై వచ్చినటువంటి 8 లక్షల ఇండ్లు ఉన్నాయి. మీరు 20లక్షల "రెండుపడకగదుల ఇండ్ల"ను ఇవ్వడంలో మాకెటువంటి అభ్యంతరం లేదు. కానీ, వివిధ దశలో నిర్మాణాలు జరిగి ఆగిపోయిన4,69,000 ఇండ్లను ఎప్పటిలోగా పూర్తిచేస్తారనే విషయాన్ని స్పష్టంగా తెలుపాలని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (గృహ నిర్మాణ శాఖ మంత్రి): అధ్యక్షా, 12,69,000 ఇండ్లల్లో 8లక్షల ఇండ్లు నిర్మాణం కాలేదని, 4,69,000 ఇండ్లు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్నాయని గౌరవ చిన్నారెడ్డి గారు చెప్పిన విషయంలో .. గత ప్రభుత్వ సమయంలో గృహ నిర్మాణంలో భారీగా అవకతవకాలు జరిగాయనే విషయాన్ని గౌరవ సభ్యులందరూ సభలో ప్రస్తావించడం జరిగింది. కావున, ఆ విషయంలో సిఐడి విచారణ జరుగుతున్నందున ఆ నివేదిక వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారు ఏ నిర్ణయమయితే తీసుకుంటారో ఆ నిర్ణయాన్ని ప్రోసీడ్ కావలసి ఉంటుంది.

డా. జి. చిన్నారెడ్డి: 10 సంవత్సరాల కాలంలో 24 లక్షల ఇండ్ల నిర్మాణం జరిగాయి. కానీ, ఈ 4,69,000 ఇండ్లల్లోనే అవకతవకాలు జరిగాయని చెప్పడం తప్పు. మీరు సిబిసిఐడి ఎంక్వైరి అంటారు. సిబిసిఐడి ఎంక్వైరికి 9నెలల సమయం సరిపోదా. ఇంకెంత సమయం సిబిసిఐడి ఎంక్వైరి జరుపుతారు. దానిని పూర్తి చేయాలి కదా. దానికీ కూడా ఒక టైమ్ లిమిట్ ఉంటుంది. లేదా మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలుపెట్టినందున వాటికి నిధులు ఇవ్వమని ఒక మాట చెప్పండి. .మేమైనా చందాలు వసూలు చేసైనా ఆ ఇండ్లను పూర్తి చేస్తాం. ఆమాట చెబితే తప్పకుండా పూర్తి చేస్తాం.

(అంతరాయం)

కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలుపెట్టినందున మేము పూర్తి చేయమని ఒక మాట చెప్పండి లేదా కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలు పెట్టినటువంటి వాటిని టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిందనే విషయాన్ని మమ్మల్ని చెప్పమన్నా బహిరంగముగా చెబుతాం మాకెటువంటి భేషజాలు లేవు. కానీ, బీదవాళ్లను మాత్రం ఇబ్బంది పెట్టకూడదు. రూ.1,000కోట్లను కేటాయించుకొని ఒక్క ఇంటిని కూడా కట్టనటువంటి ప్రభుత్వం ఈప్రభుత్వమే...

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: సిఐడి నివేదిక వచ్చిన తరువాత తప్పకుండా గౌరవ సభ్యులందరి సూచనల మేరకు దానిపై నిర్ణయం తీసుకుంటామని ఇంతకు ముందు కూడా చెప్పడం జరిగింది.

(అంతరాయం)

ఎక్కడ ఏ జిల్లాలో, ఏ గ్రామంలో తప్పు జరిగిందనే విషయంపై నివేదిక వచ్చిన తరువాత తప్పకుండా.....,

శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్: అధ్యక్షా,నేను మాట్లాడే విషయం సోషల్‌వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ శాఖకు సంబంధించినది. ముఖ్యమంత్రి

గారు ఈ సంబంధిత శాఖను చూస్తున్నారు. ముఖ్యమంత్రి గారు చాలా బిజీగా ఉంటారు. గత బడ్జెట్‌లో ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ కొరకు కోట్ల రూపాయలు పెట్టారు. జిల్లాల్లో కూడా నిధులు అవేలబుల్‌గా ఉన్నాయి. ప్రాసెస్‌లో టెక్నికాలిటీస్ చూపడం వల్ల ఆలస్యం అవుతున్నది. పెద్ద ఎత్తున చేద్దామనే విధంగానే మీరు ప్రయత్నం చేశారనడంలో ఎటువంటి అనుమానం కూడా లేదు. మొదట్లో మండలానికి 3 గ్రామాలన్నారు. రెవ్యూ చేసి మరల రెండు, మూడు రోజుల తరువాత మండలానికి ఒక్క గ్రామమని చెప్పారు. మరల మూడు, నాలుగు రోజుల తరువాత మొత్తం నియోజకవర్గానికి ఒకటే గ్రామం అని చెప్పడం జరిగింది. ఉదాహరణకు హయ్యస్ట్ ఛెసిస్ ఉన్నటువంటి నా నియోజకవర్గంలోనే మూడెకరాలచొప్పున నలుగురికి మాత్రమే ఇవ్వడం జరిగింది. మీరు డబ్బులిస్తున్నప్పటికి ప్రాసెస్‌లోని టెక్నికాలిటీస్ వల్ల బయటకు వెళితే మళ్లీ ఈ రోజు కూడా నియోజకవర్గాన్ని ఒక విలేజ్‌ను తీసుకోవచ్చనే సమాచారంతో అధికారుల నుంచి ఫోన్ రావడం జరిగింది. భూమిలేని రైతులందరికి కూడా భూమి ఇవ్వాలనుకునే లక్ష్యం ఉన్నప్పుడు ఈ విధంగా పనిచేస్తే లక్ష్యాన్ని సాధించలేము. వంద శాతం కూడా అవుతుందని అడగడం లేదు.. దశల వారిగా చేసినా గుర్తించే సంఖ్యలో లబ్ధిదారులుండాలి. కానీ, నియోజకవర్గానికి ముగ్గురు, నలుగురికిస్తే నిజానికి చూడటానికి గానీ, దాన్ని అనడానికి నాకా పదం అనబుద్ధి కావడం లేదు. అలా ఉండ కూడదు. కనుక ఈ టెక్నికాలిటీస్‌లో అధికారులకు ఇచ్చే సూచనలు ఏవైతే ఉన్నాయో డబ్బులు అయిపోయే వరకు ఇవ్వండి. రీజనబుల్ డబ్బులున్నాయి. ల్యాండ్ ఉన్నది. కావాల్సిన ల్యాండ్‌ను కూడా ల్యాండ్‌లార్డ్స్ బ్రతిమాలాడి తెస్తున్నాం. కానీ, ఇక్కడ చెప్పడానికి మరియు గ్రాస్‌రూట్ లెవల్ లో ఇంప్లిమెంటేషన్‌కు వచ్చే సరికి చాలా తేడాలు వస్తున్నందు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది మరియు దళితులకు కూడా అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నందున నియోజకవర్గానికి ముగ్గురు, మండలానికి ఇద్దరు, నియోజకవర్గానికి రూ.40 కోట్లు , రూ.50కోట్లు యివ్వడం కాకుండా వెయ్యి కోట్లు.....

(మైక్ కట్ చేయడం జరిగింది)

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): ہریش راؤ صاحب نے جو تیقن دیا، ابھی دو تین چیزیں ہیں جو میں حکومت کے سامنے لانا چاہوں گا کہ حکومت کی جانب سے ڈبل بیڈ روم بنانے کی بات کی جارہی ہے۔ لیکن یہاں پر قلعہ گولکنڈہ کے قریب میں محمدی لائین کے اطراف گلیوں میں، فرسٹ لانسر میں، ادھر کے علاقوں میں آج جو غریب لوگ عرصہ دراز سے رہ رہے ہیں، ان کو گھر میں کیل بھی مارنے نہیں دیا جارہا ہے۔ تو میں یہ چاہوں گا کہ چیف منسٹر صاحب کلکٹر کو ہدایت دے کر وہاں پر ملٹری والوں سے وہاں کے رہنے والوں کو جو ہراسانی ہورہی ہے، اس میں مداخلت کریں کہ عرصہ دراز سے جو لوگ رہ رہے ہیں، گھر کی کوئی دیوار ٹوٹ گئی یا دروازہ ٹوٹ گیا تو کچھ repair نہیں کرسک رہے ہیں، وہ اتنی تکلیف میں ہیں۔ اگر کوئی ایک کیل بھی مارتا ہے یا دروازہ کو ٹھیک کرتا ہے تو لاریاں بھر کر ملٹری کی فورس آجاتی ہے، ان کو کام کرنے نہیں دیا جارہا ہے، وہ لوگ بہت تکلیف میں ہیں۔ Housing کی regularization کی اسکیم کے تعلق سے اس سے پہلے سرکاری زمین کو regularize کیا گیا تھا۔ عرصہ دراز سے Ex-Servicemen کا مسئلہ بھی ویسے ہی جوں کا توں لٹکا ہوا ہے۔ جب وائی ایس راج شیکھر ریڈی صاحب تھے، انہوں نے وعدہ کیا تھا کہ یہ کام کردیں گے، تقریباً تکمیل پر تھا، لیکن اب تک وہ رکا ہوا ہے۔ ہم نے چیف منسٹر صاحب سے نمائندگی کرکے یہ پوری فہرست دی ہے۔ یہ Ex-Servicemen جو نظام کے زمانہ کے ہیں، ان کو quarters الاٹ کئے گئے تھے، آج وہ کوارٹرس اے سی گارڈس، اے بیاٹری لائین، محمدی لائینس وغیرہ میں regularize کرنے کے لئے رکے ہوئے ہیں، میں حکومت سے چاہوں گا کہ وہ جلد سے جلد regularize کرکے ان کو راحت دے۔ اور اسپیکر صاحب! گزشتہ رمضان ہو کر چھ سات مہینے ہونے کو آگئے، ایک مسلم لڑکے کو بے دردی سے قتل کردیا گیا تھا، ملٹری والوں نے اس لڑکے کو قتل کردیا تھا، اس کے ex-gratia کا کچھ کردیجئے۔ قتل کرنے والے کیفر کردار کو پہنچ گئے۔ حکومت سے جلد سے جلد اگر اس کے ماں باپ کو ex-gratia مل جائے گا تو اس لڑکے کے خاندان کو کچھ راحت ملے گی اور ان کے خاندان کے ساتھ حکومت کا رویہ بھی سامنے آئے گا۔

డా.జె. గీతః అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ గురించి మంత్రి గారు తన సమాధానంలో చెప్పలేదని నేను నా మిత్ర సభ్యుల ద్వారా తెలుసుకోవడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అనేది ఒక చట్టం. సబ్‌ప్లాన్‌కు రూల్స్ ఫ్రేమ్ చేయలేదనేది ఒక విషయం మరియు కొన్ని అమెండ్‌మెంట్స్ తీసుకురావడమనేది మరో అంశం. మంత్రి గారు చాలా బిజీగా ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ః మంత్రి గారు...

డా.జె. గీతః మాకు ఇప్పటివరకు రూల్స్ ఫ్రేమ్ చేశారా రూల్స్ ఫ్రేమ్ కాకపోయిన అందులో మాకు కొన్ని అమెండ్‌మెంట్స్ కావాలి. 10 years క్లాజ్ అనేది యాక్ట్‌లో ఉన్నది. This is an act.

**4.45 సా.** అధ్యక్షా, అప్పుడు ఈ సబ్‌ప్లాన్‌కి సంబంధించి పది సంవత్సరాలని టైం లిమిట్ పెట్టాము. దానికి టైం లిమిట్ లేకుండా ఒక అమెండ్‌మెంట్ తీసుకురావాలని మిమ్మల్ని కోరుతున్నాను. నాన్ లాప్సబుల్, నాన్ డైవర్టబుల్ అని కూడా యాక్ట్‌లో ఉంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇరిగేషన్, పవర్ వంటి శాఖలకు 7 శాతం ఎస్.సి సబ్‌ప్లాన్ ద్వారా, 3 శాతం ఎస్.టి సబ్‌ప్లాన్ ద్వారా ఇవ్వాలని పెట్టుకున్నారు. సబ్‌ప్లాన్ ఫండ్స్ డైవర్ట్ అవుతాయని ఆ విధంగా చేశారు. నాన్ డివిజబుల్ అని యాక్ట్‌లో పెట్టుకోవడం జరిగింది, అది లేకుండా చేస్తే బాగుంటుంది. దానికి జవాబు చెబితే I will be happy. ముఖ్యమంత్రి గారి దగ్గర ఈ శాఖ ఉంది. వారు చాలా బిజీగా ఉంటారు కాబట్టి ఈ పోర్ట్‌ఫోలియోకి ఒక మంత్రిని నియమించాలని కోరుతున్నాను. యాక్ట్ ప్రకారం, నోడల్ ఏజెన్సీకి

బాధ్యతను అప్పగించాలి. ఆ నోడల్ ఏజెన్సీలో ముఖ్యంగా, ట్రైబల్ వెల్ఫేల్ మినిస్టర్, ఎస్.సి వెల్ఫేర్ మినిస్టర్‌లు సభ్యులుగా ఉంటారు. Nodal Agency will formulate the schemes and then give it to the Departments. అది ఇక్కడ జరగలేదు. ఎస్.సి సబ్‌ప్లాన్‌కి సంబంధించిన నిధులు డైవర్షన్‌ని హరితహారం, ల్యాండ్ సర్వే వంటి వాటికి డైవర్ట్ చేయకూడదని కోరుకుంటున్నాను. Intercaste marriages has got nothing to do with the sub plan. నేను ఎక్కడో విన్నాను. పెళ్లిళ్లకు ఇచ్చే డబ్బును పది నుండి యాభై వేల రూపాయలకు పెంచామని అన్నారు. యాభై వేల రూపాయల నుండి లక్ష రూపాయలకు పెంచుతామని ముఖ్యమంత్రి గారు అన్నారు, దాని గురించి ఎక్కడా మెన్షన్ చేయలేదు. ఆ విషయమై క్లారిటీ కావాలి. అంబేద్కర్, జగ్జీవన్ వికాస్ సెంటర్ల గురించి డీటెయిల్స్ చెప్పలేదు. ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ కూడా సరిగ్గా జరగడం లేదు. ఆ విషయం గురించి ఎవరిని అడిగినా చెబుతారు. ఏడు లక్షల కుటుంబాలలో కేవలం 525 కుటుంబాలకే ఇస్తే, ఎప్పటికి ఈ కార్యక్రమం కంప్లీట్ అవుతుంది? మిషన్ కాకతీయ పథకం మాదిరిగా ఈ సబ్జెక్ట్‌కి కూడా ప్రయారిటీ ఇవ్వండి. మంత్రి గారూ, మీరు మిషన్ కాకతీయ మినిస్టర్. మిమ్మల్ని మిషన్ కాకతీయ మినిస్టర్ అని మేమంతా పిలవాలి. ఆ మిషన్ కాకతీయ లాగ భూపంపిణీ కార్యక్రమాన్ని కూడా తీసుకోండి. మీరు ఎస్.సి, ఎంఎల్ఏలతో, ఎంఎల్సీలతో ఒక కమిటీని ఏర్పాటు చేయండి. ప్రతి ఒక్కరికీ నియోజకవర్గం ఉంటుంది కాబట్టి, ఆ కమిటీ ద్వారా ల్యాండ్ ఐడెంటిఫికేషన్ కార్యక్రమాన్ని చేయండి. కులపరంగా కాకుండా, ఈ కార్యక్రమంలో అందరినీ ఇన్‌వాల్వ్ చేసి, ల్యాండ్‌ను మీరు ఐడెంటిఫై చేయాలి. యుద్ధప్రాతిపదికన చెయ్యాలి, ఒక మిషన్ లాగ మీరు ఈ కార్యక్రమాన్ని తీసుకోగలిగితేనే సక్సెస్ అవుతారు. నిధులను మాత్రం తప్పకుండా పెంచాలి. ఈ వెయ్యి కోట్ల రూపాయలు సరిపోవని మీకు గుర్తుచేస్తున్నాను. మేము బంగారు తల్లి పథకాన్ని తీసుకొచ్చాము. దీని గురించి ఎక్కడా మెన్షన్ చేయలేదు. చాలా మంచి స్కీమ్ అది. ఆడపిల్లలు కుటుంబానికి భారం కాకూడదని మేము మంచి స్కీమ్‌ని తీసుకొచ్చాము. ఆడపిల్ల గర్భంలో ఉండగానే అబార్షన్ చేయించుకుంటున్నారని చెప్పి, పుట్టిన ఆడపిల్లకి రూ. 2500 ఇవ్వాలని, తరువాత అమ్మాయికి అయిదేళ్లవయసు రాగానే, అప్పటి నుండి ప్రతి సంవత్సరం రూ.1500 ఆ అమ్మాయి పేరుమీద బ్యాంక్‌లో వెయ్యాలని, అదే విధంగా స్కూల్ అడ్మిషన్ అప్పుడు రూ.1000, అయిదవ తరగతికి రాగానే రూ. 2000, ఆరవ తరగతి నుండి ఎనిమిద తరగతి వరకూ రూ. 2500, తొమ్మిది, పదవ తరగతికి రూ. 3000 ఇవ్వాలని యాక్ట్‌లో పెట్టడం జరిగింది. అదే విధంగా ఇంటర్మీడియేట్ వచ్చేసరికి రూ. 3500, ఆ తరువాత గ్రాడ్యుయేషన్‌కి రూ. 3000 ఇవ్వాలని కూడా యాక్ట్‌లో పొందుపరచడం జరిగింది. బ్యాంకులో వేసిన డబ్బును అమ్మాయి పై చదువుకి, పెళ్లికి ఉపయోగించవలసి ఉంటుంది. This is an Act. Please make a note of that. Bangaru Talli was formulated on 19-6-2013. This is an Act. So, no Government can shy away from it. మీరు తప్పకుండా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. బంగారు తల్లి స్కీమ్‌తో కల్యాణలక్ష్మిని స్కీమ్‌ను కూడా తీసుకోండి. కల్యాణ లక్ష్మి పథకంలో ఏ విధంగా వస్తుందంటే అమ్మాయి, పుట్టి, పెరిగిన తరువాత, పెళ్లీడుకి వచ్చిన తరువాత పెళ్లి చేస్తారు. ఈ మధ్యలో తల్లిదండ్రులకు భారం అవుతుంది. ఆ విధమైన భారం కాకుండా ఉండాలని జనాభాలో సగం ఉన్న మహిళలకు తప్పనిసరిగా ఈ బంగారు తల్లి స్కీమ్ పెట్టాము. బంగారు తల్లి పథకం గురించి నాకు క్లారిఫై చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ఉమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్‌కి సంబంధించి, బడ్జెట్‌లో మూడు శాతం నిధులు కేటాయించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి ఒక జీఓను జారి చేయడం జరిగింది. దానిని అమలు జరుపుతారా లేదా? వికలాంగులకు సంబంధించి అర్హపై బ్యాక్‌లాగ్ పోస్టులున్నాయి. స్పెషల్ డీఎస్‌సి ద్వారా వాటిని భర్తీ చెయ్యాలని కోరుతున్నాను. హాస్టల్ విద్యార్థులకు సంబంధించి, హైస్కూల్ విద్యార్థులకు కనీసం రూ. 2000 మెస్ ఛార్జీలను పెంచాలి, కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు రూ.3000 మెస్ ఛార్జీలు పెంచాలి. అవి పెంచుతారా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ ఏ. ఇంద్రకరణ్ రెడ్డి : అధ్యక్షా, హౌసింగ్‌కి సంబంధించి గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో అంటే 2009వ సంవత్సరంలో ఇళ్ల నిర్మాణం చేసినప్పుడు ఒక లక్షా తొంభై ఆరు వేల ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం ఎంక్వైరీ చేయించి, డిసేబుల్డ్ అని చెప్పి తొలగించడం జరిగింది. దానికి రూ. 235 కోట్లు అవుతుందని అంచనా వేయడం జరిగింది. 593 గ్రామాలకు గానూ 26,108 ఇళ్లు డిఫాల్ట్‌గా ఉన్నాయని, హౌసెస్ సక్రమంగా లేవని తేలింది. అదే విధంగా రూ. 52.36 కోట్లు మిస్ అప్రాప్రియేషన్ అయ్యిందని, డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవడం జరిగింది. 120 మంది అఫీషియెల్స్‌ను రిమూవ్ చేయడం జరిగింది. 94 మంది సిబ్బంది పైన, 109 ఆఫీసర్లపై కేసులు ఉన్నాయి. ఈ ఎంక్వైరీ రిపోర్ట్ వచ్చిన తరువాత డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పక్కాగా నిర్మిస్తే బాగుంటుందనే ఆలోచనతో సమయం తీసుకొని, ఇటువంటి అవకతవకలు మళ్లీ జరగకూడదని బాధ్యతగా, ఈ కార్యక్రమాన్ని మంచిగా చెయ్యాలని, అందరి ఆమోదంతో ముందుకు వెళ్లాలని ఆలోచిస్తున్నాము.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, సంపత్ కుమార్ భూపంపిణీకి సంబంధించి ఒక విలేజ్ తీసుకున్నారని అన్నారు. ఆ ఒక్క విలేజ్ అనేది, 15 ఆగస్టుకు, ప్రోగ్రామ్‌ని గ్రౌండ్ చేయడం కోసం, ఆ రోజుకి మాత్రమే ఒక విలేజ్‌ని తీసుకున్నామని చెబుతున్నాను. కాబట్టి ఒక్క విలేజ్ అనే నిబంధన ఎక్కడా లేదు. మా జిల్లాకు సంబంధించి సభ్యురాలు గీతారెడ్డి గారున్నారు. వారు చాలా సీనియర్ సభ్యురాలు. మెదక్ జిల్లాకు సంబంధించి మేము మూడు, నాలుగు సార్లు దీనిపై రెవ్యూ చేశాము. జిల్లాకు రూ. 20 కోట్లు ఇస్తే అవి పూర్తిగా ఖర్చుపెట్టాము. అవి సరిపోవడం లేదంటే రూ.10 కోట్లు ఇచ్చారు, అవి కూడా ఖర్చు అయ్యాయి. ఇంకా కావాలి అనంటే, ఇంకొక రూ. 20 కోట్లు ఈరోజు, రేపట్లో ఇస్తున్నారు. మెదక్ జిల్లాకు రూ. 60 కోట్లు వచ్చాయి. కాబట్టి నిబంధన పెట్టుకోలేదు. అర్హులైన వారికి ఇవ్వాలని ప్రభుత్వ ఉద్దేశ్యం. భూమి ఇవ్వాలని ఇవ్వడం కాదు, వారి కాళ్ల మీద వాళ్లు నిలబడాలి, వ్యవసాయ యోగ్యమైన భూమి అయి ఉండాలి, నీటిపారుదల సౌకర్యం ఉండాలి, విద్యుత్ సౌకర్యం ఉండాలి అని ఆలోచించి, అర్హులకు ఇవ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం తప్ప మరొకటి కాదు. ఈ వెయ్యి కోట్ల రూపాయలు సరిపోవని గీతారెడ్డి గారు అన్నారు. అవసరమైతే ఇంకా ఎక్కువ డబ్బు ప్రభుత్వం ఇస్తుంది. అందరం కలసి అర్హులకిచ్చే విధంగా చూద్దాము. దళితుల జీవితాలలో వెలుగు నింపే విధంగా ప్రయత్నం చేద్దామని మనవిచేస్తున్నాను. 525 మందికే ఇచ్చారని గీతారెడ్డి గారు అన్నారు. 701 కుటుంబాలకు 1872 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. మా ప్రభుత్వ హయాంలో, ఎస్.సి సబ్‌ప్లాన్ చట్టంలో కొన్ని లోపాలున్నాయి, వాటిని మార్చాలని గీతారెడ్డి గారు అన్నారు. పదేళ్ల టైం లిమిట్ పెట్టుకున్నాము, దాన్ని పెంచండి అన్నారు. వారు కొన్ని సూచనలిచ్చారు. తప్పకుండా వాటిని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి దాని మీద ఎంత వీలైతే అంత మేరకు చేయడానికి ఒక నిర్ణయం తీసుకుంటాము. మిలటరీ వాళ్లతో ఇబ్బంది జరిగి ...

بلعلہ صاحب چلے گئے شاید، پاشاہ قادری صاحب تو ہیں، وہ بتا دیں گے بلعلہ صاحب کو۔ ملٹری والوں سے ہم کو کافی تکلیف پہنچی۔ مصطفی
نامی لڑکے کے اوپر حملہ ہوا جس سے اس کا انتقال ہو گیا، اس لڑکے کے ماں باپ کو ex-gratia دینے کے لئے کہا گیا، اس کے لئے آپ
کی پارٹی سے بھی درخواست آئی، پانچ لاکھ روپے سی ایم صاحب نے منظور کئے ہیں، ایک دو دن میں ان کو چیک دے دیں گے۔

ఇంటర్ క్యాస్ట్ మ్యారేజెస్ విషయంలో డబ్బు పెంచే ప్రతిపాదన ఉందా అని గీతా రెడ్డి గారు అన్నారు. అటువంటి ప్రతిపాదన ప్రభుత్వ దృష్టికి రాలేదు. వస్తే, మేము పరిశీలిస్తాము.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, బంగారు తల్లి పథకానికి సంబంధించి చట్టం ఉంది కాబట్టి తప్పకుండా ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఈ విషయం ఉంది. బంగారు తల్లి పథకానికి సంబంధించి ఈ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుంది. దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉంది కాబట్టి ముఖ్యమంత్రి గారితో ఇప్పటికే చర్చించాము, దాని మీద నిర్ణయం తీసుకోవలసి ఉంది. త్వరలోనే నిర్ణయాన్ని ప్రకటిస్తామని గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

డా.జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, ఇంద్రకరణ్ రెడ్డి గారు ఒకప్పుడు మా సహచరుడు. ఆయన కూడా నియోజకవర్గంలో ఉండి బాగా ఇళ్లు కట్టించారు. ఆయనకు బాగా తెలుసు. 2009 డిసెంబర్‌లో లక్షా 94 వేల ఇళ్లు తప్పుగా ఉన్నాయి, రూ. 2225 కోట్లు మిస్‌యూజ్ అయ్యిందని ఆ రోజు నిర్ధారణ కాబడిందని చెప్పారు. ఈ మధ్య లేటెస్ట్‌గా 26,108 ఇళ్లకు సంబంధించి దాదాపు రూ. 52.36 కోట్లు దుర్వినియోగమయ్యాయని అన్నారు. ఆ డబ్బుని మీరు తప్పకుండా, ముక్కుపిండి వసూలు చేయండి.

**5.00 సా.** శ్రీ టి హరీశ్‌రావు: అధ్యక్షా, చిన్నారెడ్డి గారు చెప్పినట్లుగా 2009 నాటికి మీరు చెప్పిన సంఖ్యలో రికవరీ ప్రాసెస్‌కు సంబంధించి 26,000 ఇండ్లకు సంబంధించి రూ.250 కోట్లలో రూ.52 కోట్లు రికవరీ అయింది. ఇంకా రూ.200 కోట్లు 2009 నాటికి రికవరీ కావలసి ఉన్నది. 2009-2014 వరకు జరిగిన అవినీతిలో ఇంకా లెక్కా, పత్రం లేదు. వీటన్నింటి రాబట్టడం కోసమే మా ప్రభుత్వం సి.బి.సి.ఐ.డి ఎంక్వైరీ వేసింది. మొన్న మా గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చెప్పిందేమిటంటే అర్హులైన పేదలందరికీ కచ్చితంగా ఇండ్లు నిర్మాణం చేయించి ఇస్తాము. కాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులే మా ప్రభుత్వం కూడా చేయడానికి సిద్ధంగా లేదు. మా ప్రభుత్వం అనర్హులకు మాత్రం ఇండ్లు ఇవ్వడానికి సిద్ధంగా లేదు. ఎంక్వైరీని వేగవంతం చేసి రిపోర్టు తెప్పించుకొని పేదలకు తప్పనిసరిగా ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, హరీశ్‌రావు గారు చెప్పినట్లుగా మిస్‌యూజ్ అయిన డబ్బును, రికవరీ కావలసిన డబ్బును మీరు వసూలు చేయండి. ఇప్పుడు కూడా సి.బి.సి.ఐ.డి ఎంక్వైరీ జరుగుతున్నది చెబుతున్నారు. ఎంక్వైరీ ఎంతకాలం జరుగుతుందో చెప్పమనండి. మీ పరిపాలనా సమయం అయిదు సంవత్సరాలు మొత్తం ఎంక్వైరీ చేస్తామని అంటే అది వారి ఇష్టానికే వదిలేస్తున్నాను. కానీ పేద ప్రజలు మాత్రం ఉరివేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. మా సహచర సభ్యుడు రామోహన్‌రెడ్డి గారు రూ.142 కోట్లు ఐ.ఏ.వై కింద కేంద్రంలో పెండింగులో ఉంటే వారు కష్టపడి తెప్పించడం జరిగిందని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: (Addressing Dr G. Chinna Reddy): Do you want to register your protest?

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం నుంచి సమాధానం చెప్పించాలి.

పేద ప్రజలు కష్టపడి అప్పుచేసి ఇండ్లు నిర్మించుకున్నప్పటికి వారికి ప్రభుత్వం నుంచి బిల్లుల చెల్లింపు సి.బి.సి.ఐ.డి ఎంక్వైరీ పేరు మీద ఆపివేయడం మూలంగా పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా మా పార్టీ తరఫున నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(At that juncture, the Members of Congress Party staged walk out)

## 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ఆమోదించబడినవి)

MR. SPEAKER: The question is:

" That the Government be granted a sum not exceeding Rs.6153,91,39,000/- under Demand No.XXI (21) – Social Welfare. "

" That the Government be granted a sum not exceeding Rs.1105,36,06,000/- under Demand No.XXIV (24) – Minority Welfare. "

" That the Government be granted a sum not exceeding Rs.873,63,77,000/- under Demand No.XVIII (18) – Housing. "

" That the Government be granted a sum not exceeding Rs.3309,05,18,000/- under Demand No.XXII (22) – Tribal Welfare. "

" That the Government be granted a sum not exceeding Rs.2172,18,59,000/- under Demand No.XXIII (23) – Backward Classes Welfare. "

" That the Government be granted a sum not exceeding Rs.1559,39,38,000/- under Demand No.XXV (25) – Women, Child and Disabled Welfare."

(PAUSE)

The motion was carried and the Demands were granted.(అనుబంధం-3)

DEMAND NO. XVIII - HOUSING

Mr. Speaker:- The question is:

To reduce the allotment of Rs. 873,63,77,000/- for Housing Rs. 100/-

అర్హులైన అనేకమంది లబ్ధిదారులను ఇందిరమ్మ గృహాల జాబితా నుండి తొలగించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,63,77,000/- for Housing Rs. 100/-

ఇందిరమ్మ గృహాలకు సంబంధించి పెండింగ్ బిల్లులను విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,63,77,000/- for Housing Rs. 100/-

రాజీవ్ స్వగృహ పథకంలో భాగంగా నిర్మిస్తున్న 10 వేల ఇండ్లను పూర్తి చేయడానికి నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,63,77,000/- for Housing Rs. 100/-

ముషీరాబాద్‌లోని అన్నానగర్, L.B. Nagar, Bagath Singh Nagar, Lambadi Thanda లో వుంటున్న S.C./S.T. మురికివాడల ప్రజలకు ఇళ్ళ నిర్మాణానికి నిధులు కేటాయించ నందున.

To reduce the allotment of Rs. 873,63,77,000/- for Housing Rs. 100/-

గత ప్రభుత్వ కాలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ఇంతవరకు నిధులను విడుదల చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,63,77,000/- for Housing Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం తన మానిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం పేదలకు డబుల్ బెడ్ రూం కట్టిస్తానని, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు అమలు చేయడం లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,63,77,000/- for Housing Rs. 100/-

మరుగు దొడ్ల సౌకర్యంతో రెండు గదులతో పక్కా ఇండ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,63,77,000/- for Housing Rs. 100/-

ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సి.ఐ.డి. విచారణ పూర్తి చేసి, నిందితులను గుర్తించడంలో విఫలమైన ప్రభుత్వ చర్యల గురించి.

To reduce the allotment of Rs. 873,63,77,000/- for Housing Rs. 100/-

ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై విచారణ జరిపించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,63,77,000/- for Housing Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో, చర్ల మండలం, కుదునూరు గ్రామంలో దళితులకు, గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,63,77,000/- for Housing Rs. 100/-

రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం ద్వారా ప్రారంభించిన ఇండ్లు అసంపూర్తిగా మిగిలిపోయిన వాటికి బిల్లులు మంజూరు చేసి, పూర్తి చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు, బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,63,77,000/- for Housing Rs. 100/-

భద్రాచలం పట్టణ ప్రజలకు తక్కువ రేటుకే ఇసుక యిప్పించాలని, ఇందిరమ్మ ఇండ్లకు మరియు గిరిజనులకు ఉచితంగా ఇప్పించాలని, గ్రామ పంచాయితీ ద్వారా గ్రామ సభ నిర్వహించి గ్రామ కమిటీని ఎన్నుకొని ర్యాంపు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXI - SOCIAL WELFARE

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

రాష్ట్రంలోని అనేక సంక్షేమ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

పలు సాంఘీక సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థులకు నాసిరకం ఆహారాన్ని అందిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు పెట్టడానికి రూల్స్ రూపొందించి, వాటికి నోడల్ ఏజెన్సీ ద్వారా ఖర్చు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులు 17 శాతం, 9 శాతం పెంచాలని, శాఖలవారిగా కేటాయించే బడ్జెట్‌తో పాటు సబ్ ప్లాన్ కింద ప్రత్యేకంగా కేటాయించే నిధులు నోడల్ ఏజెన్సీ ద్వారా ఖర్చు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నా, పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీ నిధులను దళిత వాడలలో మౌళిక సదుపాయాల కల్పనకు, హాస్టళ్ళు, విద్యా రంగాలలో ఖర్చు చేయాలని, ఆ సంవత్సరం ఖర్చు చేయగా మిగులు బడ్జెట్‌ను వచ్చే సంవత్సరానికి కలిపి ఖర్చు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీలకు బడ్జెట్‌లో నిధుల మాదిరిగా సబ్‌ప్లాన్ మాదిరిగా భూమిలో కూడా వాటా కేటాయించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీస్ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, అనేక రకాల వివక్షతలను రూపుమాపాలని, హీనంగా, వివక్షతతో చూస్తున్న ఈ వర్గాల వారికి సామాజిక భద్రత కల్పించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీలకు 3 ఎకరాల భూమి కేటాయింపు అమలు చేయాలని, అన్యాక్రాంతమైన అసైన్డ్ ప్రభుత్వ భూములను వశపరుచుకొని భూమిలేని పేదలకు పంచాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న సామాజిక దాడులు, దౌర్జన్యాలను అరికట్టాలని, వివక్ష రూపాలను శాశ్వతంగా రూపుమాపాలని, ప్రభుత్వం తగిన ప్రసార మాధ్యమాల ద్వారా నిరంతరం ప్రచారం చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీలు యితర బలహీనవర్గాల వారిపై చేతబడి, బాణామతి వంటి మూఢ నమ్మకాలనాసరగా సజీవదహనాలు, హత్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మూఢ నమ్మకాలను విముక్తి కలిగించేందుకు అవసరమైన చైతన్యం కల్పించేందుకు ప్రయత్నించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ఎస్సీ, ఎస్టీలపై సామాజిక దాడులు, వివక్ష రూపాలను రూపు మాపేందుకు జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

విద్యార్థులకు పెండింగ్‌లో వున్న స్కాలర్ షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని దరఖాస్తు చేసుకున్న వారందరికి సకాలంలో మంజూరు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

సంక్షేమ హాస్టళ్ళలో సన్నబియ్యం క్వాలిటీ, క్వాంటిటి పెంచాలని, అదేవిధంగా మెనూ ఛార్జీలు పెంచాలని, కనీస వసతి సౌకర్యాలు మెరుగుపర్చాలని, వైద్య సౌకర్యం కల్పించాలని, ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని దానికి తగిన బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

టి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో కులాంతర వివాహం చేసుకున్న వారికి 1 లక్ష రూపాయలు, ప్రభుత్వ ఉద్యోగం, సామాజిక రక్షణ కల్పిస్తామని యిచ్చిన హామీని 9 నెలల కాలంలో అమలు జరపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

కులాంతర వివాహాలు చేసుకున్న వారికి 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఇంటి స్థలం, 3 ఎకరాల భూమి, రక్షణ చట్టం, విస్తృత ప్రచారం, సంక్షేమ పథకాలలో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6153,91,39,000/- for Social Welfare Rs. 100/-

ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ షెడ్యూల్ కులాలవారికి సబ్సిడిలో రుణాలను బ్యాంక్‌ల ద్వారా ఇచ్చేందుకు కఠినమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXII - TRIBAL WELFARE

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన తాండాలను పంచాయితీలుగా గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

అనేక గిరిజన వాడలలో మౌలిక సదుపాయాలను కల్పించ లేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్ సౌకర్యం కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించలేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన వాడలలో అంటువ్యాధుల ప్రబలతను నియంత్రించలేక పోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

SC, STల భూపంపిణీ కోసం భూమి కొనుగోలు చేయడానికి అధికమొత్తంలో నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని టేకులగూడెం గ్రామంలో గోదావరి నదిపై ఎత్తిపోతల పథకం I.T.D.A. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిర్మించిన లిఫ్టు రిపేరులో వుంది. గిరిజన రైతులకు సాగునీరు అందుటకు లిఫ్టు మరమ్మత్తు చేయమని, I.T.D.A. వారిని కోరినా నిధులు మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని వాజేడు మండలం కడికలు గ్రామంలో గోదావరి నదిపై ఎత్తిపోతల పథకం గిరిజన సంక్షేమ శాఖద్వారా (I.T.D.A.) నిర్మించిన లిఫ్టు రిపేరులో వుండి గిరిజన రైతులకు సాగునీరు పంటపొలాలకు యివ్వటం లేదు. ఆ ఎత్తిపోతల పథకం మరమ్మత్తు చేయమని I.T.D.A. అధికారులకు విజ్ఞప్తి చేసినా నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం పట్టణ కేంద్రంలో గిరిజన విలువిద్యాకారులకు ప్రత్యేక ప్రాంగణం మరియు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని I.T.D.A. వాటిని ప్రభుత్వాన్ని కోరినప్పటికి ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

భద్రాచలం I.T.D.A. పరిధిలో B.Ed., పూర్తి అయిన గిరిజన అభ్యర్థులకు ఏజెన్సీ స్పెషల్ D.S.C. ఏర్పాటు చేయాలని

ప్రభుత్వాన్ని కోరినప్పటికి ఏజెన్సీ స్పెషల్ D.S.C. పెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో Daily wage worker గా 20 సంవత్సరాల నుండి పనిచేయుచున్న కార్మికులను రెగ్యులర్ చేయమని విజ్ఞప్తి పలు పర్యాయాలు కోరినప్పటికీ ప్రభుత్వం, I.T.D.A. స్పందించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

ఐ.టి.డి.ఎ.లలో ఐ. ఎ. ఎస్. స్థాయి అధికారులను కనీసం మూడు సంవత్సరాలు కొనసాగించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని, ప్రభుత్వమే జి.సి.సి. ద్వారా కొనుగోలు చేయాలని కోరుతున్నా పట్టించుకోకుండా, మధ్యదళారులను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

ఐ.టి.డి.ఎ. సంస్థల్లో సి. ఆర్.టి. దినసరి కూలీ వ్యవస్థను రద్దు చేయాలని, రెగ్యులర్ స్థాయిలో పూర్తి వేతనంతో నియమించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకులాలకు సరైన సమయంలో మెస్ ఛార్జీలు, వేతనాలు, పెట్టెలు, దుప్పట్లు వంటి సౌకర్యాలు, అతిది ఉపాధ్యాయులకు వేతనాలు లేకపోవడం, వందలాది పోస్టులు ఖాళీగా ఉండటంవల్ల విద్యార్థుల చదువులు నష్టపోతున్న విషయాలు ప్రభుత్వం దృష్టికి తెస్తున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకులాలకు రాష్ట్ర విభజన తర్వాత ఒక ఐ.ఎ.ఎస్. స్థాయి అధికారి నియామకం లేకపోవడంవల్ల ఇన్‌ఛార్జిల పాలన కారణంగా సరైన విధాన నిర్ణయాలు చేయలేకపోవడంతో అనేక యిబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని పరిశీలించకపోడానికి నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకులాల్లో కుక్, కిచెన్ హెల్పర్‌లుగా పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులు అనారోగ్యంతో బాధపడుతున్నందుకు వారికి పదోన్నతి కల్పించి, గురుకుల బైలాను మార్పు చేయించి అటెండర్లుగా కన్వర్షన్ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకుల పాఠశాలల యందు పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని, వేతనాలు పెంచాలని, యితర సౌకర్యాలు పెంచాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గురుకులాల్లో పనిచేస్తున్న ఎ. ఎన్. ఎం.లకు స్టాఫ్ నర్సుగా ట్రైనింగ్ యిప్పించుట మరియు 6 సంవత్సరాలు/12 సంవత్సరాలు, 18 సంవత్సరాలు, 24 సంవత్సరాల సర్వీసు వున్న వారికి స్పెషల్ గ్రేడ్ స్కేల్ వర్తింపచేయాలని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గురుకులాల్లో అర్హులైన బోధనేతర సిబ్బందికి టీచింగ్ విభాగానికి మార్పు కోరుతూ అనేక పర్యాయాలు విన్నవించుకున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకుల కళాశాలల్లో/అప్‌గ్రేడెడ్ జూనియర్ కళాశాలల్లో నూతనంగా ప్రారంభించిన పాఠశాలలు/కళాశాలల్లో భోధనేతర సిబ్బంది పోస్టుల మంజూరుకై ప్రభుత్వానికి పంపబడిన ప్రతిపాదనను ఆమోదించకుండా నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకులం కేంద్ర కార్యాలయం/ఐ.టి.డి.ఎ. పరిధిలోని గురుకుల సెల్ఫ్ పరిధిలో డిప్యూటీ సెక్రేటరీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సూరింటెండెంట్, యు.డి.సి. జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, అటెండర్లు, యితర బోధనేతర సిబ్బంది పోస్టుల మంజూరుకై ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలను నేటికి ఆమోదించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేసే అన్ని రకాల రుణాలు మంజూరు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలకు సంబంధించిన అన్ని సొసైటీలను ఒకే డైరెక్టరేట్ గొడుగు కిందకు తీసుకురావడానికి ఉపాధ్యాయ సంఘాలతో కలిసి కృషి చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సొసైటీ కార్యాలయాల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి హెల్త్ కార్డులను అందరికి వర్తింపజేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన గురుకులం సెల్స్‌కు బడ్జెట్ కేటాయించాలని, 010 హెడ్ క్రింద ప్రతి నెలా జీతాలు యివ్వాలని, ఎంసెట్ కోచింగ్ నడిపిస్తున్న కళాశాలల నాన్ టీచింగ్ సిబ్బందికి జి. ఓ. ప్రకారం అలవెన్సులు యివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

ఖమ్మం, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో వున్న పోడుభూములను రాష్ట్రప్రభుత్వం బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

ఎస్.టి., ఎస్.సి., బి.సి. రైతులకు మూడు ఎకరాల భూకేటాయింపులో భాగంగా ఇంతవరకు సరైన చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.3309,05,18,000/- for Tribal Welfare Rs. 100/-

రాష్ట్ర వ్యాపితంగా అన్ని మండలాలను పంచాయితీలుగా గుర్తించాలని కోరుతూ.

DEMAND NO. XXIII - BACKWARD CLASSES WELFARE

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

ముదిరాజ్ కులస్థులను BC-D నుండి BC-A జాబితాలోకి మార్చేందుకు త్వరితగతిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

రాష్ట్రంలో లక్షలాది మంది చేతివృత్తిదారుల ఫెడరేషన్లకు బడ్జెట్‌లో కేటాయించే అరకొర నిధులలో పూర్తి నిధులు ఖర్చు చేయడంలేదు. జనాభాలో అత్యధిక జనాభా కలిగిన వారి సంక్షేమాన్ని విస్మరిస్తున్నారు. కాబట్టి చేతివృత్తిదారులకు సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

చేతి వృత్తిదారుల ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, చేతి వృత్తులను ఆధునికరించాలని, ప్రత్యామ్నాయ వృత్తిని ఎంచుకున్న వారికి శిక్షణ, ఉపాధి, రుణ సౌకర్యం కల్పించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

చేతి వృత్తిదారుల పిల్లలకు చదువులు, ఉపకార వేతనాలు, కుటుంబాలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

రజకులకు ముడిసరకు సబ్సిడిపై సరఫరా చేయాలని, దోభిఘాట్ల నిర్మాణానికి రుణ పరిమితి పెంచి, ఇవ్వాలని, ప్రభుత్వ రంగసంస్థలు, ఆస్పత్రుల బట్టలను కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా వాస్తావ వృత్తిదారుల సొసైటీలకే ఇచ్చి, ఉపాధి కల్పించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

గొర్రెలు, మేకల పెంపకం దారులకు అన్ని జిల్లాల్లో ఎన్.సి.డి.సి. రుణాలు అందేలా కృషి చేయాలని, అడవులు, చెరువులు, శిఖం భూములు, ప్రభుత్వం భూముల్లో ఉచితంగా మేపుకునే అవకాశం కల్పించాలని, పెంపకం దారులకు ప్రమాద భీమా, ఎక్స్‌గ్రేషియా, దొంగలు, భూస్వాముల దాడుల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

విశ్వబ్రాహ్మణకార్పొరేషన్‌కు అవసరమైన నిధుల కేటాయింపులో విఫలమైన ప్రభుత్వ చర్యలకు నిరసనగా.

To reduce the allotment of Rs.2172,18,59,000/- for B.C. Welfare Rs. 100/-

రాష్ట్రంలో వున్న బి.సి. సంక్షేమ శాఖ అధిక నిధులు కేటాయించనందుకు నిరసనగా.

DEMAND NO. XXIV-MINORITY WELFARE

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

ముస్లింలలో బాల్య వివాహాలను అరికట్టలేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

ముస్లిం బాలికల కాంట్రాక్ట్ వివాహ్ సంఘటనలను అరికట్టలేక పోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

షాదిముబారక్ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సమర్ధవంతంగా అమలు చేయలేకపోతునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

అరబ్ షేక్‌లతో ముస్లిం బాలికల బలవంతపు వివాహాలను అరికట్టలేక పోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

అర్హులైన నిరుపేద ముస్లింలకు హజ్ యాత్రకు ఆర్థిక సహాయాన్ని చేయలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

ముస్లిం మైనార్టీలలో ఉన్న పేదరికాన్ని తగ్గించడానికి చర్యలను చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

మైనార్టీలకు, వికలాంగులకు కూడా కేటాయించే నిధులు సక్రమంగా వారి సంక్షేమానికే ఖర్చు చేయాలన్నా సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

రాష్ట్రంలో మైనార్టీ కార్పొరేషన్ అంటే కేవలం, గుడులు, మసీదులు, కట్టే కార్పొరేషన్లుగా ఉపయోగపడటం ఆయా వర్గాల ఉపాధి, సంక్షేమం, నివాస ప్రాంతాల అభివృద్ధి తదితర సౌకర్యాలు తీర్చే విధంగా పనిచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు నగరంలో పనిచేస్తున్న ఉర్దూ టీచర్సకు వేతన బకాయిలు ఇవ్వాలని, టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, ఉర్దూ అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు వేతనాలు ఇవ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

రాష్ట్రమైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉన్నతాధికారి జనరల్ మేనేజర్ సయ్యద్ విలాయట్‌హుస్సేన్ బోగస్ సర్టిఫికేట్‌తో చలామణి అవతున్న విషయంలో పరిశీలించి, వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1105,36,06,000/- for Minority Welfare Rs. 100/-

రాష్ట్ర మైనార్టీల అభివృద్ధికి సచార్, రంగానాథ్ మిశ్రా కమిటీ సిఫారసులను అమలు చేయాలని కోరుతూ.

## DEMAND NO.XXV-WOMEN, CHILD AND DISABLED WELFARE

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలోని అంగన్ వాడి కేంద్రాలన్నింటికీ సొంత భవనాలను సమకుర్చలేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలో అనేక అంగన్ వాడి కేంద్రాలలో వసౌలిక సదుపాయాలను కల్పించలేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలోని గర్భిణీలందరికి పౌష్టికాహారంను అందించక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

వికలాంగుల కుటుంబాలలో జీవన ప్రమాణాలను పెంచ లేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలో భ్రూణ హత్యలను నియంత్రణ చేయలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిన్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలో మహిళా జనాభాకు అనుగుణంగా బడ్జెట్‌లో స్త్రీ, శిశు సంక్షమానికి 30% బడ్జెట్ కేటాయించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మీ పథకం సక్రమంగా అమలు చేయనందుకు, నిబంధనలు సరళతరం చేయనందుకు దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లో డబ్బులు చెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది ఒంటరి మహిళల సామాజిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధ్యయన కమిటీ వేయాలని, వారికి భద్రత, ఉపాధి, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 2012 డి. ఎస్.సి. వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు తక్షణం భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1559,39,38,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

2014 నవంబర్ 18న చలో హైదరాబాద్ సందర్భంగా పెన్షన్‌తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని కోరుతున్న పట్టించుకోనందుకు, వేతనాలు నెలనెలా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నందుకు నిరసనగా.

(PAUSE)

The cut-motions were lost.

MR. SPEAKER: The House is adjourned to meet at 9.30 a.m., tomorrow.

(Then the House adjourned at 5.06 p.m., to meet again at 9.30 a.m., on Friday, the 19th March, 2015)

**“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**